

భారతీయం
భావాలు
పూర్వం 5000లో
చైనాలో సేద్యం
మొదలైంది. కానీ,
రైతులు ఆదిమ
విధానాలను
వినియోగించేవారు.
భూసారం
గ్రామాలను అక్కడ
నుంచి తరలించేవారు.
క్రీ.పూ 3000
కాంస్య
యుగం
రాజకీయ, ధార్మిక, సంప్రదాయాలు,
ప్రమాణాల ఒరవడి రూపుదిద్దుకుంది.
క్రీ.పూ 1800
ఇనుము
యుగం
వలసలు, వాణిజ్యాభివృద్ధి జరిగి పాత
ప్రపంచానికి స్వస్తి పలికాయి.

# భారతీయ భావాలు

వడ్లమూడి రంగారావు

గ్లోబల్ హ్యూమనిస్ట్ సొసైటీ

హైదరాబాద్.

Cat-2739
9680

# BHARATIYA BHAVALU

(Indian Traditional and Cultural Concept)

By

VADLAMUDI RANGA RAO

© Writer

294.5
వడ్ల-2003

First Published : September, 2003

Cover & Compose : K.N.Murthy

Published By : GLOBAL HUMANIST SOCIETY
48-239 Ganesh Nagar, HMT P.O
Hyderabad-500 054.

For Copies : Visalandra Book House
Prajasakti Book House
Novodaya Book House and
Main Bookstalls

Printed at : Samrat Press
Secunderabad.

A C No. 83484
-500 044

Price : Rs.100/-

# విషయసూచిక


మొదటి భాగం

**భారతీయ భావాలు** 06

1. పదివేల సంవత్సరాల పునాది 09
2. వేదాలు 29
3. ఉపనిషత్తులు 35
4. హిందూమతం-ఇతరమతాలు 38
5. పురాణాలు- రూపాలు 53
6. రామాయణం 58
7. మహాభారతం 66
8. ప్రకృతి-సమాజం-మనిషి 74

రెండవ భాగం

**భారతీయ మానవతా భావాలు** 88

1. ప్రేమ భావం 98
2. శాంతి భావం 101
3. అహింసా భావం 105

మూడవ భాగం

**భారతీయ ఆధునిక భావాలు** 108

1. భారతీయత- ఆధునీకత 118
2. సమాచార విప్లవం - ఏకధృవ ప్రపంచం 121
3. ప్రపంచీకరణ- సామాన్య ప్రజలు 123
4. టెర్రరిజం - హ్యూమనిస్ట్ టెక్నాలజీ 129

"భారతీయ భావాలతో
ప్రపంచ ప్రజలకి ఎంతో మేలు చేకూరుతుంది "

" ప్రేమ, శాంతి, అహింసలే భారతీయ భావాలు"

"ఈజిప్టులో పిరమిడ్, చైనాలో గ్రేట్‌వాల్ ఉంటే
ఇండియాలో ప్రేమకి గుర్తుగా తాజ్‌మహల్
ఉండటం భారతీయ భావాలకు ఒక ఉదాహరణ"

నా తండ్రి కీ.శే. వల్లమూడి రాఘవయ్య
స్మృతికి.........

# ముందుమాట

## భారతీయ భావాలకు స్వాగతం

భౌతికవాద దృష్టితో శ్రీవడ్లమూడి రంగారావు భారతీయ భావాలను అంచనా కట్టడానికి చేసిన ప్రయత్నమే ఈ పుస్తకం. ప్రపంచ ఇతిహాసంలో అత్యంత ప్రాచీన నాగరికత కల దేశాలలో భారతదేశం ఒకటి. పదివేల సంవత్సరాలు పునాదిగల భారతీయ సంస్కృతిని విడమర్చి చెప్పడానికి శ్రీవడ్లమూడి రంగారావు ఈ పుస్తకంలో ప్రయత్నించారు.

సంస్కృతికీ- సైన్స్‌కు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈ పుస్తకం మన కళ్ళముందు పరుస్తున్నది. నిజానికీ ఈ రెండింటికి మధ్య వైరుధ్యంలేదు. ఇవి పరస్పర ఆశ్రితాలు. పరిస్పర ప్రేరితాలు. పరస్పర ప్రభావితాలు, భారతీయ సంస్కృతిపట్ల, దీని తరతరాల ప్రగతిశీల వారసత్వం పట్ల, ఉత్తమ సంప్రదాయాలపట్ల హేతువాద దృష్టిగల మేధావులు తగినంత దృష్టిని సారించక పోవడం వల్ల మతవాద శక్తులే సంస్కృతి పరిరక్షకులుగా తమను తాము ప్రొజెక్టు చేసుకోవడం జరిగింది. ఇది చరిత్రలో ఒక విషాదం. సంస్కృతిని స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడానికి పొంచి ఉన్న శక్తుల పట్ల అప్రమత్తంగా లేనందు వల్ల ఇప్పటికే భారతీయజీ వన విధానానికి తీవ్ర విఘాతం కలిగింది. ఇప్పుడిక మతచాంధనవాద ప్రక్రియ అయిన కాషాయీకరణ నిస్సిగ్గుగా అన్ని జీవనరంగాల్లను కబళించడానికి పూనుకున్నది. 'భారతీయత' అన్న విస్తృతార్థం కల పదాన్ని 'హిందుత్వ' అనేసంకుచితార్థంలో నవూనార్థకంగా ప్రయోగించడం వర్తమాన చరిత్రలో ఒక విషాదపరిణామం.

ఈ పూర్వరంగంలో వేదాలు, ఉపనిషత్తులు మొదలుకొని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ దాకా విస్తరించిన భారతీయ భావాలను ఒడుపుగా పట్టుకుని పాఠకులకు అందిస్తున్నారీ రచయిత. అలాగే మతానికీ-రాజకీయాలకు మధ్య ఉన్న సంబంధాన్నీ, వైరుధ్యాలనూ ఈ గ్రంథం సహేతుకంగా చర్చిస్తున్నది. దశావతారాల క్రమాన్ని మత మూఢ విశ్వాసాల దృష్టితో కాకుండా సామాజిక పరిణామ దృష్టితో విశ్లేషించడం హర్షణీయం.

ఈ దేశంపట్ల, దీని ఉత్తమ సంప్రదాయాలపట్ల, ఉన్నత విలువల పట్ల, సుదీర్ఘ చరిత్రపట్ల ప్రేమతో, అభినివేశంతో, నిబద్ధతతో, నిజాయితీతో ఒక ప్రజాస్వామ్యవాద స్వాప్నికుడి విశ్లేషణ ఈ గ్రంథం. దీనికి స్వాగతం పలుకుదాం. ఇందులో చర్చింపబడిన అంశాలను మళ్లీ... మళ్లీ.... వివేచించుకుందాం.... ప్రేరణ పొందుదాం.

ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ
ఉపాధ్యక్షులు
అఖిలభారత అభ్యుదయ రచయితల సంఘం
(అరసం)

26 జులై 2003
హైదరాబాద్

# పుస్తకం గురించి

భారతీయ భావాలు గురించి వ్రాయటం అనే విషయానికి వస్తే ఈ దేశంలో పుట్టి పెరిగిన ప్రతివ్యక్తీ అంటే ముస్లిం కావచ్చు, హిందువు కావచ్చు క్రైస్తవుడు కావచ్చు, సిక్కుకావచ్చు మరెవరైనా కావచ్చు తీయటి భావాలని ఇతరులతో పంచుకోవాలి అనే తలంపు కలిగితే ఆ వ్యక్తి ఒక పుస్తకం వ్రాయగలడు భారతీయ భావ పరంపర అంతలోతైనది మరియు విలువలతో కూడినది. దండయాత్రలు, పరాయి పాలనా భారతీయ భావాలని కొంత కలుషితం చేసి ఉండవచ్చుగాక. మత కలహాలు అనే కలుషిత భావాలు కొనసాగుతున్న తీరు ఆవేదన కలిగించే విషయం. భారతీయ భావాలను గురించి వ్రాయటం అనేదానికి ఈ ఆవేదనే కారణం కావచ్చు.

ఈదేశంలో పుట్టి పెరిగినందున ఈ గాలి, ఈ నీరు అనుభవిస్తు న్నందున రాబోయే తరాల వారి అభివృద్ధికి, పురోగతికి,శాంతియుత సమాజం కొరకు, భద్రతాయుత సహజీవనానికి దోహదపడగల తీయటి భావాలను, ఆలోచనలను పంచుకొనే ఉద్దేశ్యంతో వ్రాయటానికి సాహిసించి ఉండి ఉండవచ్చు. వ్రాసే ముందు ఏమి వ్రాయాలి అనే దానికి, ఎందుకు వ్రాయాలి అనే దాని గురించి వివరణ ఇచ్చుకోవటంతో పాటు ఇతరుల సమయాన్ని వృధా చేయటం, సహనాన్ని పరీక్షించటం అనే దాన్ని గురించి ఆలోచన చేయటం తప్పనిసరి అయినప్పటికీ ప్రపంచంలోని అతి పురాతనమైన సంస్కృతులలో ఒకటైన భారతీయ సంస్కృతిలోని 'మానవతా' భావ పరంపరని గురించి తెలుసుకోవటంతో పాటు అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దటం అనే వాస్తవాన్ని గ్రహించటం కొరకు, కలల్ని సాఫల్యం చేసుకోవటం కొరకు, ప్రపంచంలో తక్కిన ఏ జాతి ప్రజలకన్నా కూడా విలక్షణమైన లక్షణం భారతీయ భావలలో దాగి వుంది. అని తెలియజేయటం కొరకు ఈ ప్రయత్నం కావచ్చు.

అదేమిటంటే జ్ఞానం, విశ్వాసం అనే అద్భుత సమ్మేళనం అని, విశ్వాసం అనేది మానవీయ విలువలకి పరాకాష్ఠ అయితే, విజ్ఞానం అనేది అభివృద్ధి చెందిన దేశాల సరసన బారత జాతిని నిలవగలగటానికి సామర్థ్యం అని అర్థం చేసుకోవటంతో పాటు, విశ్వాసం, విజ్ఞానం అనే

భావ పరంపరలో అత్యుత్తమ మానవత్వపు విలువలతో పరిపక్వ, పరిపూర్ణ స్వభావం గల సంస్కృతిని ప్రపంచానికి తెలియపరచటం అనే దానికి ఈ పుస్తకం వ్రాయటం ఒక ప్రయత్నం.

మానవజాతి శ్రేయస్సు కొరకు తీవ్ర యత్నం ఒకవైపు, మానవజాతి వినాశనం కోరి అడ్డూ అదుపు లేని తెగువ చూపించటం రెండోవైపు. అడ్డూ అదుపూ లేని తెగువ అనే దాన్ని ఎంతవరకు నియంత్రించగలిగితే అంత వరకు పురోగతి అనేది అర్థమయ్యే విషయమే. అడ్డూ అదుపూ లేని తెగువ చూపటం అనేవి ఒకటి మతపరమైన విద్వేషాలతో, రెండోది రాజకీయ దురహంకారం అనే వాటిలో దాగి ఉంది. దండయాత్రలు, యుద్ధాలు, ;టెర్రరిజంతో పాటు ఇంకా అనేకం మతం మరియు రాజకీయం అనే వాటి ఉత్పత్తులు. టెర్రరిస్టులు మన సొంత మనుషులే. మతం, రాజకీయం ఈ రెండూ వాళ్ళని ;తయారు చేసి వాళ్ళని అంతం చేస్తూ వారితో పాటు ఇంకా ఎంతో మంది అమాయకులను అంతం చేయటానికి టెర్రరిస్టులని తమ స్వార్థం కొరకు ఉపయోగిస్తున్నాయి.

ఏ ఒక్కరికి ఎలాంటి కష్టాన్ని, నష్టాన్ని కలిగించకుండా ఇతరుల వేదనని, బాధని, తగ్గించటానికి ఒకమనిషి చేయగలిగింది చేయటం మంచి. ఎలాంటి రోగులైనా సరే తమరోగాల్ని ఇలాంటి మంచి పనులతో నయం చేసుకోవటానికి, మనసుని శాంతింపజేసుకోవటానికి మంచి పనులే మంచి మందులు. ఎందుకంటే మనసుకి, శరీరానికి మధ్యగల సంబంధాల్ని అధ్యయనం చేస్తూ వైద్యశాస్త్రం అంగీకరిస్తున్న విషయం ఏమంటే మందుల కంటే కూడా అనేక వందల రెట్లు ప్రభావం చూపగలగటం, మనసుకు మాత్రమే సాధ్యం అయిన పని అని. మనసుల్ని శాంతింపజేయటం ఎంత అవసరమో యువతరం మనసుల్ని రగిలించటం కూడా అంతే అవసరం. తాము చేసిన మంచి పనులతో తీయటి భావాలతో తమ పూర్వీకులు అనే తలంపుతో తమ మనసుల్ని శాంతింప చేసుకుంటూ అంతరించిపోయే తరంతో పాటు మనసుల్ని రగిలించే ఆధునిక నిత్య నూతన భావజాలంతో జాతిని, మెరుగైన సంస్కృతిని తయారు చేసే సామర్థ్యం ఉన్న యువతరానికి పటిష్టమైన మెరుగైన ఇందనం మరియు వనరులు అయిన పురాతన సంస్కృతీ సాంప్రదాయాల్ని గురించి, భావ పరంపరని గురించి తెలియజేయటం అనేది కూడా ఈ పుస్తకం వ్రాయటానికి గల కారణాలలో ఒకటి కావచ్చు.

కలలుగనటం ఎట్లానో మనం పుష్పకవిమానం, కామధేనువు, సముద్ర మదనం లాంటి విషయాలు అనేకం మన ఇతిహాసాలలో పొందుపరచడం జరిగింది. నక్షత్రమండలం, అంతరిక్షం, గణితం, రాకెట్, ఉపగ్రహం, నెట్ వర్క్, సెల్‌ఫోన్ లాంటి వాటి గురించి ముందుగా మన పూర్వీకులు ఋగ్వేదంలో చర్చించటం మొదలైంది. ఇంకా కొనసాగుతున్నది కూడా ! శాంతి,శాంతి! శాంతిహిః వేదాలన్నీ దీనితో మొదలై దానితో ముగించబడినవే. వేదకాలం అతి పురాతనమైనది. వేదాలలో అన్ని అంశాల్ని ముఖ్యంగా, ప్రకృతి, సమాజం, మనిషిని గురించి స్పృజించటం జరిగింది. రేవటి గురించి కలగనటం అనేది వీటిలో ఒక భాగం. ఈతరం అనేక కలలు గనవచ్చు. వచ్చేతరం వారు నిజం చేసి చూపించవచ్చు. అదే సైన్స్. అదే విజ్ఞానం. కాని మతం, రాజకీయం విజ్ఞానానికి అడ్డుకట్టలు వేస్తూ పోతున్నా అభివృద్ధి అనివార్యం అనే దానికి మనిషి యొక్క జిజ్ఞాసే ప్రధమ కారణం. ఈ జిజ్ఞాసే ఇలాంటివి వ్రాయటానికి ప్రేరణ కలిగిస్తాయి. అయితే జిజ్ఞాసలో మంచి, చెడులు రెండూ దాగివున్నాయి. కాని 'వివేకం' అనేది శాంతిని, మానవతావాదాన్ని, మానవీయ విలువల్ని చాటి చెప్పే అంశం. ఈ వివేకం అనేది భారతీయ భావాలకి మూలం. వివేకం విధ్వంసాన్ని పారద్రోలి మనిషి యొక్క మనసుకి, సమాజానికి శాంతిని నింపే అంతర్గత శక్తి అని గుర్తించటం భారతీయ భావాలలో నాలుగు తలలు, పది తలలు, సగం జంతువు, సగం మనిషి, సగం ఆడ, సగం మగ ఈలాంటి అనేక భావాల వెనుక వ్యక్తిగత మరియు సామాజిక ప్రయోజనాలు దాగి ఉన్నాయి. ముస్లిం సోదరులు గాని, క్రైస్తవులు గాని, మరెవరైనా గాని ఈ విషయాలను అర్థం చేసుకోవాలి. ప్రపంచంలో మరి ఏ ఇతర దేశంలో కూడా లేనంతటి ముస్లిం సోదరుల జనాభా భారతదేశం అనే గడ్డ మీద పుట్టి పెరిగి మనుగడ సాగిస్తున్న అంశాన్ని హిందూ సోదరులు గ్రహించవలసి ఉంది. ఎవరు ఎక్కడికీ వెళ్ళరు, వెళ్ళలేరు. సహజీవనం సాగించి తీరవలసినదే. అందరూ చేయువలసినది ఎదుటి వారిని గౌరవించటం, మన్నించటం, శాంతింపజేయటం అనే వివేకాన్ని చూపటం. మతం అనే మత్తు మందుకి, రాజకీయం అనే విషవలయము ఉచ్చులో బిగిసి పోకుండా మనం మనల్ని కాపాడుకోవటం అనే దానికి వివేకం ఒక్కటే మార్గం.

తీయటి భావాలను దోచుకుపోవటానికి వారికి లేనటువంటి సిరి సంపదలను అక్రమంగా బలవంతంగా పట్టుకుపోవటానికి, ఆంగ్లేయులు, గ్రీకులు, ఫ్రెంచివారు, డచ్చివారు, మహ్మదీయులు ఇంకా అనేక మంది భారత దేశం మీద దండెత్తి వచ్చారు. దోచుకుపోయారు. కాని భారతీయులు ఎవరిమీదకు దండయాత్రకి వెళ్ళలేదు. పోరాటం, యుద్ధం, దండయాత్రలాంటి వి మానవ సంస్కారానికి, విలువలకి సంబంధించిన అంశం. అతిపురాతన సంస్కృతి, పరిపక్వత, పరిపూర్ణత కలిగిన వారు మరొకరికి చెడు చేయజాలరు. వేరొకరిది ఆశించరు. ఉన్నదానితో తృప్తిగా జీవనం సాగిస్తారు, అనేది భారతీయ భావాల వెల్లువకి అర్ధం. శాంతి యుతంగా సహజీవనం సాగిస్తారు అనేదానికి అనేక మతాల వారు భారతదేశంలో నివసిస్తూ ఉండటమే ఒక ఉదాహరణ. " శాంతి " అనేది ప్రకృతి, సమాజం మనిషికి సంబంధించినది. మానవ జన్మ, జీవనం, మరణం కూడా శాంతంగా మొదలై శాంతియుత జీవనం సాగించి ప్రశాంతంగా మరణించటంతో ముగింపు పలకాలి అనేది భారతీయ భావాల సారం. దండయాత్ర, యుద్ధం, టెర్రరిజం వీటిలో అమాయకుల ఆక్రందనలు, మరణాలు, గాక మానవ సంస్కారానికి కొలమానం అయినటు వంటి ప్రేమ, శాంతి, అహింసా వంటి భావాలకి చోటు లభించదు. ఇలాంటి భావాలు మనసులో కలిగతే దండయాత్ర, యుద్ధం, టెర్రరిజం లాంటి ఆలోచనలు కలగవు.

సభ్య సమాజంలో మానవ సంస్కార కొలమానం అనే దానికి అర్ధం ఇలాంటి భావాలతో ముడిపడి ఉంది అనేది అందరూ అంగీకరించే విషయం అయినప్పటికీ అభద్రతా భావం మూలంగాను, అనేక ఇతర విధానాల మూలంగాను, మానవుల శ్రమని, విజ్ఞతని ప్రపంచ మానవాళి మొత్తాన్ని అనేక సార్లు నాశనం చేయగల ఆయుధాల తయారీకి, నిల్వలకే వినియోగిస్తున్నారు. ధనిక దేశాలు, వర్ధమాన దేశాలు, నిరుపేద దేశాలు అనే తేడా లేకుండా అన్ని దేశాలు ప్రజల శ్రమని, శ్రమఫలితాన్ని రక్షణకే ఎక్కువగా కేటాయిస్తున్నారు. పేదరికం, అనారోగ్యం, ఆకలి చావులు మానవత్వాన్ని వెక్కిరిస్తునే ఉన్నాయి. ఎవరి నుండి ఎవరికి రక్షణ అదేశ ప్రజల నుండి ఈ దేశ ప్రజలకా ... లేక పేదరికం, అనారోగ్యం, ఆకలి చావుల నుండి రక్షణా ...? ఏ విధమైన రక్షణ కావాలి...?

మానవులమైన మనం ఇంకా ఎన్నో విధాల సంస్కారవంతులం కావలసిన అవసరం ఉంది. రాబోయే తరాల వారైనా నేటి బాల, బాలికలకు దండయాత్ర, యుద్ధం, టెర్రరిజం లాంటి వాటికి విరుద్ధంగా సమభావాన్ని, భద్రతా భావాన్ని కలిగించే ప్రేమ శాంతి, అహింసా లాంటి వాటి గురించి అవగాహన, సమాచారం విస్తృతమైన విశ్లేషణలతో ముందుకు నడిపించటానికి ఇంకా సంస్కారవంతులు కావటానికి నేటి ప్రపంచ మానవాళికి కావలసినది, ధన ధాన్యదుల కంటే సమస్థ వస్తు జాలం కంటే, అభివృద్ధి కంటే సంపద కంటే కూడా ప్రేమ, శాంతి అహింసా భావాలమీద పూర్తి అజమాయిషీ.

పేదరికం, అజ్ఞానం, అనారోగ్యం మీద విజయం సాధించటానికి, ప్రపంచ మానవులు ఇంకా సంస్కారవంతులు కావటానికి, జీవన విధానం భద్రతాయుతంగాను, పూర్తి స్వేచ్ఛా పూరితంగా మారటానికి రాబోయే తరాల వారికి మనం ఇవ్వగలిగింది చేయగలిగింది మనం చేద్దాం,చేయగలం అనే నమ్మకం కావాలి.

**కవరు పేజి గురించి :**

ప్రపంచ నాగరికతకు పుట్టినిల్లు ఏది ? అని మానవ జాతిని ఆలోచింపచేస్తున్న దానికి విరుగుడా అన్నట్లుగా క్రీస్తు పూర్వం 7500 సంవత్సరాల కాలం నాటిదిగా భావిస్తున్న ప్రాంతాన్ని గుజరాత్ వద్ద అరేబియా సముద్ర గర్భంలో 40మీటర్ల లోతులో మునిగి ఉన్నటు వంటి పురాతన నగరాన్ని కనుగొనటం అనేక ఊహాగానాలకి ఆస్కారం కల్పించినట్లయింది. సాగరంలో మునిగిన పురాతన నగర ప్రాంతాన్ని శాస్త్రజ్ఞులు ఆధునిక యంత్ర వాహనాలతో నూతన పద్ధతుల ద్వారా పరిశీలిస్తున్న దృశ్యాన్ని మనం కవరు పేజీ మీద చూడవచ్చు. అత్యంత ప్రాచీన నాగరికత నుండి ప్రస్తుత అత్యాధునిక మానవ వికాస క్రమంలో పాతరాతి యుగం, కొత్త రాతి యుగం, తరువాత లోహయుగం నాటికి ఆహార సేకరణ, సంచార జీవనాన్ని వదిలి వ్యవసాయం, స్థిర నివాసంతో అభివృద్ధి చెందటానికి మరియు కాలాన్ని సద్వినియోగపరచుకుంటూ క్రొత్త ఆవిష్కరణలతో కాంస్య యుగం నాటికి ధార్మిక, రాజకీయ సంప్రదాయాలతో పట్టణ జనవాసాలు వరిఢవిల్లాయి. ఆ తరువాత ఇనుప యుగంలో

సాంకేతిక విప్లవానికి తోడుగా భారీ స్థాయిలో వలసలు, వాణిజ్యాభివృద్ధి జరిగి పారిశ్రామిక విప్లవం చోటు చేసుకున్నది.

క్రీస్తు పూర్వం నుండి క్రీస్తు శకం వరకూ రాతి యుగం నుండి యంత్రయుగం వరకూ మానవ నాగరికతలో వచ్చిన పెను మార్పులను కవరు పేజీ మీద దిగువన ఉన్న వివరాల ద్వారా గమనించవచ్చు.

ఈజిప్టు నాగరికత, మెసొపటోమియన్ నాగరికత, సింధులోయ నాగరికత, చైనా నాగరికత కంటే కూడా 'కాంబియన్' నాగరికత పురాతనమైనది అనే దానికి, ఆధారాలు కనుగొనటంలో విజయం సాధిస్తారో లేదో తెలియదు కాని మానవ నాగరికతకు పుట్టినిల్లు ఏది అనే దాని కంటే కూడా మానవ వికాసానికి, అభివృద్ధికి చేయూత నిచ్చే సంస్కృతి సంప్రదాయాలు, భావ పరంపర అతి ముఖ్యమైనవి. పురాతన నాగరికత ఏదైనప్పటికీ భారతీయ భావాల వెల్లువ మాత్రం మానవ సంస్కారానికి వివేకానికి కొలమానంగా నిలిచి ప్రపంచ మానవాళికి మేలు చేస్తూ మెరుగైన జీవననానికి ఎంతో ఉపకరిస్తున్నది.

ఇప్పుడు వ్యవసాయ విప్లవం, పారిశ్రామిక విప్లవానికి తోడు సమాచార విప్లవం తోడై ప్రపంచం చిన్నదిగా మారుతూ విభిన్న మతాలవారు, విభిన్న జాతులకు చెందిన ప్రపంచ ప్రజలు నాగరికంగా దగ్గర అవుతున్నారు. ఒక మతాన్ని మరొక మతం ఒక జాతిని వేరొక జాతి సర్వనాశనం చేయటం అసంభవం అని గ్రహించిన మెజారిటీ ప్రజలు శాంతియుత సహజీవనాన్ని కోరుకుంటున్నారు అని తెలియచేయటానికి చేసిన ప్రయత్నమే ఈ పుస్తకం.

- గ్లోబల్ హ్యూమనిస్ట్ సొసైటీ
హైదరాబాద్

మొదటి భాగం

# భారతీయ భావాలు

మానవ నాగరికతకు అనేక శతాబ్దాల సుదీర్ఘచరిత్ర ఉంది. అట్లానే భారతీయ భావాలకి పదివేల సంవత్సరాల పునాది ఉంది. ఆ పునాది ఆధారంగా ఉన్నటువంటి సంస్కృతీ సంప్రదాయాలమయమే భారతీయ భావాలకి ఆధారం. భారతీయత అనే పదంలో అనేక భావాలు దాగి ఉన్నాయి. ఆ భావలు ప్రకృతిని, సమాజాన్ని, మనిషిని పరిపూర్ణత దిశగా, పరిపక్వతవైపు నడిపిస్తుఉన్నవి. భారతీయత అంటే "మహా మానవీయత" ఇంకో విధంగా చూస్తే మానవత్వంతో కూడిన జీవకారుణ్యం. ధర్మంతో కూడాన ప్రేమ, శాంతి, అహింసతో పాటు భిన్నత్వంలో ఏకత్వం. ఏకత్వంలో భిన్నత్వంతో నిండిన భావాలే భారతీయ భావాలు.

మానవ సంస్కారం, నాగరిక మానవుడు, సంపూర్ణ మానవుడు, సభ్యసమాజం అనే వాటికి మరియు ఎల్లవేళలా మెరుగైన మానవజీవనం (Quality of Life) అనే దానికి సభ్యసమాజంలో మానవ సంస్కారకొలమానం అనే దానికి పునాదిగా నిలిచినటువంటి భావాలే భారతీయభావాలు.

గ్రీస్, రోమ్‌లలో అసలు ఆలోచనలే లేని కాలం నాటికి భారత్ నుండి ఆలోచనలు, భావములు పుట్టుకువచ్చాయి. వాటి వెనుక అహింసావాదం దాగి ఉంది. ఆ భావాలే భారతీయతగా రూపొంది మిగతా మానవాళికి ఆదర్శ ప్రాయంగా నిలిచినవి.

ఆలోచనలు, భావముల ద్వారా ముఖ్యంగా అహింసావరమైన భావనలతో, సమాజాన్ని, 'మనిషి' ని మొట్టమొదటిసారిగా తట్టి లేపిన వ్యక్తి బుద్ధుడు. క్రీస్తు పూర్వం 600 సంవత్సరాలు క్రీస్తు తరువాత 600 సంవత్సరాల మధ్య ఉన్న ఆ 1200 సంవత్సరాల కాలంలోనే ఇప్పుడు ఈ భూమి మీద ఉన్నటువంటి ముఖ్యమైన మతాలు పుట్టాయి.

1. క్రీస్తు పూర్వం - బుద్ధుడి కాలం నాటికి హిందూమతం.
2. క్రీస్తుపూర్వం - 530 సంవత్సరం భౌద్ధమతం.

3. క్రీస్తుశకం - 30 సంవత్సరం జీసస్‌ని శిలువ వేయటం.

4. క్రీస్తు శకం - 622 సం. ;మహ్మాద్ ప్రవక్త

వీరు శాంతి యుత సమాజం కొరకు, మానవ వికాసం కొరకు అనేక సందేశాలు వినిపించారు. ఆ సందేశాలు ఒక మతంగా రూపొంది, మత తత్వాలుగా ఆరాధించబడుతున్నవి. ఈ దశలోనే హిందుత్వానికి, మతానికి అవినాభావ సంబంధం ఏర్పడింది. కాని భారతీయ భావాలకీ, మతానికి ఎటువంటి సంబంధమూ ఏ దశలోను కూడా లేదు.

భారతీయ భావాలలో ముఖ్యమైనవి ప్రేమ, శాంతి, అహింసలయితే వీటితో మతానికి లేక హిందూ మతానికి ఏమిటి సంబంధం. ప్రపంచం లో మొట్టమొదటి సారిగా భారతదేశంలో మతం పుట్టింది. భారతదేశం అనగానే మతం గుర్తుకు వస్తుంది. కాని భారతీయ భావాలలో మతం కూడా ఒక భాగం మాత్రమే;. భారతీయ భావాలకీ, మతానికి ఎట్లా సంబంధం లేదో అట్లాగే భారతీయ భావాలకీ, జాతీయ వాదానికి అంటే భారతజాతి అనే వాదానికి కూడా సంబంధం లేదు.

ఈ భావాలు ఏ సమాజం, ఏ వ్యక్తి అనే దానికి కాకుండా ఆ వ్యక్తి ఏ మతం వాడైనా కావచ్చు. ఆ వ్యక్తి ఏ జాతి వాడైనా కావచ్చు. అవ్యక్తి ప్రపంచంలో ఏమూలనైనా ఉండి ఉండవచ్చు. ఆ వ్యక్తి యొక్క వికాసాన్ని, పరిపూర్ణతని, పరిపూర్ణతకి కావలసిన రోజువారి జీవన విధానాన్ని, సమాజ స్థితిగతుల్ని, ప్రకృతిని దృష్టిలో ఉంచుకొని రూపుదిద్దుకొని నిరంతరం అధునాతనం అవుతున్న భావాలే భారతీయ భావాలు.

భారతీయభావాలలో ఒక శక్తి దాగి ఉండి ఒక అంతర్‌లీనమైన ప్రకృతి ధర్మం దాగి ఉంది. ప్రేమ, శాంతి, అహింసా భావాలు భారతీయ సంస్కృతిలో అంతర్‌లీనమైనటువంటి అతి ముఖ్యమైన భావాలు వీటిలో దాగిఉన్న శక్తి మానవుడిలోని "అనాగరిక" లక్షణాలను గుర్తించి రూపు మాపి నాగరిక మానవుడిగా సభ్య సమాజంలో సంస్కారవంతమైన మనిషిగా తయారు చేస్తున్నవి.

ఈ భావాలే సమాజిక మరియు కుటుంబ సూత్రాలతో పాటు ప్రకృతికి, మనిషికి విడదీయరాని అనుబంధం ఉన్నదని గుర్తించటం, ఈ గుర్తించటమే 'జీవకారుణ్యం' అనే భావానికి మూలం కావటం. మనిషితో పాటు ఈ భూమి మీద నివశిస్తున్న జీవులన్నీ కూడా సమానం అనే భావన రావటానికి ఈ గుర్తింపే కారణం.

భారతీయ భావాలలో సంస్కృతికి మూలాధారమైన సృష్టి, స్థితి, లయఅనే ప్రకృతితత్వం దాగి ఉంది. ఈ జగత్తు ప్రేమమయం. ప్రేమతో పెనవేసుకున్నదే సృష్టి. మనిషి స్థితినిగాని, సామాజిక స్థితిని గాని శాసించి నడిపించేదే శాంతి భావం. అంతమొందటం, లయ బద్ధంగా అంతమవటం పరిపూర్ణం అనే దానికి మూలం అహింసాభావం. అహింసా భావానికి మూలం అయిన ఓంశాంతి, శాంతి, శాంతిహి ! అనేది క్రీస్తు పూర్వం మూడు నాలుగు వేల సంవత్సరాల కాలంలో వేదాలలో ప్రస్తావించబడిన ప్రధానమైన భావం. మనసా, వాచా, కర్మణా ఆచరించిన భావం కూడా అని చెప్పటానికి ఆధారం అనేకులు దండెత్తి వచ్చి హింసావాదంతో దోచుకుపోవటం. భారతీయులు ఏ దేశం మీదకి దండయాత్రకి వెళ్ళక పోవటం అనేది ఒక ఉదాహరణ. పైగా అహింసా పద్ధతితో సామ్రాజ్యవాదుల్ని వెనక్కి పంపటమే కాకుండా ఇక్కడ మిగిలిఉన్న వారి పద్ధతులను, సంస్కృతిని భారతీయ సంస్కృతిలో కలుపుకోగలగటం అనేది విశాల భారతీయ భావాలలోని ఒక ప్రాధమిక విషయం.

భారతీయ భావాలలో హిందూత్వం అనేది ఒక అంతర్భాగమైన అంశం. అంతేగాని, భారతీయ భావలకీ, హిందూత్వనికి అసలు పోలికే లేదు. హిందూత్వం అనేది మతపరమైన అంశం. రాజకీయాలను హిందూత్వ వాదనలోకి లాగుతున్నారు. హిందూత్వ అనే మతపరమైన అంశాన్ని రాజకీయాలలో వాడుకోవటం జరుగుతున్నది. ఇదిమతానికి, రాజకీయానికి ఉన్నటువంటి అవినాభావ సంబంధాన్ని తెలియపరుస్తూ, ప్రజా జీవనాన్ని మత కల్లోలవైపు నడిపిస్తున్న ప్రమాదకరమైన అంశం. అయితే భారతీయ భావాలకి మతస్వార్ధం రాజకీయ స్వార్ధం వ్యతిరేకమైనవి. హిందూత్వమే భారతీయ భావాలకి పునాది అని నమ్మించే ప్రయత్నం జరుగుతున్నది. ఇది విచారించ తగిన ప్రస్తావన. పైగా భారతీయ భావాలకి సంకుచిత 'మత' పరమైన హిందూత్వ పరిధిని ఏర్పరచభూనటం అతి హేయమైన పని. సమాజంలో శాంతి భావానికి విరుద్ధమైన మతపరమైన విభజనలు ఘర్షణలకి, అహింసకి దారితీస్తాయి అనేది అనుభవ పూర్వకంగా తెలిసిన విషయం. భారతీయ భావాల వెల్లువకి సంకుచితత్వం. నియమిత పరిధులు, అభివృద్ధి నిరోధక దృక్పధాలు బద్ధశత్రువులు. ఇదే భారతీయ భావాలలో దాగి ఉన్న పరిపూర్ణ తత్వం యొక్క స్వభావం.

భారతీయ భావాలకి విరుద్ధమైన సంకుచిత పరిధిలో దేశ విభజనలు చేసి వెళ్ళిపోయిన వారి ఆలోచనలకి మూల్యం మతఘర్షణల రూపంలో చెల్లిస్తూనే ఉన్నాం. ఇది స్వార్థరాజకీయాలతో కూడిన మతపరమైన సంకుచిత పరిధిలోని ఆలోచనలు అని భారతీయ భావాల వెల్లువకి విలువనచ్చే వారు తప్పక గ్రహిస్తారు. పురాతన కాలం నుండి పరంపరగా కొనసాగుతూ వస్తున్న సాంప్రదాయాలకి అనుగుణంగా భారతీయ సంస్కృతిలో అంతర్భాగమై పోయినటువంటి విలువలతో కూడిన అనేక భావాలకి పదివేల సంవత్సరాల పునాది ఉంది అనేది వాస్తవం.

# 1. పదివేల సంవత్సరాల పునాది

ప్రపంచంలో సమకాలిక నాగరికతలుగా పిలువబడుతున్న నైలునదీ నాగరికత, సింధూనది ప్రాంత మానవ నాగరికతలను పురావస్తు పరిశోధనలతో సమన్వయపరచి, చాలా విషయాలను చరిత్రకారులు అనేక ఆధారతలో నిర్ధారించగలిగారు.

త్రవ్వకాలలో లభ్యమైనటువంటి అతిపురాతనమైన వస్తువులు, సాహిత్య సంబంధమైన ఇతిహాసాలు, సంస్కృతి, భాష, ముద్రలు మరియు చిత్రాలు మానవ నాగరిక చరిత్రకు ఆధారాలుగా చరిత్రకారులు వ్యవహరిస్తున్నారు.

ప్రపంచ పటం మీద మధ్య ఆసియా, దక్షిణ యూరప్, ఈజిప్టు, భారత ఉపఖండం వరకు విడివిడిగా జీవిస్తూ, అదనపు మిగులు ఆహారసేకరణ లేక మిగులు ఉత్పత్తి అనేది ఉన్న మేరకు కర్మకాండలకు దానినంతా వినియోగిస్తూ కరుడుకట్టిన అటవీక సమూహాలుగా మానవులు జీవనం సాగించారు. ఆ తరువాత ఆహార సేకరణ నుండి ఆహార ఉత్పత్తి, అదనపు మిగులు ఉత్పత్తి, అధిక జనాభా మూలంగా క్రొత్త ఆవాసాలు ఏర్పరచుకోవటం, తరువాత దేశంలో నదీలోయ ప్రాంతాలలో మరింత పెద్ద ఎత్తున మానవులు స్థావరాలు ఏర్పరచుకోవటం జరిగింది.

క్రీస్తు పూర్వం 5 వేల సంవత్సరాల కాలం నాటికి స్థిర నివాసం, వ్యవసాయం గృహ కుటుంబ సూత్రాలకి ప్రాధాన్యత ఏర్పడటి నాగరిక లక్షణాలు పెరిగి అటవిక లక్షణాలు తగ్గుముఖం పట్టాయి.

ఈ దశలో జరిగిన అనేక కీలక మార్పులు మానవచరిత్రను నేటికీ ప్రభావితం చేస్తున్నాయి. మానవ లక్షణాలు, జంతులక్షణాలు, నాగరిక మానవులు, అటవిక మానవులుగా రూపొంది నైలునదీ ప్రాంతమైన ఈజిప్టు నందు 'బానిస' వ్యవస్థకి దారితీస్తే, సింధూనదీ లోయ ప్రాంతమైన భారత్ నందు కుల వ్యవస్థకి దారితీసింది. ఆర్యులు, దాసులు ఇంకా అనేక వర్గాలుగా విభజించబడి నేటి కాలపు తక్కువ కులాలు, ఎక్కువ కులాల వరకూ వ్యాప్తి చెంది భారత్‌లో కుల వ్యవస్థ నేటి ఆధునిక కాలంలో కూడా దారిద్రయాన్ని, అజ్ఞానాన్ని పెంచిపోషిస్తోంది.

సింధూ నది పరివాహక ప్రాంతాలలోని మొహంజదారో, హరప్పా నాగరికత క్రీ.పూ. 7000-6000 సంవత్సరాల మధ్య కాలంలో ప్రారంభం అయి ఉంటుందని చెప్పటానికి ఆధారం సింధులోయలోని మొహగర్ ప్రాంతంలో బయిల్పడిన అవశేషాలు, వాటి కార్బన్ - 14విశ్లేషణా పద్ధతి ఫలితాలు. సమకాలిక నదీలోయ నాగరికతలైన ఈజిప్టు, మెసపటోమియాకు, సింధూ నాగరికత తో వర్తక సంబంధాలు ఉండేవని, బహరైన్ దీవిలోని రేవు ద్వారా సింధూనాగరిక సరుకులైన దంతం, రాగి, నెమళ్ల, కోతులు, సముద్రపు ముత్యాలు, వస్త్రాలు ఎగుమతి చేసినట్లు మెసపటోమియాలో దొరికిన మట్టి ఫలకాలు (Clay- Tab-lets ) మీద ఉన్న బొమ్మల గుర్తులను బట్టి అర్థం చేసుకున్న విషయం, సింధునాగరిక ప్రజలు దిగుమతి చేసుకున్నట్లుగాని, ఒకవేళ చేసుకున్నట్లయితే సరుకు ఏమిటని గాని తెలియదు.

సింధూనాగరిక లిపిని చదవగలగటం అనేది ప్రశ్నగా మిగిలిపోయిన విషయమైనా ఎగుమతి చేసిన సరుకులు మూటలమీద ముద్రల ఆధారంగా "కుదురు" చిహ్నాలు ఇంకా అనేక మాంత్రిక స్వభావాన్ని ఆపాదించటం జరిగింది. సింధూనది లోయ నేల మట్టం, వరదలు, నీటి ప్రవాహ వేగం మూలంగా సుమారు 50 అడుగులు పెరిగినట్లుగా హరప్పా, మొహంజోదారో త్రవ్వకాలను బట్టి భావిస్తే అకాలం క్రీస్తు పూర్వం 3000- 1750 అని చరిత్ర విశ్లేషకుల నిర్ధారణ.

ఈ కాలంలో హరప్పా, మొహంజాదారోలలో ఒక వర్తకుల వర్గం ఉన్నట్లు ఆ వర్తకులు సింధూలోయకు దూరంగా ఉన్నటువంటి ఆటవిక తెగల నుండి దంతం, నెమళ్ళు, కోతులు, ముత్యాలు మొదలైనవి

సేకరించి ఎగుమతి చేసే వారని అర్థం అవుతున్న విషయం అటవిక తెగల నుండి వస్తువులు సేకరించినట్లుగా అప్పటి పట్టణాల పరిసర గ్రామీణుల నుండి వ్యవసాయ ఉత్పత్తులు, వస్త్రాలు మొదలైన వాటిని సేకరించి ఎగుమతి చేసేవారని, సేకరించిన వాటిని మరియు అదనపు ఉత్పత్తిని ఆహార గిడ్డంగులలో నిలువ ఉంచిన ఆధారాలు హరప్పా మొహంజోదారో త్రవ్వకాలలో లభ్యం అయ్యాయి.

వస్తు మార్పిడి, బలవంతపు వస్తుసేకరణ లోని వ్యత్యాసం, అన్యాయం, దోపిడీ ఆ తరువాత కాలంలో అనేక వర్గాలు ఏర్పడటానికి, మతానికి మరో రంగుని అపాదించడానికి మార్గం ఏర్పరచగలిగింది.

నాగరికులు, అనాగరికులు, తక్కువ కులం, ఎక్కువ కులం, మాంసాహారులు, శాఖాహారులు, ఆర్యులు, ద్రావిడులు ఇంకా అనేక విభజనలు జరగటానికి మూలం దోపిడీ, 'వర్గ' దోపిడీ అనేది ముఖ్యమైన విషయం.

మతానికి మరో రంగు ను అపాదించవలసిన అవసరం ఏర్పడటం అలాంటి అవసరాలలో ముఖ్యమైనది. అదనపు వ్యవసాయ ఉత్పత్తులను, ఇతర వస్తువులను సేకరించటానికి దోపిడీని కొనసాగించటానికి ఒక వర్గం, దోపిడీ వర్గం లేక పాలక వర్గం మతాన్ని తమ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించి అమాయకులను తేలికగా దోపిడీ చేయగలగటం అనేది మతానికి పూచిన మరో రంగు. శ్రామిక వర్గం లేక అదనపు ఉత్పత్తి దారులు తమ అదనపు ఉత్పత్తిని దోపిడీదారులకు గాని, దోపిడీ వర్గానికి గాని లేక పాలక వర్గానికి గాని అందజేయకపోతే "అద్భుత శక్తులు" నాశనం చేస్తాయని నమ్మించే మతం.

బల ప్రయోగం, మతం ఈ రెండింటితో దోపిడీని తీవ్రతరం చేయగలిగారు. దోపిడీ ఎప్పుడయితే తీవ్రతరం అయిందో అప్పుడు మానవ సమూహాలలో మానవ నాగరికతలో విభజనలు అంతకంటే తీవ్రతరం అయినాయి. ఈ విభజనలు అనేక రూపాలు దాల్చినవి. ఈ విభజనలో ఒక వర్గం తమని తాము " ఆర్య వర్గంగా" [1] గా పిలుచుకోవటం, ఇతరులచేత ఆర్యవర్గంగా పిలువబడటం జరిగింది.

1. మానవాళిని సరవర్గాలుగా (RACE) విభజించటం అలవాటుగా ఉండేది అలాంటి ఒక వర్గం ఆర్యవర్గం.

తరువాత కాలంలో "ఆర్యజాతి"గా రూపం దాల్చటానికి అనేక పరిస్థితుల కారణం అయ్యాయి.

క్రీస్తు పూర్వం 8000-7000 సంవత్సరాల మధ్య పడమటి ఆసియా లోని చిన్న చిన్న నీటి వనరుల దగ్గర ప్రారంభమైన మానవ మనుగడ పెరిగి, విస్తరించి, స్థిరపడి, వ్యవసాయంతో నాగరికులై ఒక వర్గంగా రూపొందటానికి సుమారు 10 వేల సంవత్సరాలు పట్టింది.

ఆర్య శబ్దానికి అసలు అర్థం జాతికానేకాదు. అట్లానే ఒక వర్గం కూడా కాదు. దీనికి ముందు పశుపోషకులైన సంచార గణాలు ఆర్యులుగా తమని తాము పిలుచుకొనక ముందు వీరు లాటిన్, గ్రీకు సంస్కృతం మాట్లాడేవారు. తల్లి, తండ్రి, అన్న మొదలైన చాలా మాటలకి సారూప్యం, భాషలలో పోలిక ఉంటే ఒకే మూలం నుండి వచ్చిన వారుగా సన్నిహితులుగా బావించాలి అంటారు. చరిత్ర కారులు.

లాటిన్, గ్రీక్, సంస్కృతం మాట్లాడే ఈ లాంటి పశుపోషక సంచార గణాలు పడమటి ఆసియా నుండి భారత ఉపఖండం వరకూ అనేకం ఉండేవని అవి క్రీస్తు పూర్వం 2000 సంవత్సరం నాటికి వ్యవసాయంతో స్థిరనివాసంతో నాగరిక స్థావరాలు ఏర్పరచుకున్నాయని అటువంటి వాటిలో సింధూ నాగరికత ఒకటని, సమకాలీన మెసపటోమియా, ఈజిప్టు నాగరికతలు కూడా ఉండేవని వీరు కూడా లాటిన్, గ్రీక్, సంస్కృతం మాట్లాడేవారని చారిత్రిక ఆధారాలు చెబుతున్నవి.

దీనిని బట్టి 'ఆర్య' శబ్దానికి మూలం కోసం ఆర్యజాతికి పూర్వీకులు ఎవరని వెదకటంలో అర్థం లేదు. కాని ఆటవిక మానవుడి నుండి నాగరిక మానవుడి ప్రయాణం ఎట్లా జరిగిందో కీలకమైన వ్యవస్థలు ఉత్పత్తులు, ఆవిష్కరణలు ఎట్లా జరిగినాయో ఈ క్రింది పట్టిక బట్టి మనం గమనించవచ్చు.

భారతీయ భావాలకి పదివేల సంవత్సరాల పునాది అని చెప్పుకోవటానికి అనేక సాంస్కృతికమైన, చారిత్రికమైన, మతపరమైన మరియు "మానవీయ" విలువల ఆధారాలు అనేకం గమనించవచ్చు. అయితే ఈ భావాల వెల్లువకి మూలమూ ఆధారాలు అయిన ప్రాచీన భారత మానవ సమూహాలు, ఆ సమూహాల కదలికలు, దశలు, అభివృద్ధి, ఘర్షణలు ఏవిధంగా జరిగినాయి అనే దానికి అటువంటి పరిశీలనకు కావలసినవి ఆనాటి ప్రజల జీవన విధానం,పనిముట్లు, సమాజస్థితి, ఆటవిక సమాజం నుండి ఆధునిక సమాజం వైపు పయినించటానికి,

అభివృద్ధికి మూలం అయిన "గ్రామం" వరకు ఎట్లా మార్పు చెందుతూ అభివృద్ధి చెందినదో కూడా మనం గమనించవచ్చు.

## వ్యవస్థలు - ఉత్పత్తులు - ఆవిష్కరణలు

| కాలం క్రీస్తుపూర్వం | వ్యవస్థలు | వృత్తి-ఉత్పత్తి | నివాసం-ఆవిష్కరణలు |
|---|---|---|---|
| 10,000-7000 | ఆటవిక వ్యవస్థ | వేట | కొండగృహాలు, చెట్టు తొర్రలు |
| 7000-5000 | పశుపోషక,సంచార వ్యవస్థలు. స్థిర నివాసం వైపుచూపు | ఆహార సేకరణ నుండి ఆహార ఉత్పత్తి వైపు చూపు | "విల్లు" ఆవిష్కరణ |
| 5000-3000 | స్థిరనివాసం గృహ, కుటుంబ వ్యవస్థలు | వ్యవసాయఉత్పత్తి అదనపు మిగులు ఉత్పత్తులు | చక్రం ఆవిష్కరణ, గృహ కుటుంబ సూత్రాలు, వేదాలకి పునాది. |
| 3000-1000 | గ్రామవ్యవస్థలు, కులవ్యవస్థలు మత వ్యవస్థలు | వ్యవసాయం వస్తుమార్పిడి ఎగుమతివ్యాపారం | వేదాలు, ఆరోగ్య సూత్రాలు,ఆయుర్వేదం సామాజిక సూత్రాలు. |
| 1000- 500 | రాజరిక వ్యవస్థలు యుద్ధవ్యవస్థలు | వ్యాపారం, వస్తు ఉత్పత్తి | ఉపనిషత్తులు, ప్రయాణసాధనాలు |
| 500 - 100 | నాగరిక వ్యవస్థలు | యంత్రాల రూప కల్పన, తయారి | భౌద్ధమతం |

ప్రాచీన భారత మానవ సమాజంలోని అనేక మార్పులు, దశలు వ్యవసాయంతో మొదలై, స్థిరనివాసం కొరకు కొట్టాలు ఏర్పరచుకొని, వ్యవసాయ పనిముట్లను మెరుగుపరచుకుంటూ ఒక గ్రామంగా, వ్యవసాయ స్వయం పోషక గ్రామంగా రూపొందటానికి ముందు అనేక దశలు అయిన ఆటవిక సమూహాలు, పశుపోషక సమూహాలు, చివరికి ఆహార ఉత్పత్తితో స్వయం పాలిత గ్రామ వ్యవస్థ ఏర్పడింది. నేటికి ఈ గ్రామ వ్యవస్థ ఆధారంగానే భారతదేశ జనాభాలో 90% ప్రజలు గ్రామాలలో నివసిస్తున్నారు.

| ప్రాచీన భారత మానవ సమూహాలు | | | |
|---|---|---|---|
| జీవన విధానం | మొదటి దశ ఆటవిక సమూహాలు | రెండవ దశ పశుపోషక సమూహాలు | మూడవ దశ ఆహార ఉత్పత్తి సమూహాలు |
| ఆహారం | ఆహారసేకరణ | ఆహారసేకరణ నుండి ఆహార ఉత్పత్తికి ప్రయత్నాలు | ఆహార ఉత్పత్తి, మిగులుఆహార ఉత్పత్తి |
| పనిముట్లు<br>మొ. | తక్కువ పనిముట్లు తట్టలు, బుట్టలు | తట్టలు, బుట్టలు కుండలు పశువులకొట్టాలు, కొడవలి,గొడ్డలి | అనేక పనిముట్లకి తోడు నాగళ్ళ పారలు గునపాలు |
| సమాజస్థితి | ఆటవిక సమాజం పూర్తి మాం-సాహారులు | పశుపోషణ, సంచార సమాజం మాంసాహారలు - శాఖాహారులు | గ్రామ సమాజం స్థిర నివాసం మాంసాహారులు శాఖాహారులు, సురపానం.జూదం |
| ఆవిష్కరణ | | కొట్టం[2]గదులు[3] | గామం[4] స్వయం పోషక గ్రామం |
| ఘర్షణలు | | ఘర్షణకి మూలం సంచార జీవనం పశువులు. | మిగులు ఉత్పత్తి పంపిణీ, పనిముట్లు,నీరు, అతివృష్టి, అనావృష్టి భూమి సారవంతమైన భూమి, అధికారంలో వాటా |

**1. నాగలి :** నాగలి అనే పని ముట్టుతోనే "నాగరిక సమాజం" అనే పదం మానవ సమాజం యొక్క రూపురేఖల్లో మార్పు, అదనపు ఉత్పత్తి సాధ్యం అయింది. నాగలి అంటే భూమిని దున్నే పరికరం.

**2. కొట్టం :** పశువులను బంధించి ఉంచటానికి రాళ్ళతో, మట్టితో నిర్మించిన వలయాకారపు గొడ దానికి ఒక ద్వారం

**3. గది :** గోడ పదంతో వచ్చినదే గది. చుట్టూ రాళ్ళతో, మట్టితో గోడ నిర్మించి పై కప్పు మూసివేస్తే 'గది' అయింది. మానవుడి మొట్టమొదటి స్థిర నివాసపు ఆనవాళ్ళు ఈ కొట్టాయి గదులే.

**4. గ్రామం :** గోడతో మొదలై, గోడగదిగాను, కొన్ని గదులు, గృహంగాను, కొన్ని గృహాల సముదాయం "గ్రామం" గాను కాలానుగుణంగా మార్పు చెందినది. మానవుడు సంచార జీవనం వదిలి కొన్ని కుటుంబాలు కలసి స్థిరంగా ఒకచోట ఉండేందుకు ఏర్పరచుకున్న గృహాల సముదాయమే గ్రామం.

**5. భారతదేశం :** పట్టికలో పేర్కొన్న మూడు దశల యొక్క కొనసాగింపే భారతదేశం యొక్క రూపురేఖలు. గ్రామాలు, పట్టణాలుగాను, పట్టణాలు మహానగరాలుగాను అధిక జనాభా మూలకంగా మార్పు చెందినవి. గ్రామ వ్యవస్థ మాత్రం సుస్థిరంగా ఉంది.

**6. రామాయణం:** మొదటి రెండు దశల మధ్య ఘర్షణ, వైరం, పోరు యొక్క ప్రతిరూపం రామాయణం. గృహ కుటుంబ సూత్రాలు సామాజిక కట్టుబాట్లు, రాజరిక సూత్రాల కొరకు, ఆదర్శ సమాజం (రామరాజ్యం) కొరకు విస్తృతపరచి, విస్తరింప చేసిన మహాకావ్యం.

**7. మహాభారతం:** మూడు దశల యొక్క త్రికోణ ఘర్షణ ప్రతిరూపమే మహాభారతం. నాగ గణాలు, అమ్మ గణాలకి చెందిన ఆటవికులకి పశుపోషకులైన యాదవ గణాలకి, వ్యవసాయపు మిగులు ఉత్పత్తి, అధిక సారవంతమైన

భూమితో రాజులైన ఆర్య గణాలకి మధ్య జరిగిన పోరు యొక్క ప్రతిరూపమే కురుక్షేత్రం.

**8. కులవ్యవస్థ :** మూడు దశల త్రికోణ ఘర్షణ యొక్క ప్రతిరూపం భారతదేశంలో 'కుల' వ్యవస్థకి దారితీస్తే ఈజిప్టు, బాబిలోనియా, యూరప్, దేశాలలో 'బానిస' వ్యవస్థకి దారితీసింది.

**9. బుద్ధుడు - - క్రీస్తు** ఒకరు కుల వ్యవస్థ మీద అనాగరిక హింసా ప్రవృత్తి మీద పోరు చేస్తే మరొకరు ధారుణమైన నికృష్టరూపంలో ఉన్నటువంటి బానిన వ్యవస్థ మీద పోరుచేసిన సంఘసంస్కరలు. ఒకరు "బుద్ధి" జీవి అయితే మరొకరు కరుణామయుడు. అయితే గ్రామాలు బుద్ధిడి కాలం నాటికి మతపరంగా అతి జుగుత్సాకరమైన కర్మకాండతో జీవహింనతో వశుబలితో ఆఖరికి "నరబలి" తో మూఢనమ్మకాలతో నిండి ఉండేది. బుద్ధుడు ఈ కర్మకాండని జీవహింననీ చూని చలించిపోయి "అహింసా" మార్గాన్ని ప్రపంచ మానవాళికి అందించిన మొట్టమొదటి ఆధునిక మానవుడు మరియు ఆధునిక నాగరికుడు. ప్రపంచంలో మతానికి నాంది పలికిన ప్రబోధకుడు కూడా బుద్ధుడుకావడం విశేషం అయితే ఆతరువాత కాలంలో క్రీస్తు, మహామ్మద్‌ప్రవక్త లాంటి అతి ఆధునిక భావాలు గల నాకరిక ప్రభోధకులు అవిర్భవించి ప్రపంచ మానశాళిని తట్టి మేల్కొల్పటం జరిగింది.

ప్రపంచ మానవాళిని నాగరికుల్ని చేయుటంలో బుద్ధుడికి, ఏసుక్రీస్తుకి చాలా పోలికలు మనం గమనించవచ్చు. అట్లానే భౌద్ధమతానికి, క్రైస్తవ మతానికీ గల దగ్గరి పద్ధతులను, విశ్వాసాలను ఈ క్రిందివిధంగా మనం పోల్చుకొని చూడవచ్చు.

## క్రైస్తవానికి భౌద్ధమే ఆధారామా ? పోలికలు

బుద్ధునికి క్రీస్తుకి మధ్య వీరిద్దరి "బోధన" ల మధ్య సాధృశ్యం

1. బుద్ధుడు తపస్సులో ఉన్నపుడు మారుడు అతనిని అనేక విధాల ప్రలోభపెట్టాడు. రాజ్యాలను ఇస్తానన్నాడు తన అందమైన కూతుళ్ళ ను ఆశపెట్టాడు అయినా బుద్ధుడు చలించలేదు. ఇది లలిత విస్తరణలో ఉంది.

1. ఇదే విధంగా క్రీస్తును సైతాను అనేక విధాలుగా ఇబ్బందిపెట్టాడు. అయినా క్రీస్తు చలించలేదు.

2. బౌద్ధ సన్యాసి తనతో పాటు ఎప్పుడూ ధరించే రుద్రాక్షమాల

2. కాథలిక్ రుద్రాక్షమాల ప్రార్థనా గుచ్ఛం.

3. క్రీస్తుకు 500 సం. పూర్వం బుద్ధుడు తన సన్యాసులను (బిక్కులను) తమ జోలెల్లో ఏమీ ఉంచుకోకండి అని ఆదేశించాడు.

3. క్రీస్తు సన్యాసులను ఇలా ఆదేశించాడు. మీరు ఎవరూ కూడా మీమీ జోలెల్లో వెండి,బంగారం ఉంచుకోకండి. రెండో బట్టలజత, చెప్పుల జత కూడా ఉంచుకోరాదు.

4. తొలుదొల్తగా బౌద్ధం పుచ్చుకున్న 30 మందిని ఉద్దేశించి "రండి నన్ను అనుసరించండి" అని ప్రబోధించిన వెంటనే ఉన్న పళాన లేచి ఎక్కడవి అక్కడే వదిలివేసి ఆయనను అనుసరించారు.

4. క్రీస్తుకూడా ఇలాగే పీటర్‌ని, జాబీడీ కొడుకులను తనను అనుసరించ వలసినదిగా ఆదేశించాడు.

5. అందులంతా బారుతీర్చి నిలబడితే, అందరికంటే ముందున్న వాడు మిగతా వారికి దారిచూపలేడు. మధ్యవాడు దారి చూపలేడు చివరివాడు దారిచూపలేడు అని బుద్ధుడు పలికినాడు. •

5. క్రీస్తు ఇదే మాట చెప్పాడు అంధుడు ఎవ్వరికీ దారి చూపలేడు. బుద్ధని జీవితంలో జరిగిన అనేక అద్భుత సంఘటనలు బైబిల్ నూతన నిబంధనల గ్రంథంలో కానవస్తాయి.

6. విశ్వాసం వరదను దాటిస్తుంది. జ్ఞానం ఒడ్డు చేరుస్తుంది.

6. విశ్వాసం ఒడ్డుచేరుస్తుందని క్రీస్తు చెప్పాడు.

7. బుద్ధుడు తన బోధనలను చిన్న చిన్న రూపక నీతి కథలలో చెప్పాడు. ముక్తహస్త పుత్రుని కథ (దుబారా

7. క్రీస్తు The Story of Prod - gal son అనే కథను నూతన నిబంధనల గ్రంథంలో చూస్తాము.

చేసిన కొడుకు కధ) లాంటివి

| | |
|---|---|
| 8. మరణ శోకంలో ఉన్న స్త్రీ పుత్రుని శవాన్ని తీసుకువచ్చి, బుద్ధుని ముందుంచి బ్రతికించమని ప్రార్ధిం చింది. బుద్ధుడు ఆ స్త్రీతో ప్రక్క గ్రామానికి వెళ్ళి ఎవరి ఇంట ఎప్పుడూ, ఎవరూ మరణించ లేదో అటువంటి ఇంటి నుంచి చారెడు 'నువ్వులు' పట్టుకురా ఆ నువ్వులతో నీ కుమారుని బ్రతికిస్తాను అని చెప్పాడు. వట్టి చేతులతో తిరిగి వచ్చి ఆస్త్రీ మరణం తధ్యం దుఃఖం తధ్యం' అని తెలుసుకున్నాను. స్వామీ అని చెప్పి బౌద్ధం స్వీకరించింది. | 8. ఇలాంటి సంఘటన క్రీస్తుకు ఎదురైంది. ఆయన బుద్ధుని లాగా నువ్వులు తెమ్మని చెప్పి జ్ఞానోదయం కలిగించాడు. |
| 9. వేషధారణలో కూడా బౌద్ధులకు, కాథలికలకు చాలా పోలిక ఉంది. ఇద్దరూ తెల్ల వస్త్రాలనే ధరించారు. | 9. ఇసీనులు, తొలి క్రైస్తవులు తెల్లని వస్త్రాలనే ధరించారు. |
| 10. బుద్ధుడు, మానవుడుగా, దేవుడుగా గుర్తించబడ్డాడు. | 10. క్రీస్తు కూడా అంతే, రోమన్ కాథలిక్ చర్చికి, టిబెటన్ బౌద్ధంకు మనాది, కర్మకాండ విషయంలో ఎంతో సామ్యం ఉంది. దుస్తుల ధారణలో పోలిక ఉంది. |
| 11. బౌద్ధ రామాలలో భిక్షుక అధికారిక శ్రేణిలో రోమన్ కాథలిక్ అధికారిక శ్రేణికి మధ్య చాలా పోలిక ఉంది. | 11. అధికారిక శ్రేణికి, దుస్తుల విషయంలో చాలా పోలిక ఉండటం. |
| 12. బౌద్ధులు బ్రహ్మచర్యాన్ని దారిద్ర్యాన్ని నిగ్రహాన్ని, విధేయతను పాటిస్తామని ప్రతిన పూనడం. | 12. కాథలిక్కులు ఇలానే ప్రతిజ్ఞ చేస్తారు. |

| | |
|---|---|
| 13. భౌద్ధులు, త్యాగాలు, ప్రార్ధనలు, దానాలు చేస్తారు. | 13. కాథలిక్కులు కూడా అంతే. |
| 14. బౌద్ధ అరామాల నిర్వహణా రూపం చర్చి నిర్వహణ రూపంలో పోలిక ఉంది. | 14. క్రైస్తవ కాన్వెంట్ నిర్వహణ రూపం బౌద్ధం నించి స్వీకరించారు. (బ్రదర్,ఫాదర్ మొదలైన పదాలు భౌద్ధం నుంచే క్రైస్తవం స్వీకరించింది. |

భారత మానవ నాగరిక సమాజ విస్తరణకి మూలమూ, ఆధారమూ అయినటువంటి వ్యాపార విస్తరణ మరియు బౌద్ధమత విస్తరణ ఈ రెండూ కూడా ఒకరిమీద మరొకరు అధారపడినటువంటి వారు భౌద్ధమత బిక్షువులు అవసరాలకి తగినట్టుగా వ్యాపార వర్గాలు నిర్మాణాలు సాగించేవారు. మార్గ మధ్యమునందు విరామం కొరకు కొండలు తొలిచి, గుహాలు బౌద్ధారామాలు నిర్మించారు. ఆలయ నిర్మాణాల ద్వారా వ్యాపారము విస్తరించింది. బౌద్ధమతమూ విస్తరించింది. కర్మకాండ ఏ ప్రాంతంలో అయితే ఎక్కువగా ఉండేదో బౌద్ధబిక్షువులు ముందుగా ఆ ప్రాంతాన్నే ఎన్నుకొనేవారు. కర్మకాండకు మూఢనమ్మకాలకీ మూల కారణం అజ్ఞానమే అనేది ఇప్పుడు అందరికీ తెలిసిన విషయం. కానీ బుద్ధుడి కాలం నాటికి అది ఆచారం. ఇలాంటి అనేక సాంఘీక దురాచారాలను రూపుమాపటానికి ప్రయత్నించిన వారే తరువాత కాలంలో క్రీస్తు,మహ్మాద్, ప్రవక్తలు.

కర్మకాండ, జీవ హింస కంటే కూడా ఇంకా ధారుణం, అతిహేయంగా, అనాగరికంగా ఉండే "బానిస" వ్యవస్థమీద పోరు చేసి అనేక చిత్ర హింసలికి గురై కూడా, చిత్ర హింసలు పెట్టిన వాళ్ళు అజ్ఞానులు వారిని కరుణించమని ప్రభోదించిన మహాకరుణామయుమైన మానవీయ విలువల కొరకు పోరాడిన నాగరికుడు ఏసుక్రీస్తు.

మానవులను మానవజాతిని నాగరికుల్ని చేయటం కొరకు ప్రచారం మొదలు పెట్టిన ప్రబోధకులు వారి మార్గాన్ని వారు ఎంచుకొని వారి అనుచరుల ద్వారా జ్ఞానాన్ని అజ్ఞానులకు వంచిపెట్టినారు. ఈ మార్గాలు తరువాత కాలంలో మత ప్రచార మార్గాలు, వ్యాపార విస్తరణా మార్గాలుగా

పేరొందినవి. ఇటు వంటి మార్గాలే భారత నాగరిక సమాజ విస్తరణకి మూలంగా మారినవి.

**భారత మానవ నాగరిక విస్తరణ :**

| ఉత్తర మార్గం | దక్షిణమార్గం | |
|---|---|---|
| 1. ఉత్తర పథమార్గం గంగాయమునా నది నీటి మార్గం | 2. వ్యాపారవిస్తరణ మార్గం ఎ. శ్రావస్తి నుండి పైఠాన్ రాక | 3. భౌద్ధమత ప్రచార మార్గం ఎ. జున్నార్, కార్లె, నాసిక్, అజంతా ప్రఖ్యాతమైనవి. |
| వాయువ్య పంజాబు నుండి తూర్పున బీహార్ దాకా వ్యాపించిన మార్గం | బి. దక్షిణ భారత దేశం నైసర్గికంగా ఎత్తయిన దక్కన్ పీఠ భూమి సముద్రతీర ప్రాంతం | బి. భాజా, జేడా, కరాడ్, కొండాణే, రాణాళే, కర్సాంబ్లె కన్హేరి, మొదలైనవి. |

1. ఉత్తరావధం రాజ్‌గిరి నుండి ఉత్తరదిశలో కపిలవస్తు స్రావస్తి పట్టణాల మీదుగా తక్షశిల చేరుకుంది

2. దక్షిణాపధం శ్రావస్తి నుండి నిలువుగా దక్షిణానికి వెళ్ళి గంగా, యమునా లోయలలోని అయోధ్య, కౌశాంబి, ప్రాంతాలను చేరి అక్కడి నుండి పడమటి దిక్కుగా ప్రయాణించి వింధ్యపర్వతాల గుండా ఉజ్జయిని చేరుకుని ఉజ్జయిని నుండి దక్షిణానికి ప్రయాణించి నర్మదా, తపతీ నదులను దాటి గోదావరి తీరాన ప్రస్తుతం మహారాష్ట్రలో వున్న పైఠాన్ చేరుకుంది.

3. ఉత్తరావదానికి దక్షిణా పధానికి జంక్షన్‌గా ఉన్న శ్రావస్తి కోసలుల మొట్టమొదట రాజధాని అది నేపాల్‌సరిహద్దు మీద ఉంది.

4. కోసలులు గంగా యమునా లోయలను వ్యవసాయ యోగ్యం చేసిన తరువాత తమ రాజధానిని శ్రావస్థి నుండి దక్షిణానికి నదీతీరాన ఉన్న అయోధ్య కు మార్చారు.

5. మగధ రాజధాని రాజ్‌గిరి నుండి నదీతీర పట్టణమైన పాటలీపుత్రానికి అంటే పాట్నాకు తరలింది.

6. మద్ర, గాంధార, కాంబోజి, రాజ్యాలలో వర్ణవ్యవస్థ పాటించలేదు. ఒకడు పౌరోహిత్యం చేస్తే వాడి తమ్ముడు వ్యవసాయం చేస్తాడు. మరొకడు సైనికుడు, మరొకడు మంగలిగాను ఉండటం, స్త్రీలు విచ్చలి విడిగా ప్రవర్తించటం. మగ వాళ్ళతో సమంగా మద్యం త్రాగడం, మాంసం తినడం, బహిరంగంగా నాట్యం చేయటం దర్మం యొక్క అతి క్రమణగా గంగా యమున ప్రాంత ఆర్యులు, పడమటి సింధూ, పంజాబు ప్రాంత ఆర్యులను అన్నార్యులుగా చూడడటం జరిగింది. వాళ్ళు పాటిస్తున్న ధర్మాలు అధర్మంగాను అనాగరికంగాను భావించటం మూలంగా వైరం పెరుగుతూ పోయింది.

7. పర్షియా, మగధరాజ్యాల మంధ్య మారకపు కేంద్రంగా ఉండిన తక్షశిల మౌర్య సామ్రాజ్యంలో ఒక మారుమూల పట్టణం అయింది. మౌర్యుల కాలానికి వర్తకం విస్తరించింది. కాని వర్తక శ్రేణులు దెబ్బతిన్నాయి. క్రమంగా తక్షశిల తమ ప్రముఖస్థానాన్ని కోల్పోయింది.

8. ఉత్పత్తి శక్తులలో మార్పులు రావాలంటే ఒకటి ఇత్పత్తి సంబంధాలలో మరొకటి సామాజిక నిర్మాణంలో మార్పు అవసరం అయింది. కొత్త సామాజిక నిర్మాణం, ధర్మ సూక్తులు, నీతి సూత్రాలు, వర్ణవ్యవస్థ అవసరంగా మారింది. దీనికి భౌద్ధం, బ్రాహ్మణం రెండూ కృషి చేసాయి.

9. భౌద్ధం, బ్రాహ్మణీకం రెండూ కూడా కేవలం మతాలుగా కాక, సామాజిక నిర్మాణ సూత్రాలను నీతి నియమాలను తమలో నిక్షిప్తం చేసుకున్న ప్రాపంచిక దృక్పధాలుగా చెలామణి అయ్యాయి.

10. ఉత్తర భారతదేశపు వ్యవసాయక వర్గ సమాజం, దక్షిణ భారతదేశపు ఆటవికులను వ్యవసాయకులను చేసింది. వర్గ విభజన, వర్ణ వ్యవస్థ కర్మకాండ, నీతినియమాలు ఇక్కడ ప్రవేశపెట్టబడ్డాయి. అదే సమయంలో అటవీకుల పూజలు, అచారాలు కొనసాగుతూ సమ్మేళనం చెందుతూ వచ్చాయి. ఈ సమ్మేళన విధానమే ఆర్యులు ద్రావిడులుగా పిలవటానికి పునాది.

భారతీయభావాలకి పదివేల సంవత్సరాల పునాది ఎట్లానో ప్రాచీన భారతీయుల నుండి అధునాతన భారతీయు దాకా అచార వ్యవహారాలని, సంస్కృతిని పెంచి పోషించటానికి కృషి చేస్తునే ఉన్నారు. అధునిక



సుందరయ్య గ్రంథాలయ
A C. No. 83484

కాలం నాటికి మధ్య ఆసియా నుండి మరియు ఇతర ప్రాంతాల నుండి అనేకులు భారతదేశపు నలు మూలలకి, భారతీయ జీవన విధానంలోకి ప్రవేశించినప్పటికీ, భారతీయ భావాల వెల్లువకి మూలమైన పునాదులను కదిలించలేక పోయారు.

దండయాత్రలు, యుద్ధాలు, ఆక్రమణలు, దురాక్రమణలు ఇవేమీ కూడా ప్రేమ, శాంతి. అహింస, అనే భావాల వెల్లువని కదిలించలేకపోయాయి. పైగా బుద్ధయిజం లాంటి అహింసా వాదం వ్యాప్తి చెందుతూ చుట్టూ ఉన్న ఇతర దేశాలకు చేరింది. గ్రీకులు, మహ్మదీయులు, ఆంగ్లేయులు, పోర్చుగ్రీసువారు, డచ్చివారు, ఫ్రెంచి వారు ఇంకా అనేకులు భారతదేశం మీదకి దండెత్తి వచ్చారు. క్రీస్తు పూర్వం 326లో అలెగ్జాండర్ యూరప్ నుండి భారతదేశానికి భూమార్గాన్ని తెలిసిన తరువాత క్రీస్తు శకం 200 వరకు సుదీర్ఘ కాలం పాటు ఒక ఉప్పెనలాగ మధ్య ఆసియా నుండి, యూరప్ నుండి భారతదేశీయ మైదానాల్లోకి వలస రావటానికి మార్గం సుగమం అయింది. ఆ తరువాత క్రీస్తు శకం 712 నాటికి మహ్మదీయుల దండయాత్ర మొదలై సుదీర్ఘ కాలం పాటు కొనసాగింది. అప్పటికి అనేక మంది సామంతులు, రాజులు, మహారాజులు, భారతీయ భూభాగాన్ని ఏలుతూ ఉండేవారు. వీరందరూ సర్వస్వతంత్రులు, స్వతంత్ర భావాలు కలవారు. ఈ సామంతులు, రాజులు, మహారాజులు, రాజ వంశాలే భారతీయ భావ జాలానికి సంస్కృతికి, సాంప్రదాయానికి వారసులుగా ఉండి భావితరాల వారికి ఆదర్శాలను అందిస్తూ వచ్చారు

16వ శతాబ్దం ప్రారంభంలో ఇంగ్లీషు వారు ఈస్ట్ ఇండియా కంపెనీ తరుపున " సూరత్" లో ఒక కంపెనీని పెట్టుకోవటానికి జహంగీర్ బాదుషా దగ్గర అంగీకార పత్రం పొందగలిగారు. ఆ తరువాత 100 సంవత్సరాల కాలంలో మద్రాసు, బొంబాయి, కలకత్తా, మచిలీపట్టణం, బెంగుళూరు, హుగ్లీ, పాట్నా, ఆగ్రా, బరోడా, అహ్మదాబాద్ ఇంకా అనేక ప్రాంతాలలో తమ కంపెనీలని తెరచి, నివాసాలు ఏర్పరచుకోగలిగారు.

ఇదే కాలంలో పోర్చుగ్రీసువారు, డచ్చివారు, ఫ్రెంచివారు తమ కంపెనీలని స్థాపించి అనేక ప్రాంతాలలో నివాసాలు ఏర్పరచుకోగలిగారు. ఆయా కంపెనీలకు కావలసిన ముడిసరుకులు ముఖ్యంగా కార్మికులు, కర్షకులు, పుష్కలంగా లభ్యమవటం ఒక కారణం కాగా ఇంకో కారణం

యంత్ర సామగ్రి దిగుమతి చేసుకోవటం తయారైన వస్తువులను యూరవ్‌కి పశ్చిమ ఆసియా దేశాలకి ఎగుమతి చేయటానికి 1498లో వాస్కోడిగామా కనుగొన్న దగ్గర సముద్రమార్గం ముఖ్యమైనది. ఈ దగ్గర సముద్ర మార్గం గుండా ఒక యూరవ్‌కే కాకుండా అనేక దేశాలతో వర్తకానికి అనువైన వాతావరణం నెలకొనటం మూలంగా వ్యాపారం అనేక రెట్లు వృద్ధిచెందినది. ఈ వ్యాపారం వృద్ధి చెందటానికి కావలసిన వ్యాపార మెళుకువులు కుచ్చితం, కపటం, వ్యాపార దృష్టి భారతీయులకు లేక పోవటం మూలంగా సులువుగా ఆంగ్లేయులులకు బానిసలుగా మారిపోయి స్వతంత్రాన్ని కోల్పోయారు. ముందునించి భారతదేశం వ్యవసాయిక దేశం కావటం మరొక కారణం దీనికి తోడు కర్మ సిద్ధాంతం అన్నీ కలిసి రాజ వంశాలు ఒక్కొక్కటి ఇంగ్లీషు వారి వశమై కొంత కాలానికి భారతదేశం వలస రాజ్యంగా మారిపోయింది.

ఎంతమంది దండెత్తి వచ్చినా ఎన్ని దురాక్రమణలు జరిగినా భారతీయ సంస్కృతినీ, సంస్కృతికి మూలాధారమైన భారతీయ భావాల వెల్లువని ఆక్రమించుకోలేక వెనుదిరగి వెళ్ళిపోయారు. ఇంగ్లీషు వారు వెనుతిరిగి వెళ్ళి పోవటానికి గల అనేక కారణాలలో ముఖ్యమైనవి ఒకటి అచంచల దేశభక్తి భావాలు గల నేతాజీ సుభాష్‌చంద్రబోస్ అంతర్ జాతీయంగా పోరాతుంటే మరో ప్రక్క భగత్‌సింగ్ లాంటి విప్లవకారులు బాంబులు కురివిస్తుంటే మరోప్రక్క ప్రజాబలంతో, అహింసావాదంతో గాంధీజీ జాతీయ కాంగ్రెస్ ద్వారా పోరాటం చేయటం మూలంగా ఇంగ్లీషు వారు వెనుదిరిగిపోక తప్పలేదు.

ఆ తరువాత సొంత రాజ్యాంగంతో, పంచవర్షప్రణాళికతో ప్రజాస్వామ్య యుతంగా భారతీయులు అధునాతనమైన ఆలోచనా ధోరణితో అభివృద్ధితో ముందుకు కదలటం జరుగుతోంది.

అయితే అత్యాధునిక భారతీయులు ఉన్నటువంటి నేటి కాలంలో కూడా దోపిడీ కొనసాగుతోందా అనేది కొందరి ఆలోచన మరియు అనుమానం. దోపిడీ విధానం అనేది మానవ మనుగడలో ఒక అంతర్‌భాగం. దోపిడీ పద్ధతులు, విధానాలు కాలానుగుణంగా మారుతూ ఉంటాయి. అనేది సామాజిక శాస్త్రకారులు చెపుతున్న అంశం.

దోపిడీ వర్గం వర్గ సమాజం అనేవి ఒక్క రోజులో ఆవిర్భవించినవి. కావని మనకు తెలుసు. సమాజ నిర్మాణంలో ఏదీ కూడా ఉన్నటుండి

ఒక్క రోజులో ఆవిర్భవించటం అనేది సాధ్యమైన విషయం కాదు. అది రామ, రావణ యుద్ధం కానీయండీ, లేక మహాభారత యుద్ధం కానీయండి లేక దోపిడీ వర్గ ఆవిర్భావం కానీయండి. సమాజంలో అంతర్ లీనంగా జరిగే మార్పు వ్యవసాయ సమాజ ఆవిర్భావం తరువాత ప్రాచీన భారత దేశంలో కుల వ్యవస్థ కుల వ్యవస్థకి తగినట్లుగా, దోపిడీ వ్యవస్థలు, గ్రామంలో అయితే ఫ్యూడల్ దోపిడీ వ్యవస్థగా ఆవిర్భవించింది.

ఈ దోపిడీ విధానం ప్రపంచంలో ఒక విధంగా ఉంటే భారతదేశంలో ఇంకో రూపంలో ఉంది. ఈ వ్యత్యాసం దోపిడీ విధానంలో నేటికీ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ దోపిడీ అనేది గ్రామాలలో ఒక విధంగా ఉంటే మహా నగరాలలో ఇంకో రూపంలో ఉంది. ఈ దోపిడీ అనేది సమాజాన్ని అనేక వర్గాలుగా విభజించగలిగిన శక్తి కలిగి ఆర్థికంగా అనేక జన జీవన విధానాలు ఏర్పడేటట్లు చేయగలిగింది. ఇది ఎట్లా ఉందో చూద్దాం.

**దోపిడీ వర్గ సమాజం :**

| గ్రామం | | |
|---|---|---|
| మొదటి వర్గం | రెండవ వర్గం | మూడవ వర్గం |
| కర్షకులు<br>దిన సరికూలీలు | చిన్న, సన్నకారు రైతులు | దొరలు |
| సొంతభూమిలేని ఆల్పాదాయ వర్గాలు | మధ్యతరగతి స్వల్పఆదాయవర్గాలు | కర్షకులకి, రైతులకి పెట్టుబడి పెట్టగలవర్గం |
| ఆర్థికంగా వెనుక బడిన వర్గాలు | వ్యవసాయ ఉత్పత్తులు ఉత్పత్తి చేసేవారు. | మిగులు ఉత్పత్తులని సేకరించి నిలువ ఉంచ గలిగిన వర్గాలు |

స్థూలంగా పదివేల సంవత్సరాల కాలంలో ఆటవిక మానవుడి నుండి అధునాతన మానవుడు అంటే మహానగర మానవుడి జీవన విధానంలో జరిగిన మార్పును మనం గమనించవచ్చు. ఆటవిక మానవుడిలోనీ నాగరితను తట్టిలేపి బుద్ధిజీవి అయిన మనిషిగా ఎదగటానికి ఉపయోగపడిన ముఖ్యమైన మతాలు ఆవిర్భవించింది. ఈ పదివేల సంవత్సరాలలో క్రీస్తు పూర్వం 600 నుండి క్రీస్తు తర్వాత 600 సంవత్సరాల కాలంలోనే అయితే మతం టెర్రరిజానికి మత విద్వేషాలకి, తమ కల్లోలాలకి దారి తీస్తుందని ఆనాటి మత ప్రవక్తలు ఊహించి ఉండలేదు. ఊహించి ఉంటే నివారణా మార్గాలను కూడా ప్రభోదించి ఉండేవారు. నేటి ఆధునిక నాగరిక మానవులు ఆ బోధనలను ఆచరిస్తూ జీవించేవారేమో ?

ఏది ఏమైనా పదివేల సంవత్సరాల కాలంలో అనేక మంది అనేక ప్రాంతాల నుండి భారత భూభాగంలోకి వలస రూపంలోనో లేక దండయాత్రల రూపంగానో వ్యాపార రీత్యానో ప్రవేశించి స్థిర నివాసాలు ఏర్పరచుకొని జీవనం సాగించిన వారి వారసులైన భారతీయులని అనేక

## మహానగరం

| మొదటి వర్గం | రెండవవర్గం | మూడవ వర్గం |
|---|---|---|
| మురికావాడలు | మధ్యతరగతి వర్గాలు | పెట్టుబడిదారులు |
| దినసరి కూలీలు | ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగ వర్గాలు | బహుళజాతి |
| కార్మికులు అల్పాదాయ వర్గాలు | పరిమిత ఆదాయ వర్గాలు | వ్యాపార వర్గాలు |
| ఆర్థికంగా వెనుక బడిన వర్గాలు | మధ్యవర్తి మధ్యస్థ వర్గాలు | మోనోపలి వ్యాపారస్తులు. |

## భారతీయులు :

| పురాణ కాలపు భారతీయులు (క్రీస్తుపూర్వం 200 సం నాటికి (సుమారు 3000 సం. కాలం) | ప్రాచీన కాలపు భారతీయులు క్రీ.పూ.200 నుండి క్రి.శ.1300నాటికి ( సుమారు 1500 సం కాలం) |
|---|---|
| **1.రామాయణ కాలం నాటికి :** పశుపోషక వ్యవసాయ, గణాలు గంగా యమునా సింధూనది పరివాహాక ప్రాంతంలో నివాసం. అగ్ని, వరుణ, ఇంద్రాది దేవతల పూజ, వ్యవసాయ విస్తరణ, ఆహారసేకరణ వీరి జీవన విధానం. | క్రీ.పూ.200 క్రీ.శ 200 సం. మధ్య సుదీర్ఘ కాలం పాటు మధ్య ఆసియా నుండి, యూరప్ నుండి భారతీయ మైదాన ప్రాంతాలలోకి వలన రావటం. |
| **2.మహాభారత కాలం నాటికి :** ఆర్యగణాలు, యాదవగణాలు, నాగ మరియు అమ్మ గణాలు ఢిల్లీ,మీరట్ మధుర చుట్టూ ఉన్న ప్రాంతం, గంగా యమున నదీలోయ అటవీ ప్రాంతంలో నివాసం. ఇంద్రుడు, కృష్ణుడు, నాగ, అమ్మదేవతల పూజా విధానం. వ్యవసాయం, ఆహార ఉత్పత్తి,పశుపోషణ ఆహార సేకరణ, వృత్తులుగా కలవు. | 2. క్రీ.శ. 712 నుండి సుదీర్ఘ కాలం పాటు ముస్లిం రాజుల దండయాత్రలు |
| **3. బుద్ధుడి కాలం నాటికి :** బుద్ధుడు శక్య గణానికి మహావీరుడు విచ్ఛాలి గణానికి చెందినవారు కోసలలు, మగధులు ఇంకా అనేక గణాల రాజులు, రాజ వంశాలు కలవు. బుద్ధుడు మహావీరుడు సమకాలీకులు భారతదేశం నలుమూలలా పర్యటించి సమాజాన్ని మనిషిని సంస్కరించిన వారు. దేవుడిని పూజా విధానాన్ని వ్యతిరేకించినవారు హిందూమతానికి జైనమతం, భౌద్ధమతంతోడు కావటం. మతాన్ని కులాన్ని మనిషిని సంస్కరించి ప్రజల జీవన విధానంలో మార్పు రావటానికి కారణమైనవి ఈ రెండు మతాలు. | 3. క్రి.శ.875 క్రి.శ.975 సం. మధ్య కాలంలో పల్లవులు, రాష్ట్ర కూటులు ప్రతిహారులు బలమైన రాజ శంశాలతో పాటు భారతదేశం నలుమూలలా విస్తరించి ఉన్న అనేక రాజ వంశాలు రాజ వంశాల విస్తరణా విధానంతో క్రొత్త రాజులు, రాజ వంశాలు అవిర్భావం. |

| ఆధునిక భారతీయులు<br>క్రి.శ.1300 - 1800నం.నాటికి<br>( 500 నం. కాలం) | అత్యాధునిక భారతీయులు<br>క్రి.శ. 1800 - క్రిశ.2000 నాటికి<br>(200 నం. కాలం) |
|---|---|
| 1. సామంతులు, రాజులు, చక్రవర్తులతో అనేక సామ్రాజ్యాలతో భారతదేశం వెలుగొందిన కాలం. దీనికి నిదర్శనం మొగల్ సామ్రాజ్యపు నెమలి సింహాసనం. తాజ్‌మహాల్ లాంటి అనేక విశిష్ట కట్టడాలు. | 1. వలన వాదులపైన, దండయాత్రల మీద సుదీర్ఘ కాలం పోరాడిన రాజులు, రాజ వంశాలు, భారతజాతి విమోచన పోరాటంలో అనేక మార్గాలు. |
| 2. క్రి.శ.1739 నం.లో పర్షియాదేశస్థుడు నాదిర్‌షా భారతదేశం మీద దండెత్తి కోహినూర్ వజ్రంతోపాటు అనేక అభరణాలు నెమలి సింహాసనం, 300 ల ఏనుగులు, ఒంటెలు, వేల గుర్రాలతో పాటు దోచుకుపోవడం. | 2.భగత్ సింగ్ లాంటి విప్లవ కారుల విప్లవ పోరాట విధానం ఒక మార్గం. జాతీయంగా అజాద్ హింద్ ఫౌజ్ మిలిటరీని స్థాపించి వలన వాదులపై అంతర్ జాతీయ ఉద్యమంలో సుభాష్ చంద్రబోస్ పాలువంచుకోవడం మరొక మార్గం. జాతీయ విమోచనకు ప్రజా ఉద్యమాలతో గాంధీగారి సంపూర్ణ స్వతంత్ర్య పోరాటంతో భారత్ ప్రజలు చైతన్య వంతులు కావటం సమైకృతులై ఉద్యమించడం. |
| 3. క్రి.శ. 1500 క్రి.శ.1600 ల మధ్య గత 100 నం.ల కాలంలో ఆంగ్లేయులు పోర్చు గ్రీసువారు మద్రాను, ముంబాయి, కలకత్తా, మచిలీపట్నం, బెంగుళూరు, హుగ్లీ, పాట్నా, ఆగ్రా, బరోడా, అహ్మదాబాద్ లలో కాకుండా భారతదేశం నలువూలలా కంపెనీలు స్థాపించి స్థిర నివాసం ఏర్పరచుకోవడం. | 3. 1947 ఆగస్టు 15 న స్వతంత్ర్యం రావటం భారత రాజ్యాంగంలో ప్రజాస్వామ్య విధానంతో పంచవర్ష ప్రణాళికలతో వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధితో ప్రపంచంలో అత్యాధునిక భారతదేశం గా వెలుగొందటం. |

విధాలుగా మనం పరిగణిస్తే భారతీయ భావాల మీద ప్రభావం చూపిన అంశాల గురించి రాబోయే తరాల వారికి ఒక అవగాహన ఏర్పరచిన వారం అవుతాం మనం.

భారతీయులు : (పేజి నం. 28,29 చూడండి)

1. అలెగ్జాండర్ క్రీ.పూ. 326లో భారతదేశం మీద దండయాత్ర చేసి తిరిగి వెళ్ళిపోయిన తరువాత మధ్య ఆసియా నుండి, యూరవు నుండి అనేక మంది దీర్ఘకాలం పాటు వలస రావటానికి భూమార్గం ఏర్పడటం ఒక కారణం కాగా వారి బానిన వ్యవస్థ భారతదేశపు కుల వ్యవస్థ కంటే దారుణంగాను, జుగుత్సా కరంగాను ఉండటం మరోకారణం.

2. 1498లో వాస్కోడీగామా దగ్గర సముద్ర మార్గం కనుగొన్న వెంటనే 100 సం. కాలంలో ఆంగ్లేయులు, పోర్చుగ్రీసు, డచ్చి మరియు ఫ్రెంచి వారు భారతదేశంలో కంపెనీలు స్థాపించి స్థిర నివాసం ఏర్పరచుకోవటానికి కారణం ఇండియా నుండి యూరపుకి, మధ్య ఆసియాకి విస్తరిస్తున్న లాభసాటి వ్యాపారం.

3. 17వ శతాబ్దం భారతీయులకి చీకటి శతాబ్దం రాజు తరువాత రాజు, దండయాత్రలు దోపిడీ తరువాత దోపిడీ భారతదేశపు విలువైన ఆభరణాలు, కళాఖండాలు అనేక వేల జంతువులతో పాటు సంస్కృతికి అద్దంపట్టే గుళ్ళు గోపురాలును కూడా వదలలేదు.

4. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా మార్పు చెంది ప్రజలలో అవగాహనా చైతన్యం పెరగటం మూలంగా సుదీర్ఘ కాలంపాటు జరిగిన వివిధ రకాల పోరాటాలు, ఉద్యమాలు 15,అగస్టు 1947 నాటికి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురాగలిగింది. భారతదేశం ప్రజలు సమీకృతమైన తీరు శాంతియుత పోరాట పరిమ, భారతీయ సంస్కృతికి, భారతీయ భావాలకి ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

5. 18వ శతాబ్దంలో అధునిక భారతీయుల కాలం నాటికి భారత భూ భాగంలో ఉన్నటువంటి మతాలు, భాషలు, జాతులు, ప్రపంచంలోని మరే దేశంలో కూడా లేవు. ఇది వాస్తవం. హిందూమతంతో పాటు బౌద్ధమతం, జైన మతం, సిక్కుమతం, ముస్లిం మతం, క్రైస్తవ మతంతో పాటు ఆర్యులు, ద్రావిడులు, గ్రీకులు, మహ్మదీయులు, ఆంగ్లేయులు,

ఫ్రెంచి వారు డచ్చివారు, పోర్చుగ్రీసువారు, అనేక జాతులు వారు వారి భాషలతో పాటు అనేక ప్రాంతీయ భాషలు మాండలీకాలతో ఏకత్వంలో భిన్నత్వం, భిన్నత్వంలో ఏకత్వం అనే దానికి భారత భూభాగం సంపూర్ణ అర్థంతో వర్ధిల్లిన మాట వాస్తవం.

# వేదాలు

వేద కాలం మొదలవటానికి ముందు పశుపోషకులైన సంచార మానవ సమూహాలు అనేక ప్రాంతాలలో సంచరించేవని, ఆ 'మానవ' సమూహాలు దక్షిణ యూరప్ నుండి దక్షిణ ఆసియా వరకు విస్తరించి ఉండేవని పశుసంపదను వృద్ధి చేసుకోవటానికి నీటి వనరులును అశ్రయించి ఎక్కువ కాలం గడపటం ముఖ్యంగా ఎండాకాలంలో 'నీటి' అవసరం పశువులకు, మనుషులకు కూడా ఉండేదని మనకు తెలిసిన విషయమే.

ఇరాన్‌లోని త్రవ్వకాలలో పురావస్తు అవశేషాలలో 'కొట్టాం' అంటే పశువులను కట్టడి చేసే కొట్టాలు బయటపడినవి. రాళ్ళతో, మట్టితో గోడలు నిర్మించి, పశువులను లోపలకు తోలి దారికి అడ్డంగా బండరాయిని ఉంచేవారు. దానికి ఎదురుగా చిన్నచిన్న గదులలో తమ పశువులకు కాపలాగా నివసించేవారు.

ప్రాచీన మత సాహిత్యంలో ఖచ్చితమైన వీటి కొలతలు వ్రాయుబడ్డాయి. పురావస్తు త్రవ్వకాలలో సరిగ్గా ఇవే కొలతలు గల రాతి కొట్టాలు బయటపడ్డాయి.

వేదకాలం నాటికి పశువుల కొట్టాలు సుఖ దుఃఖాలకి, జీవన మరణాలకి, స్థిరనివాసానికి వేద సాహిత్యానికి చివరకు వ్యవసాయానికి కూడా మూల కారణంగా మారింది.

వ్యవసాయ కాలం నాటికి కొన్ని కొట్టాలు గుంపుగా మంచినీటి వనరులు దగ్గర స్థిరంగా ఉండటం కారణంగా ఆ గుంపు కొట్టాల దగ్గర నివసించే వారి నందరిని కలపి ఫలానా గోత్రీకులు అని పిలిచేవారు.

ఈ విధంగా గోత్రం అనే మాటకు పశువులు కొట్టం అనే అర్థం కూడా ఏర్పడింది.

కొన్ని గోత్రాలు కలిస్తే ఒక కుదురు గాను, కొన్ని కుదురులు కలిసి ఒక గణం గాను, కొన్ని గణాలు కలిసి ఒక గ్రామం గాను స్థిరపడం జరిగింది.

వ్యవసాయ కాలం నాటికి వేదసాహిత్యం లో గ్రామం అనే పదం మానవ సమాజ ప్రాథమిక యూనిట్ గా అవతరించింది. ఈ గ్రామం అనే దానికి ఒక పరిమిత లక్షణం లేకుండా అతి చిన్న కుగ్రామం దగ్గర నుండి అతి పెద్ద గ్రామం వరకు చోటు చేసుకున్నాయి.

1. కొన్ని కొట్టాల గుంపు
2. వివిధ గోత్రీకుల గుంపు లేక కుదురు.
3. కొన్ని కుదురులు కలసి గణం.
4. కొన్ని గణాలు కలసి ఒక గ్రామం.

గ్రామాలు స్థిరపడటం అనేది మొదటి లక్షణం వరకూ కావచ్చు, రెండవ లక్షణం వరకూ కావచ్చు లేక మొత్తం లక్షణాలన్నీ కలసి కూడా ఒక పెద్ద గ్రామం కావచ్చు.

ఇప్పటికీ మొదటి స్థాయికి పరిమితమైన గ్రామాలు ఉన్నవి. అట్లానే వివిధ స్థాయిలకి పరిమితమైన గ్రామాలు భారతదేశం నిండా నిండి ఉన్నాయి.

ఇప్పటి 'ఆధునిక భారతదేశం' కూడా ఈ గ్రామాల మయమే. నూటికి తొంభై మంది అంటే 90 శాతం భారత జనాభా ఇప్పటికీ ఈ గ్రామాలలో నివసిస్తున్నారు. గ్రామాలలో ప్రాథమిక వృత్తి వ్యవసాయమే. అందుకే భారత దేశాన్ని 'వ్యవసాయిక' దేశం అంటున్నారు. కాకుంటే నేడు పారిశ్రామిక దేశంగా కూడా అభివృద్ధి చెందుతున్నది.

ఈ గ్రామాలలో నివసించిన మన పూర్వీకులు తమ పశు సంపదనూ, నీటి వనరులను పెంపొందింపచేయుటానికి దేవుళ్ళను ప్రొక్కేవారు. ఆ దేవుళ్ళను స్తోత్రం చేయుటం ద్వారా తమ అవసరాలు తీరతాయని నమ్మేవారు.

ఈ నమ్మకమే ఋగ్వేదానికి కారణమైంది. తమ సంపదను, ఆహారాన్ని దేవుళ్ళకు నైవేద్యంగాను, కర్మకాండకు ఉపయోగించేవారు. ఈ కర్మకాండే ఆర్యుల యజ్ఞం. నమ్మకాలను బట్టి అవసరాలను బట్టి పశుబలి అప్పుడప్పుడు 'నరబలి' కూడా ఉండేది.

ఋగ్వేద సూక్తులు ఈ యజ్ఞకాండలో పఠించే సూత్రాలు, ఋగ్వేదాన్ని గానం చేసే పద్ధతి సామవేదం, ఋగ్వేదం తరువాత కాలంలో రూపొందినవి యజుర్వేదం, అధర్వణవేదం.

క్లుప్తమైన సూక్తాల రూపంలో ఉన్న వేదమంత్రాలను వ్యాఖ్యానించే రచనలు బ్రాహ్మణీకాలు, పశుబలిని, నరబలిని వ్యతిరేకించినవారు, కర్మకాండ కుట్రలు, కుతంత్రాలు నచ్చనివారు అరణ్యాలకు పోయి, సాధువులుగా మారి, శాఖాహారులై 'అరణ్యకాలు' వ్రాసారు. తరువాత కాలంలో ఈ సాధువులు, ఋషులుగా మారి, వేదాలనీ, బ్రాహ్మణీకాలనీ, అరణ్యకాలనీ క్రోడీకరించి "ఉపనిషత్తులు" గా రూపొందించారు. ఈ మొత్తాన్ని కలిపి వేద సాహిత్యం, వేదకాలం అని ఆ తరువాత తరాలు వ్యవహరించడం జరిగింది.

ఈ వేదకాలం నాటికి వ్యవసాయం కొరకు వాడేనాగలి, నాగలి కర్ర ఇంకా ఇళ్ళలో వాడే పని ముట్లు, చెక్కతోను, రాగి, ఇనుము మొదలైన లోహాలతో తయారుచేసేవారు. ఏ వృత్తి చేసే వారిని ఆ వృత్తి నామంతో పిలవటం వీటి ఆధారంగా ఫలానా వారని, తరువాత ఆ కుల వృత్తులవారుగా రూపొందటం జరగింది.

అయితే ఒక కులంలో కూడా వివిధ పనులు, వివిధ చేతి వృత్తులు చేసేవారు ఉండటం మూలంగాను, లేక ఆస్తి పంపకాలతో కుటుంబం విడిపోవటం ద్వారా ఫలానా కుదురులో ఫలానా గోత్రీకులుగా వారిని వ్యవహరించేవారు.

గ్రామాల నిర్మాణంలో గ్రామాలు విస్తరిస్తున్న సమయంలో కులం, గోత్రం ఈ విధంగా అతి ముఖ్యమైన విషయంగా మారిపోయింది. సామాజిక నిర్మాణ క్రమంలో కుల, గోత్రాల పాత్ర ఇంత బలంగా ఉండటానికి కారణం వాటి పునాది బలంగా ఉండటమే.

మరొక కారణం కుల, గోత్రాలు వారి పూర్వీకులకు సంబంధించిన సమాచారాన్ని వారి స్థితిగతుల్ని, నివసించిన ప్రాంతాలను తెలుసుకోవటానికి ఉపకరించటంతో పాటు, కుదురుల కదలికలు, వలస ప్రాంతాల వివరాలు కూడా అందించ గలిగాయి. కాబట్టి కుల, గోత్రాలకి పూర్వకాలంలో అంత ప్రాముఖ్యం ఏర్పడి ప్రస్తుత కాలంలో కూడా ఈ ముఖ్య విధానం కొనసాగుతోంది.

ఇంకొక ముఖ్యకారణం పితరులకు పిండ ప్రధానం, కర్మకాండ తమ పూర్వీకులకు అర్పించడం అనేది అనాదిగా వస్తున్న ఆచారం. ఈ ఆచారమే కుల, గోత్రాల కొనసాగింపుగా మిగిలిపోయింది. వేదకాలం సంతతివారైన, ఆర్యులు నిర్వహించిన యజ్ఞ, యాగాదులకి అనుకరణలే మన గ్రామాలలో ప్రస్తుత కాలంలో జరుపుతున్న కర్మకాండ.

వీటినే పట్టణాలలో కూడా అనేక ఉత్సవాలుగా, అమ్మపూజ, గణపతి పూజ, బోనాలజాతర, నవరాత్రులు, ఇంకా అనేక జాతరులుగా జరుపుకోవటం జరుగుతున్నది.

యజ్ఞయాగాదులకు బదులుగా వాటి స్థానంలో ఉత్సవాలు, జాతరలు, చోటు చేసుకున్నవి. వీటి అన్నిటికీ మూల కారణం నమ్మకం. నమ్మకాలని అప్పటి కాలంలో గానం చేసేవి వేదాలు ఇప్పటికాలంలో మంత్రాలు.

ఆర్యుల సంస్కృతి అయిన వేదాలలో ఒక సామాజిక పరిణామం, సమాజిక పురోగతి గోచరిస్తుంది. అందుకే సాహిత్యం మానవ నాగరికతకూ, నాగరిక చరిత్రకూ ఆధారం అయింది. అట్లాగే వేదాలు కూడా ఆర్యనాగరికతకూ, ఆర్య చరిత్రకు ఆధారాలుగా మిగిలినవి. వేదాలు చాలా కాలం ఎక్కడా లిఖించ బడలేదు. గానం చేయటం ద్వారా ఒక తరం నుండి మరొక తరానికి ముఖతా గాన రూపంలో అందుతూ వచ్చినవి.

'వేదాలు' ఋగ్వేదంతో మొదలై అనేక శాఖోపశాఖలుగా విస్తరించినవి. ఈ విశ్వాన్ని, ప్రకృతిని, మానవజీవన విధానాన్ని సామాజిక విలువలను గురించి ఎంతో లోతుగా అధ్యయనం చేసి ఋగ్వేదం అనే విజ్ఞాన బాండా గారాన్ని అందించారు. ఆనాటి ఋషులు. ఆ విజ్ఞానాన్ని విస్తృత పరచి, ప్రచారం చేసి ప్రపంచానికి ఇతర వేదాల రూపంలో అందించారు జ్ఞానులు. వాటి పునాదుల మీదే నేటి భారతీయ భావాల వెల్లువ కొనసాగుతున్నది.

# వేదాలు

| వేదం | శాఖల సంఖ్య | శాఖలు | దేని గురించి |
|---|---|---|---|
| ఋగ్వేదం | 12 | శాఖల భాష్కలలు మొదలగునవి. | ప్రకృతి గురించి పదార్ధము గురించి వేరు, వేరు విధములుగా విజ్ఞులు పలుకుట. |
| సామవేదం | 1000 | కౌధుమ, రాణామనీయ, జైమనీయ మొ.. | శిశువులు, పశువులు, పాములు వేదగానముచే పరవసింతునని మరియు ప్రకృతిని పరిరక్షించ బడునట్లు గానం చేయుట. |
| యజుర్వేదం | 100 | తైతిరేయ, మైత్రీయణీయ,కరకాష్టిష్టల శ్వేతాశ్వతర, కాణ్య, మాధ్యందిన మొదలయినవి. | అనేక విధుల గురించి, యజ్ఞకర్మ, యాగకర్మల గురించి మంత్ర భాగము మరియు బ్రాహ్మణ భాగంగా గానం చేయబడినది. |
| అధర్వణ వేదం | 09 | ఉపవేదములు ఐదు : 1. సర్పవేదం, 2. పిశాచవేదం, 3. అసురవేదం, 4. ఇతిహాస వేదం, 5. పురాణవేదం. మంజుశీలుడు అధర్వ వేదమును ఐదు సంహితాలుగా విభజించెను. 1. నక్షత్ర కల్ప 2. వేద కల్ప 3. సంహిత కల్ప 4. అంగీరస కల్ప 5. శాంతికల్పము. | ఉపవేదములుగా, సహితాలుగా విభజించి వ్యక్తి వికాసమునకు, ఆరోగ్యమునకు వ్యక్తి పరిరక్షణ గురించి గానం చేయబడిన సంహితాలు అనగా సంధించబడినది అని అర్థం. |

పైన పేర్కొన్న నాలుగు వేదాలలో మొత్తం 1130 శాఖలు ఉండేవి. చాలా శాఖలు కాలగర్భంలో కలిసిపోయి ప్రస్తుతం భారతదేశంలో 10 లేక 11 శాఖలు మాత్రమే లభ్యమవుతున్నాయి. వ్యాసమహర్షి వేద విభాగమే చేసి ఉండక పోతే ఈ మాత్రం కూడా దక్కేవి కావు.

వేదాలు సనాతనములు కావు అని కొందరి వాదన. పరాశరుడు, వ్యాసుడు, విశ్వామిత్రుడు, అనే పేర్లు వేదాలలోకి ఎలా వచ్చాయి అనే దానికి అనేక వ్యాఖ్యానాలు ఉన్నాయి. వాళ్ళ కాలం తరువాత వేదాలు రచింప బడ్డాయా లేక విశేషం కలిగిన వ్యక్తులు అధిష్ఠించిన స్థానాలైనా అయి ఉండాలి అని ఒక వాదన .

రాజవంశాలు, రాజులు, ఆస్థానపండితులను పోషించడం, ఆ రాజవంశపు ఆనవాయితీ ఆ పండితులు ఏ స్థాయి జ్ఞానం కలవారో వారి రచనలు తెలియపరిచేవి.

అయితే కొందరు రాజులు పీఠములు స్థాపించి ఆ పీఠముల విధులు, పరిమితులు, అర్హతలు నిర్ణయించేవారు. ఆ పీఠముల యొక్క ముఖ్య ఉద్దేశ్యం సత్ సాంప్రదాయాలను గుర్తించి, పెంచి పోషించడం, పరిరక్షించటం, ఆ కాలపు ఇతిహాసాలు తయారుచేయటం పురాణాలు తిరిగి వ్రాయటం, పాలకులను, ప్రజలను కళలతో రంజింప చేయటం, సమాజాన్ని శాంతి మార్గం వైపు నడిపించడం ఆ పీఠముల యొక్క ముఖ్య కర్తవ్యం.

పరాశరుడు, వ్యాసుడు, విశ్వామిత్రుడు, వ్యక్తుల పేర్లుగాక విశిష్ట పీఠములు అని అనుకొంటే ఆ పీఠముల ముఖ్య ఉద్దేశ్యం.

1. పరాశరుడు పరులకు సేవ చేయుటకు.

2. వ్యాసుడు - వేదములను వ్యాప్తిచేయుటకు

3. విశ్వామిత్రుడు-విశ్వానికి, అందరికి మిత్రత్వం కల్పించి విరోధుల మధ్య శాంతిని నెలకొల్పుట కొరకు ఏర్పాటు చేసిన వ్యవస్థలే ఆ పీఠములని మరో వాదన. లేక విశిష్ట వ్యక్తులు అనుకొంటే కౌరవ, పాండవులంతా వేదవ్యాసుడి సంతతికి చెందినవారని, వ్యాసమహర్షి కౌరవ, పాండవుల కంటే ముందు జీవించిన వాడుఅని, వ్యాసుడి తండ్రి పరాశర మహర్షి ఇంకా వీరి కంటే ముందు జీవించి న విశేషం కలిగిన వ్యక్తులు అని అర్థం చేసుకోవలసి ఉంటుంది. అనేది కూడా మరోవాదన.

మనం ఎట్లా అర్థం చేసుకున్నప్పటికీ, వేదాలతో పెనవేసుకొని, ముడిపడి ఉన్న విశిష్ట వ్యక్తుల పేర్లు గానీయండి వేదాలు పుట్టుకకు, వ్యాప్తికి కారణం మాత్రం సమాజాన్ని, మనిషిని, శాంతి మార్గం వైపు నడిపించే జ్ఞానాన్ని అందించటం అనేది అందరూ అంగీకరించే వాదం.

అయితే ఈ నాలుగు వేదాలతో పాటు భారతీయ సంస్కృతీ సంప్రదాయాలలో ఇంకోవేదం పెనవేసుకుని అంతర్ భాగంగా జనజీవనంలో ఇమిడి ఉంది. అదే పంచమవేదంగా పరిగణించబడుతున్న "ఆయుర్వేదం".

వేదం అంటే జ్ఞానం అని ఆయుర్వేదం అంటే ఆయుషుకి సంబంధించిన జ్ఞానం అని దీనిని అనుసరించి మనిషికి గల అనేక రుగ్మతల బాధ నుండి బయటపడేటట్లుచేసేదే ఆయుర్వేదం.

మనిషి యొక్క ఆయుష్‌ని పెంచటం కొరకు రోగాల నుండి రుగ్మతల నుండి బయటపడటం కొరకు మార్గాలను, మందులను పద్ధతులను ఆయుర్వేదంలో పొందుపరచటం జరగింది. ఆయుర్వేద విధానం భారతదేశం లో ఇప్పటికీ కొనసాగుతుండటం పూర్వీకులు ప్రసాదించిన గొప్ప వరం.

# ఉపనిషత్తులు

వేదాలకీ, బ్రాహ్మణీకాలకీ, అరణ్యకాలకీ అంతిమ రూపమే ఉపనిషత్తులు వీటి అన్నింటినీ కలసి వేదాంతం అనే పదం వాడుకలోకి వచ్చింది.

రుతమే కాలం. కాలానికి పురుష రూపం ఆపాదిస్తే కాలపురుషుడైనాడు. ఈ జన్మాటక మంతా కూడా కాలపురుషుడి అధీనమే. వేదకాలంలో రుతం, ఉపనిషత్ కాలంలో బ్రహ్మగా మారి, ఆ తరువాత కర్మగా కాలాన్ని శాసిస్తున్నది. అందుకే భారతదేశానికి వేదభూమి అని కర్మభూమి అనే పేర్లు వచ్చినవి.


సంస్కృత ధాతువైన విద్ నుండి 'వేద' అనే పదం, ఈ పదానికి తెలుసుకోటం అనే అర్థం. చివరకు వేద అన్న పదానికి 'జ్ఞానం' అని

రూఢీ అయింది. ఈ అర్థంతోనే ఋగ్వేదం, సామవేదం, యజుర్వేదం, అధర్వణవేదం గా పిలువటం జరిగింది. ఆనాటి మనుషులు ఈ జ్ఞానంతోనే సరిపెట్టుకోకుండా ఆలోచనా చింతనతో ఉపనిషత్తులు రూపొందించారు. చింతన అంటే "త్వతం" అనే అర్థంతో కూడిన పదం.

1. తత్ - అది
   త్వం - నీవు
2. తత్ - ప్రకృతి (సమాజం)
   త్వం - వ్యక్తి ( మానవుడు)
3. తత్ - శరీరం
   త్వం - శరీరం లో ఉండే ప్రాణం.

వీటి సంబంధాలను అంటే మనిషి, ప్రకృతి, సమాజం గురించి చర్చించేది తత్వం దీనినే తత్వ శాస్త్రం అన్నారు.

భయం, విశ్వాసం, భ్రమలపై ఆధారపడి మతం, ఎలా, ఎందుకు, మూలం ఏమిటి అనే దానికి తత్వశాస్త్రం ఏర్పడింది.




మతపరమైన సాంఘీక దురాచారాలను ఎదుర్కొనేందుకు తత్వవేత్తలు తత్వశాస్త్రాన్ని ఆయుధంగా ఎంచుకుని సాంఘీక పురోభివృద్ధికి, మానవీయ విలువల కొరకు పాటుపడుతున్నారు.

అనేక విషయాల గురించి చర్చించి, విశ్లేషణ చేసి నూతన ఆలోచనలతో రూపొందించిన వాటిలో ప్రధానమైన ఉపనిషత్తులు పదిఉన్నాయి. వీటిలోని అంశాలే 108గా పేర్కొనబడిన ఇతర ఉపనిషత్తులు.

తల్లిగర్భంలో ఉండగానే శిశువు వివిధ దిక్కులకు వ్యాపించే వాయుదేవుడు, అగ్ని దేవుడు మరియు జలదేవుడు. మరి ఆత్మ అంటే ఏమిటి? వివిధ అవయములుగా పేర్కొనబడుతున్న విడిభాగాలన్నీ ప్రజ్ఞా చిహ్నాలే అని, ప్రజ్ఞానం అంటే అంతర్ జ్ఞానం, బాహ్యాజ్ఞానం రెండునూ అని " చైతన్యం, ప్రకృతి" రెంటికీ సంబంధించినదే ప్రజ్ఞానం అని చివరగా బాహ్య విజ్ఞానాన్ని అంతర్ విజ్ఞానానికి జోడించి అదే ఆత్మ, అదే సత్యం అని ఉపనిషత్ కారకుడైన ఒక ఋషి యొక్క చింతనాజ్ఞానం.

వేదాల తరువాత భారతదేశంలో ఈ ఉపనిషత్ చింతన వికసిస్తున్న కాలంలో అటు బయటి ప్రపంచంలో ముఖ్యంగా యూరప్‌లో భౌతిక వాదులైన తత్వవేత్తలు మరియు సోఫిస్టులు, స్థాయికులు, థేల్స్ లాంటి వారు నీరు, నిప్పు, ఏది మూలం అని విశ్లేషణ చేసిన వారు అనేక మంది ఉన్నారు. ఆ పిమ్మట వచ్చిన వారైన సోక్రటీస్, ప్లేటో, అరిస్టాటిల్ లాంటి వారు ఆత్మ, పరమాత్మ అనే మాటలు వాడినా వీరు గ్రీకు మత విశ్వాసాలకు కట్టుబడిన వారు కాదు. ప్రశ్న, సమాధానాల రూపంలో తత్వశాస్త్ర విశ్లేషణ చేసినవారు.

ప్రశ్నించటమే తాత్విక చింతనకు మూలం అని సోక్రటీస్ బోధన. అంధ విశ్వాసాలు ఏరంగంలో ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకించవలసినదే అనే సోక్రటీస్ వాక్కులు ఎథెన్స్ యువకులను యుద్ధ వ్యతిరేకులుగా చేస్తున్నాయని ఆనాటి పాలకులు ఆరోపించి, ఆయనకు మరణశిక్ష విధించారు. తనకుతానై విషపానం చేసి సోక్రటీస్ తాత్వికులకు తత్వ శాస్త్రానికి గురువుగా నిలిచిపోయాడు.

వేదకాలంలో వేదాల నుండి ఉపనిషత్తుల వరకూ రూపకల్పన చేసిన, చింతన చేసి రచించిన వారు అనేక వర్గాలకు సంబంధించిన వారు, అనేక కులాలకి సంబంధించిన వారు అనేక భిన్నజాతుల వారు ఉన్నారు. కనుక అవి 'భారతీయతా' భావాలకు గట్టి పునాదులై బయటి ప్రపంచంలోని అనేకులకు మార్గ దర్శకులై నిలిచాయి. ఈ జ్ఞానాన్ని జ్ఞానం మూలంగా సమకూర్చిన సంపదనూ దోచుకునే ఉద్దేశ్యంతో

భారతదేశంపై దండెత్తివచ్చిన విదేశీయులు అనేక మంది ఉన్నారు. కానీ భారతీయులు ఏ దేశం మీదకు దోచుకోవటానికి దండెత్తి వెళ్ళలేదు. ఇదే "భారతీయ" భావాలకి, భారతీయ సంస్కృతికి మూల కారణం. ఏ దేశం మీదకీ దండెత్తి వెళ్ళకపోవటం అనేది కూడా భారతీయ భావాలలో ఒక ముఖ్య విషయంగా భావించాలి అంటారు విజ్ఞులు. ఎందుకంటే పోరాటాలు దండయాత్రలు మానవీయ విలువలకు వ్యతిరేకమైనవి కాబట్టి, వేదాలు, ఉపనిషత్తులు మానవీయ విలువలకు, సాంఘీకపరమైన శాంతితో పాటు వ్యక్తిగత శాంతికి, పరిపూర్ణతకు ప్రాముఖ్యం ఇవ్వటం మూలంగా ఇంత కాలం ఆధరించబడుతున్నాయి, గౌరవించబడుతున్నాయి.

# హిందూమతం - ఇతరమతాలు

ప్రపంచ మతాలలో అతిప్రాచీనమైనది హిందూమతం. ఎవరు కనుగొన్నారు, ఏ కాలం నాటిది అనే దానికి, అనేక మంది వ్యక్తులు, అనేక వ్యవస్థలు సుదీర్ఘకాలంపాటు శ్రమించి, రూపొందించి, వృద్ధి చేసినది కావున ప్రకృతి, సమాజం, మనిషి లోలోతుల్లోకి సుదీర్ఘ ప్రయాణ ఫలితమే హిందూ మతం.

ఋగ్వేదంతో మొదలై భగవద్గీతతో ముగిసినది. మధ్యలో అనేక వ్యవస్థలలోని వ్యక్తుల ద్వారా, ఋషుల ద్వారా, వివిధ జాతులకు, కులాలకు ప్రాంతాలకు చెందిన వారు పాలుపంచుకున్నటువంటి అతి ప్రాచీన చరిత్ర కలిగి కాలానుగుణంగా మానవుల అవసరాలకు తగినట్లుగా ప్రకృతిపట్ల అవగాహననీ, సామాజిక వ్యవస్థలని, వ్యక్తి ధర్మాల్ని అభివృద్ధి పరుస్తూ ముందుకు నడుస్తున్న మతం హిందూమతం.

ప్రపంచంలో మతానికి నాంది పలికిన దేశంగా భారతదేశాన్ని పేర్కొంటున్నారు. భారతదేశం అనగానే గుర్తుకు వచ్చేది హిందూమతం. వేదాలు హిందూమతానికి పునాది సింధూనది పరీవాహక ప్రాంత నివాసులైన ఆర్యులు గృహ, కుటుంబ సూత్రాలు సామాజిక నియమనిబంధనలు రూపొందించి ఒక ఆచారానికి దోహదపడ్డారు. వారి సంస్కృతిలో భాగమైన ఆచార వ్యవహారాలలో 1 వరుణ (Skygod) 2. ఇంద్ర (God of Thunder and war ) 3. మిత్ర ( The sun god) 4. అగ్ని (The Fire god) 5. అదితి (The goddess of Eternity)


6. పృధ్వీ (The earth god) 7. ఉషా (Lovely godness of the down) అనే దేవతలను పూజించేవారు. నక్షత్రమండలం, ఈ విశ్వం గురించి ఆలోచనలు ఒక రూపం దాల్చి, ఆ భావాలు ఋగ్వేదంగా ఎదిగి మిగతా వేదాలకి నాంది అయినది. అయితే ఋగ్వేద కాలంనాటికి పూజించబడిన దేవతలు, దేవుళ్ళకి ఇప్పుడు పూజించబడుతున్న దేవతలకి దేవుళ్ళకు చాలా వ్యత్యాసం, మార్పు ఉన్నది.

ప్రకృతి పట్ల అవగాహన పెంచుకొని, అవసరాలకు తగినట్లుగా మార్పు చెందుతూ ముందుకు నడిచి ఋగ్వేదకాలం నాటికి పూజించబడుతున్న అగ్ని, ఇంద్ర, వరుణాది దేవతలని నడుతున్న మూల శక్తి ప్రకృతిలో ఏదో ఉందని ఆ శక్తినే "ఆదిశక్తి' గాను ఈ ఆదిశక్తిని మళ్ళీ మూడు రూపాలుగా విభజించి దానిని ప్రకృతిగా పిలుచుకొని దానికి ఒక నియమం ఆపాదించారు. అదే "సృష్టి, స్థితి, లయ". వీటికి ఒక ధర్మాన్ని కూడా అపాదించారు. అదే ప్రకృతి ధర్మం.

మనిషి సృష్టించబడటం, పోషించబడటం, మరియు నాశనం కావటం అనేది అనివార్యమైన ప్రకృతి ధర్మం. ఈ ధర్మానికి అనుకూలంగా నమ్మకాలు, నమ్మకాలకి అనుకూలంగా పూజలు, పునస్కారాలు మొదలయ్యాయి. పూజల విషయంలో మనిషి ఎంత స్వార్థపరుడో ఈ ఉదాహరణతో నిర్ధారించవచ్చు. మనిషి పుట్టుకకు కారకుడైన బ్రహ్మదేవుడికి గుళ్ళు గొపురాలు లేవు. ఎవరూ పూజించరు కూడా, ఎందుకంటే ఆయన అవసరం తీరిపోయింది. ఎట్లాను పుట్టించాడు, ఇక పోషించటం, నాశనం చేయటం ఆయన అంటే బ్రహ్మగారి చేతిలో లేదు. అందుకే బ్రహ్మను వదలి, విష్ణువుకి, శివుడికి గుళ్ళు గోపురాలు కట్టించి పూజిస్తున్నారు. స్వార్థం అనే దానిని ప్రక్కన పెడితే మనిషి ఆలోచనా ధోరణి ఇంతటితో ఆగకుండా సృష్టి, స్థితి,లయ కారులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు వారి వారి ధర్మాల్ని నజావుగా నిర్వర్తించటానికి అనుగుణంగా భార్యల్ని నిర్ధారించారు. దేనినైనా సృష్టించాలి అంటే జ్ఞానం కావాలి అందుకే చదవులతల్లి అయిన మానవ జ్ఞానానికి ప్రతినిధి సరస్వతిని బ్రహ్మగారికి అర్థాంగిని చేసారు. పోషించబడాలి అంటే ధనం కావాలి అందుకే ధనానికి ప్రతినిధి అయిన లక్ష్మీదేవిని విష్ణువుకి అర్థాంగిని చేసారు. ఒక ఆకారం ఏర్పడి, నిలకడగా పోషించబడుతున్న దానిని దేనినైనా నాశనం చేయాలంటే శక్తి

అవసరమవుతుంది. అందుకే శక్తికి మారు రూపు ప్రతినిధి అయిన పార్వతిని శివుడికి అర్ధాంగిని చేసారు. అంటే త్రిమూర్తులు కూడా వారి భార్యల సహకారం లేనిదే ఏమీ చేయలేరు అని అర్ధం.

దీనికి అనుగుణంగానే హిందూమతంలో అనేక నమ్మకాలు అటువంటి నమ్మకాలలో మొట్టమొదటి ది సహధర్మం లేక భార్యా భర్తల అనుబంధం. రెండవది పూజా విధానం మూవడవది మరణించిన వారికి అంటే పిత్రుదేవుళ్ళకి అర్పించటం లాంటి నమ్మకాలు అనేకం ఏర్పడినవి. హిందూ మతంలో త్రిమూర్తుల విధానం ఒక్కసారిగా వచ్చి చేరలేదు. కాల ప్రవాహంలో హిందూ మతం అభివృద్ధి చెందుతూ మార్పు చెందుతూ మనిషి 'జ్ఞానం' తో మేళవించబడుతూ వచ్చింది. చెట్టుని అంటే వృక్షాన్ని పూజించటం నేర్చుకున్న మనిషి ఆ తరువాత అగ్ని, వరుణ, ఇంద్రాది దేవతలను తరువాత త్రిమూర్తులను ఆ తరువాత శివపార్వతుల సంతానమైన వినాయకుడు, కుమారస్వామిని పూజించటం అనేది హిందూమతంలో కాలానుగుణంగా జరిగిన మార్పులను తెలియపరుస్తుంది.



హిందూ మతానికి ఏ కాలంలో ఎలాంటి మార్పులు జరిగాయి. ఏ అవసరం మార్పుని తీసుకురాగల ప్రభావం కలిగి ఉందో, అభివృద్ధిలో మార్పులో భారతీయ ఇతిహాసాల పాత్ర ఏమిటి అనేది కాకుండా మొత్తం మీద హిందూ మత వంశవృక్షం బుద్ధుడి కాలం నాటికి మానవుడి జ్ఞానానికి అవసరాలకి, తగినట్లుగా ఎట్లా అభివృద్ధి చెందినదో పరిశీలిద్దాం.

హిందూమత వంశ వృక్షం చార్ట్: ప్రక్క పేజీలో.....

**భౌద్ధమతం :** - క్రీస్తు పూర్వం 563 ప్రాంతంలో సిద్ధార్థుడుగా పుట్టి జ్ఞానోదయం కలిగి బుద్ధి జీవిగా మారాడు. బుద్ధిగల జీవిగా ప్రచారం చేసిన ప్రతిపాదనలని బౌద్ధమతం అన్నారు. బుద్ధుడు భౌతిక వాదాన్ని సామాజిక వాదంగా పరివర్తన చేయటానికి ప్రయత్నించాడు. విశ్వాసానికి కారణం వెదకటం నుండి జీవితానికి కారణాన్ని వెతకటం మీద దృష్టిని సారించాడు.

దేవుడు స్వర్గం, నరకం ఆత్మ ఇవేమీ కావని పుట్టుక, చావు, అనారోగ్యం, వృద్ధాప్యం మొదలగునవి దుఃఖాన్ని కలిగిస్తున్నాయని ఒక వ్యక్తి ప్రేమకు దూరంగా ఉండటం వలన కూడా దుఃఖం జనిస్తుందని బుద్ధుడు చెప్పాడు.

తండ్రి, తల్లి, తమ్ముడు, కుమారుడు అందరి మరణాలు దుఃఖాన్ని కలిగిస్తున్నాయి. ఆస్తిని కోల్పోయినప్పుడు బంధువులను కోల్పోయినప్పుడు కలిగే బాధ దుఃఖం నుండి విముక్తి పొందే మార్గాన్ని అన్వేషించమని బుద్ధుడు బోధించాడు.

1. నేనెవ్వరిని, ఎక్కడ నుండి వచ్చాను. ఏమౌతాననే మీమాంసలపై గల నమ్మకాలన్నింటినీ త్రోసివుచ్చాడు.

2. ఆత్మ అనే దానికొక రూపం కాని, స్పర్శా, స్వభావంగానీ లేనప్పుడు ఉన్నదనే వాదం పైగల నమ్మకాలన్నింటినీ నిరాకరించాడు.

3. అది లేదు, ఇదిలేదు, ఏదీ లేదనే నిరాశావాదాన్ని సైతం ఖండించాడు.

4. ఈ విశ్వసృష్టికేది మొదలన్న మీమాంసపై గల వాదాలన్నింటినీ విడనాడాడు.

| కాలం- క్రీస్తు పూర్వం | అవసరం |
|---|---|
| 1. 5000 నుండి 2000 | రక్షణ, ఆహార ఉత్పత్తి, ఆరోగ్యం, సామాజిక కట్టుబాట్లు |
| 2. 2000 నుండి 1500 | మానవ సంబంధాలు, సామాజిక విలువల పరిరక్షణ, యజ్ఞ యాగాదుల రక్షణ ఆదర్శ పరిపాలన |
| 3. 1500 నుండి 1000 | ఆత్మ, బుద్ధి, పునర్జన్మ, కర్మ, మోక్షం, చావు పుట్టుకల గురించి |
| 4. 1000 నుండి 500 | భగవంతుడు ఎక్కడ, ఎప్పుడు పుట్టాడు మనిషికి, భగవంతుడికి సంబంధించిన అనేక విషయాలు సూక్ష్మ ధర్మం గురించిన జ్ఞానం |

# వంశ వృక్షం

| భారతీయ ఇతిహాసాలు | అభివృద్ధి |
| --- | --- |
| వేదాలు : ఋగ్వేదం, సామవేదం, యజుర్వేదం, అధర్వణవేదం | వరుణ, ఇంద్ర, అగ్ని, అతిథి, వృధ్వీ,ఉష,మొ. అనేక మంది దేవుళ్ల నుండి బ్రహ్మ, విష్ణు, రుద్ర |
| రామాయణం : రాముడు-సీత, తల్లిదండ్రులు, అన్నదమ్ములు, | కుటుంబ సూత్రాలు వ్యక్తి, వ్యక్తిధర్మం,వ్యక్తి రుగ్మతలు విరోదులు, మిత్రులు, భక్తులు మానవసంబంధాలు, దేవతా గుణాలు, రాక్షసగుణాలు. |
| మహాభారతం: కౌరవులు, పాండవులు, కృష్ణుడు, భీముడు భీష్ముడు,ద్రోణుడు, కర్ణుడు మొ. | గణవ్యవస్థ నుండి రాజ్య వ్యవస్థ వర్ణ,కుల వివక్ష లపై పోరు. |
| ఉపనిషత్తులు : వీటి సంఖ్య 108 ఈశ,కేన, ప్రశ్న, ఐతరేయ, ఛాందోగ్య, తైత్తరీయ, మాండూక్య మొదలైనవి. | మనిషి యొక్క వివేక జ్ఞానవృద్ధి వివేక జ్ఞానం ద్వారా సిద్ధార్థుడు బుద్ధుడైనాడు. |

5. సన్యాసులు వూహించి చెప్పిన వాదాలన్నింటిని త్రోసిపుచ్చాడు.

6. దేవుడు మానవుణ్ణి సృష్టించాడనీ బ్రహ్మశరీరం నుండే మానవుడు ఉద్భవించాడన్న దాన్ని ఖండించాడు.

7. ఆత్మ అనేది ఉన్నదని చెప్పలేదు. దానికేలాంటి ప్రాధాన్యతను ఇవ్వలేదు.

8. బుద్ధుడు మెదడుకు ( బుద్ధికి) ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాడు.

మనం చేయబోయే ప్రతిచర్య మొదట మెదడుకు తెలుస్తుంది. అదే శాసిస్తుంది. అదే స్పృషిస్తుంది. మన పరిజ్ఞానం మెదడు యొక్క గ్రహణశక్తి పై ఆధారపడి ఉంటుంది. బుద్ధి యొక్క నేతృత్వంలోనే మానవుడు సకల విద్యలు నేర్చుకొన గలుగుతున్నాడు. ఆ కారణంగా సకల జిజ్ఞాసలకు బుద్ధే అధినేత ఈ జిజ్ఞాసల ద్వారానే బుద్ధి తయారవుతుంది. బుద్ధిని పరిపక్వం చేయటమే మొట్టమొదటగా మనం చేయవలసిన పని.

బుద్ధుడు దుఃఖాన్ని నివారించటానికి అష్టాంగ మార్గాన్ని కనుగొన్నాడు. ఈ అష్టాంగ మార్గాన్ని మూడు విభాగాలుగా విభజించవచ్చు.

1. జ్ఞానం - ప్రజ్ఞ - సరైనదృష్టి - సరైన సంకల్పం.

2. శీలం- సదాచారం - సరైనమాట - సరైనపని-సరసైన జీవన విధానం.

3. యోగం-సమాధి-సరైన యత్నం-సరైన స్పృతి- సరైన సమాధి.

బుద్ధుడు సరైన జీవితం గడపటానికి మనిషి బుద్ధిని పరిపక్వంచేసుకోవటానికి బుద్ధి సౌశీల్యంతో పరిపూర్ణ మానవుడిగా ఉండటానికి 10 విధానాలు చెప్పాడు. అవి : 1. శీల 2. దాన 3. ఉపేక్ష 4. నిష్కామ 5. వీర్య 6. కాంతి 7. సుభ 8. అధితాన 9. కరుణ 10. మైత్రి.

మనిషి బుద్ధి హీనుడిగాను అపరిపక్వంగాను అశ్లీలంగాను బ్రతకటం మూలంగా అర్ధాయుషుతో నిండు జీవితాన్ని తాను గడపకపోగా సమాజానికి చెడు చేస్తున్నాడు.

బుద్ధుడు వ్యక్తి నిర్మలత్వానికి కూడా ప్రాధాన్యం ఇచ్చి, దురాశ, వ్యామోహం, అజ్ఞానం, ప్రాణహాని, దొంగతనం, వ్యభిచారం, అబద్ధమాడడం, వంటి అవలక్షణాలు వ్యక్తికే గాక సమాజానికి హానికరమని ఆయన ఉద్బోధించాడు.

**జైన మతం : -** మహావీరుడు వైదిక మతసంస్కృతిని ఎదిరించి నిలబడిన సిద్ధాంతాలలో బౌద్ధం, జైనం ప్రసిద్ధమైనవి. జైనులు చివరి ప్రవక్త మహావీరుడు ఇతడు బుద్ధుని సమకాలికుడు.

జైనతత్వ శాస్త్రం ఈ విశ్వంలో వున్న మొత్తాన్ని రెండుగా విభజించింది. 1. జీవులు, 2. నిర్జీవులు. నిర్జీవుల్ని 5 రకాలుగా పేర్కొన్నారు. 1. కాలం, 2. ఆకాశం (శూన్యం), 3. పదార్థం, 4. ధర్మం, 5. అధర్మం. ఇవి గాక ఏడు (7) రకాల తత్వాలను 'జైనం' వ్యాఖ్యానించింది. 1. జీవం, 2. నిర్జీవం, 3. అస్రవం, 4. బంధం, 5. సంవరం, 6. నిర్జీవం, 7. మోక్షం. వీటికి పుణ్యం- అపుణ్యం చేర్చి మరలా తొమ్మిది (9) గా చెప్పారు. మొదటి రెండూ ధార్మినిక పదార్థాలుగా మిగిలినవి ఏడు (7) ఆచార్య వ్యవహారాలకు సంబంధించినవిగా చేర్చారు.

జైనులు తమ 'తర్కం' ద్వారా దేవుడు లేడని నిరూపించి భారతీయ తత్వశాస్త్ర ప్రమాణాన్ని పెంచారు.

ఈశ్వరుడు త్రిలోక నిర్మాత అనే వాదాన్ని అభూత కల్పనగా జైనులు తమ తర్కంలో ఎద్దేవా చేశారు.

మహావీరుడు జైనులు ప్రతివారు ప్రమాణం చేయాలని కోరాడు.

1. Not to Kill, 2. Not to Lie, 3. Not to Stee , 4. Not to long for the pleasures of this world and to be, 5. Clean and Pure.

**సిక్కు మతం : -** భారతదేశంలో హిందూమతం తరువాత బౌద్ధమతం, జైనమతంతో పాటు సిక్కుమతం కూడా వ్యాప్తి చెందుతూ వచ్చింది. ఈ మతాలకంటే కూడా అనేక కఠిన నియమాలు సిక్కుమతంలో చోటు చేసుకున్నవి. ఏది ఏమైతేనేమి భారతీయ భావాలలో చెప్పుకోతగింది మతస్వేచ్ఛ దీనికి నిదర్శనం శ్రీకృష్ణ జయంతి, బుద్ధజయంతి, మహావీర జయంతి, గురునానక్ జయంతితో పాటు బక్రీద్, రంజాన్, గుడ్‌ఫ్రైడే,

క్రిస్టమస్, దసరా, దీపావళితో పాటు ఇంకా అనేక పండుగలు జరుపుకోవటం లాంటి భావప్రకటనా స్వేచ్ఛ ఒక్క భారతదేశంలోనే ఉంది. మన పొరుగున ఉన్న సరిహద్దు దేశంలో ఉన్నదా? లేక ప్రపంచంలో ఏ దేశంలోనైనా, ఏ సంస్కృతిలోగాని ఉన్నదా? పైగా ఈ పండుగలన్నిటికి ప్రభుత్వం శలవులు ప్రకటించడం మరో విశేషం ఇది వందకోట్ల భారతీయుల భావ పరంపరకి, భావప్రకటనా స్వేచ్ఛకి ఒక ఉదాహరణ మాత్రమే.

**క్రైస్తవ మతం :** - ఏసుక్రీస్తుని క్రీస్తు శకం 30లో శిలువ వేయటం జరగింది. కాలాన్ని క్రీస్తుపూర్వం క్రీస్తు తరువాతగా పేర్కొనటాన్ని బట్టి, క్రీస్తు యొక్క ప్రభావాన్ని అర్థం చేసుకోవచ్చు.

క్రీస్తు జీవించి ఉన్న కాలంలో ప్రపంచ వ్యాప్తంగా మానవ చరిత్రలోనే అతి నికృష్టమైన బానిస విధానం కొనసాగుతూఉన్నది. ఏ బానిస అయినా యజమానికి ఎదురు తిరిగితే అతనిని చంపకుండా చెక్కలతో చేసిన క్రాస్‌కి, కాళ్ళకి, చేతులకి మేకులు కొట్టి ఎక్కువ జనాభా తిరిగే కూడలిలో ఉంచేవారు. అంటే ఆ శిలువ వేసిన బానిసను చూసి ఏ బానిస ఎదురు తిరగకుండా ఉండేందుకు అనాటి పాలకులు, యజమానుల ఏర్పాటు అంత హృదయ వికారంగా ఉండేది. అలాంటి పరిస్థితుల్లో 'ఏసుక్రీస్తు' తన బోధనలతో ఆనాటి పాలకుల కోపానికి గురికాబడి శిలువ వేయబడినాడు. కాని అతని బోధనలని అనాటి పాలకులు శిలువ వేయలేకపోయారు. క్రీస్తు బోధనలు ప్రపంచంలోని బానిసలని తట్టిలేపటం మూలంగా ప్రపంచ వ్యాప్తంగా బానిస విధానం కొనసాగుతుండటం మూలంగా క్రీస్తు మతం అతి వేగంగా వ్యాప్తి చెందింది.

**ఇస్లాం మతం :** - ఏ మతం అయినా మానవాళి ప్రయోజనం కొరకే అని మనం అనుకుంటే అది ఈ భూమి మీద హిందూమతంతో మొదలై ఇస్లాం మతంతో పరాకాష్ఠకు చేరుకున్నది అని చెప్పవచ్చు. హిందూ మతంలో సామాజిక కట్టుబాట్లు, ప్రకృతి ఆరాధన ఉంటే బౌద్ధ మతంలో ధ్యానం, అహింసావంటివి, క్రైస్తవమతంలో కరుణ, క్షమ, సహనం వంటివి, ఇస్లాంమతంలో శారీరక, మానశిక అనుసంధానంతో ప్రతిరోజూ 5 సార్లు నమాజు అనే విధానంతో మానవజీవనం పరిపూర్ణం కావటానికి

ఉపయోగపడే అనేక పద్ధతులతో ప్రకృతి, సమాజం, మనిషి అనే ఆలోచనలతో మతాలన్నీ మానవుడి జీవనాన్ని, జీవన విధానాన్ని మెరుగు పరచటం కొరకు పాటుపడుతున్నాయి.

ఇస్లాంమతం ప్రకారం ఇస్లాం మతాన్ని నమ్మే ప్రతి వ్యక్తి తన జీవితకాలంలో తప్పకుండా 5 ముఖ్య విషయాలను ఆచరిస్తాడు.

1. ప్రతిరోజూ 5 సార్లు నమాజు చేయటం.
2. అల్లా ఒక్కడే దేవుడు అని నమ్మటం.
3. రంజాన్ మాసపు అహార నియమం అయిన ఉపవాసాన్ని తప్పక పాటించటం.
4. మిగులుఆదాయంలో కొంత శాతం దేవుడికి సమర్పించటం.
5. బాధ్యతలు అన్నీ తీరిన తరువాత సొంత శ్రమతో లభించిన ధనంలోని మిగులు భాగంతో 'హజ్' యాత్ర చేసిరావటం.

హిందూమతం, బౌద్ధమతం, యూధుమతం మరియు క్రైస్తవ మతం లోని ప్రతి వ్యక్తికి సమాజానికి పనికివచ్చే మంచి విషయాలన్నింటినీ ఇస్లాం మతంలో పొందుపరచటం ఒక ముఖ్య విషయం ఎందుకంటే మహ్మద్ ప్రవక్త ఉపదేశ కాలంనాటికి మిగిలిన మతాలన్నీ ప్రచారంలో ఉన్నందున ఆయా మతాలలోని మంచిని గ్రహించటం ఒక గొప్ప విషయం.

ప్రతిరోజూ 5 సార్లు నమాజు చేయటం అనే ఒక్క విషయం చాలు ప్రతివ్యక్తి పరిపూర్ణ ఆరోగ్యంతో జీవిత కాలంలో డాక్టర్లు అవసరం లేకుండా జీవించటానికి మరియు మనసులో చేరిన మలినాలన్నింటినీ ఏ రోజుకారోజు తొలగించటానికి ఉపయోగపడే ఒక గొప్ప ప్రక్రియ. మిగతా వారైనా సరే వేరే మతాలవారైనా సరే, శరీరరుగ్మతలని, మానసిక బలహీనతలని తొలగించుకోవటానికి నమాజు విధానం ఒక గొప్ప వరం మరియు జీవిత కాలం మొత్తానికి రోజు వారి సేవించే టానిక్ లాంటిది. అనేక జీవన వ్యత్యాసాలు, అనేక వృత్తులవారు కలిసే మసీదు దగ్గర కాని ఎవరూ లేనటువంటి ఒంటరి ప్రదేశంలో గాని మానసిక వత్తిడులకు దూరంగా, శరీరం తన అధీనంలో ఉండే విధంగా 5 సార్లు నమాజు చేయగలిగితే అ వ్యక్తి పరిపూర్ణ వ్యక్తిగా మారటం తథ్యం. అలాంటి వ్యక్తులు నివసించే సమాజం శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లటం కూడా తధ్యం.

నమాజుకి, నమాజుకి మధ్య ఉన్న సమయంలో 'హత్యలు' చేసి వచ్చి అల్లా నన్ను క్షమించు అంటే సాధ్యమా? ఒకవేళ అల్లా క్షమించినా సొంత మనస్సు క్షమించదు. నీవు తప్పుచేసావు అనే భావన వెంటాడుతూ ఉంటుంది. ఈ విషయం మరి ఏ వ్యక్తికి గాని, చట్టానికి గాని, సమాజానికి గాని తెలియపోవచ్చు. కాని అలాంటి వ్యక్తి తన జీవిత కాలం పాటు రోజు 5 సార్లు నమాజు చేసి వస్తున్నా అందోళనా, అశాంతి జీవితకాలం వెంటాడుతూనే ఉంటుంది.

ఇస్లాం మతం ప్రకారం మరో ముఖ్య అంశం అల్లా ఒక్కడే దేవుడు అని నమ్మటం. ఖురాన్ అరబిక్ భాషలో ప్రప్రథమంగా రూపొందించబడినది. అల్లా ఒక్కడే దేవుడు అనేది ఏ సందర్భంలో ఏ అర్థంతో పేర్కొనబడినది అని పరిశీలకులు పరిశీలించినప్పుడు అనేక అర్థాలు వ్యక్తమయినాయి. అన్నిటినీ ప్రక్కన ఉంచి ఇతర భాషలలోకి అనువదించినప్పుడు అల్లా ఒక్కడే దేవుడు అని ఇస్లాం మతం ప్రచారం చేయటం వలన అనేక అనర్థాలకి దారితీసున్తన్నది. మిగతా మతాల దేవుళ్ళని ద్వేషించటం ఒక ముఖ్యవిషయం. మత విషయంలో నమ్మకం ప్రధానం ఇస్లాం మతంలో మిగతా మతాల దేవుళ్ళని ద్వేషించమని ఎక్కడా చెప్పలేదు. అల్లా మీద పూర్తి నమ్మకంతో జీవితకాలాన్ని గడపమని మాత్రమే చెప్పబడింది. నమ్మకం ఒక్కటే మతానికి పునాది. భయాన్ని పారద్రోలి భద్రతని, పరిపూర్ణతని సాధించటం నమ్మకం అనే దానికి బలం మరియు అర్థం కూడా. హేతువాదులు, కమ్యూనిష్టులు ఇంకా అనేక మంది మతాన్ని,దేవుడిని నమ్మటం లేదు. నమ్మని వారు కూడా పరిపూర్ణంగానే జీవిస్తున్నారు అంటే దాని అర్థం నమ్మకం మాత్రమే మతానికి పునాది అని మనిషి గ్రహించవలసి ఉంది.

ఇస్లాం మతంలో షియాలు, సున్నీలు, అనే విభజన షియాలకి, సున్నీలకి మధ్య ఘర్షణలు, మతకల్లోలాలు, సమాజిక అశాంతి, ఇది మొత్తం ఒక ఇస్లామిక్ దేశాలలో అంటే విభిన్న మతాలవారు లేనటువంటి దేశాలలో జరుగుతున్న జీవన విధానం. మరి ఇస్లాం మతంలో ఇది ఎక్కడా చెప్పబడిలేదే. ఈలాంటి విభజన ఒక్క ఇస్లాంమతంలో మాత్రమే ఉన్నది అనుకుంటే పొరపాటే. క్రైస్తవంలో ప్రొటస్టియన్లు, మరియు కాథలిక్‌లు, బౌద్ధంలో మహాయానం, హీనయానం, హిందూ మతంలో శైవులు, వైష్ణవులు ఇలా అన్ని మతాలలోనూ విభజనలు ఘర్షణలు సహజమైన ఒక ప్రక్రియ.

ఈ ప్రక్రియ మతం మత్తులాంటిది అని చెప్పకనే చెపుతున్నది. ఈమత్తుని ఎంతగా సేవిస్తూపోతే.. దాని ప్రభావం అంతగా మనసుమీద ఉంటుంది. ఈ మత్తు మరీ ఎక్కువైనప్పుడు మత ఘర్షణలు అనివార్యం అవుతాయి. ఈ మతం అనే మత్తు పదార్థం విపరీతంగా సేవించినవారు తమని తాము దేవుడికి అర్పణచేసుకోవటంతో పాటు అమాయకులను, ఏ విధంగాను మతానికి సంబంధంలేని వారిని, ఇంకా జీవించి ఉండాలని బలమైన కోరిక ఉన్నవారిని మతం పేరుమీద సెప్టెంబరు 11, 2001 నాటి సంఘటనల లాంటివి జరుపుతూ అమాయకులను బలి తీసుకుంటూ ఉంటారు.

మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాలు సేవించే, వ్యక్తులలో ఆ వ్యక్తి మాత్రమే దానికి బానిసై మరణిస్తాడు. కాని 'మతం' అనే మత్తు సేవించే వ్యక్తి తనతోపాటు అనేక మంది అమాయకులను బలితీసుకోవటం ఏ విధంగా న్యాయం? ఇస్లాం మతమే కాదు ఏ ఇతర మతం కూడా హింసని కోరుకోవటంలేదు.

ఆకలి బాధ ఎంత భయంకరమైనదో, దుర్బలంగా ఉంటుందో తెలియ పరచటానికి, లేని వారికి సహాయం చేయాలి, ముఖ్యంగా ఆకలి బాధతో ఉన్నవారికి తోడు నిలవాలి అని ఇస్లాం మతం తెలియపరిచే విధానమే రంజాన్ మాసపు ఉపవాసం. ఒక సంవత్సరకాలం పాటు శరీరంలో చేరిన మలినాన్ని ఉపవాస విధానం బయటకు పంపివేసి శరీరాన్ని, మనస్సుని శుద్ధి చేస్తుంది అనే నమ్మకంతో అనుభవపూర్వకంగా గ్రహించి, ఇస్లాం మతంలో పొందుపరచిన ఒక ముఖ్యవిధానం.

ఇస్లాం మతంలో ఇంకో అంశం మిగులు ఆదాయంలో[1] కొంత భాగం దేవుడికి సమర్పించటం. ఆకలిబాధతోనూ అనారోగ్యంతోను బాధపడుతున్న వారిని, ముసలివారిని, అంగవైకల్యంతో ఉన్న వారిని ఆదుకోవటానికి, అనే ఉద్దేశ్యంతో పొందుపరచబడిన అంశం కాని, ఈ లాంటి ధనాన్ని తుపాకులను, మారణాయుధాలను సేకరించటానికి వేరే మతాలను ఎదుర్కొవటానికి, అమాయకులను బలితీసుకోవటానికి వినియోగించమని కాదు. మదర్సాలను నెలకొల్పి వేరే మతాల మీద పగని, ద్వేషాన్ని, బాల్యదశ నుండి యవ్వనదశ వరకు మదర్సాలలో నూరిపోయమని కాదు.

1 ZAKAT, HADIYA, F TRA అనేపద్ధతులలో దేవుడికి సమర్పించటం

అన్యాయం, పగ, ద్వేషంతో టెర్రరిస్టులుగా మారటానికి కావలసిన అన్ని హంగులతో పాటు అంగబలం, అర్థబలం కొన్ని మదర్సాల ద్వారా, మత వ్యవస్థలద్వారా, మత సంస్థలద్వారా కల్పిస్తున్నారు. టెర్రరిజానికి మూలం ఈలాంటి మదర్సాలే అనేది ఒక ఇస్లామిక్ దేశంలో వేల సంఖ్యలో వ్యాపించి ఉన్న విధానం ఒక ప్రత్యక్షసాక్ష్యం. మదర్సాలాంటి విధానం ఏ మతంలో ఉన్నా అది ఇతర మతాల మీద పగ, ద్వేషం కలిగించటం సహజం. మదర్సాల విధానాన్ని రూపుమాపటమే ఇతర మతాల యెడల గౌరవం కలిగి ఉండటం అనే దానికి నాంది.

ఆదాయంలో కొంత శాతం దేవుడికి సమర్పించటం అనేది అన్ని మతాలలోను ఉంది. టెర్రరిస్టులను తయారుచేయటం, టెర్రరిస్ట విధానం అనేది ఆకాలంలో లేదు. ఆదాయంలో కొంత శాతం వికలాంగుల కొరకు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మరియు దారిద్ర్యాన్ని, అజ్ఞానాన్ని నిర్మూలించటానికి ఉపయోగించటం కొరకు ఉద్దేశించినది. ఇలాంటి విధానాన్ని ఏ ఐక్యరాజ్య సమితి ద్వారానో లేక అన్ని మతాలు అంగీకరించిన వేరే మరొక నూతన సంస్థ ద్వారానో లేక నూతన పద్ధతి ద్వారానో సేకరించి ప్రపంచంలోని పేదరికం, దారిద్ర్య నిర్మూలనకు ఉపయోగించటం మూలంగా ప్రపంచంలో శాంతి నెలకొంటుంది అనేది ఒక భావన.

మతం మనసుకి శాంతి కలిగించటం కొరకు అనే విషయానికి వచ్చినప్పుడు పురాతన కాలంలోనే హిందూమతం ఓంశాంతి, శాంతి, శాంతిహి, అనే దానితోనే మొదలయింది. శాంతి అనేది సమాజానికి, మనిషికి, మనసుకి సంబంధించినది. " ప్రపంచశాంతి వర్ధిల్లాలి" అనే నినాదం గానే మిగిలిపోతున్నది. అశాంతికి మూలకారణాలు తెలిసినవే అయినా పరిష్కరించబడటం లేదు. దేవాలయాలు, మసీదులు, చర్చిల ద్వారా మతం ఆధారంగా దేవుడి పేరుమీద ఆదాయంలో కొంత శాతం సమర్పించుకోవటం అనే దానిలో అశాంతికి, మతఘర్షణలకి బీజం పడుతున్నది. ఆయా మతాలు, సంస్థలు ఆధనాన్ని మత మార్పిడి కొరకు, మత ప్రచారం కొరకు, ఆయుధాల సేకరణ, పంపిణీకి వినియోగించటం వలన భయం, అశాంతి నెలకొంటున్నది. మతం పేరు మీద సేకరించిన ధనాన్ని ఏ ఐక్యరాజ్య సమితి ద్వారానో లేక అన్ని మతాలు అంగీకరించిన ఏ ఇతర సంస్థ ద్వారానో పేదరిక నిర్మూలనకు వినియోగించగలిగితే నిజంగానే ప్రపంచ శాంతి వర్థిల్లి తీరుతుంది. అనే దానికి సందేహం లేదు.

హిందూ మతంతో పాటు ఇతర మతాల గురించి మనం ఆలోచించే ముందు మనం కొన్ని విషయాలని ప్రామాణికంగా తీసుకోవలసి ఉంటుంది. వ్యక్తిపరంగా సంపూర్ణతత్వం నమ్మకం, స్వేచ్ఛల గురించి సామాజిక పరంగా ప్రేమ, శాంతి, అహింసల గురించి కొన్ని నియమాలు పాటించవలసి ఉంటుంది. ఇలాంటి విషయాలలో హిందూమతానికి, ఇతర మతాలకి కొంత తేడా వుంది. వాటిలో ఒకటి హిందూమతం సర్వమత సమానాత్వాన్ని గురించి ప్రబోదిస్తుంది. రెండవది 'ఓం శాంతి శాంతి శాంతిః' తో మొదలై అహింసా తత్వ ప్రభోదంతో ముగుస్తుంది. ప్రపంచ మానవాళికి అహింసని గురించి మొట్టమొదటి సారిగా ప్రబోధించి, ఆచరించి, ప్రచారం చేసిన బౌద్ధమతం హిందూమత పునాదుల మీద నిలబడి, హిందూమతమే బౌద్ధమతం బౌద్ధమతమే హిందూమతం అనే స్థాయికి ఎదిగి ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలకు చేరుకున్నది. మరో విషయం ఏమిటంటే ప్రపంచంలో 'మత' వ్యవస్థల ఆవిర్భావానికి మూలం హిందూ మతమే అయినా ఇతర మతాల వారినందరిని ప్రేమతత్వంతో కలుపుకు పోగల సభ్య సమాజపు మానవ సంస్కారం ఇమిడి ఉంది అని చెప్పేందుకు అనేక మతాల వారు నివశిస్తున్న భారతదేశంలో ప్రపంచంలో మరి ఏ ఇతర ఇస్లామిక్ దేశంలో కూడా ( అంటే ఒక్క ఇండోనేషియా మినహాయించి) లేనంతటి సుమారు 10కోట్ల మంది ముస్లిం సోదరులు భారతదేశంలో నివసిస్తున్నారు. ఈ ఒక్క వాస్తవం చాలు మానవ సంస్కారాన్ని హిందూమత తత్వాన్ని సర్వమత సమానత్వాన్ని గురించి చెప్పటానికి. చివరి విషయం ఏమిటంటే, పునర్జన్మ గురించి, మోక్షం గురించి, స్వర్గ తత్వం గురించి, దేవుడి అవతార పునరాగమనం గురించి హిందూ మతం చెప్పే విషయాలనే ఇతర మతాలు చెప్పటం, హిందూమతం ఇతర మతాలకి నాంది పలికినది అని చెప్పేందుకు మరో ఉదాహరణ.

సభ్య సమాజంలో మానవ సంస్కార విలువలు పెరగటానికి ప్రపంచ శాంతి వర్ధిల్లటానికి, ప్రపంచ మానవ సమాజ పురోభివృద్ధికి ఈ విషయాలని ప్రమాణీకాలుగా అంగీకరించవలసి ఉంటుంది.

అయితే అన్ని మతాలు సమానం అని చెప్పడానికి అంగీకరించని మతం ఉన్నదా ? తమ మతం కాని మతాన్ని ద్వేషించటం సమ్మతమా? ద్వేషించటం ముఖ్యంగా ఇతర మతాలని ద్వేషించటం అనేది సమాజంలో



సుందరయ్య గ్రంథాలయం
A C No. 83484

హింసని ప్రబోధించి, పోషించి, పెద్దచేసి వ్యవస్థీకృతం చేస్తుంది అని చెప్పటానికి కారణం 21వ శతాబ్దం మొదట్లో జరిగిన అతి పెద్దహింసాత్మక సంఘటన ఒక ఉదాహరణ. సుమారు 5వేల మంది మనుషులు శిధిలాల క్రింద సమాధి అయ్యేలా చేయటం మతానికి మానవత్వం అనేది లేదు. అనే కాకుండా మరో మారు మతం మత్తు మందు లాంటిది, మతం గుడ్డిది, మతం పిచ్చిది అని ఈ అతి పెద్ద హింసాత్మక సంఘటన ఋజువు చేస్తున్నది.

నిజంగా వేరే మతాల మీద ద్వేషాన్ని హిందూమతం అంగీకరించదు. తమ మతం ఒక్కటే దేవుణ్ణి నమ్ముతుంది. మిగతా మతాలు నమ్మవు. తమ మతం ఒక్కటే ప్రపంచం మీద నిలవాలి వేరే మతాలు ఉండకూడదు. అనే విషయాలని హిందూమతం వ్యతిరేకిస్తుంది. ఈలాంటి అభిప్రాయాలని అంగీకరించకుండా వ్యతిరేకిస్తుంది.

భారతదేశంలో జరుగుతున్న మత ఘర్షణలన్నింటికీ మూలకారణం మత పరమైన అభిప్రాయాలు, దానికి రాజకీయాలను జోడించడం, మత ఘర్షణలకి మరో మూలకారణం పొరుగున ఉన్న ఇస్లామిక్ మత రాజకీయాల దేశం. ఆ దేశంలో మతం, రాజకీయం పెనవేసుకొని ఒకదాని మీద మరొకటి ఆధారపడి రాజకీయ మత ఘర్షణలతో నిండి ఉంటుంది. తమ దేశంలోని మతవాదులని సంతృప్తి పరచకుండా రాజకీయాలలో అధికారంలో కొనసాగడం అనేది కష్టమైన విషయం. అందుకే మతపరమైన ఉద్దేశాలతో ఏర్పాటు వాదులకు, జీహాదీలకు, టెర్రరిస్టులకు మద్దతు పలుకుతూ, ప్రోత్సహిస్తూ, శిక్షణనిస్తూ నిధులను సమకూర్చుతున్నది.

హిందూమతం సర్వమత సమ్మతం అని చెప్పటానికి ఇంగ్లీషు వారు, ఫ్రెంచి వారు, పోర్చుగ్రీసువారు, మహ్మదీయులు ఇంకా అనేకమంది దండయాత్రలు చేసి భాగ్యరాసుల్ని దోచుకున్నారు. అయినా అన్నీ మరిచిపోయి భారతీయులు అందరినీ, అన్నిమతాల వారిని కలుపుకొని శాంతియుత సహజీవనం సాగిస్తున్నారు. కాని ఏదేశం మీదకి దండయాత్రకి దిగలేదు. వారి సంపదని దోచుకోవాలని తలంచలేదు. ఇతరులను ద్వేషించటం, దోచుకోవటం, దండయాత్రలు, హింస, రక్తపాతం అనేవి మానవ సంస్కారానికి కొలమానం లాంటివి. భారతీయుల సంస్కృతీ సంప్రదాయాలలో పరమతాన్ని ద్వేషించటం, దండయాత్రలు

వంటి మానవ సంస్కారానికి విరుద్ధమైన ఆలోచనలు, అలవాట్లు, ఆచారాలని హిందూమతం వ్యతిరేకిస్తుంది.

అన్ని మతాలలో ఉన్నట్లుగానే హిందూమతంలో కూడా మితవాదులు, అతివాదులు, ఉండటం సహజం. ముందుగా ఊహించని, అనుకోని సంఘటన 1996 డిసెంబరు 6న జరిగింది. దీనికి అనేక రాజకీయ కారణాలు, ఇంకా అనేక ఇతర కారణాలు తోడై మసీదు విధ్వంస సంఘటన జరిగి ఒక మాయని మచ్చగా మిగిలిపోయింది. ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా హిందూ మతం మీద ప్రభావం చూపింది. ఇది హిందూమత నమ్మకాలకి ఆచరణకి విరుద్ధంగా జరిగిన సంఘటన అనే విషయాన్ని విపక్షంలోని వారు స్వపక్షంలోని వారు కూడా అంగీకరించి ఖండించడం జరిగింది.

మతానికి సంబంధించినంత వరకూ ఈలాంటి సంఘటనలు సుదీర్ఘ కాలం పాటు భారతదేశంలో చోటు చేసుకోలేదు. మతపరమైన విశ్వాసాలకి, మతపరమైన ఆలోచనలకి, వ్యతిరేకంగా ఒక వర్గం ప్రజలలో అభద్రతా భావాలు పెంపొందటానికి ఈ లాంటి సంఘటనలు సభ్య సమాజంలో సంస్కారవంతమైన మనుషులు వ్యతిరేకిస్తారు. ఈ వ్యతిరేకించటం అనేది ఆదిమానవుడికి, నేటి ఆధునిక మానవుడికి మధ్య ఉన్న తేడాని సభ్యతని సంస్కారాన్ని తెలియజేస్తుంది అనటంలో సందేహం లేదు.

## పురాణాలు - రూపాలు

భారతీయ భావాలలో అనేకానేక సామాజిక మరియు వ్యక్తిగత ప్రయోజనాలు దాగి ఉన్నాయి. ప్రయోజనాలతోపాటు భారతీయ సంస్కృతిలో అంతర్లీన శక్తి అయిన వ్యక్తి అభ్యున్నతి, సామాజిక తత్వం అనే దాని ప్రతి రూపాలే ఈ భావాలు.

పది తలల రావణాసురుడు, అర్ధనారీశ్వరుడు, విఘ్నేశ్వరుడు ఇంకా అనేక రూపాలు కానీయండి, భావాలు కానీయండి, వీటి వెనుక ఒక సంస్కృతి దాగి ఉంది. అదే భారతీయ సంస్కృతి.

ధర్మభావం ఒక్కటే కానీ అధర్మభావం 10 రకాలు. భారతీయ ఇతిహాసాలలో అతి పురాతనమైన రామాయణం లోని దేవుడైన రాముడికి

ఒకేతల అతని శత్రువు రావణాసురుడికి 10 తలలు. 10 తలల మనిషి అసాధ్యం. ఇది అందరికీ తెలిసిన విషయం పైగా ఇది విచిత్రమైన కల్పనా భావం అనిపిస్తుంది. కాని కుటుంబ ప్రయోజనం, కుటుంబ సూత్రాలు వాటిని రూపకల్పన చేసి పరిరక్షించటంలో మరియు సామాజిక ప్రగతికి వదిరకాల అడ్డంకులు ఉన్నవి వాటిని అధిగమించటమే రామాయణ కాలంలో సామాజిక అవసరం అయింది. ఈ అవసరం దృష్ట్యా రూపొందించినదే పది తలల రావణాసుర భావం. ఈలాంటి భావాల వెనుక దాగి ఉన్నదే వ్యక్తి అభ్యున్నతి. సామాజిక పురోగతి.

వ్యక్తి యొక్క రుగ్మతలు, వాటి ప్రభావం కుటుంబ కట్టుబాట్లు, సామాజిక విలువల పరిరక్షణ మీద ఏవిధంగా పనిచేస్తుంది అనేది ఏ చదువు లేని అతి సామాన్యుడికి అర్థం అయ్యే విధ,గా చెప్పటానికి రూపకల్పన చేసిన భావమే పది తలల రావణ రూపం.

మానవుడు - దానవుడు ; నరుడు - రాక్షసుడు ; ధర్మం - అధర్మం ; మంచి - చెడుల ఆలోచనల రూపమే ఈ రావణరూపం. మనిషి మనసులో ఆలోచనల రూపంలో మొదలై మాటల రూపంలో వెలువడి, శారీరకంగా అమలువరచబడి అర్థంతరంగా అంతమవటం అనేది ఆ రూపం యొక్క భావం. ప్రతి మనిషి మనసులో అనేక ఆలోచనలు పుడుతూ ఉంటాయి. ఆలోచనల కార్యరూపమే జీవనం. అది సరైన జీవనం అవునా ! కాదా! అని నిర్ణయించే విధానమే కుటుంబం మరియు సామాజిక కట్టుబాట్లు. అది రావణాసురుడి పాత్రలో ఇలా మొదలైంది.

1. మానసికంగా తప్పుగా ఆలోచన - సీతను కోరుకోవటం - కుటుంబ వ్యవస్థలో ప్రాథమిక సూత్రాన్ని ఉల్లంఘించటం.

2. మాటల రూపంగా అసత్య భాషణ - మాయమాటలతో సీతను మోసంచేయుటం. - మారు రూపంలో సీతను అపహరించటం.

3. శారీరకంగా అర్థంతరంగా అంతమవటం- సీతను అపహరించి వదలకపోవడం - రాముడితో యుద్ధంచేసి అంతమవటం.

ప్రపంచంలో ఎన్నో మతాలు, ఎన్నో వర్ణాలు, ఎన్నోవర్గాలు కాని కుటుంబ వ్యవస్థ మాత్రం ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో దరిదాపుగా ఒకే విధంగా ఉంది. ఈ కుటుంబ వ్యవస్థ పరిపుష్టిగా, పరిపక్వత దిశగా, సంపూర్ణంగా ఉండే విధంగా చూడటానికి అనేక పురాణాలు

తయారు చేసి, దేవతలు, రాక్షసుల రూపాలను రూపొందించి కుటుంబ కట్టుబాట్లు, కుటుంబ పరిధులు, కుటుంబ అవసరాలు అతి సామాన్యుడు కూడా అర్థంచేసుకొని పాటించేట్లు చేయటమే ఆ రూపాలు, ఆ భావాలలోని ముఖ్య ఉద్దేశ్యం. రామాయణం మొత్తం కుటుంబ వ్యవస్థ పరిపూర్ణత కొరకు తయారుచేసిన కుటుంబ సూత్రాల కొరకు, కుటుంబ కట్టుబాట్ల కొరకు మరియు మానవ సమాజం కొరకు రూపొందించిన సామాజిక శాస్త్రం.

ఇప్పటి ఆధునిక కాలంలో 10 తలల రావణాసురుడు ఎవరంటే టెర్రరిస్టు. పది విధాలుగానే కాదు అనేక విధాలుగా సమాజానికి, మానవ సంస్కారానికి హాని కలిగిస్తున్నాడు.

రూపాలు, భావాలు, సామాజిక అవసరం మూలంగా భారతీయతా భావాల పరంపరలోనికి, భారతీయ భావ సంస్కృతిలోనికి చేర్చబడిన విధానం ఋషుల జ్ఞాన సంపదకి నిదర్శనం. అటవికులు, అమాయకులు, చదువులేనివారు, చదువుకోవటం తెలియనివారు, అజ్ఞానులకు జ్ఞానాన్ని బోధించటం అనేదిఅనేక "రూపాల" ఆధారంతో భావాలని మనిషి అంతర్ భాగాలలోకి, అనేక వ్యత్యాసాలు, అనేక వర్గాలుగా ఉన్నటువంటి సమాజంలో లోతుల్లోకి చొప్పించబడిన తీరు, ఆ రూపాలు మనసులో మెదలటం మూలంగా ఆ రూపాల భావాలు వాటి అవసరాలు, అర్థాలు కూడా అతి సామాన్యుడికి అవగాహన అవటం అతి తేలికైన ఒక మార్గం. ఈ మార్గాన్నే ఆనాటి జ్ఞానులు ఎన్నుకొని సామాజిక అవగాహనతో పాటు, కుటుంబ సూత్రాలతో మనిషిని, సమాజాన్ని భావ పరంపరతో సుసంపన్నం చేసి భారతీయ భావాలుగా రూపొందించటం జరిగింది. వీటి ఆధారంతో మనిషి అధునాతనమై, సంస్కారవంతమైన, మెరుగైన జీవనాన్ని పొందగలగటం అనేది సాధ్యమైనది.

మానవ జీవన విధానంలో ముఖ్యంగా భారతీయ జీవన విధానంలో పురాణ కాలం నుండి వేదకాలం వరకూ ఆ తరువాత కూడా వంశపారంపర్యంగాను, ఒక తరం నుండి మరో తరానికి నిరంతరంగా తరలి వస్తున్న అనేక అంశాలలో చెప్పుకోవలసినవి చాలానే ఉన్నవి. అవి భారతీయ సంస్కృతి, సంప్రదాయాలుగా రూపొంది, పెంపొందుతూ, అధునాతనం అవుతూవస్తున్నవి. పద్దెనిమిది పురాణాలు, రెండు ఇతిహాసాలు, భారతీయ భావాలని, మనిషిని ప్రత్యక్షంగాను, పరోక్షంగాను,

(ప్రక్క పేజీలో భారతీయ భావస్వరూపాలు చార్ట్ చూడండి.)

# భారతీయతా

| రూపం | భావం | భావస్వరూపం |
|---|---|---|
| కాళీరూపం | శక్తిభావం | సృష్టి,స్థితి,లయకారులు శక్తి అధీనాలు |
| బ్రహ్మస్వరూపం | తత్వజ్ఞాన భావం | మనిషి, ప్రకృతి, సమస్త సృష్టి,బ్రహ్మ తత్వజ్ఞాన స్వాధీనాలు |
| అర్థనారీశ్వర రూపం | సమభావం | ప్రకృతి, పురుష సమభావం స్త్రీ,పురుష సమభావంతో పటిష్టమైన కుటుంబ వ్యవస్థ |
| పది తలల రావణ రూపం | అనేక వికృత ఆలోచనల అసభ్యభావాలు | వ్యక్తి,వ్యక్తిగత ఆలోచనలు,రుగ్మతల ప్రభావం సామాజిక భారం |
| విఘ్నేశ్వర రూపం | జీవకారుణ్య జ్ఞాన భావం | మానవులు, జంతువులు ప్రకృతి, అంతర్భాగాలు |

| సామాజిక అవసరం | భారతీయతా భావ సంస్కృతి |
|---|---|
| అండ,పిండ,బ్రహ్మాండాలన్నీ శక్తి స్వరూపాలు సృష్టి, స్థితి.లయ కారులైన బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు కూడా నర్వ స్వతంత్రంగా గాక శక్తి అధీనంలో పని చేయవలసినదే అని చాటిచెప్పే ప్రకృతి తత్వమే భద్రకాళీరూపం. | పదిమంది కలసి అనేక చేతులతో అనేక ఆయుధాలతో పనిచేసే ఫ్యాక్టరీలు, కర్మాగారాలలో ప్రతి నంవత్సరం దనరా వేడుకలు,ఆయుధశక్తి పూజ చేయుటం భారతీయ నంస్కృతి లో భాగం. |
| నాలుగు తలల బ్రహ్మస్వరూపం ప్రకృతిని నాలుగుదిక్కులా పరివేక్షించి నమతుల్య జ్ఞానంతో సృష్టించడం | భారతదేశపు అధికారిక ముద్ర నాలుగు తలల సింహం గుర్తు. నాలుగు దిక్కులా పర్యవేక్షించి,నమభావంతో, అన్ని వర్గాల 'సృష్టి'లోని నమస్తం బ్రహ్మజ్ఞాన వారికి అన్ని మతాల వారికి,అన్ని కులాల స్వరూపం అని చెప్పటం.వారికి న్యాయం చేకూర్చే జ్ఞానమే బ్రహ్మ జ్ఞాన స్వరూపం. |
| ప్రకృతి-మనిషి అంతర్ భాగం అట్లానే స్త్రీలు, పురుషులు నగం, నగం మరియు నమానం అని చెప్పే | మనిషి ప్రకృతిలో అంతర్భాగం అని చెప్ప టానికి శివరాత్రిరోజు చంద్రుడు భూమికి అతి చేరువగా వచ్చే దినం అయస్కాంత రూపమేఅర్ధనారీశ్వర రూపం. శక్తిని, ఆకాశ నక్షత్రకాంతిశక్తిని స్వీకరించే ఉద్దేశ్యంతో స్త్రీలు, పురుషులు రాత్రి మొత్తం జాగారం చేసి ఉదయం బ్రహ్మకాల నమయంలో భోజనం చేయుటం భారతీయ నంస్కృతిలో ఒక భాగం. |
| సామాజిక నంబంధాలు, కుటుంబ వ్యవస్థలో వ్యక్తిగతరుగ్మతలు పది విధాలుగా వ్యాపించి ఉన్నా, పది తలలవికృత రూపంలో దాగి ఉన్నా ధర్మమార్గం చేతిలో అధర్మమార్గం నాటి సామాజిక అవసరం. | చెడు పది విధాలు అని చాటి చెప్పే పది తలల చెడును అంతం చేస్తాం అని చెప్ప టానికి గుర్తుగా పదితలల రావణానుర నరకానుర అట్ట బొమ్మలను తయారుచేసి తగులబెట్టి వేడుకలు జరుపుకోవడం అంతం అవకతప్పదు అని చెప్పటం భారతీయ నంస్కృతిలో అంతర్ భాగమైపోయింది. |
| ప్రకృతిలో మనుషులు, జంతువులు పెనవేసుకుని కలసి జీవించటం | ఇతర మతాలకి వికృతం అనిపించినా అన్నిమతాల వారు, అన్ని వర్గాల ప్రజలు అనేది అనివార్యం జీవ కారుణ్యాలతో |

నేటికీ ప్రభావితం చేస్తున్నవి. అవి మనిషి జీవనాన్ని, జీవన విధానాన్ని మార్పులకు గురిచేస్తున్నవి. అటువంటి వాటిలో భోగభాగ్యాలు, సుఖదుఃఖాలు, అష్టకష్టాలు, అనుభవించటానికి, అటువంటి వాటికి గురికావటానికి, నవగ్రహాలు, నవరత్నాలు, ముక్కోటి దేవతలు, అదృష్టం, దురదృష్టం లాంటివి అనేకం వాటి పాత్రను పోషిస్తున్నవి అని చెప్పటం ముఖ్యమైని విషయాలలో ఒకటి. విశ్వాసాల మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నవారికి ఇలాంటివి మరీ ముఖ్యమైన విషయాలుగా భావించటం జరుగుతున్నది.

శారీరక, మానసిక అవసరాలతో పాటు ఆధ్యాత్మిక పరిపక్వతకి, మోక్షం, ముక్తి వంటి వాటి గురించిన అవగాహన కలగటానికి మరొక వ్యక్తికి గాని సమాజానికి గాని ఎటువంటి హాని కలిగించకుండాఉండటంతో పాటు ప్రక్కవాడికి ఉపయోగపడుతూ, సామాజిక అభివృద్ధికి తోడ్పడుతూ, పరిపక్వ, పరిపూర్ణ జీవితాన్ని గడపటానికి అవసరమైన జ్ఞానాన్ని వీటి ఆధారంగా గ్రహించ వచ్చుఅని తెలియపరచటం అనేది కూడా ముఖ్యమైన విషయాలలో మరొకటి.

# రామాయణం

మహాకవి కాళిదాసు రఘువంశం అనే పేరిట ఇక్ష్వాక రాజుల చరిత్రను కావ్యంగా వ్రాసాడు. అంటే ఇక్ష్వాక వంశం ఉంది అనేది స్పష్టం. ఒట్టి పుణ్యానికి ఒక వంశాన్ని సృష్టించి రాజుల క్రమాన్ని రికార్డు చేయవలసిన అవసరం చరిత్ర కారులకి ఉండదు కదా!

ఇక్ష్వాకుల వంశం ఉంది అంటే చారిత్రిక వ్యక్తి రాముడనే రాజు కూడా ఉండి ఉండాలి. రాముడితోను రాముడి ఆధారంగా వ్రాయబడిన రామాయణం, దానిలో ఎంతోకొంత చారిత్రిక సత్యం ఉండి తీరాలి.

ఇంగ్లీషు విద్వాంసుడు ఎఫ్.ఇ.పర్గిటర్ 'కలియుగ రాజ వంశాలు' అనే గ్రంథాన్ని ప్రచురించాడు. దీన్లో రాజుల క్రమంలో రాముడు 65వ వాడు, యుధిష్ఠిరుడు (ధర్మరాజు) 94వ వాడు, వీరిద్దరి మధ్యా 500 సంవత్సరాలు తేడా ఉంది.

రాముడి కాలాన్ని క్రీస్తు పూర్వం 2024-1646గాను ధర్మరాజు కాలాన్ని క్రీస్తుపూర్వం 1444-1124 గాను ఎఫ్.ఇ.పర్గిటర్ తన కలియుగ

రాజ వంశాలు గ్రంథంలో పేర్కొనటం జరిగింది.

సౌలు శిష్య, వసిష్ఠుడు, పరాశరుడు, వ్యాసుడు, విశ్వామిత్రుడు మొదలైన పేర్లు వేదాలతో ముడిపడి ఉన్నాయి. భారతీయ భావాలు, భారతీయ సంస్కృతి సంప్రదాయాలు, భారతీయ ఇతిహాసాలు భారతీయ జీవన విధానం ఆదికాలం నుండి నేటి వరకూ కూడా వేదాలతో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పెనవేసుకుని కొనసాగుతోంది.

ఆదిమ మానవులు, ఆదిమ నివాసులు గంగా,సింధూ మైదాన ప్రాంతాన్ని తమ స్థిరనివాసగా చేసుకొని జీవించే కాలంలో ఆ ప్రాంతాలకు ముద్ర, కురు, పాంచాలి, కోసలగా వ్యవహరించేవారు. ఆదిమ మానవులు అనాదిగా జీవించే వారు అనే పదాల నుండి "ఆర్యులు" గా తదుపరి కాలంలో జీవించిన ప్రజలు ప్రస్తావించటం మూలంగా గంగా, సింధూ మైదాన ప్రాంతాంలో జీవించిన వారిని ఆర్యులుగా పేర్కొనటం జరిగి ఉంటుంది.

పాణిని వ్రాసిన 'సంస్కృత వ్యాకరణం' అనే గ్రంథం 4.3.93 అనే అష్టాధ్యాయంలో కిష్కింద-సింధు-తక్షశిల మొదలైనవాటిని పేర్కొనటం జరిగింది. కిష్కింద ఎక్కడ? వానరులు ఎవరు? అనే దానికి వానరులు ఒక అనాగరిక తెగ వీరు ద్రావిడ భాష మాట్లాడేవారు.

ద్రావిడులు ఎక్కడ నివశించేవారు ? రావణాసురుడు ఎవరు? స్వర్ణలంక ఎక్కడ ఉంది? స్వర్ణలంక రావణాసురుడు లేకుంటే రామాయణం లేదు. శ్రీరాముడు విజయ చరిత్ర లేదు.

భౌద్ధులు వ్రాసిన శ్రీలంక చరిత్ర 'మహావంశ' ప్రకారం శ్రీలంక బుద్ధుని కంటే పూర్వం నివాస యోగ్యంగా ఉండేది కాదు. రాముడు వింధ్యను దాటి క్రిందకి రాలేదు కాబట్టి లంక అనేది ఉత్తర భారతదేశంలోనే గంగా సింధూ మైదానంలోనే ఎక్కుడో ఉండి ఉండాలని చరిత్రకారులు పేర్కొంటున్నారు.

మొహంజోదారో సింధూ- నారా నదుల మధ్యన ఉండి మాటి మాటికి వచ్చే వరదల వల్ల చుట్టు ప్రక్కల ప్రాంతాలు తరచూ జలమయం అయిపోయి మొహంజదారో ద్వీపంలాగా ఉండేది. ఈనాటికి ఆ దగ్గరి ప్రాంత ప్రజలు మొహంజోదారో ద్వీపం అనే పిలుస్తారు. ద్వీపం అంటే లంక అని అర్థం.

సుప్రసిద్ధ చరిత్రకారుడు డి.డి.కొశాంబి మొహంజోదారోను మొదట బ్రాహ్మయులు పరిపాలించారని అక్కడి ప్రజలు ద్రావిడ భాష మాట్లాడేవారని సిద్ధాంతీకరించాడు.

అర్యులకు, ద్రావిడులకు మధ్య వైరం ఉండటం సహజం దానికి కారణాలు అనేకం చెప్పుకోవచ్చు. అనాగరికం, నాగరికం కుటుంబ వ్యవస్థలలో వ్యత్యాసం, పరిపాలనా విధానాలలో అగాధం,.దురాక్రమణ, అపహరణ మొదలైన అనేక లక్షణాలతో పాటు సాంస్కృతికపరమైన వ్యత్యాసం ముఖ్యకారణాలు. ఆర్యులు యజ్ఞయాగాదులు చేయుటం ద్రావిడులు వాటిని ఆటంక పరచటం అనే దానితో రామాయణం మొదలై ఆ తరువాత రాముడు సాధించిన విజయాలతో రామాయణం ముగుస్తుంది.

రాముడు ధర్మ పురుషుడు. రాముడు పరిపాలించిన రాజ్యాన్ని రామ రాజ్యంగా ఆ తరువాత రాముణ్ణి దేవుడిగా పూజించటం ఆ ర్యుల సంస్కృతిలో భాగమైపోయింది. ఏ విధంగా చూసినా రాముడు సాధించిన విజయాలు సామాన్యమైనవి కావు కాబట్టి ఎన్నితరాలు గడిచినా ఎన్ని యుగాలు మారినా రాముడు ప్రజల మధ్య ఉండిపోయాడు.

ప్రపంచంలో మానవనాగరికతలు విస్తరిస్తున్న సమయంలో ప్రపంచంలోని అన్ని నాగరికతలకి మూలాధారమైన కుటుంబ వ్యవస్థ, కుటుంబ సూత్రాలు, స్త్రీ,పురుష సంబంధాలు, పరిపాలన అనే ప్రాథమికమైన విషయాలకు సంబంధించిన సామాజికపరమైన మరియు వ్యక్తిగతమైన అనేక సమస్యల విషయంలో అనాటి కాలంలో సంస్కారవంతంగా విజయం సాధించాడు కాబట్టి రాముడు ఆరాధించబడినాడు. ఆరాధన నేటికీ కొనసాగుతోంది.

మానవ నాగరికతలలో అతి నికృష్టమైన "బానిస" విధానం మీద ఏసుక్రీస్తు విజయం సాధించి ఆ తరువాతి తరాల వారికి ముఖ్యంగా బానిస వ్యవస్థలో మ్రగ్గుతున్న వారికి ఆరాధ్యదేవుడై నిలిచాడు. అట్లానే మహామద్ ప్రవక్త కూడా. మహామద్ ప్రవక్త ప్రభోదించిన సామాజికపరమైన అంశాలు వ్యక్తిగతమైన అంశాలు తూ.చా తప్పక ప్రతివ్యక్తి పాటిస్తే ఆ సమాజం ఆదర్శవంతంగా వెలుగొంది తీరుతుంది.

వాల్మీకీ చరిత్ర గ్రంథం వ్రాయలేదు. సగం కల్పన సగం అద్భుత ఊహతో కలగలిపి రామాయణ మహాకావ్యం వ్రాసాడు. దానిలో కొంత చారిత్రిక సత్యం ఉండి ఉండవచ్చు. మిగతాది అంతా సామాజిక ప్రయోజనమే. రామాయణం చారిత్రిక గ్రంథం కాకపోయినా సామాజిక

అవసరాల కొరకు వ్రాయబడినది. అనేక మంది ఋషులు, మహాఋషుల కృషి ఆనాటి మానవనాగరిక తొలి దశలలో అవసరమైంది. ఆ కృషి ఫలితమే రామాయణం ఉద్దేశ్యం సామాజిక ప్రయోజనం.

నీటి వనరులు, వ్యవసాయం, పశుపోషణ, ఇవి మానవనాగరిక తొలి దశలలో ప్రధానమైనవి మరియు ఒకదాని మీద మరొకటి ఆధారపడినవి. పశుపోషక వ్యవసాయ తెగలకి నీటి పరిరక్షణే ముఖ్యం. అటవీక తెగలకి ఆహారం, ఆహార సేకరణ ముఖ్యం. వనరుల పరిరక్షణ, అవహారణ, ఆహార సేకరణల విషయంలో మాంసాహారులు, శాఖాహారులు మధ్య లేక నాగరికులు, అనాగరికుల మధ్య జరిగిన ఘర్షణే రామాయణం.

మాక్స్ ముల్లర్ సంపాదకత్వంలో వచ్చిన ' Sacred Books of East లో యస్న (1:3; 2:3; 3:5; 7:5; 16.4; 20: 22 68.15) లలోను విస్పరద్ (2.9 ; 7.7) లలోను రామన్ పేరు ప్రస్తావన వుంది. అర్.ఎన్ ఫ్రీ వ్రాసిన "ది హెరిటేజ్ ఆఫ్ పర్షియా" గ్రంథంలో ఇరాన్ లోని ప్రాంతాలు రాముని పేరు మీద ఉండేవని ఆధారాలతో నహా వ్రాసారు. ఖుజస్తాన్‌లో రామ్ అర్థాషిర్, రామ్‌హర్మజ్ద ప్రాంతాలు ఉండేవి. అరబ్బులు ఈ ప్రాంతాలని ఆక్రమించుకొని వాటి పేర్లను అల్ అర్థాషిర్, అల్. రామయ్య అని మార్పు చేసారు.

ఇరాన్ రాజధాని తెహ్రాన్‌కు సమీపంలో ఉన్న రయ్య ప్రాంతంలో ఇప్పటికీ రామ్‌పెరోజ్ అనే పట్టణం ఉంది. 19వ శతాబ్దానికి చెందిన హెచ్.హెచ్. విల్సన్ అనే బ్రిటిష్ విద్వాంసుడు తన "ఏంటిక్వాటిన్ అండ్ కాయిన్స్ ఆఫ్ ఆఫ్ఘనిస్థాన్ అండ్ నార్త్ ఇండియా" అనే గ్రంథంలో హరిరుద్ (హరియు) నదీతీరంలోని హెరాత్ సమీపంలో ఉన్న ఒక శిథిల నగరాన్ని ప్రస్తావించాడు. ఈ విధిల ప్రదేశాన్ని అరబ్బులు రామ్ షెహ్రిస్తాన్ (రామ్‌నగర్ క్షేత్రం- అనువాదం) అని పిలిచే వారని పేర్కొన్నాడు.

కేప్టెన్ క్రిస్టీ అనే యాత్రీకుడు తన యాత్రాగ్రంథంలో కూడా తాను ఈ ప్రాంతంలోని శిధిలానగరాన్ని ఇంకా ఫాతే లోయలోను కొన్ని శిధిల నగరాలను చూసానని వ్రాసుకున్నాడు.

జెంద్ అవేస్తా గ్రంథంలో రామన్ వస్తాడు. ఇతడు శాంతిదేవుడు. ఇతడు ఎప్పుడూ వాయుదేవునితో కలసి ఉంటాడు. రామన్ గురువు

పేరు అవెస్తాలో (జెండ్ అవెస్తా పార్శీల పవిత్ర గ్రంథం) వశిష్టుడి పేరు మీద అవెస్తాలో "వశిష్ట ఇష్టి గాధ" ఉంది.

అయితే సాలు శిష్టి, వశిష్టుడు, పరాశరుడు, వ్యాసుడు, విశ్వామిత్రుడు మొదలైనవారు మహాఋషులా, పితామహులా లేక అనాటి రాజులచే స్థాపించబడి విశిష్ట జ్ఞానం గల వ్యక్తులు అదిష్టించే పీఠములా అనే వాదోప వాదాల కంటే వారి తదుపరి తరాల వారికి అందించిన సంస్కృతి, ఇతిహాసాలు, సత్సంప్రదాయాలు నేటి ఆధునిక సమాజానికి కూడా ఆదర్శవంతంగా ఉండటం విశేషంగా చెప్పుకోవచ్చు.

రాముడు సాధించిన విజయాలు ఏమిటి? రాముడు ఆదర్శ వ్యక్తి, ఆ తరువాత దేవుడుగా పూజించబడటానికి కారణాలు ఏవై ఉండవచ్చు? రామాణం ఇతిహాసంగాను, భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకి మొట్ట మొదటి పునాదిగా ఎట్లా తొడ్పడింది అనే దానికి వరుసగా 1. వ్యక్తిగత విలువలు పాటించడం. 2. సామాజిక అవసరాల కొరకు త్యాగం 3. స్త్రీ పురుష సంబంధాలలో గొప్ప మార్పు తీసుకురావటం, 4. సమాజంలో సగ భాగమైన స్త్రీలను గౌరవించడం, 5. కుటుంబ వ్యవస్థని, గృహ సూత్రాలు ఏర్పడటం, వివాహ వ్యవస్థని పటిష్టపరచటం. ఇవి అంతర్లీనంగా దాగి ఉన్న విజయాలు. బహిరంగంగా చెప్పుకొనేవి ఏమిటంటే మోసపూరితంగా తన భార్య సీతని అపహరించి బంధించి ఉంచిన రావణాసురుని సంహరించి అతని రాజ్యాన్ని ధ్వంసం చేసి తన భార్య సీతను విడిపించి తెచ్చుకోవటం. రాముడు తన రాజ్యాన్ని నలుమూలలా విస్తరించి ప్రజారంజకంగా పరిపాలించటం, అశ్వమేధ యాగం లాంటి యజ్ఞయాగాదులు నిర్వహించి "రామరాజ్యం" నెలకొల్పటం. వ్యక్తిగత, సామాజిక విలువలను పరిరక్షించటం వీటిలో ముఖ్యంగా

1. తల్లిదండ్రుల పట్ల సంపూర్ణ విధేయత.
2. ఏక పత్నీవ్రతంతో పాటు స్త్రీలని గౌరవించటం
3. అన్నదమ్ములు, కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలను మెరుగుపరచటం.
4. వివాహవ్యవస్థని, కుటుంబ, వ్యవస్థని మెరుగుపరచటం
5. స్నేహం, త్యాగం, గురించి నమ్మకం, కృతజ్ఞల గురించి సమాజంలోని ప్రతి మనిషికి తన పనుల ద్వారా తెలియపరచటం.

రామలక్ష్మణ, భరతశత్రుఘ్నులు సవతి పుత్రులు అయినప్పటికీ విలువలు పాటించటం, రావణ, విభీషణులు అన్నదమ్ములు అయినప్పటికీ అన్నని, 'రాజు'ని వ్యతిరేకించటం. వాలి, సుగ్రీవులు అన్నదమ్ములు రాజ్యంకోసం, స్త్రీ కోసం ఘర్షణ పడటం ఇంకా అనేక విషయాలు సంఘటనలు, సూక్ష్మధర్మాల గురించి రామాయణంలోని పాత్రల ద్వారా సమాజానికి తెలియపరచటం జరిగింది.

దశరథుడు, రాముడు, సీత, లక్ష్మణుడు, భరతశత్రుఘ్నులు, జటాయువు, జాంబవంతుడు, ఇంకా అనేకానేక పాత్రల ద్వారా తల్లిదండ్రులు, బార్యాభర్తలు, అన్నదమ్ములు, రాజు, ప్రజలు, స్నేహితులు, అభిమానులు, భక్తులు మెలగవలసిన తీరు తెన్నులను, విధుల్ని, బాధ్యతలని, కుటుంబ, సాంఘిక కట్టుబాట్లని అన్ని వర్గాల ప్రజలకి రామాయణ గ్రంధాల ద్వారా అందించటం జరిగింది.

దేవతలు, రాక్షసులు అనే వారు లేరు. వ్యక్తులు చేసే పనుల ఆధారంగా వారిని దేవతలు, రాక్షసులుగా ధర్మం,అధర్మంఅనే పద్ధతి ద్వారా విభజించటం జరిగింది. ధర్మం సూక్ష్మాతి సూక్ష్మమైనది. ధర్మాన్ని పాటించటం కోసం జ్ఞానం తోడు కావాలి. అధర్మం అనేక విధాలు అజ్ఞానంతో కూడి అనేక తప్పుడు అభిప్రాయాలతో మొదలై హింస లేక మరణంతో ముగుస్తుంది.

రాముడు ధర్మానికి, రావణాసురుడు అధర్మానికి ప్రతీకలు. అందుకే రావణాసురుడికి పది తలలు ఆపాదించారు మన ఋషులు. పది తలల మనిషి అసాధ్యం. అధర్మం పది విధాల విస్తరించి ఉంటుంది కాని అపజయం అనివార్యం అని చెప్పటం ఋషుల అసలు ఉద్దేశ్యం.

రామాయణం చార్ట్ (ప్రక్క పేజీలో చూడండి)

చార్ట్ వివరణ :

**1. తపస్సు :-** దీర్ఘకాలంచేసే పని. అడవిని నరికి, వ్యవసాయానికి యోగ్యం చేసి, నీరు సమకూర్చి, సారవంతమైన భూమిని తయారుచేసి అధిక ఫలం పొందే కార్యం.

**2. మొదటిదశ :-** తపస్సులోని భాగంగా నదికి ఆనకట్ట కట్టి, నీరు మళ్ళించటం, వ్యవసాయానికి పశువులకి, మనుష్యులకి అవసరమైన నీటి వనరుల దగ్గర ఆటవిక తెగలకి పశుపోషణ వ్యవసాయ తెగలకి మధ్య ఘర్షణ.

## రామాయణం

| కాలం | మొదటిది | | | | రెండవ దశ | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | అవసరం | ఆధారం | అపహరణ | పోరు | వాస్తవం | కల్పనా సాహిత్యం | కుటుంబ వ్యవస్థ | ఆదర్శ సమాజం |
| క్రీ పూ. 2024 నుండి 1646 | తపస్సుని భంగపరిచే ఆటవికులని ఎదుర్కోవటం | దశరథుడు తనకుమారుడైన రాముడ్ని తపస్సుచేసే వారికి సహాయంగా పంపటం | రాముడి భార్య అయిన సీతను రావణుడు అపహరించటం | రాముడు పోరుచేసి సీతను విడిపించి తెవడం | ఆటవిక తెగలకి పశుపోషక వ్యవసాయ తెగలకి మధ్య జరిగిన ఘర్షణ | మూలాధారాన్ని ఊహాకల్పన సాహిత్య విలువలతో అభివృద్ధి పరిచి కాలానుగుణంగా మార్పులు చేయటం | హిందూ ఇతిహాసాలు మొత్తం, కుటుంబ వ్యవస్థ, గృహ సూత్రాలు, సాంఘీక కట్టుబాట్లు కొరకు నిరక్ష్యరాస్యులైన జనుల కొరకు, ఋషులు పండితులు వ్రాసినవి. | ధర్మంతో కూడిన శాంతి యుతసహజీవన సమాజం ఋషుల యొక్క ధ్యేయం (వాల్మీకి రామాయణం) |

3. అవహారణ :- ఘర్షణ యొక్క ;ప్రతిఫలం నీతను. అపహరించటం. పశుసంపదని, వ్యవసాయ ఉత్పత్తులను చివరకు స్త్రీలను దొంగతనంగా, బలవంతంగా లేక మోసపూరితంగా ఆటవిక తెగల వాళ్ళు అవహరించటం.

4. కుటుంబ వ్యవస్థ :- రామాయణ కాలం నుండి ఈ రోజు వరకు కూడా ప్రపంచ వ్యాప్తంగా, అన్ని జాతులు, అన్ని మతాలు, అన్ని వర్ణాలు, అన్ని దేశాల ప్రజలు అంగీకరించిన ఏకైక వ్యవస్థ కుటుంబ వ్యవస్థ. ఒకరి భార్యని మరొకరు అవహరించటం కుటుంబ వ్యవస్థకి విరుద్ధం. అటవికం, అనాగరికం, రాముడు దీన్ని ఎదుర్కొని, పోరాడి, విజయం సాధించాడు కాబట్టి తరువాత తరాలకి అరాధ్యుడు దేవుడు అయ్యాడు.

5. రెండవ దశ :- కుటుంబ వ్యవస్థని పరిష్కరిచి,శాంతి యుత సమాజం (రామరాజ్యం) నెలకొల్పటం కొరకు కల్పనా సాహిత్యంతో పురాణాలు, ఇతిహాసాలు, రూపొందించిన దశ. ఉదా:- పదితలల రావణాసురుడు.

రామాయణాన్ని అనేక దశలలో అభివృద్ధివరచటం జరిగింది. వాటలో ముఖ్యమైన రెండు దశలు పరిశీలించినప్పుడు మొదటిదశలో వాస్తవ ఘర్షణ వాస్తవ పరిస్థితులు రెండవ దశలో సామాజిక ప్రయోజనం కల్పనా సాహిత్యం, కుటుంబ వ్యవస్థ, ఆదర్శ సమాజం ఇవేగోచరిస్తాయి. మెరుగైన కుటుంబ వ్యవస్థ కొరకు గృహ, కుటుంబ సామాజిక కట్టుబాట్లని కల్పనా సాహిత్యం ద్వారా సమాజంలోని అతి సామాన్య మానవుడి వరకూ చేరే విధంగా చూడటమే పది తలల రావణాసుర రూపం రామాయణంలో రెండవ దశ.

వాస్తవానికి కల్పనకి మధ్య ఇంకా అనేక దశలు కాలానుగుణంగా మారుతూ వస్తున్నాయి. వీటికి సంబంధించిన అనేక విషయాలను చరిత్రకారులు అనేకవిధాలుగా చెపుతూ వస్తున్నారు. ఇంతటి అధునాతన అభివృద్ధి చెందిన కాలంలో కూడా పురాతనమైన అనాగరిక దశలలోని ఘర్షణకు సాక్ష్యంగా నిలిచిన రామాయణాన్ని స్మరించటంతో పాటు ఆరాధిస్తు, ఆదరిస్తున్నారంటే దాని అర్థం నేటి అభివృద్ధి చెందిన కాలంలోకూడా నాగరికులు, అనాగరికులు ఉన్నారనే కదా ? నాగరికులు మానవతావాదులైతే అనాగరికులు హింసా వాదులు. ఈరెండు వాదాల

మధ్య ఘర్షణ అనివార్యమైంది. కారణం మతం కావచ్చు, దేవుడు కావచ్చు, ప్రకృతి వనరులు కావచ్చు, లేక సంస్కృతీ సంప్రదాయాలు కావచ్చు.

# మహాభారతం

మహాభారత యుద్ధం నిజంగా జరిగిందా ! లేదా? అనేది అనేక మంది మదిలో మెదిలే ప్రశ్న. రామాయణ, మహాభారతాలు రెండూ కూడా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకి ఆయువుపట్టు అయినటువంటి 'ఇతిహాసాలు'. అంటే సమయానుకూలంగా, కాలానుగుణంగా సంభవించే అనేక సాంఘీక పరిణామాల క్రమంలో అనేకం వచ్చి చేరుతూ ఉంటాయి. మరికొన్ని మినహా యింపబడుతూ ఉండే కథలు. ఇలాంటి పురాణ గాథల్ని ఇతిహాసాలు అంటూ ఉంటారు. వీటిలో' చరిత్రని వెదకటం కంటే హాస్యాన్ని సాంఘీక ప్రయోజనాన్ని ఆశించటం ఉత్తమం. ఈ గాధలే నాటి ప్రజల పురాణ కాలక్షేపం. వ్యవసాయ క్షేత్రంలో కష్టంతో అలసిపోయి వచ్చిన వారికి హాస్యపు జల్లుల ఆనందంతో పాటు తమ పూర్వీకుల ఆచారవ్యవహారాలు జీవన శైలి తెలుసుకోవటంతో పాటు అనేక వర్గాల ప్రజలు ఒకచోట చేరి యోగక్షేమాలు, కష్ట సుఖాలు చెప్పుకోవటానికి ఉపయోగపడిన పురాణ పఠనా కార్యక్రమాలైన హరికధలు, బుర్రకధలు, జానపదాలు ఇంకా అనేక 'వేల' రకాల మాండలిక పోకడలు.

రామాయణ, మహాభారతాలు రెండూ కూడా జరిగినటువంటి వాస్తవాలే గాని వాస్తవం అతి స్వల్పమైతే కల్పితం అంతుపట్ట వీలుకానంతటిది.

సాంఘీక ప్రయోజనాన్ని ఆశించి, మరియు కొన్ని వర్గాల స్వార్థ చింతన మూలంగాను, మరికొన్ని పాలక వర్గాల పరిపాలన సౌకర్యం కొరకు, ప్రజా క్షేమాన్ని ఆశించి అందరికీ ఆమోద యోగ్యమైన వ్యక్తిని ప్రముఖుడిని చేసి ఆరాధ్యుడ్ని చేసి, దేవుడ్ని చేసి నీతి కధలు, సాంఘీక కట్టుబాట్లు అతనితో చెప్పించటం ద్వారా ఇతిహాసాలలో కాలాను గుణంగా అనేకం వచ్చి చేరినవి. సామాన్య ప్రజానీకానికి అర్ధం అయినా అవకపోయినా వాటిని గౌరవించి ఆచరించటం జరిగింది. దీనికి నిదర్శనం 'గీతోపదేశం'. మహాభారతంలోని శ్రీకృష్ణుడి పాత్ర అలాంటిదే. అప్పటివరకూ ప్రముఖుడు, ఆరాధ్యుడు అయిన ఆర్యగణాల ముఖ్యుడు

అయిన ఇంద్రుడితో వైరం, ఇక అటవిక తెగలైన నాగ, అమ్మ గణాలతో కృష్ణుడుకి వైరం. యదు గణాల ప్రముఖుడిగా మాత్రమే ఉండవలసిన కృష్ణుడు అన్ని వర్గాలకి ఆమోదయోగ్యుడుగా మార్పుచెంది, మధ్యవర్తిగా మారి, శక్తి వంతుడై, ఆ తరువాత అన్ని గణాల చేత గౌరవించబడి, ఆరాధ్యుడై, దేవుడై అర్జునుడికి గీతోపదేశం చేయటం జరిగింది.

శ్రీకృష్ణుడి తరువాత అంతటి ప్రముఖుడు, కురు, పాండవులిద్దరికీ తాతగారైన బీష్ముడు, రాజనీతిని భోదించే "శాంతిపర్వం" భీష్ముడిచేత చెప్పించటం జరిగింది. భీష్ముడంతటి ప్రముఖుడు ద్రోణుడు, విలువిద్యలో ఉన్న నేర్పరితనం ఆర్యలక్షణం కాదు, ఆటవికుల లక్షణం, యాదవ ప్రముఖుడైన కృష్ణుడి అన్న బలరాముడి ఆయుధం, వ్యవసాయపు పని ముట్టు అయిన 'నాగలి' పశుపాలకులైన యాదవులు వ్యవసాయం వైపు మళ్లటానికి మూలంగా వర్ణ సమ్మేళనం జరిగింది అనటానికి నిదర్శనం.

ఆటవిక వర్గాలైన అమ్మ, నాగ గణాలు, పశుపోషక వర్గాలైన యాదవ గణాలు, ఆర్య గణాలైన భరతగణాలు, కురుగణాలు 'సమ్మేళనం' చెందటం అడవులను వ్యవసాయ క్షేత్రాలుగా తయారుచేయటం వ్యవసాయాన్ని వృద్ధి చేసి అటవిక లక్షణాలను రూపుమావటానికి గణ సమ్మేళనం, వర్గ సమ్మేళనం చెందటం అనేది మూలంగా చెప్పబడిన కావ్యమే "భారతం".

గణాలు సమ్మేళన క్రమంలో జరిగినటువంటి యుద్ధమే కురుక్షేత్ర యుద్ధం. సారవంతమైన వ్యవసాయ క్షేత్రం కొరకు, పొలం కొరకు, కురుక్షేత్రం కొరకు దాయాదులైన అన్నదమ్ముల మధ్య జరిగిన పోరు. ఈ పోరులో విజయమే 'జయం' పాట. అదే మొట్టమొదటిసారిగా గానం చేయబడిన విజయగాథ.

ఇంతైఇంతింతై వటుడింతై అన్నట్టు మొదట "జయం' గాను తరువాత "విజయగాథ" గాను ఆ తరువాత కాలంలో పురోహితులు గానం చేయటం ద్వారా అన్ని గణాలలోకి వ్యాప్తి చెంది తరువాత కాలంలో 25,000 పాటల పద్యాల భారతం అయింది. ఆ తదువరి చివరికి 1,00,000 లక్ష పద్యాల మహాభారతం అయింది.

చార్ట్ ( ప్రక్క పేజీలో... చూడండి)

తరానికి, తరాలకి, శతాబ్దం, శతాబ్దానికి రామాయణ, మహాభారత

# మహాభారత స్వరూపం

| సంఖ్య | మూలం | విస్తరణా క్రమం | గణాల సమ్మేళనానా క్రమంలో మానవ సమూహాల ప్రతిరూపం |
|---|---|---|---|
| 1. | జయం | ఒక పాట | వ్యవసాయక్షేత్రం కొరకు (కురుక్షేత్రం) అన్నదమ్ముల మధ్య జరిగిన పోరు పోరులో విజయమే 'జయం' పాట అయింది. |
| 2. | విజయగాధ | అనేక పాటలు బుర్రకథ, హరికథ | అనేక ఇతర గణాలకి పాట వ్యాప్తి చెంది 'విజయగాథ' గా మార్పు చెందింది. |
| 3. | భారతం | 25 వేల పాటలు, పద్యాలు, బుర్రకథలు హరికథలు అనేక మాండలికపోడకలు | నాగ, అమ్మగణాలు, యధుగణాలు, ఆర్యగణాల సమ్మేళనా క్రమంలో ఇంద్రుడి స్థానంలో కృష్ణుడు చోటుచేసుకోవడం, ఒక మార్పు. విజయగాథకు నాగదేవతల, అమ్మదేవతల, కృష్ణుడికథలు వచ్చి చేరి భారతం అవటం ఇంకో మార్పు. |
| 4. | మహాభారతం | లక్ష పద్యాలు, బుర్ర కథలు, హరికథలు, నాటకాలు అనేక పౌరాణికాలతో అనేక భాషల, ప్రాంతీయ ఇతిహాస ధోరణులు, భగవద్గీత ఆవిష్కారం. | బౌద్ధమత ప్రభావాన్ని, క్రైస్తవుల బైబిల్ ప్రభావాన్ని ఎదుర్కొని, భారతాన్ని ఆర్యసంస్కృతిని నిలుపుకోవటం కొరకు, పురోహితులు, రాజులు కలసి వేదాలు, ఉపనిషత్తుల సారాన్ని సూక్ష్మజ్ఞానాన్ని భగవద్గీతగా, హిందూమత గ్రంధంగా రూపొందించి శ్రీకృష్ణుదుని దేవుడుగా చేసి, విశ్వరూపం చూపించి గీతోపదేశాన్ని అర్జునుడి ద్వారా ప్రజలకు అందించడం జరిగింది. |

ఇతిహాసాల రూపు రేఖలు మారుతూఉన్నాయి కానీ భారతీయ సంస్కృతీ సంప్రదాయాల మూల రూపం మాత్రం చెక్కుచెదరకుండా కొనసాగుతోంది.

ఏ చదువూ సంధ్యాలేకున్నా నిరక్షరాస్యులే అయినా కూడా ప్రతీ భారతీయుడికి ఈ ఇతిహాసాల గురించి తెలును. వీటి ద్వారా సాంఘీకపరమైన మతపరమైన మరియు కుటుంబ సూత్రాలను, కట్టుబాట్లను, ఆచార వ్యవహారాలని కొనసాగించటం విశేషంగా చెప్పుకోవచ్చు.

**భారతయుద్ధం-మానవసమూహాల దశలు**

| దశలు | మొదటిదశ | రెండవ దశ | మూడవదశ |
|---|---|---|---|
| విస్తరణ మానవుల స్థితి | ఆటవిక మానవ సమూహాలు | పశుపోషకమానవ సమూహాలు | ఆహార ఉత్పత్తి వ్యవసాయ సమూహాలు |
| జాతులు | అనేక కొండజాతులు | యాదవులు | ఆర్యులు |
| గణాలు | నాగ గణాలు, అమ్మ గణాలు | యదుగణాలు | భరతగణాలు, కురుగణాలు |
| పూజా విధానం | కుండ దేవతలు నాగదేవతలు అమ్మదేవతలు | గోపూజ శ్రీకృష్ణపూజలు | ఇంద్రుడు సూర్యచంద్రుల పూజ |
| నివాస ప్రాంతం | గంగా,యమునా నదీలోయలలోని అడవులు,కొండలు గుట్టలు. | ఢిల్లీ,మీరట్‌కి దక్షిణంగా గల మధుర ప్రాంతం | ఢిల్లీ, మీరట్ ప్రాంతనాగరిక ఆర్యులు |
| ఘర్షణకి మూలం | యాదవులకి నాగజాతి,మధ్య, వైరం | కృష్ణుడుకి,ఇంద్రుడికి నాగ,అమ్మదేవతల మధ్య వైరం | ఇంద్రుడుకి కృష్ణుడికి మధ్య వైరం |

సాంఘీక కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలకి ఆయువుపట్టు, మూలం అయిన ప్రాచీన భారత మానవ సమూహాల కదలికలు విస్తరణా క్రమంలో

ముఖ్యంగా వ్యవసాయ క్షేత్రాల విస్తరణా క్రమంలో జరిగినటువంటి ఘర్షణ ప్రతి రూపవే మహాభారతం ఆనాటి మానవ సమూహాల దశలను పరిశీలించి చూస్తే మనకి ఘర్షణ యొక్క మూలం అర్థం అవుతుంది.

ఈ మానవ సమూహాల దశలలోని వైరమే ఘర్షణకి మూలం. సామాజిక సంబంధాల పరిణామక్రమంలో మూడు దశల మధ్య జరిగిన సమ్మేళనం యొక్క రూపవే భారతం.

కులవివక్ష, వర్ణవివక్ష లేని ఋగ్వేదకాలం నాటి ఆర్య, దాస సమ్మేళన క్రమంలో దాసుడయిన భరతరాజు ఆర్యగణ ప్రముఖుడయిన ఇంద్రుడి సహాయంతో అనేక గణాలని ఓడించి, 'భరతగణం' ఆది పత్యాన్ని నెలకొల్పటంతో, భరతుడి సంతతి అయిన కురు రాజులు తన "తపస్సు" అంటే దీర్ఘకాలం శ్రమించి అడవులను వ్యవసాయ యోగ్యం చేసి పంటలు పండించి ఫలితంగా కురుక్షేత్రాన్ని లేక కురు జంగలాన్ని లేక కురు ప్రాంతాన్ని వ్యవసాయ క్షేత్రంగా మార్చారని ఆది పర్వం లాంటి పౌరాణిక ఆధారాలు అనేకం ఉన్నాయి.

ఈ విధంగా ఏర్పడిన కురుగణం, రాజధాని అయిన హస్తినాపురం, ఢిల్లీగా పిలువబడుతున్న ప్రస్తుత ప్రాంతం యమునా నది పై బాగాన ఉంది.

గణసభ చేత ఎన్నుకోబడ్డ 'గణ పెద్ద' పురోహితులు అండతో రాజుగా ఆ తరువాత సార్వభౌముడిగా ప్రకటింపచేసుకోవటం ఘర్షణ కి అతి ముఖ్యమైన కారణం.

ఇట్లానే అనేక మంది గణ ప్రముఖులు తమని తాము రాజులుగా పురోహితులచేత నియమింపజేసుకున్నారు. గణ వ్యవస్థ మాయమై రాజరిక వ్యవస్థ ఈ విధంగానే రూపుదిద్దుకుంది. ఇది దాయాదులకి, అన్నదమ్ములకి చాలా కష్టంగా ఉండటం మూలంగా ఎదురు తిరగటం, ఘర్షణపడటం, అడ్డుతగిలిన వారిని అంతం చేయటమే అప్పటి న్యాయం. ఎదురు తిరిగిన వారిని నానా హింసలు పెట్టి అడవులపాలు చేసేవారు. ఇటువంటి పదిమంది రాజుల, దాయాదుల మధ్య కురుక్షేత్రంలో అంటే వ్యవసాయ యోగ్యం చేసి పంటలు పండించిన వ్యవసాయ క్షేత్రాల కొరకు జరిగిన యుద్ధమే 10 మంది భారత రాజుల యుద్ధం.

సారవంతమైన వ్యవసాయ క్షేత్రం కొరకు, అధికారంలో వాటా కొరకు అన్నదమ్ములు, దాయాదులూ అయిన కౌరవ, పాండవులు కలహించుకోవటం, పాండవులను అడవులకు పంపటం ఆ తరువాత యుద్ధం చేయటం అన్నీ సహజంగా జరిగే విషయాలే.

ఇందులో కౌరవులు ఓడిపోయి పాండవులు గెలిచారు. ఈ గెలుపుకి ముఖ్యకారకుడు శ్రీకృష్ణుడు. కాని ఆర్యగణాలలో శ్రీకృష్ణుడి పాత్ర ఏమిటి అనేది అర్థంకాని ప్రశ్న.

నాగ, అమ్మగణాలు, యదుగణాలు, ఆర్యగణాల సమ్మేళన విధానంలో అనేక సాంఘీక మార్పులు చోటుచేసుకున్నాయి. ఆర్యగణాల ప్రముఖుడయిన ఇంద్రుడి స్థానంలో కృష్ణుడు చొటుచేసుకోవడం ఒక మార్పు. పశుపోషకుల పూజలన్నీ గోపూజ నుంచి కృష్ణ పూజగా సమ్మేళనం చెందటం ఇంకొక ముఖ్యమైన కారణం. ఆటవిక తెగల అమ్మ దేవతలను కృష్ణుడు భార్యలుగా స్వీకరించటం మూలంగా అటవికులుని నాగరికుల్ని చేయటం అనేది కృష్ణుడి పదహారు వేల భార్యల కథకు అర్ధం.

"విజయగాధ" కు అనేక నాగదేవతల, అమ్మదేవతల కథలు, కృష్ణుడి కథలు వచ్చి చేరాయి. ఆర్య-యాదవ సమ్మేళనం కంటే నాగజాతిని అంతం చేయటం అనే ప్రతిజ్ఞ యొక్క ఉద్దేశ్యం పాములు సంచరించే అడవులను సంపూర్ణంగా తొలగించి వ్యవసాయం కొరకు పనికి వచ్చే క్షేత్రాలుగా తయారు చేయటం అనేది ప్రధానంగా కనిపిస్తుంది.

ఎప్పుడయితే భారతదేశంలో వ్యవసాయం వృద్ధి చెందిందో అప్పుడు భూస్వామ్యయుగం ఆవిర్భావం మొదలైంది. ఈ క్రమంలో భూస్వామ్య సమాజ ధర్మాన్ని బోధించే అంశం ఒకటి అవసరమయింది. దీనికి తోడు బౌద్ధమతాన్ని బౌద్ధమత గ్రంధాన్ని ఎదుర్కొవటంతో పాటు క్రైస్తవుల 'బైబిల్' ప్రభావం నుండి ఆర్య వర్గాన్ని దూరంగా ఉంచటం కొరకు 'భగవత్‌గీత' ను రూపొందించి శ్రీకృష్ణుడి చేత చెప్పించి విశ్వరూపాన్ని ప్రదర్శింపజేసారు. ఇది ఆనాటి భూస్వామ్య సమాజ అవసరం అయింది. భౌద్ధమతాన్ని, బైబిల్ ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొవటం మూలంగా భూస్వామ్య సమాజ పునాదులు పతనం కాకుండా నిలచి ఉన్నవి. భూస్వామ్య సమాజం కంటే ముందు గణవ్యవస్థ లక్షణాలను పూర్తిగా ధ్వంసం చేసి స్థిరనివాస గ్రామాలను, వ్యవసాయక వర్గ సమాజాన్నీ, రాజరిక వ్యవస్థనూ ఏర్పరచుకోవటం అన్నది సుదీర్ఘ కాలం పాటు జరిగిన సమాజ సమ్మేళన ఫలితం.

ఈ సమాజ సమ్మేళన ఫలితమే "మహాభారతం".

మహాభారతం చార్ట్ (ప్రక్క పేజీలో ...)

# మహాభారతం

| స్థితి | ప్రాంతం | గణాలు | పూజావిధానం | జీవన విధానం | ఘర్షణకి మూలం | యుద్ధం |
|---|---|---|---|---|---|---|
| నాగరికులు<br>ఆర్యులు<br>దాయాదులు<br>సామంత<br>రాజులు<br>రాజులు | కాంభోజ,<br>గాంధార<br>కురు<br>పాంచాల<br>మద్ర, మత్స్య<br>శూరసేన | ఆర్య<br>గణాలు | ఇంద్రుడు<br>- | వ్యవసాయం | సజాతులలో రాజ్యాధి<br>కారంలో వాటా కొరకు<br>ఉత్పత్తి సాధనాలు<br>వ్యవసాయ క్షేత్రాలలో<br>వాటా కొరకు | పది మంది రాజులు<br>దాయాదుల మధ్య<br>జరిగిన యుద్ధం |
| మధ్యవర్గాల<br>వ్యవసాయ వర్గాల<br>చేతివృత్తి వర్గాల<br>పశుపోషక వర్గాలు | మగధ<br>కోశల<br>విదేహ<br>మల్ల శక్య<br>విచ్చలి | యాదవ<br>గణాలు | కృష్ణుడు<br>గోపూజ | పశుపోషణ | ఇంద్రుడికి, కృష్ణుడుకి<br>మధ్య వైరం<br>ఆర్యులకి యాదవులకి<br>మధ్య వైరం పశువులు,<br>వ్యవసాయ క్షేత్రాలు<br>ఘర్షణకి మూలం | మధ్య వర్తిత్వం |
| అనాగరికులు<br>అనేక ఆటవిక<br>తెగలు | కాశి,<br>కుశినార,<br>అవంతి, వత్స | నాగ<br>గణాలు<br>అమ్మ<br>గణాలు | నాగ పూజ<br>మరియు అమ్మ<br>దేవతలు | ఆహార<br>సేకరణ<br>ఆటవిక<br>తెగలు | యాదవులకి నాగ<br>జాతుల మధ్య వైరం<br>ఇంద్రుడికి అమ్మదేవత<br>లకి మధ్య వైరం | సేవకులు, చారులు<br>భటులు, సైనికులు<br>మూలికా వైద్యులు |

చార్ట్ వివరణ

1. మూడు జీవన విధానాల స్థితి పూజా విధానాల ఘర్షణ, యుద్ధం, కలయికే మహాభారతం.

2. ఆర్యగణాలు, యాదవగణాలు, అనాగరిక అమ్మగణాలు మరియు నాగ గణాల పూజా విలక్షణశైలి, వ్యవసాయం, పశుపోషణ, ఆహారసేకరణల మధ్య ఉన్న సహజ విరుద్ధ లక్షణాలే ఘర్షణ, యుద్ధానికి మూలం ఈ జీవిన విధానాల కలయికే భారతకథ.

3. సామాజిక పరిస్థితులు, విషయజ్ఞానం, ఆధ్యాత్మిక జ్ఞానం మరియు సామాజిక అవసరం దృష్ట్యా పాలక వర్గాలకి తగినట్లుగా పదిమంది భరతరాజుల కథ మహాభారతం అయింది.

4. వివిధ జాతుల, గణాల, జీవన శ్రేణుల సంప్రదాయాల్ని ఐక్యపరచి, కులవ్యవస్థ, వర్ణ ధర్మాల ప్రాతిపదిక ఆధారంగా హిందూ మతాన్ని తాత్వికస్థాయిలో పూర్తి చేయటానికి 'భగవద్గీత' అవసరం ఏర్పడింది.

5. అప్పటి పరిస్థితుల దృష్ట్యా బౌద్ధమత గ్రంధాలకి క్రైస్తవ మత గ్రంధం అయిన 'బైబిల్' లాంటి గ్రంధంతో పోటీపడగల సూక్ష్మజ్ఞానం గల హిందూమత గ్రంధం అవసరం ఏర్పడింది.

6. ఈ అవసరాల దృష్ట్యా దేవుడిచేత లేక దేవదూత చేత చెప్పబడిన విషయాలను మాత్రమే ప్రజలు నమ్ముతారు. కాబట్టి ఆర్యగణాలకే, యాదవ గణాలకీ అనాగరిక గణాలకి ఆమోదయోగ్యుడైన శ్రీకృష్ణుడుని దేవుడిగా చేసి ఆయన ద్వారా 'భగవద్గీత' పలికించి భారతదేశాన్ని 'హిందూ' దేశంగా పునర్జీవనం అయ్యేటట్లు చేయటం భగవద్గీత ఉద్దేశ్యం.

7. మహాభారతం యొక్క మూలం ఆర్యగణాల లోని పదిమంది సామంతులు, దాయాదులు, రాజుల మధ్య జరిగిన యుద్ధమే అయితే శ్రీకృష్ణుడి పాత్ర ఏమిటనేది ప్రశ్నార్ధకంగా మిగిలిపోతుంది.

8. భగవద్గీత క్రి.శ. 150-350 సంవత్సరాల మధ్య కాలంలో మహాభారతంలోకి చేర్చబడింది అని చరిత్రకారుల అభిప్రాయం.

# ప్రకృతి - సమాజం - మనిషి

ప్రకృతి, సమాజం, మనిషిని గురించి భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలలో ఒక పద్ధతి నెలకొల్పబడిఉంది. ప్రకృతిని గురించి మానవ పరిణామానికి అనుగుణంగా దశఅవతారాలు, దేవతలు, దేవతా వాహనాలు, సమాజానికి తగినట్టుగా భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తెరిగి ప్రతి సంవత్సరం పునరావృత్తం అయ్యే విధంగా అనేక పండుగలు, ఉత్సవాలు మరియు మనిషికి అంటే ఆడ,మగ తేడా లేకుండా ఆస్తి, అంతస్తు తో సంబంధం లేకుండా అన్ని కులాల వారికి, అన్ని మతాల వారికి, వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతివ్యక్తి పరిపక్వత, పరిపూర్ణత సాధించటం కొరకు యోగాసనాలు, ధ్యానం అనే పద్ధతిని భారతీయ సంస్కృతిలో భాగంగా రూపొందించబడింది. ఈ పద్ధతి మానవ వికాసానికి, మానవ పురోభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతూ వస్తున్నది.

ప్రకృతిని గురించి జీవపరిణామ క్రమం, మానవ పరిణామక్రమం, మానవ వికాసానికి తగిన విధంగా వివిధ పరికరాలు, ఆయుధాల అభివృద్ధి క్రమం దశ అవతారాల క్రమంలో గోచరిస్తుంది. మానవ పరిణామ క్రమంలో స్థిర నివాసం, వ్యవసాయం, ఒక దానిమీద మరొకటి ఆధారపడినటువంటివి. మానవుడు సంచార జీవనానికి స్వస్థి పలికి స్థిరనివాసం ఏర్పరచుకోవటానికి జంతువులను మచ్చికచేసుకోవటంతో పాటు, వ్యవసాయానికి నాగలి, వేటకి, రక్షణకి బాణం అభివృద్ధికి చక్రం ఆవిష్కరణలు ఎంతో విలువైనవి. వీటికి తగిన విధంగానే దశ అవతారాల రూపకల్పన జరిగింది. దశావతారాల క్రమంలో అభివృద్ధి మానవ వికాసం అనేవి దాగి ఉన్నవి.

దశఅవతారాల క్రమం తరువాత, దేవతలు, దేవతా వాహనాల విషయంలో మనిషికి, మిగతా జీవులకి గల అవినాభావ సంబంధాన్ని, ప్రకృతి పరిరక్షణని అనేక విధాలుగా విశధీకరించటం జరిగింది. త్రిమూర్తులు, త్రిమూర్తులకు శక్తి ప్రధాత అయిన మహాశక్తి లేక ఆదిశక్తితో మొదలై ముక్కోటి దేవతలు, ముక్కోటి వాహనాలు భారతీయ బావాలలో చోటు చేసుకోవటం జరిగింది. అప్పటి భారతదేశ జనాభా మూడు కోట్లుగా అంచనా వేయటం మూలంగా ముక్కోటి దేవతలుగా అంటే ప్రతిమనిషి ఒక శక్తి, ప్రతి జీవి ఒక దైవస్వరూపం అనే భావమే దీనికి కారణం.

| అవతారం | పరిణామం | అభివృద్ధి |
|---|---|---|
| 1. మత్స్యావతారం | జలచరం -చేప | జీవపరిణామ క్రమం |
| 2. కూర్మావతారం - | ఉభయచరం-తాబేలు | అభివృద్ధికి మూలంగా మనిషి |
| 3. వరాహఅవతారం | భూచరం - పంది | ఆవిర్భవించటం జరిగింది |
| 4. నరసింహావతారం | మనిషి-జంతువు (సింహం-మనిషి) | మనిషికి,జంతువులకి విడదీయరాని బంధం ఉన్నదని చెప్పటం. |
| 5. వామనావతారం | గొడుగు (నివాసం) | స్థిరనివాసం-గృహం |
| 6. పరశు-రామావతారం | నాగలి- వ్యవసాయం | ఆహారం, నీరు |
| 7. రామావతారం | బాణం - భద్రత | ఆయుధం, గృహ, కుటుంబ కట్టుబాట్లు అభివృద్ధి. |
| 8. కృష్ణావతారం | చక్రం-వాహనం | ప్రయాణసాధనాలు, గీతోపదేశం,ధర్మ రక్షణ |
| 9. బుద్ధావతారం | బుద్ధి,ఆలోచనా, | జ్ఞానవికాసం జ్ఞానం |
| 10. కల్కి అవతారం | కలియుగం- వేగం | మానవ వికాసం, అభివృద్ధిలో వేగం |

ఆదిశక్తి-సింహం, బ్రహ్మ- హంస, విష్ణువు-ఆదిశేషుడు, ఈశ్వరుడు-నంది, గణేషుడు - ఎలుక, కుమారస్వామి- నెమలి, ఇలా అనేక మంది దేవతలు, దేవతా వాహనాలకు రూపకల్పన చేయుటం భారతీయ భావాలలో ఒక విశేషం. ఈలాంటి విశేషం పండుగల విషయంలో కూడా గోచరిస్తుంది.

## ప్రకృతి - ప్రజలు - పండుగలు :

ఎన్ని తరాల మనుషులు ఈ పండుగలను అనుభవించి, ఆనందించి అంతరించిపోయారో ! ఇంకెన్ని తరాల మనుషులు ఈ పండుగలను జరుపుకొని ఆనందించవలసి ఉన్నదో ?

ప్రకృతిని సమాజాన్ని, మనిషిని దృష్టిలో ఉంచుకొని, అనుభవపూర్వకంగా మరియు మతపరంగా, ప్రాంతీయ పరంగా రూపొందించబడి ప్రతి సంవత్సరం పునరావృత్తం అయ్యేవిధంగా భారతీయ భావాలకి అనుగుణంగా మరియు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా రూపొందించ బడినవి ఈ పండుగలు.

ప్రపంచంలో మరే దేశంలో కూడా ఇన్ని పండుగలు ఉండవు. దీనికి భిన్నత్వంలో ఏకత్వం, ఏకత్వంలో భిన్నత్వం ఒక కారణమైతే మరో కారణం మతం. మతానికి నాంది పలికిన దేశంగా భారతదేశానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉన్నది అనటంలో సందేహం లేదు. అట్లానే ముఖ్యమైన మతాలవారు జనాభా పరంగా చెప్పుకోదగ్గ సంఖ్యలో భారతదేశంలో నివసిస్తున్నారు. ఒక్క ఇండోనేషియా మినహా ప్రపంచంలో మరే ఇస్లామిక్ దేశంలో కూడా భారతదేశంలో ఉన్నంత ముస్లిం సోదరుల జనాభా లేదు. ఇది వాస్తవం, యదార్థం. అట్లానే క్రైస్తవ సోదరులు, ఇంకా అనేక మతాల వారు ఉన్నటు వంటి భారతదేశంలో స్వార్థపరులైన కొంత మంది రాజకీయ నాయకులు మత పెద్దలు మతాన్ని రాజకీయాలతో, రాజకీయాలను మతంతో కలగలిపి సంకుచిత ప్రయోజనాల కొరకు, స్వార్థపరులైన విదేశీయుల అండతో సమాజంలో అశాంతిని రేకిస్తున్నారు. కాని, భారత ప్రజల ఆలోచనా ధోరణిలో ఆచరణలో సామాజిక వ్యతిరేక కార్యక్రమాలకి అశాంతికి తావేలేదు. దీనికి నిదర్శనం భారతదేశంలో శతాబ్దాల తరబడి జరపుకొనే పండుగలు, పండుగరోజులలో మమేకమై కలసిపోయే వివిధ మతాల ప్రజలు, ప్రజల జీవిన విధానం, అనవాయితీగా, సాంప్రదాయంగా మారిపోయింది.

| మత పరమైనవి | ప్రభుత్వ పరమైనవి | ప్రకృతి పరమైనవి | ప్రాంతీయ పరమైనవి |
|---|---|---|---|
| దుర్గాపూజ | స్వాతంత్ర్యదినం | కుంభమేళాలు | ఉగాది |
| దీపావళి | రిప్లబిక్‌డే | పుష్కర మేళాలు | ఓనం |
| రంజాన్ | గాంధీజయంతి | వసంతోత్సవం | బోనాలు |
| బక్రీద్ | అంబేద్కర్ | వనభోజనాలు | జాతరలు, |
| క్రిస్మస్ | జయంతి | | ఉత్సవాలు, |
| | | | వ్రతాలు, |
| గుడ్ ఫ్రైడే | | | ఉపవాసాలు |
| ఇంకా అనేక | ఇంకా అనేక | ఇంకా ప్రకృతి | అనేక ప్రాంతీ |
| పండుగలు | వర్ధంతులు, | ఆరాధనలు | యపండుగలు |

భిన్నత్వంలో ఏకత్వం, ఏకత్వంలో భిన్నత్వం అంటే ఏమిటి? అని అడిగే వారికి సుమారు 100 కోట్ల జనాభా గల భారతదేశంలో పండుగలు జరుపుకునే తీరే ఒక సమాధానం.

6 ముఖ్యమైన మతాలు, 6 ప్రధానమైన జాతులు, 52 ఆదివాసీతెగలు, 18 అతిముఖ్యమైన వాటితో పాటు అనేక భాషలు, 1600 లకు పైగా ప్రాంతీయ మాండలీకాలు, 6000 లకు పైగా కులాలు, అనేక కేంద్రపాలిత ప్రాంతాలు, ఎన్నో రాష్ట్రాలు,విభిన్న పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలు, ఎన్ని విభిన్నతలు ! ఎన్ని వైవిధ్యాలు!! ఎన్ని విభిన్న భావాలు.

భారతీయుతే ఏకత్వం, భారతీయ భావాల వెల్లువే ఏకత్వం, బావాల వెల్లువకి ప్రేమ. శాంతి, అహింసలే పునాదులు. 100కోట్ల మంది ప్రజల జీవనవిధానమే భిన్నత్వం. ఏకత్వం- భారతీయుత.

భారతీయ ఆధ్యాత్మిక చింతనలో ఈ విశ్వమంతా నేనే నాలోని చైతన్యమే ఈ విశ్వం. తినే అన్నం దగ్గర నుండి ప్రతిప్రాణి, ప్రతి మనిషి, చైతన్య స్వరూపం లేక పర బ్రహ్మ స్వరూపం. చైతన్యం ఏకత్వం, జీవనం భిన్నత్వం, ఈ విధానమే "భారతీయత" ఈ భావనలే భారతీయ భావాలు.

క్రైస్తవ మిత్రులు, ముస్లిం సోదరులు, హిందువులు ప్రజలంతా, మనుషులంతా ఏకత్వం, మతం భిన్నత్వం. రంజాన్ మాసానికి శాస్త్రీయ పరంగా ప్రకృతి పరంగా అనేక ప్రత్యేకతలు దాగి ఉన్నాయి. 'మత' నియమంగా మార్చటం వలన ప్రకృతిలోదాగి ఉన్న శక్తిని మానవుడు ఆచరణ ద్వారా అధికంగా గ్రహించగలుగుతున్నాడు. సంక్రాంతి పండుగరోజులు (సంక్రమణ దినాలు) అయ్యప్ప స్వాముల దీక్షలు, క్రిష్టమస్ వేడుకలు జరుపుకోవటానికి ముఖ్య కారణం భూమి, సూర్యుడు, చంద్రుడి గమనంలో వచ్చే మార్పు మూలంగా మిగతా కాలాలైన వర్షాకాలం, ఎండాకాలం కంటే చలి కాలంలో కాస్మిక్ ఎనర్జీని శరీరం ఎక్కువ గ్రహించే విధంగా చేయుటం మతం యొక్క ఉద్దేశ్యం. ప్రతి పండుగ విషయంలో ప్రకృతిలో దాగి ఉన్న ప్రయోజనాల్ని శాస్త్రీయ పరంగా విశ్లేషించి, అవగాహనతో రూపొందించటం ఒక ప్రత్యేకత అయితే దానికి మతపరమైన నియమంగా మార్చటం మరో ప్రత్యేకత.

పండుగల పునాదికి, పుట్టుపూర్వోత్తరాలకి ఒక ప్రయోజనం ఉంది. అది ప్రకృతి పరమైనదో సామాజిక పరమైనదో లేక మనిషి వికాసానికో ఉపయుక్తమైనది. అందుకే ఈ పండుగలు ప్రతి సంవత్సరం పునరావృత్తం అవుతూ ప్రయోజనంతో పాటు ఆహ్లాదాన్ని, వినోదాన్ని పంచిపెట్టే విధంగా మన పూర్వీకులు వ్యవస్తీకరించారు.

జ్ఞానానికి, మతాన్ని జోడించటం వలన పండితులతో పాటు అతి సామాన్య ప్రజలు కూడా పండుగలు జరపుకోవటం, జరుగుతోంది. రోజు వారి యాంత్రిక జీవనానికి భిన్నంగా ఇచ్చిపుచ్చుకోవటాలు, అభినందనలు క్రొత్త పిండివంటల ఆరగింపు, ఆనందం, ఆహ్లాదం పలకరింపులు, ముచ్చట్లు విభిన్న ప్రజల మధ్య అవగాహనని పెంచుతూ.... భారతీయ భావాలకి ప్రతిరూపాలుగా వెలుగొందుతూ ప్రపంచంలో మరి ఏ దేశంలో లేనన్ని 'పండుగలు' భారతదేశంలో కొనసాగటం ఒక విశేషం. ఆస్తి, అంతస్తులతో ప్రమేయం లేకుండా ఆబాలగోపాలంచే వేదకాలం నుండి ఆచరించబడుతున్నవి గనుక సాంప్రదాయంగా మారి ఈ పండుగలు భారతీయ సంస్కృతిలో భాగమై కొనసాగుతున్నవి.

## బొట్టు :

పండుగల వలే భారతీయ సంస్కృతిలో కొనసాగుతున్న మరోవిశేష విధానం నుదుట బొట్టు. బొట్టు విషయంలో కూడా సామాజికపరమైన అంశాలతో పాటు ప్రకృతికి, మనిషికి మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని తెలియపరుస్తూ అనేక భావాలను వ్యక్త పరుస్తున్నది. బొట్టులాంటి అనేక సంకేత విధానాలు, ఆసనాలు, ధ్యానంలాంటి ఆరోగ్యపరి రక్షణ విధానాలు, హారతికర్పూరం, అగర్‌బత్తి వంటి క్రిమి సంహారక కాలుష్య నిరోధకాలు మినరల్ మరియు అనేక పోషక విలువలతో ఉన్నటువంటి కొబ్బరి కాయతో పూజా విధానం భారతీయ సంస్కృతికి, భారతీయ భావ పరంపరకి గుర్తులుగా నిలిచి నిత్య జీవన విధానంలో వేద కాలం నుండి నేటి ఆధునిక కాలంలో కూడా కొనసాగటానికి గల కారణాలు అనేకం వాటిలో ముఖ్యంగా శాస్త్రసాంకేతిక జ్ఞానంతో పాటు సామాజిక అవసరాలు, అందం, ఆరోగ్యం దాగి ఉండటం చెప్పుకో తగిన విషయం. మనిషికి బొట్టు మూడవ నేత్రం వంటిది. ప్రాణకోటి మొత్తానికి ప్రత్యక్షంగానో పరోక్షంగానో శక్తిని ప్రసాదించే సూర్యుడికి శక్తికి వెలుగుకి సంకేతం బొట్టునుదుటి మధ్య భాగంలో నాడులన్నీ కేంద్రీకృతమై ఉంటాయని మంచి గంధం, కుంకుమ ధారణ వల్ల కలిగే చల్లదనంతో నాడులన్నీ ఉత్తేజవంతంగా పనిచేస్తాయని విజ్ఞానశాస్త్రం వివరిస్తున్నది. అది ఎట్లానో చూద్దాం.

| అందం | ఆరోగ్యం | సామాజిక అచార, వ్యవహారాలకిసంస్కృతికి ప్రతీక |
|---|---|---|
| ఎదుటి వారిని ఆకర్షించటం | నుదుట బాగంలో కేంద్రీకృతమైన నాడీ వ్యవస్థని చల్లబరచటం | వధూవరులకి, కన్యయుకి, వితంతువులకి, భక్తులకు వేరు వేరు విధానాలు ఆచరించటం |
| అనేక రంగులతో | వాతావరణానికి తగినట్టుగా | సన్యాసులు, గృహస్తులు, వైష్ణవులు, శివభక్తులు |
| శారీరక మరియు | నాడీ వ్యవస్థని | వారికి తగిన విధంగా |

| | | |
|---|---|---|
| వస్త్రధారణకి అను కూలంగాఅలంకరణ ఎరుపు పవిత్రతకి, ఆధిపత్యానికి నలుపు శాంతికి పసుపు సంపదకు తెలుపు ముక్తికి సంకేతాలు. | ఉత్తేజపరచటానికి రంగులతో పాటు కుంకుమ పువ్వు, మంచిగంధంతో తయారు చేసిన బొట్టు ఔషధగుణాలతో ఆరోగ్యాన్ని అందాన్ని చేకూర్చటం. | బొట్టులో మార్పు తయారీ విధానంలో మార్పు విదేశీయులను ఆకట్టుకున్న భారతీయ సంస్కృతిలోని ముఖ్యమైన సాంఘీక విధానం ఈ బొట్టు. |

బొట్టు, ఆసనాలు, ధ్యానం వంటి విశేష సంస్కృతి భారతదేశంలో గాక ప్రపంచంలో మరి ఏ ఇతర దేశంలో కూడా లేదు.

## మనిషి :

అతిపురాతన కాలం నుండి నేటి ఆధునిక కాలం వరకు మనిషి, సమాజం, ప్రకృతిని గురించిన భారతీయ భావాలలో అతిముఖ్యమైనది పరిపూర్ణతత్వం. పరిపూర్ణ మానవుడు అనే భావంలో ఆరోగ్యం సౌభాగ్యం, సంతోషంతో కూడిన తృప్తి అనేవి దాగి ఉన్నవి. మనిషి తన సహజ సిద్ధమైన బలహీనతలని జయించటం కొరకు, పరిపూర్ణతను సాధించటం కొరకు అనేక నూతన మార్గాలను అన్వేషిస్తూనే ఉన్నాడు.

అటువంటి మార్గాలలో ఒక ఉత్తమమైన మార్గం 'యోగా' మార్గం. జ్ఞాన యోగం, భక్తి యోగం, కర్మయోగం మొదలైనవి. ఆసనాలు. ధ్యానం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానశిక ఆరోగ్యం వీటి ద్వారా మానశిక, శారీరక సమతుల్యతతో సంపూర్ణ మానవుడిగా రూపొందటం అనేది ఆసనాలు, ధ్యానంలోని పరమార్థం.

భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలలో అతి విలువైన, ముఖ్యమైన అంశం 'సంపూర్ణ మానవుడు' అనే భావం ఈ భావానికి తగినట్టుగా ఆచరణ మార్గాలే ఆసనాలు, ధ్యానం మరియు యోగ విద్య. ఈ విద్య సాత్విక ఆహారంతో మొదలై సాత్విక చింతనతో సరికొత్త ఆలోచనలు, ఆవిష్కరణలతో ముందుకు వెళుతున్నది.

మొదటి మెట్టు : సాత్విక శాకాహారం- సమతుల్య శాఖాహారం, పరిమిత శాఖాహారం.

రెండవ మెట్టు : సాత్విక చింతన, అతివాదం-మితవాతం కాని మధ్యేమార్గం. (బ్యాలెన్స్‌డ్ థింకింగ్), మానసిక వత్తిడి లేకుండా ఉండుట.

మూడవ మెట్టు : శారీరక ఆరోగ్యం - మానసిక ఆరోగ్యం, శరీరాన్ని, మనసుని సమన్వయపరచటం.

| ఆసనాలు | ధ్యానం | పరిపూర్ణతత్వం |
| --- | --- | --- |
| సాత్విక సమతుల్య పరిమిత,శాఖాహారం తోఆసనాల ద్వారా శారీరక ధారుద్యంతో అలసటఅనేది లేకుండా కష్టించిపనిచేయ గలగటం. | అతివాదం,మిత వాదంకాని వత్తిడి లేని స్వాత్విక చింతన వలన ధ్యానంతో కొత్త మార్గాలు, ఆలోచనలు తొ మెరుగైన పనితనం | శారీరక, మానశిక సమన్వయంతో పరిపూర్ణతత్వం అలవడటం వలన సంపూర్ణ ఆరోగ్యం, సంపద, సంతోషంతో కూడిన తృప్తి అనేది జీవన విధానంగా మారటం. |

ఆహారపు అలవాట్లు, ఆసనాలు, ధ్యానం అనేది భారతీయ భావాలలో వేద కాలం నుండి పరంపరగా వస్తున్న సులభతరమైన ఒక మార్గం. ఆసనాలు, ధ్యానం అనేవి ప్రపంచంలో మరి ఏ ఇతర సంస్కృతులలో భాగంగా లేనటువంటి ఒక ప్రత్యేకమైన విధానం. ఇది పూర్వీకులు అందించిన ఒక సంపద లాంటిది. సంపదని అనుభవించటం, అనుభవించకపోవటం అనేది విధానాన్ని పాటించటం, పాటించకపోవటంతో ముడిపడి ఉంది. పుట్టుపూర్వోత్తరాలతో, వంశపారంపర్య లక్షణాలతో సంబంధం లేకుండా వాటినుండి బయటపడటంతో పాటు పండితులు, శాస్త్రజ్ఞులు, జ్ఞానులు, గురువులుగా మారటం కొరకు, సంపూర్ణ ఆరోగ్యంతో జీవించటం కొరకు యోగా విధానం మెదడు భాగాలపై ఏవిధంగా పనిచేస్తుందో పరిశీలిద్దాం.

## కుండలిని యోగ - మెదడు భాగాలు :

1. మూలాధార చక్రం-ఎండోక్రైన్ గ్రంధులు-కామ సామర్థ్యం- సుఖ సంసారం.
2. స్వాధీన చక్రం - పార్కుఇయాన్ అడినల్ - జీర్ణవ్యవస్థ సాఫీగా - భోజన గ్రంధులు ఉండటం ప్రియత్వం
3. విరుద్ధ చక్రం- థైరాయిడ్ గ్రంధి - శరీరం బలంగా - ఆరోగ్యంగా ఉండటం ఉండటం.
4. జ్ఞానచక్రం- పిట్యుటరీ గ్రంధి - సరికొత్త విషయం - శాస్త్రజ్ఞులు పండితులు కనుగొనటం.
5. సమిశ్రి చక్రం-పైనిమల్ గ్రంధి-నుదిటి మధ్య కాంతి - జ్ఞానులు, ఆద్యాత్మిక ని చూడగలగటం - గురువులు.

మెదడులోని భాగాలు శరీరంలోని అనేక వ్యవస్థలని నియంత్రించే ప్రక్రియ యోగా విధానంతో శక్తివంతం అవుతుంది.

1. పారియాటల్ లోబ్ - కదలికలు, గ్రహింపుశక్తి, జ్ఞానశక్తి
2. ఫ్రోంటల్ లోబ్ - జడ్జిమెంట్, రీజనింగ్
3. అప్టికల్ లోబ్ - దృష్టి
4. సెరిబ్రెల్లమ్ - కండరాల సహకారం.
5. టెంపోరల్ లోబ్ - మాటలాడుట, వినికిడి శక్తి.
6. మెడుల్లా - హృదయ స్పందన, శ్వాస తీసుకోవటం.
7. పోన్స్ వి.హెచ్ స్థాయి - మరణం, దాలమన్ ఇంద్రియాలని శాసిస్తుంది.

ధ్యాన విధానం మెదడు భాగాలపై పనిచేసిన విధంగానే ఆసనాలు మానవ శరీరంలోని జీర్ణ వ్యవస్థ, నాడీమండల వ్యవస్థ వంటి అనేక వ్యవస్థలలోని రుగ్మతలను, అనారోగ్యాన్ని అనేక శారీరక భాగాలలో గాని, కొన్ని భాగాలలో గాని లేక ఒకే ప్రత్యేక భాగంలోని రుగ్మతని గాని ఆసనాలతో నిర్మూలించవచ్చు అనేది పూర్వీకులు అనుభవ పూర్వకంగా తెలియజేయటం జరిగింది.

అతిపురాతన సంస్కృతులలో అభివృద్ధి చెందినటువంటి విద్యలు అనేకం ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి, ఈజిప్టులోని నైలునదీ

పరివాహక ప్రాంత రసాయన విద్య లేక భూత విద్య, చైనాలోని చాంగ్ నదీ పరివాహక ప్రాంతంలోని మార్షల్ విద్య లేక పోరాట విద్యలు. అభివృద్ధి చెందితే సింధూనదీ పరివాహక ప్రాంతంలో భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకి మూలస్థంభాలలో ఒకటైన 'యోగ' విద్య అభివృద్ధి చెందటం మానవ వికాస క్రమంలోని పరిపక్వతని, సంపూర్ణతత్వాన్ని, మరియు మృధుత్వాన్ని తెలియపరచటం ఒక విశేషం. యోగ విద్యలోని మరొక రహస్యం ఏమిటంటే ప్రక్కనున్న ఏ వ్యక్తికి అంటే విభిన్న మతాలవారికి, కులాలావారికి, మరియు ఆర్థికపరమైన వ్యత్యాసాలతో నిమిత్తం లేకుండా ఏ విధమైన హాని, నష్టం కలుగకుండా యోగ విద్యని ఆచరించే ప్రతిమనిషి పరిపూర్ణమానవుడుగా జీవించటం సాధ్యమవటం ఒక ప్రధానమైన అంశం.

అనాది నుండి నేటి ఆధునిక కాలం వరకు భారతీయ సంస్కృతీ సంప్రదాయాలలో పరంపరగా కొనసాగుతూ, అభివృద్ధి చెంతుతూ వస్తున్న అంశాలు అనేకం ఉన్నాయి. అయితే ఈ క్రింది మూడింటినీ మనం విశేషంగా చెప్పుకోవటంతో పాటు మన వారసులైన ముందుతరాల వారికి తెలియపరచటం మన కర్తవ్యం మరియు బాధ్యత కూడా.

ప్రకృతిపరంగా - సమతుల్యత - చెట్లని, నదులని, ప్రకృతి మొత్తాన్ని గౌరవభక్తిభావాలతో పరిరక్షించటం వన భోజనాలు, పుష్కర మేళాలు, కుంభ మేళాలు జరుపుకోవటం.

సామాజిక పరంగా - శాంతి స్వభావం - ప్రేమ,శాంతి,అహింసల గురించి ప్రపంచ లోని తోటి ప్రజలకి చాటి చెప్పటం. గాంధీ,బుద్ధుడు, ఉదాహరణలు.

వ్యక్తిపరంగా - పరిపూర్ణతత్వం - యోగ విద్య ద్వారా, ధ్యానం ద్వారా ప్రతి వ్యక్తి పరిపూర్ణ జీవితాన్ని అనుభవించ గలగటం.

రాబోయే తరాల వారికి ముఖ్యంగా విద్యార్థులకి ఆసనాలు, ధ్యానం, యోగా ప్రక్రియ గురించి శరీరభాగాలు ముఖ్యంగా మెదడుపై ప్రభావం ఎలా చూపుతుందో తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

1. శ్వాస : - కుడి, ఎడమ ముక్కుద్వారా యాంత్రికంగా ఊపిరి తీసుకునే విధంగా శ్వాస, కుడి ముక్కు రంధ్రం ద్వారా వీల్చే గాలి వేడిని ( శక్తిని) కలిగిస్తుంది. ఎడమ ముక్కు రంధ్రం ద్వారా వీల్చిన గాలి ( శక్తిని) చల్లవరుస్తుంది. ఈ విధంగా శ్వాస యాంత్రికంగా కుడి నుండి ఎడమకు, ఎడమ నుండి కుడికి మారుతూ ఉంటుంది.

2. మెదడు :- మెదడులోని కుడి భాగం శరీరంలోని ఎడమ భాగంపై మెదడులోని ఎడమ భాగం శరీరంలోని కుడిభాగం పై అధీనం కలిగి ఉంటుంది. మెదడులో సుమారు 20 వేల చిప్స్ ఉంటాయి అని వాటిలో మనిషి 10% మాత్రమే వినియోగిస్తున్నాడు అని ఒక అవగాహన. అల్బర్ట్ ఐన్‌స్టీన్ లాంటి ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు కూడా 15% మేధాశక్తిని వినియోగించాడని చెపుతున్నారు పరిశోధకులు.

3. మనస్సు :- శ్వాసని, అనేక శరీరక భాగాలని వాటి పనులను, మెదడు దాని ఆలోచనా విధానాలను సమన్వయపరచి మనిషిని ముందుకు నడిపించే ఒక అంతర్లీనమైన స్ఫూర్తి ప్రధాత. భావాలు అనుభూతులు, తప్పుఒప్పులు, మంచి చెడులు, ఇంకా అనేక వాటి గురించి మనను మనిషిని అదుపు చేస్తూ ముందుకు నడుపుతూ ఉంటుంది. మైండ్ అనేకం కోరుకుంటుంది. శరీరం కష్టపడటానికి ఒప్పుకోదు. ఈ రెండింటిని సమన్వయపరచి సమాధాన పరుస్తుంది మనసు.

4. ఆసనాలు,యోగా ధ్యానం :- ఆసనాలు 'శ్వాస' విధానాన్ని మెరుగు పరచి శరీర భాగాలు అన్నింటికీ ప్రాణశక్తిని సరఫరా చేస్తుంది. రుగ్మతలని తొలగిస్తుంది. యోగా పద్ధతి మెదడులోని ఎక్కువ చిప్స్‌ని వినియోగించగలిగేట్టు చేస్తుంది. ధ్యానం మైండ్‌ని నియంత్రిస్తూ, విశ్రాంతితో పాటు వత్తిడికి లోను కాకుండా ప్రశాంతత ప్రసాదిస్తుంది. శరీరభాగాల మీద, మైండ్ పైన మనసుకి ఆదిపత్యం కలిగించటంతో పాటు కుండలిని శక్తిని ప్రభావితం చేసి సంపూర్ణ ఆరోగ్యంతో పరిపూర్ణ మానవుడిగా తయారు చేస్తుంది.

5. కుండలినీ శక్తి :- సెరిబ్రోస్పైనల్ ఫ్లూయిడ్ స్పైనల్ కార్డ్ గుండా ప్రవహించి కోకన్స్ చేరినప్పుడు మెదడులో ఉండే 'గ్రే' మరియు 'వైట్' మోటార్‌ల వల్ల ఉత్పత్తి అయ్యే ఎలక్ట్రిసిటీ ప్రోస్టేటు గ్రంధిలో నిలువ ఉండిపోతుంది. దీనినే యోగ విద్యలో కుండలిని శక్తి అంటారు.

దీన్ని యోగ పద్ధతి ద్వారా జాగృతం చేసినప్పుడు మెల్లిగా మెదడులోని చిప్స్ ఒక దాని తరువాత ఒకటి నూతన ఉత్తేజాన్ని పొంది, జీవితానికి క్రొత్త అర్థాలు తెలునుకొనేటట్లు చేస్తుంది. జ్ఞానం ద్వారా నరికొత్త విషయాన్ని ప్రపంచానికి తెలియపరుస్తారు. ఆరోగ్యవంతులుగా, సంపూర్ణ మానవులుగా మేధావులుగా, శాస్త్రజ్ఞులుగా, మతగురువులుగా దివ్యశక్తులు గల వారుగా రూపుదాలుస్తారు.


సంపూర్ణమానవులు వారు అలౌకిక ఆనందాన్ని అనుభవించటమే కాక ఇతరులు ఆనందంగా, సంతోషంగా ఉండేటట్లు చేనస్తూ ఆత్మవిశ్వాసానికి ప్రతిరూపాలుగా ఉంటారు. ఈలాంటి సంపూర్ణ మానవులు ఇతరులకు, జీవకోటికి సహాయపడుతూ 'మానవత్వం'తో వ్యవహరిస్తూ సమాజ పురోభివృద్ధికి ఉపయోగపడటమే గాక మానవ మనుగడ క్రొత్త పుంతలు వైపు పయనించే విధానాలను కనుగొంటారు. మానవత్వాన్ని మనసా, వాచా, కర్మణా ఆచరించటం సంపూర్ణమానవుడి ప్రథమ లక్షణంగా భావిస్తారు విజ్ఞులు.

సంపూర్ణ మానవుడు అనే భావం నేటి ఆధునిక కాలంలో వ్యక్తిత్వ వికాసం, లేక సంపూర్ణ విజయంగా మార్పు చెంది పోటీ ప్రపంచంలో సంపూర్ణ విజయం అనేది ఒక సవాలుగా నిలిచింది. మనిషి సవాలుని స్వీకరించి జీవన విధానాన్ని ముఖ్యంగా రోజువారి అలవాట్లని, అభిరుచులను ప్రత్యేక పద్ధతి ద్వారా మార్పు చేసుకుంటూ జీవితంలో విజయం సాధించటానికి స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు వెళ్ళటం అనే మార్గాన్ని అనుసరిస్తున్నాడు.

వ్యక్తిత్వానికి, వికాసానికి పర్సనాలిటీ డవలప్‌మెంట్ కి పూర్తి సక్సెస్‌కి పోటీ ప్రపంచంలో క్రొత్త పద్ధతులు అనుసరించక తప్పదు. ఉన్న పద్ధతులను మెరుగుపరచు కోక తప్పని పరిస్థితి. వీటిలో భాగంగా రోజు వారిదిన చర్యలో పనులు, సమయం గురించి అవగాహనే ముఖ్యమైన విషయం. ఈ రోజు తప్పని సరిగా పూర్తి చేయవలసిన పని గురించి రేపు అని, తరువాత అని టైం లేదు అని, టైం దొరకలేదు అని చెప్పవచ్చు దాని ఫలితం కూడా అట్లానే ఉంటుంది.


పర్సనాలిటీ రేఖా చిత్రం...... ప్రక్క పేజీలో చూడండి.

Personality, Planning





పని సమయం వీటి గురించిన అవగాహనతో వికాసం చెందటం ఎలా అనేదానికి ఎటిట్యూడ్ని మార్చుకోవటం తప్పనిసరి. ప్రతిమనిషిలోను ప్రాధమిక అభివృద్ధి లక్షణాలు దాగి ఉన్నాయి. వాటిని బయటకు లాగి మెరుగుపరచటమే చేయవలసినది అని గుర్తించటం .

1.




2




వికాసం
చెందే విధానం
A : Attitude
C : Creativity
T : Talent

3
అభివృద్ధి
(సక్సెస్)




ప్రతిమనిషిలోను ఎటిట్యూడ్, క్రియేటివిటీ, టాలెంట్ అనేవి దాగి ఉంటాయి కానీ ఏ రెండింటితో విజయాన్ని సాధించలేము అని గుర్తించటం, గుర్తించి ఎటిట్యూడ్ కి క్రియేటివిటీ మరియు టాలెంట్ ఈ మూడింటినీ కలిపి ఏక్ట్ చేయటమే విజయరహస్యం అని అనుభవజ్ఞులు చెప్పే మాట. వ్యక్తిత్వాన్ని, వికాసాన్ని దృష్టిలో వుంచుకొని రోజు వారి దైనందిన జీవితంలో వ్యవహరిస్తే విజయం మీదే ఒక విజయం తరువాత ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్ళటం అనేక విజయాలకి దారి తీస్తుంది. అదే సంపూర్ణ విజయంగా మారుతుంది. అదే ప్రతి మనిషిలో దాగిఉన్న లక్షణం.

ప్రకృతి, సమాజం, మనిషిని గురించి మనుషులు అర్థం చేసుకొనే విధానమే అభివృద్ధి క్రమం. మానవ సమాజ అభివృద్ధి క్రమంలో ప్రతిమనిషి అంటే వ్యక్తి పాత్ర ఏమిటి అనేది ముఖ్యమైన విషయం. ప్రతిమనిషి ప్రకృతి పరిస్థితులకు తగినట్టుగా, సమాజపు కట్టుబాట్లకు అనుగుణంగా నడుచుకోవలసినదే అనేది ఒక విధానం. అయితే ఆచార వ్యవహారాలలో సంస్కృతీ సంప్రదాయాలలో అభివృద్ధి వ్యతిరేక అంశాలను గుర్తించి నిర్మూలించే మార్గాలను కనుగొనటం అనేది సమాజపు ప్రగతికి అభివృద్ధి క్రమంలో వేగానికి ఒక మార్గం అని తెలుసుకోవడమే వికాసం.

***

## రెండవ భాగం

# భారతీయ మానవతా భావాలు

**21**వ శతాబ్దంలో కూడా యుద్ధం యొక్క అవసరం రావటం నిజంగా సభ్య సమాజానికి, మానవ సంస్కారానికి ఒక పెద్ద సవాలు లాంటిది. ప్రపంచ మానవాళి ప్రత్యక్ష యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్న తరుణంలో పరోక్ష యుద్ధపద్ధతి అయిన టెర్రరిజం పై యుద్ధాన్ని ప్రకటించ వలసి రావటం సభ్య సమాజ పురోగతి, మానవ సంస్కార అభివృద్ధి క్రమంలో తప్పనిసరి అయిన ఒక మెట్టుఅయినప్పటికీ యుద్ధ రహిత సమాజాన్ని, భద్రతాయుత మానవ మనుగడని ప్రపంచ ప్రజలు కోరుకోవటం మానవతా విలువలు, మానవతా భావాలు పరిరక్షణే నేటి సమాజపు ప్రాధమిక అవసరంగా మారటమే కాకుండా ప్రపంచ శాంతికి తప్పనిసరి అయిన మొదటి లక్షణంగా నిలుస్తున్నది.

టెర్రరిజాన్ని కూకటివేళ్లతో సమూలంగా రూపుమాపటం అంటే టెర్రరిజానికి మూలం అయిన పేదరికం మరియు మత చాంధసం మీద 21వ శతాబ్దంలో యుద్ధం ప్రకటించక తప్పదు. ప్రపంచ వ్యాప్తంగా పేదరికాన్ని, కనీస అవసరం అయిన ఆహార సమస్యని మరియు మత దురహంకారాన్ని పరిష్కరించకుండా భద్రతా యుతమైన మనుగడని పూర్తి స్వేచ్ఛను అభివృద్ధి చెందిన దేశాలు సాధించలేవు. ఇప్పటి వరకు ఈ భూమి మీద మతం మూలంగా దేవుడి పేరు మీద జరిగినంత ప్రాణ నష్టం మరి ఏ ఇతర కారణంగాను జరగలేదు అనేది పరమ సత్యం. దీనికి కారణం మత చాంధసం మరియు మత దురహంకారమే.

ఒక ప్రక్క అపరిమితమైన ఆహార నిల్వలు, మరొాపక్క ఆహారసమస్య, ఆహార లేమితో ఆకలి చావులతో సతమతమవుతున్న దేశాలు ఉన్న ప్రస్తుత ప్రపంచంలో పూర్తి స్వేచ్ఛను, భద్రతాయుతమైన మానవ మనుగడని ప్రపంచ దేశాలు సాధించాలి అంటే పేదరిక నిర్మూలనతో పాటు మానవతా భావాలైన ప్రేమ, శాంతి, అహింసా విధానాలను అభివృద్ధి పరచి, అధునాతనం చేయువలసి ఉంది.

సైన్స్, టెక్నాలజీకి నెలకొల్పిన విశ్వవిద్యాలయాలలాగ "హ్యూమనిస్ట్ టెక్నాలజీస్'' లో కూడా విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పి ప్రత్యేక పద్ధతులను కనుగొనటం, ఉన్న పద్ధతులను అభివృద్ధిపరచటం, అధ్యయనంతో పాటు ప్రచారం చేయక తప్పని సరి పరిస్థితి ఏర్పడింది.

'సభ్యత' ని పెంచుకోవటం కొరకు సంస్కారవంతమైన జీవనం గడపటం కొరకు, మనిషి అధునాతనం కావటానికి ముఖ్యంగా మత చాంధస భావాలు నుండి బయటపడటం కొరకు క్రొత్త పద్ధతులను అన్వేషించటంతో పాటు మత చాందసం మరియు మత దురహంకారం యొక్క మూల కారణాలను, ఆత్మాహుతి పద్ధతులకు విరుగుడు కనుగొనటం కొరకు హ్యూమన్ టెక్నాలజీ విశ్వవిద్యాలయాల ద్వారా ప్రయత్నాలు మొదలు పెట్టడం మారుతున్న కాలానికి అనుగుణంగా తప్పనిసరి అని టెర్రరిజం పోకడలు 2001 సంవత్సరం సెప్టెంబర్ 11 నాటి సంఘటనలు రుజువు చేస్తున్నాయి.

పేదరిక నిర్మూలా విధానాలు, అసమానతలు ఆర్థిక వ్యత్యాసాల తగ్గింపు, మత పరమైన భావావేశాల నుండి మత మౌఢ్యం, మత దురహంకారం నుండి బయట పడే మార్గలను దీర్ఘకాలం హ్యూమనిస్ట్ టెక్నాలజీ విశ్వవిద్యాలయాలలో ప్రబోదించటం మూలంగా ప్రపంచ మానవాళి మెరుగైన జీవన విధానాన్ని భద్రతాయుతమైన మనుగడని సాధించటానికి మార్గం ఏర్పడుతుంది.

టెర్రరిస్టు కేంద్రాల పుట్టుకతో పాటు టెర్రరిజం అనేది ఒక జీవన విధానంగా రూపొందుతున్న ప్రాంతాలని గుర్తించటం, వాటి మనుగడకి కావలసిన ఆర్థిక వనరుల సరఫరా విధానాన్ని అధ్యయనం చేయటంతో పాటు ఆరికట్టే విధానాన్ని రూపొందించటం, సంపూర్ణ పరిజ్ఞానంతో టెర్రరిజాన్ని అరికట్టే విధానాన్ని రూపొందించటం ఒక ముఖ్య కార్యక్రమంగా అమలుచేయవలసిన అవసరం ఏర్పడింది అని 2001 సెప్టెంబరు 11 తరువాత పరిణామాలలో భాగమైన 'ఆంత్రాక్స్' పోకడలు, ప్రపంచ మానవాళికి, శాంతి కాముక మెజారిటీ ప్రపంచ ప్రజలకి చెప్పకనే చెపుతున్నవి.

ఇస్లాం మతాన్ని త్రికరణ శుద్ధిగా ఆచరించే ఆయా దేశాలలోని మెజారిటీ ప్రజలు శాంతిని భద్రతని కోరుకుంటున్నారు. టెర్రరిజం లాంటి విధానాల్ని ఇస్లాం మతం అంగీకరించటం లేదు, ప్రోత్సహించటం

లేదు అని అనేక మంది ఇస్లాం మత పెద్దలు చెబుతున్నారు. కాని ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న అనేక టెర్రరిస్టు సంఘటనలు ఇస్లాం మతం హింసాపూరితమైనదా? అనే సందేహాన్ని ప్రపంచ మానవాళి ముందు నిలబెడుతున్నది. ఆత్మాహుతి దాడులు జరుగుతున్నంత కాలం ఈ సందేహం బలపడుతూ ఉంటుంది. టెర్రరిస్టు చర్యల వలన ఇస్లాం మతానికి ఏమన్నా ప్రయోజనం ఉందా? ఈలాంటి పనుల వలన మతానికి, ముస్లిందేశాలలోని ప్రజలకి ప్రయోజనం ఉంది అని వాదించేవారూ ఉన్నారు. ఇస్లాం మతం హింసాపూరితమైనది అనే అపవాదు మినహా అంతర్జాతీయ సమాజంలో ముస్లిందేశాలకి ఏ మాత్రం ప్రయోజనం లేదు అని వాదించే వారు ఉన్నారు.

అభివృద్ధి చెందిన దేశాలు ముస్లిందేశాలకి అనేక సమస్యల విషయంలో పక్షపాత ధోరణితో పాటు అన్యాయం చేస్తున్నవి. అలాంటి అన్యాయాన్ని ఎదుర్కొనే పద్ధతులలో టెర్రరిజం ఒక పద్ధతి అనేది టెర్రరిస్టుల వాదన.

వస్తుపరమైన మరియు శాస్త్రసాంకేతిక అభివృద్ధి క్రమంలో కొన్ని లోపాలు సహజం. వాటిని నివారించవలసి ఉన్నది. కాని సామాజికపరమైన అంశాలలో మతాన్ని కవచంలాగ వాడుకోవటం టెర్రరిజంతో దుర్వినియోగ పరచటం మహానేరం అనేది అభివృద్ధి చెందిన దేశాల వాదన.

అభివృద్ధి క్రమంలో దేశ ప్రజల ప్రయోజనాన్ని, స్వేచ్ఛను కాపాడుకోవటమే అభివృద్ధి యొక్క ప్రాధమిక లక్షణం. అట్లానే మతపరమైన ఆంక్షలు, కట్టుబాట్లు కలిగిన ఇస్లామిక్ దేశాలు, వారి దేశ ప్రయోజనాలు, ప్రజల మతపరమైన విధానాలను కాపాడటం ప్రాధమిక విధి. ఈ ప్రాధమిక లక్షణాల మధ్య జరుగుతన్న ఘర్షణ యొక్క తుది రూపమే సెప్టెంబర్ 11 నాటి సంఘటన. ఆ తదుపరి ఆఫ్ఘనిస్తాన్ యుద్ధపరిణామాలు. ప్రాధమిక లక్షణాలలో ఆలోచనా విధానంలో, ఆచరణలో వ్యత్యాసం ఉన్నప్పుడు ఘర్షణ అనివార్యమవుతుంది. ఆ ఘర్షణే యుద్ధాన్ని తప్పని సరి చేస్తుంది. యుద్ధం అనివార్యం అనటానికి మరియొక ప్రాధమిక అంశం మత పరమైనది. ఈ అంశమే టెర్రరిజానికి మూలాధారం. అలాంటి మత నమ్మకానికి పేదరికం, దారిద్ర్యం కొండంత బలాన్ని చేకూరుస్తున్నవి.

ప్రపంచంలోని అన్ని మతాలు మిగిలిన అన్ని మతాలని అంగీకరిస్తున్నవి, గౌరవిస్తున్నవి. తమ దేవుడు ఒక్కడే నిజమైన దేవుడు అని గాని, తమ మతం ఒక్కటే ఉండాలి, మిగతా మతాలన్నీ రూపుమాసిపోవాలి అని ప్రభోదించటం లేదు. అయితే ఇస్లాం మతంలోని కొన్ని శక్తులు తమ మతం ఒక్కటే నిజమైన మతంఅని, మిగిలిన మతాలను, దేవుళ్ళని అంగీకరించటం లేదు. ఇస్లాం ఒక్కటే నిజమైన మతం అల్లా ఒక్కడే దేవుడ, మిగతా దేవుళ్ళు లేరు, ఉన్నా వాళ్ళు దేవుళ్ళు కాదు. అల్లా ఒక్కడే నిజమైన దేవుడు అనే అంశమే ప్రాథమిక అంశం. ఈ అంశమే ప్రపంచంలో అనేక మతపరమైన ఘర్షణలకి, యుద్ధాలకి దారితీస్తున్నది.

ఈలాంటి ఆలోచనా ధోరణికి అనుగుణంగా అనేక మత సంస్థలని నెలకొల్పి, క్యాంపులను నిర్వహిస్తూ ముఖ్యంగా పేదరికంలో, దారిద్ర్యంలో మగ్గుతున్న యువకులకి నెలసరి వేతనాల్ని ఇచ్చి, ఆర్థిక స్వేచ్ఛను ఆ యువకుడి కుటుంబాలకి కల్పించి ఆలాంటి యువకులు టెర్రరిస్టులుగాను, ఆత్మాహుతి దళాలుగాను మారటానికి అనువైన ఒకే వైపు ఆలోచనా విధానాలను అంటే మరియొక ఆలోచన గాని, తప్పు, ఒప్పుల ప్రస్తావనగాని, సభ్యసమాజం అనే విషయాలని గాని ఆలోచనలలోకి రానీయకుండా మత పరమైన మూలాధార అంశమైన అల్లాయే నిజమైన దేవుడు, అల్లాకోసం ప్రాణత్యాగం తప్పనిసరి. అలాంటి ప్రాణత్యాగం స్వర్గంలో మీకు శాశ్వత ఆనందాన్ని చేకూర్చుతుంది. మీరు ఎంతమందిని చంపినా, మీకు ఏలాంటి మలినం గాని, పాపంగాని అంటవు, అల్లా మిమ్మల్ని రక్షించి తీరుతాడు లాంటి మతపరమైన అంశాలని ఆ క్యాంపులలో సుదీర్ఘకాలం ప్రభోదించటం వలన టెర్రరిజం వ్యాప్తి చెంది యువకులైన టెర్రరిస్టులతో పాటు అమాయక ప్రజలని 'మత చాంధసం' బలి తీసుకుంటున్నది.

మూలాదార అంశం లోనే సభ్యసమాజ వ్యతిరేక అంశం ఇమిడి ఉంది. అల్లా ఒక్కడే నిజమైన దేవుడు, మిగతావారు కాదు. ఇస్లాం మతం ఒక్కటే నిజమైన మతం మిగతావి కాదు. అనేది నేటి ప్రపంచంలో మత పరమైన అశాంతికి అసలు కారణం. మహ్మద్ ప్రవక్త కంటే ఇస్లాం మతం కంటే ముందు వచ్చినటువంటి హిందూ మతం, బౌద్ధమతం, క్రైస్తవ మతం, అంతరించి రూపుమాసి పోవాలి అనడం ఎంత వరకు జరిగేపని?

ప్రత్యక్ష యుద్ధంలో జయించలేని అంశాలను పరోక్ష యుద్ధమైన టెర్రరిస్టు చర్యలతో సవాలుచేసి, సమాజంలో అశాంతిని, భయాన్ని నెలకొల్పి వ్యవస్థను, ప్రపంచాన్ని ప్రశ్నించటం టెర్రరిజం యొక్క అటవీక లక్షణం. ఈ లాంటి మతపరమైన దురహంకారాన్ని మతమౌఢ్యాన్ని సభ్య సమాజం మరియు మెజారిటీ ప్రపంచ ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. మరోవైపు టెర్రరిస్టులు యువకులుగానే మరణిస్తున్నారు.

"మతం" యువకులతో పాటు అన్ని వర్గాల ప్రజలని రక్షించటానికి ఉపయోగ పడాలిగాని, భక్షించటానికి కట్టడాల, శిధిలాల క్రింద సమాధి చేయటానికి కాదు అనేది మత పెద్దలు అంగీకరించవలసిన విషయం. ఇరువైపుల వాదనలో తప్పని సరి పరిస్థితి, అనివార్యమైన వాస్తవికత దాగి ఉంది. ఒక పక్షం వారైన అభివృద్ధి చెందిన దేశాలు తమ దేశాలలో అభివృద్ధిని, వ్యవస్థను కాపాడి భద్రత కల్పించవలసిన అవసరం మరా పక్షం అయిన మతపరమైన ఇస్లామిక్ దేశాలలో ఇస్లాం మత కట్టుబాట్లు ఆంక్షలు, ప్రజల ప్రయోజనాలకు వారి ఆలోచనలకు తగిన విధంగా నడుచుకోవలసిరావటం తప్పనిసరి పరిస్థితి. ఈ తప్పనిసరి పరిస్థితి ఇరుపక్షాల మధ్య, ప్రజల మధ్య, జీవనశైలి, సంస్కృతుల యెడల ప్రభుత్వాల యెడల దూరాన్ని పెంచుతూ ద్వేషంతోపాటు పగ తీర్చుకునే విధానాలకి దారితీస్తున్నది. ఈ రూపకల్పన టెర్రరిజం పేరుతో "ఆత్మాహుతి" తో దేవుడి సన్నిధికి మరో లోకం అయిన స్వర్గంలో దేవుడి మన్ననలు అనే దానితో ముడిపెట్టి దేవుడి పేరుమీద అమాయకులైన యువకులను బలితీసుకోవటంతో ముగుస్తున్దని.

దీనంతటికి మూలం, పుట్టుక, పెరుగుదల, ఆచరణా విధానాల రూపకల్పన 'మదర్సాలలో పవిత్ర కార్యం పేరుమీద జరుగుతున్నది. ఆ తరువాత టెర్రరిస్టు క్యాంపులలో 'పవిత్ర యుద్ధం' పేరుమీద మొదలై ఆత్మాహుతితో టెర్రరిస్టుల జీవితాలు ముగుస్తున్నవి. టెర్రరిస్టులతో పాటు అనేక వేల మంది అమాయకుల జీవితాలు శిధిలాల క్రింద సమాధి అవుతున్నవి. దీనంతటికీ రూపకల్పన ఈ విధంగా జరుగుతున్నది.

1. **మూలం** : పేదరికం - మతచాంధసం - మతదురహంకారం - స్వార్థ రాజకీయాలు, హీరోయిజం.
2. **పుట్టుక** : ద్వేషించటం - ఎదురుతిరగడం - పగతీర్చుకోవటం.

**3. పెరుగుదల:** సుదీర్ఘకాలం ఒకే విధానాన్ని నూరిపోయటం (బ్రెయిన్‌వాష్) మరొక విధానాన్నిగాని, మరొక మతం గురించి గాని తెలియకుండా అంధకారంలో ఉండే విధంగా ప్రభోదించటం. దేవుడి పేరు మీద ఆత్మాహుతి కైన సిద్ధపడే విధానాలను సుదీర్ఘకాలం నూరిపోయటం.

**4. ఆచరణ :** అక్రమ కరెన్సీ - మాదక ద్రవ్యాలు, అక్రమ మార్గాల ద్వారా నిధుల సేకరణ, భయాన్ని అభద్రతా భావాన్ని పెంచే పనులు కరపత్రాలు, టేపులు, మొదలైనవి పంచటం. - మత కల్లోలాలు సృష్టించటం, సమాజంలో అశాంతిని సృష్టించటం, అపహరణ, హైజాకింగ్, పబ్లిక్ ప్లేస్‌లలో జన రద్దీ ఉండే ప్రాంతాలలో బాంబులు, అమర్చటం.- పోలీసులు, భద్రతా దళాల మీద మెరుపుదాడి, చివరకు ఆత్మాహుతి దాడితో అమాయకులను హతమార్చటం.

ఇవన్నీ కూడా మతపరమైన కొన్ని దేశాలలో మదర్‌సాలలో మొదలై ట్రైనింగ్ క్యాంపులలో యధేచ్ఛగా జరుగుతున్న విధానం. మతపరమైన కొన్ని దేశాలలోని ప్రభుత్వాలను కూడా శాసించి నడిపించగల స్థాయికి ఈ విధానం చేరుకోవటం సభ్య సమాజంలో మానవ సంస్కారానికి నిజంగా ఒక సవాలు లాంటిది.

సుమారు 100 మంది విద్యార్థుల నుండి 20 వేల మంది విద్యార్థులకు ఉచితంగా ఆహారం, బట్టలు, పుస్తకాలతో సహా పోషించగల సమర్థతగల మదర్‌సాలు ఒక ఇస్లామిక్ దేశంలో సుమారు 30 వేలు ఉన్నవి అంటే ఆశ్చర్యపోవలసిన అవసరం లేదు. ఇది వాస్తవం, యదార్థం. ప్రపంచం నలుమూలల నుండి విద్యార్థులు, ముఖ్యంగా పేద విద్యార్థులు వీటిలో సుదీర్ఘకాలం శిక్షణ పొందుతున్నారు. ఈ శిక్షణా విధానం ఎంత విచిత్రంగా ఉంటుంది అంటే అభివృద్ధి చెందిన దేశాలు ఇస్లామిక్ దేశాలను అంతమొందించటం కొరకు 'డైనోసార్స్' కు తిరిగి ప్రాణం పోస్తున్నవి లాంటి అవాస్తవిక అంశాలను తరగతులలో బోధించటం మూలంగా అభివృద్ధి చెందిన దేశాల మీద విద్యార్థి దశలోనే పగ, ద్వేషం కలగటం సహజం.

ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఇలాంటి అనేక వాస్తవ విరుద్ధ విషయాలు సుదీర్ఘ కాలం పాటు తరగతులలో బోధించటం మూలంగా

విద్యార్థులు పెద్దవారైన తరువాత ద్వేషం, వగతో టెర్రరిస్టులుగా మారటం అతి సులభం, అలాంటి వారు లక్షల సంఖ్యలో ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో నివసిస్తూ ఉండటం సహజం. ఎందుకంటే మదర్సాలలో విద్యార్థులు అనేక దేశాల నుండి వస్తున్నారు కాబట్టి తిరిగి స్వదేశాలకు వెళ్ళటం తప్పనిసరి. పుట్టిన ప్రాంతానికి వెళ్ళాలనే బలమైన కోరిక ఉండటం మానవ సహజం. వీరు పరిస్థితులు అనుకూలించినప్పుడు, ధనం కొరకు టెర్రరిస్టులకు, వగతీర్చుకోవాలి అనుకున్న వారికి సహకరించటం కూడా సహజంగా జరిగే పని. ఇలాంటి వారిని ఎదుర్కోవటం కొరకు అనేక దేశాలలోని మతవాదులు ఇతర మతాలకు చెందినవారు తమకు తోచిన విధంగా మత సంస్థలు, మత సంఘాలు స్థాపించటంతో ఇరువక్షాలుగా రూపు దిద్దుకోవటంతో మత ఘర్షణలు ఇరు వర్గాల మధ్య చోటుచేసుకోవటం జరుగుతున్నది.

అతివాద మత సంస్థల విషయంలో ఐక్యరాజ్యసమితి పర్యవేక్షణా వ్యవస్థని నెలకొల్పి మతపరమైన బ్రైన్‌వాష్ విధానాల మీద ఆంక్షలు విధించటం వలన టెర్రరిజానికి కారణమైన పుట్టుక, పెరుగుదల, ఆచరణా ప్రక్రియ తగ్గుముఖం పట్టడం ఖచ్చితంగా సాధ్యమైన పనే. ఇది ప్రపంచవ్యాప్త విద్యా విధానంతో ఐక్యరాజ్య సమితి పర్యవేక్షణా వ్యవస్థతో అతి సులభంగా సాధించవచ్చు. ఈ విధానానికి అయ్యే ఖర్చు ప్రపంచ దేశాలు ఆయుధాలకి, రక్షణ వ్యవస్థలకి ఖర్చు చేస్తున్న నిధులతో పోల్చితే అతి స్వల్పంగా ఉంటుంది అంటే అతిశయోక్తి కాదు. ఎటు తిరిగి కావలసినది రాజకీయ నాయకుల మత నాయకుల ఆలోచనా ధోరణిలో మార్పు మాత్రమే. వీరు అణు ఆయుధాలు, మిలటరీ రక్షణ వ్యవస్థలు భద్రతని కల్పించ లేవు అని గ్రహించటం మాత్రమే దీనికి నిదర్శనం. సెప్టెంబర్ 11 సంఘటన తదుపరి ఆంత్రాక్స్ భయాందోళనలు ఒక ఉదాహరణగా మనం చెప్పుకోవచ్చు. అణు ఆయుధ నిల్వలు భయాన్ని నివారించలేకపోతున్నాయి అని, అభివృద్ధి చెందిన దేశాలు, మతపరమైన దేశాలు, ఇరువక్షాల వాదనలో తప్పని సరి పరిస్థితి ఉన్నప్పుడు ఘర్షణ, యుద్ధం తప్పనిసరి అవుతుంది. ఆఫ్ఘనిస్థాన్‌యుద్ధం ఒక ఉదాహరణ. తాలిబాన్లు అమెరికన్ పౌరులను., అభివృద్ధి చెందిన దేశాలను దోపిడీదారులుగా టెర్రరిస్టులుగా పరిగణించారు. అభివృద్ధి చెందిన దేశాలు, సభ్య సమాజంలోని సంస్కారవంతమైన మెజారిటీ ప్రజలు

తాలిబాన్లను టెర్రరిస్టులుగా పరిగణించారు. అందుకే యుద్ధం అనివార్యమైంది.

మరి ప్రపంచం నలుమూలలా వ్యాపించి ఉండి, పగతో ద్వేషంతో రగిలిపోతున్న మదర్‌సాలలో మరియు ఆ తరువాత ప్రత్యేక క్యాంపులలో శిక్షణ పొందిన అనేక వేల మంది ఉగ్రవాదుల్ని ఎదుర్కొవటం సభ్యసమాజానికి, అమాయక ప్రజలకి సులభతరం మాత్రం కాదు.

ఇప్పుడున్న హింసావాదులు, ఉగ్రవాదులు, మతహంతకుల తరం ముగిసి మరొక తరం పుట్టుక రాకుండా ఉండే పద్ధతులను కనుగొని ఆచరించటమే ఘర్షణని, యుద్ధాన్ని, భయాన్ని నివారించగలదు.

అన్ని మతాల అతివాదులచేతిలో మదర్‌సా లాంటి వాటిలో శిక్షణ పొందుతున్న విద్యార్థుల విషయంలో ఐక్యరాజ్యసమితిలాంటి పర్యవేక్షణ వ్యవస్థ తప్పనిసరి అని నేటి ప్రపంచ పరిస్థితులు నిరూపిస్తున్నవి. పర్యవేక్షణా వ్యవస్థని నెలకొల్పి ఒకే ప్రపంచ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి మిలటరీ రక్షణ నిధులతో కొంత భాగాన్ని మళ్ళించ గలిగితే నిరక్షరాస్యతతో పాటు పేదరికం కూడా తగ్గుముఖం పట్టటానికి మార్గం ఏర్పడుతుంది.

దరిద్రంతో, అనారోగ్యంతో, ఆకలితో, పేదరికంతో మగ్గుతున్న నిరక్షరాస్యులైన ప్రజలకి ప్రపంచ ఆరోగ్యవిధానం అనేది అర్థంకాని విషయం. అక్షరాస్యత,చదువు, ఆరోగ్యంలాంటి ప్రాథమిక విషయాలే అర్థం కానప్పుడు ప్రపంచ వాణిజ్య విధానం అనేది ఎట్లా అర్థమవుతుంది. ప్రపంచ వాణిజ్య విధానంలో దోపిడీ విధానం దాగి ఉంది అనేది నిరుపేద దేశాలు, నిరక్ష్యరాసులు, పేదరికంలో ఉన్నవారి తరుపున టెర్రరిస్టుల వాదన. ఈ ఆలోచనా విధానం తప్పు అని నిరూపించటానికి వ్యవసాయ విప్లవం, పారిశ్రామిక విప్లవం, సమాచార విప్లవం లాంటివి లేకుండా 100 కోట్ల ప్రపంచ జనాభా ఉన్నప్పటి అవసరాలతో పోల్చితే అదే 1000 కోట్ల ప్రపంచ జనాభా అయినప్పుడు అతి వేగంగా పెరుగుతున్న ప్రపంచ జనాభాకి శాస్త్ర సాంకేతిక పురోభివృద్ధి మాత్రమే మెరుగైన జీవన విధానం అందించగలదు అని నిరూపించటానికి, అర్థం చేసుకోవటానికి చదువు, విజ్ఞానం అవసరం. శాస్త్ర సాంకేతిక అభివృద్ధిని వ్యతిరేకమయిన అంశాలు రెండే ఉన్నాయి. ఒకటి మత చాంధసం రెండు స్వార్థ రాజకీయాలు.

మతనాయకులు, తమ రోజువారి జీవన విధానంలో టి.వి.,రైలు, విమానం, ఫోను, కంప్యూటర్ అన్నీ వాడుకుంటూనే ఉంటారు. అట్లానే రాజకీయ నాయకులు పేదరికాన్ని అనారోగ్యాన్ని, నిరక్షరాస్యతని పెంచి పోషించి, అమాయకుల ఓటుతో తమ పదవులను కాపాడుకుంటున్నారు. "రాజకీయ" మతాలను, "మత" రాజకీయాలను నడుపుతున్న స్వార్ధ పరులు మాత్రవే నిజమైన టెర్రరిస్టులు.

నభ్యనమాజపు మానవ నంస్కార విలువలు, అభివృద్ధి అనేవి అక్షరాస్యత, విజ్ఞానంతో శాస్త్ర-సాంకేతిక పురోభివృద్ధితో మాత్రమే సాధ్యం అని అట్లానే నిరక్ష్యరాన్యత, పేదరికం, అనారోగ్యం, ద్వేషాన్ని, పగని, ఉగ్రవాదుల్ని టెర్రరిస్టులని తయారు చేస్తున్నవి అని అందరికీ తెలిసిన విషయం. ఏక ప్రపంచ విద్యా విధానంతో ఐక్యరాజ్యసమితి పర్యవేక్షణా వ్యవస్థతో పేదరికాన్ని, చాలా తక్కువ కాలంలో ప్రపంచ వ్యాప్తంగా నివారించవచ్చు. ఈ విద్యా విధానంతో సాంకేతిక పురోభివృద్ధికి కూడా మార్గం ఏర్పడుతుంది. ప్రపంచ ప్రజలు ముఖ్యంగా పేదరికం, అనారోగ్యంతో బాధపడుతున్న వారి జీవన స్థితి మారిపోతుంది. ఎటుతిరగి వారికి కావలసినది మత నాయకుల, రాజకీయ నాయకుల ఆలోచనా విధానంలో మార్పు మాత్రవే.

ఒకే ప్రపంచ విద్యా విధానం అనేది ఉన్నప్పుడు, ప్రపంచ ఆరోగ్య విధానం, ప్రపంచ వాణిజ్య విధానం ప్రవేశపెట్టటం సాధ్యం అవుతుంది కాని పేదరికం అనారోగ్యం తాండవిస్తున్నప్పుడు ఎట్లా సాధ్యం ? అందుకే టెర్రరిస్టులు డబ్ల్యు.టి. ఓ టవర్స్‌ని లక్ష్యంగా ఎన్నుకున్నారు. ప్రపంచ విద్యావిధానం అనేది లేకుండా ప్రపంచ వాణిజ్య విధానం అనేది అనుమానాలకి, అనర్థాలకి, విద్వేషాలకి ఉగ్రవాదానికి దారితీస్తున్నది.

మన చిన్నారులకి, రాబోయే తరాల వారికి భద్రతాయుతమైన ప్రపంచాన్ని, మనం అందించాలి అంటే ప్రపంచ విద్యా విధానం తప్పని సరి ప్రపంచాన్ని నడిపిస్తున్న రెండు బలాబలాల మధ్య దూరాన్ని ఎంత తగ్గించ గలిగితే అంత అభివృద్ధి సాధ్యం అవుతుంది. ఒకటి శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, వాణిజ్యం అయితే రెండోది మతం రాజకీయం శాస్త్రసాంకేతిక విజ్ఞానం మీద వాణిజ్యం ఆధారపడినట్లు మతం మీద రాజకీయం ఆధారపడి ఉంది. 'రాజకీయ' మతం, మత రాజకీయం

వీటిని నడిపించే స్వార్ధ నాయకులే అసలు నిజమైన టెర్రరిస్టులు అని చెప్పటానికి అనేక కారణాలు.

1. ఐక్యరాజ్యసమితికి తగిన నిధులు సమకూర్చకపోవటం.

2. అపరిమిత నిధులను ఆయుధ తయారీకి మళ్లించటం.

3. పేద దేశాలు, నిపేద దేశాలతో ఆయుధవ్యాపారం.

4. అణు ఆయుధ రక్షణ నిల్వలు, ప్రజలకు రక్షణ కల్పించలేవు. అనేది సామాన్య ప్రజల కంటే మత నాయకులకు, రాజకీయ నాయకులకే ఎక్కువగా తెలుసు

5. దారిద్ర్య నిర్మూలనకి, అభివృద్ధి పనులకు వెళ్ళవలసిన నిధులు ఉత్పాదకతకి పనికిరాని రక్షణ వ్యవస్థలకి తరలిపోవటం.

6. అభివృద్ధికి, ఉత్పాదకతకి కావలసిన పని గంటలు, మానవ వనరులు, నిధులతో పాటు రక్షణ వ్యవస్థలకి తరలిపోవటం.

7. మానవ సంబంధాలలో మత వర్గాల మధ్య అపోహలు సృష్టించి, మత వైషమ్యాలు, ఘర్షణలను పెంచి పోషించటం, ఇటువంటి వాటి విషయంలో రాజకీయ నాయకులు మత పెద్దలు కలసి పనిచేయటం.

8. మతాన్ని రాజకీయాలతో కలగలిపి, రాజకీయ అధికారం కొరకు స్వార్థంతో అధికారంలో ఉన్నవారిని దించి వేయుటం కొరకు సమాజంలో అశాంతిని నెలకొల్పి, మత ఘర్షణలు సృష్టించడం.

9. రాజకీయ ఉద్దేశ్యాలతో మతాన్ని నడిపించి, మతాన్ని హింసతో ముడిపెట్టి, టెర్రరిస్టలను ఆత్మాహుతి దళాలను తయారుచేయటం. అమాయక ప్రజలను హతమార్చటం.

10. టెర్రరిస్టులు ఏదో ఒక టెర్రరిస్టు చర్యలో అంతమైపోతారు కాని, రాజకీయ మతం, మత రాజకీయాలు నడిపే స్వార్థపరులైన టెర్రరిస్టులు అంత సులభంగా అంతమైపోరు. ఇటువంటి వారిని అంతమొందించటం కొరకు క్రొత్త పద్ధతులను మార్గాలను అన్వేషించవలసి ఉన్నది. దీనికి హ్యూమనిస్ట్ టెక్నాలజీలో అనేక విశ్వ విద్యాలయాలను నెలకొల్పి మానవ విలువలను పెంచటం ఒక్కటే మార్గం.

సభ్యసమాజం, మానవ సంస్కారం, మానవ జీవనంలో మెరుగైన పద్ధతులు అనేదానికి మానవతా భావాలకి రక్షణ కల్పించి, ఆధునీకరించటం ఒక్కటే ప్రస్తుత పరిస్థితులలో అందుబాటులో ఉన్న మార్గం.

మానవతా భావాలు, భారతీయ మానవతా భావాలు అయిన ప్రేమ, శాంతి, అహింసా విధానాలను ప్రపంచ మానవాళికి దగ్గరగా చేర్చటం, ఎట్లా అనేది ఒక ప్రశ్న అయితే దానికి హ్యూమన్ టెక్నాలజీ అనేది జవాబు.

# ప్రేమ భావం

మతానికైనా, మనిషికైనా ధర్మమార్గం అనేది ఒకటి భారతీయ ఆలోచనా విధానంలో భారతీయతా భావాలలో, సంస్కృతిలో ఒక భాగమైపోయింది. మహ్మదీయులు, ఆంగ్లేయులు భారతదేశాన్ని పరిపాలించినప్పటికీ, ఆలోచనా విధానంలోని ధర్మమార్గం గురించి మౌలిక మార్పులు తీసుకురాలేకపోయారు.

మానవత్వంతో కూడిన ధర్మ మార్గాన్ని పరిమిత సమయానికి వక్రమార్గం పట్టించగలిగారేమో గాని సుదీర్ఘ కాలం నిలిచేది సభ్య సమాజంలో మానవ సంస్కార కొలమానం అయినది మనిషికి ధర్మ మార్గం ఒక్కటే అని భారతీయ భావాలు ఇప్పటికీ చాటిచెబుతున్నాయి. ఒకరికి ధర్మం అయినది మరొకరికి అధర్మం అవుతుంది. అలాంటి సమయాలలో సూక్ష్మ జ్ఞానం మానవ సంస్కృతి అనే విషయాల ప్రాతిపదిక అవసరం అవుతుంది. వ్యక్తిగత అవసరాలు, సామాజిక అవసరాలు ముఖ్యభూమికగా సూక్ష్మజ్ఞానంతో సమస్యను పరిష్కరించవలసి ఉంటుంది. సమస్య పరిష్కార మార్గం అవసరం అవుతుంధి. ధర్మ మార్గం 'మానవత్వం' తో కూడుకొన్నదైతే సమస్య తొందరగా, శాంతియుతంగా పరిష్కరించబడుతుంది. లేకుంటే ఘర్షణ యుద్ధం అనివార్యం అవుతుంది.

ఒక చక్రవర్తికి ఒక జటిల సమస్య ఎదురైంది అది ఏమిటంటే స్వేచ్ఛ గురించి, ఆహారం గురించి. " ఒక పక్షి ఆకాశంలో ఎగురుతూ పోతున్నది. ఒక మనిషి తన ఆహారం గురించి ఆ పక్షిని తన బాణంతో గాయపరచి క్రిందపడేటట్లు చేస్తాడు. ఆ పక్షి ఒక మునీశ్వరుడి దగ్గర పడుతుంది. ఆ మునీశ్వరుడు పక్షికి కట్టుకట్టి, రక్షించి, ప్రాణబిక్ష ప్రసాదిస్తాడు. బాణం వేసిన వ్యక్తి అక్కడకు వచ్చి తన ఆహారాన్ని తనకి ఇమ్మని ఆ మునిని ప్రాధేయపడినా ఇవ్వడు పైగా " రక్షించాను, నా స్వాధీనంలో ఉన్నది నేను దానికి స్వేచ్ఛను ప్రసాదించ బోతున్నాను."

అంటాడు. నేను బాణం వేయకపోతే నీ స్వాధీనం అయ్యేది కాదు అని వాదన, పక్షి స్వేచ్ఛను హరించి, జీవ హింస చేస్తున్నావు. ఆ పక్షిని రక్షించి స్వేచ్ఛను ప్రసాదించటం నా కర్తవ్యం అని ఆ ముని వాదనతో వాదోపవాదాలు పెరిగి సమస్య ఘర్షణ వాతావరణాన్ని కలిగించింది వెంటనే ముని చక్రవర్తి దగ్గరకు వెళ్ళి సమస్యను విన్నవించి, పరిష్కరించమని వేడుకుంటాడు. చక్రవర్తి న్యాయస్థానాన్ని ఏర్పాటు చేసి ఇరు పక్షాల వాదోపవాదాలు విన్నాడు.

ఆహారం, స్వేచ్ఛ రెండూ కూడా ప్రతి జీవికి ప్రాధమిక అవసరాలు, ఇరుపక్షాల వాదనలోను పటుత్వం ఉంది. సమస్యకి పరిష్కారం అంతుచిక్కడం లేదు. ధర్మాన్ని గురించి తెలిసిన వారిని, సూక్ష్మజ్ఞానం గలవారిని పిలిపించుకొని మంతనాలు జరిపారు. న్యాయం చెప్పవలసి ఉంది. చక్రవర్తి లక్ష్యం, ధర్మమార్గాన్ని విడువకుండా న్యాయం చెప్పటం ప్రజలలో ఉత్కంఠత పెరుగుతూ పోతున్నది. రాజుగారు సమస్యని ఎట్లా పరిష్కరిస్తారో అని ప్రజలలో వాదోపవాదాలు జరుగుతున్నాయి.

సమస్య చాలా చిన్నది ఒక పక్షికి సంబంధించింది. పక్షులు అనేకం ఉన్నాయి. ఒక పక్షి చనిపోతే మాత్రం ఏమిటి? అనేది ముఖ్యం కాదు. మనుషులు లాగానే అనేక పక్షులు జీవిస్తున్నాయి. కాని ధర్మ మార్గానికి సంబంధించినంత వరకు సమస్య చాలా జటిలమైనది. చక్రవర్తికి ఇరు పక్షాల వాదనలు న్యాయంగా, ధర్మంగా తోస్తున్నాయి. చివరికి ఆ పక్షి ఎవరికి చెందుతుంది. మీరైతే ఈ సమస్యకు పరిష్కారం ఏవిధంగా చెప్పగలరు ఊహించండి.

చక్రవర్తికి తీర్పు వెలువరించక తప్పని పరిస్థితి. అదేగాక, రాజుగారికి పక్షులంటే పల్లమాలిన ప్రేమ, పక్షులంటేనే కాదు సమస్త జీవుల యెడల ప్రేమగల వాడు. అహింసావాది, కాని రాజు గా ధర్మాన్ని కాపాడటం కర్తవ్యం విధి విధానం కూడా. ఈ లాంటి పరిస్థితులలో రాజుగారు తన తీర్పుని ఈ విధంగా వెలువరించారు. ఒక త్రాసుని అంటే తూకాన్ని సభ మధ్యలోకి తీసుకురమ్మని రాజుగారు ఆజ్ఞాపించారు. ఒకవైపు పక్షిని ఉంచి సభా సదులకి, ప్రజలకి నమస్కరించి, తన శరీరంలోని తొడ భాగాన్ని కోయడం ప్రారంభించారు. సభలోని వారందరూ అవాక్కయి నిశ్చేష్టులై ఆశ్చర్యంలో మునిగిపోయారు. పక్షికి సమతూకంగా తన తోడ భాగంలోని మాంసాన్ని ఇచ్చి "మీరు మాంసాన్ని మాత్రమే కోరుతున్నారు. పైగా నేనా అహింసా వాదిని, మరియు

శాఖాహారుడిని, తప్పునిసరి పరిస్థితులలో ఇలా చేయవలసి వచ్చినది. స్వీకరించి ఆ పక్షిని వదిలి వేయండి" అని కోరతాడు. అయితే ఆ వ్యక్తి రాజుగారికి నమస్కరించి, తన అసలు రూపాన్ని ధరించి, నేను మరియు ఆ మునీశ్వరుడు దైవదూతలం. ఆహారం, స్వేచ్ఛను గురించిన జ్ఞానంతో ధర్మమార్గం విడువకుండా ప్రజా పరిపాలన సాగిస్తున్నారో లేదో తెలుసుకో గోరి వచ్చినవారం. అని చెప్పి రాజుగారి గాయాన్ని తొలగించి, పూర్వరూపాన్ని ప్రసాదించి ఆశ్వీరదించి, రాజుగారు కూడా దైవ దూత, దైవ సమానం అని ప్రజలకు తెలియపరిచి, అదృశ్యం అయిపోతారు. అది పురాణ కాలం కాబట్టి దైవదూతలు రావడం, పరీక్షించటం తిరిగి పూర్వ రూపాలు ప్రసాదించడం అనేవి ప్రజలను నమ్మించడానికి ఉపయోగపడిన పురాణ గాథలు. అయితే న్యాయాన్ని, ధర్మాన్ని కాపాడటం కొరకు సూక్ష్మజ్ఞానం మానవత్వం రెండూ కూడా తప్పని సరి అని తెలుపుట కొరకు ఈ లాంటి కథలు భారతీయ సాహిత్యంలో అనేకం. పురాణాలు, ఇతిహాసాలలోని ఈలాంటి కథలకి పిట్టకథలు అని నానుడితో భారతీయ భావాల వెల్లువకి పునాది ఏర్పడింది. త్రాసు అనేది భారతదేశంలోని అన్ని ధర్మాసనాలలో న్యాయానికి ధర్మానికి చిహ్నంగా నేటికీ నిలిచి ఉంది.

భారతప్రజల భావాలలో పరిపక్వతకి అనేక ఉదాహరణలు చెప్పుకోవచ్చు. అటువంటి వాటిలో ఒకటి బ్రిటిషురాణి గారిని భారతీయులు అంతగా అభిమానించ టానికి, గౌరవించటానికి కారణం ఆమె రాణిగా భారతదేశాన్ని పరిపాలించారు. కాబట్టి అంతే గాని భారతీయులది బానిస స్వభావం అనేది సరి అయిన భావన కాదు. పైగా భారతీయ సంస్కృతిలో పూర్వీకుల యెడల పరిపాలకుల యెడల గల గౌరవభావానికి ప్రేమకి ఒక నిదర్శనం. భారతీయులు, భారతీయ ముస్లిం సోదరులు ఆత్మాహుతి దళ సభ్యులుగా మారలేకపోవటానికి కారణం ఈ ప్రేమ భావమే. ప్రేమ భావం వారిని కట్టిపడివేస్తున్నది. ఇతరులని ముఖ్యంగా ఇరుగుపొరుగు వారిని ప్రేమించటం అనేది అనాదిగా వస్తున్న ఒక భావన. ప్రేమించటం ద్వేషించటం అనే విషయాలను మతంతో ముడిపెట్టడం అనేది భారతీయ భావాలలో అంతర్ భాగం కానే కాదు. దీనికి అనేక నిదర్శనాలు మనకు చరిత్రలో గోచరిస్తున్నాయి. ముఖ్యంగా అనేక పురాతన సంస్కృతులలో వైవిధ్యభరిత భావాలు వాటికి అనుగుణంగా కట్టడాలు, నిర్మించటం జరిగింది. అలాంటి

కట్టడం భారతదేశంలో ప్రేమకు గుర్తుగా కట్టడం జరిగింది. అదే తాజ్‌మహల్. పిరమిడ్‌లాగానో చైనాగోడ లాగానో కాకుండా ఒక సంస్కృతికి గుర్తుగా భారతీయుల ప్రేమ భావానికి చిహ్నంగా వెలుగొందుతోంది.

# శాంతి భావం

పురాతన కాలం నుండి అంటే వేదకాలం నుండి కూడా ఏ కార్యక్రమాన్ని మొదలుపెట్టినా, ఓంశాంతి, శాంతి, శాంతిహితో మొదలు పెట్టడం, ముగింపు పలకటం ఆనవాయితీగా వస్తున్నది. శాంతి అనే పదానికి అర్థం వెతకటం కంటే భావాన్ని అనుసరించటం అనేది భారతీయ సంస్కృతిలోను, రోజు వారి జీవన విధానంలోను అంతర్ భాగంగా కొనసాగుతున్నది.

ఒక మనిషికి సంబంధించినంత వరకూ శాంతి అనేది శారీరక, మానసిక అంతర్ భాగం. ఈ భావం మనిషిని అనేక సంధర్భాలలో నాగరికుడిగా చేసి పశు లక్షణాలైన హింసా ప్రవృత్తి నుండి వేరుచేసి తో వ్యక్తినే కాకుండా ఆ సమాజాన్ని కూడా శాంతి మార్గం వైపు నడిపిస్తున్న భావం. శాంతి అనే భావం మానవ నాగరికత మొదలైనప్పటి నుండి నేటివరకు కూడా అహింసా భావం తరువాత అత్యుత్తమమైన భావంగా ప్రపంచ వ్యాప్తంగా కొనియాడబడుతున్నది.

భారతదేశంలో వేదకాలంలో మొదలైన ఈ భావం నేటి ఆధునిక కాలంలో కూడా ముఖ్యంగా అనేక మతాలవారు, అనేక వర్గాలవారు, అనేక వందల కులాల వారు, అనేక భాషలవారు ఉన్నటువంటి భారతీయ జీవన విధానంలో అంతర్ భాగంగా ఉండి శాంతి అనే భావం, భారతదేశాన్ని ఒక్కత్రాటి మీద నడిపిస్తూ, ఈ భావం భిన్నత్వంలో ఏకత్వం, ఏకత్వంలో భిన్నత్వాన్ని కాపాడుతున్నది. ఓం శాంతి, శాంతి, శాంతిహి వేదకాలం నాటికీ భారతీయ భావాలతో పెనవేసుకుపోయి, అత్యుత్తమ భావంగా పరిగణించబడింది. బుద్ధుడి కాలం నాటికి అభివృద్ధి పరచబడి ప్రపంచ వ్యాప్తంగా మార్పునకు, మానవ వికాసానికి, వివేకానికి పునాదిగా నిలిచింది. బుద్ధుడి కాలం నాటికి క్రైస్తవ మతం గాని, ఇస్లాం మతం గాని ఈ భూమి మీదకు రాలేదు. ఇది చారిత్రిక సత్యం. ప్రపంచ



సుందరయ్య గ్రంథాలయ కేంద్రం
A C No. 83484

వ్యాప్తంగా అత్యుత్తమ భావంగా గుర్తించబడిన 'శాంతి భావం' అధునాతన కాలంలో మహాత్మాగాంధీ గారితో వరాకాష్ఠకు చేరుకుని అహింసా మార్గంతో మహాసామ్రాజ్యాలను ఒణికించి వేసింది. నేటి కాలంలో 'ప్రపంచ శాంతి వర్థిల్లు' గాక అనే నినాదంతో భారతీయ భావ వరంపరలో ముందుంది. సామ్రాజ్యవాదులు దోపిడీదారులు, సముద్రపు దొంగలు, అయిన ద్వీపవాసులు జలీన్‌వాలాబాగ్ లాంటి అతిహేయమైన నిక్రృష్ట మారణహోమానికి ఒడిగట్టారు. అయినా కూడా శాంతి భావంతో వర్థిల్లే అహింసా మార్గాన్ని గాంధీగారు ముంధుకు తీసుకుపోయారు. దోపిడీదారులు, దొంగలు ఎంతెంత దోచుకుపోయారో నెమిల సింహాసనం, కోహినూరు వజ్రం ఉదాహరణలు. దండయాత్రలతో అనేక మంది భారతీయ సిరిసంవదలను దోచుకుపోయారు. 1739లో పర్షియా దేశస్థుడైన నాదర్‌షా 300 ఏనుగులు, వేల గుర్రాలు, ఒంటెలతో బంగారు ఆభరణాలు, నాణేలు, కళాఖండాలు , అరుదైన వస్తువులను సంపదని తరలించటం జరిగింది. ఆ తరువాత సామ్రాజ్య వాదులు, ఆంగ్లేయులు, ఓడలతో సంపదని దోచుకున్నారు. అయినా ఒక్క భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా అత్యుత్తమ భావంగా భావించ బడుతున్న 'శాంతి' భావాన్ని భారతీయులు వదలిపెట్టకుండా అహింసా పద్ధతితో సామ్రాజ్యవాదుల్ని తరిమికొట్టగలిగారు. సంపదనయితే దోచుకుపోయారు కానీ, భారతీయ భావ వరంపరని, భారతీయ భావ సంపదని ఏమీ చేయలేకపోయారు. దేశాన్ని విడదీసి స్వార్థంతో కుచ్చితంతో రాజకీయ ఎత్తుగలతో విడదీసి పరిపాలించు !అనే దొంగ బుద్ధికి అనుకూలంగా రెండు దేశాల మధ్య ' మత' చిచ్చును రగిలించి వెళ్ళారు. అదిఇంకా కొనసాగుతూనే ఉంది. భారతీయుల మత సహనానికి వివేకానికి ఒక సవాలుగా నిలిచి ఉన్న ఈ అంశాన్ని భారతీయ భావ సంపదలతో తప్పక పరిష్కరించుకో గలరు అనేది ప్రపంచానికి తెలియ చెప్పటం భారతీయుల ముందున్న కర్తవ్యం.

ప్రజల యొక్క హృదయాలలో అంతర్ భాగంగా ఉన్నటువంటి ఈ శాంతి భావమే భారతదేశాన్ని శాంతికాముక దేశంగా మిగతా ప్రపంచానికి చాటిచెపుతున్నది. అయితే మతం ముఖ్యంగా మత చాంధనవాదం ఈ భావానికి వెన్నుపోటు పొడుస్తున్నది. అసలు మతం ఆవిర్భవించటానికి కారణం మనిషిలో లోతుల్లోని శాంతి భావాన్ని

పరిరక్షించటానికి మనిషి అంతర్‌లీనంగా దాగి ఉన్న 'భయం' అనే దానిని తొలగించి శాంతిని ప్రసాదించటానికి 'దేవుడు' అనే భావం అవసరం అయింది. అయితే ఆ దేవుడినే అశాంతికి, హింసకి మనిషి వాడుకుంటున్నాడు. అశాంతికి మూల కారణమైన హింసని దేవుడి పేరు మీద కొనసాగించి మతానికి వేరే అర్థాలు చెపుతున్నాడు మనిషి. ప్రేమ, శాంతి, అహింస అనేవి ఒకే భావానికి ప్రతిరూపాలు అదీగాక ఒకదానీ మీద మరొకటి ఆధారపడినటు వంటి భావాలు, ప్రేమ లేని మనిషి శాంతిగా జీవనాన్ని కొనసాగించలేడు. శాంతి యుతంగా బ్రతకలేని వాడు ఏదో ఒక రోజుహింసలో ప్రత్యక్షం గానో పరోక్షంగానో పాలువంచు కోవటానికి సిద్ధంగా ఉంటాడు. అలాంటి మనిషి తాను చేస్తున్న దానికి మతాన్నో, దేవుడినో, అడ్డం పెట్టుకొని సమర్థించుకోవటానికి, పరలోకంలో దేవుడి సన్నిధి అని చెప్పటానికి, హింస కొనసాగించటానికి వెనుకాడడు, దీనంతటికి కారణం మత చాంధనవాదం గాక మరేమిటి ...?

అనేక లోకాలలో ఈ లొకం కూడా ఒకటి. ఈ భూలోకంలో శాంతి యుతంగా జీవించలేని మనిషి వేరే లోకంలో శాంతియుతంగా ఎట్లా జీవించగలడు. ఈలోకాలన్నీ ఆదేవుడి సృష్టి అయినప్పుడు పరలోకంలో దేవుడి సన్నిది అనే వాదనకి అర్థంలేదు. ఈలోకంలో దేవుడి సన్నిధి అనేది లేనప్పుడు పరలోకంలో దేవుడి సన్నిధి అనేది ఎట్లా ఉంటుంది? దేవుడు అనే భావానికి వేరే ఇతర భావాలని జోడించటమే మతచాంధనం. మతాధిపత్యం. దోపిడీ సంస్కృతి ఇలాంటి భావాలను మతానికి జోడించడం మత చాందనం అనేదానికిపునాది వలకటమే అవుతుంది. ఎవరెన్ని చేసినా, ఎవరెన్ని చెప్పినా మతాలన్నీ నమసిపోయి ప్రపంచ వ్యాప్తంగా ఒకే మతం ఆవిర్భవించటం అనేది జరిగే పని కాదు. దేవుళ్ళు అనేక మంది ఉన్నా అన్ని మతాలలో ఉన్న దేవుడు అనే భావం ఒక్కటే భావం ఒక్కటే అయినప్పుడు దేవుళ్ళ రూపాలు వేరైతే మాత్రం ఏమిటి గొడవ ?

ఈ దేవుడి గొడవ తాతా మనవడి విషయంలో ఎట్లా ఉందో చూద్దాం. రోజూ కథ చెపితే కాని నిద్రపోని ఒక మనవడికి తాతగారు ఒక కథ చెప్పటం మొదలు పెట్టాడు. " అనగా అనగా ఒక పరలోకం. ఆలోకంలో దేవుళ్ళందరూ కలసి ఒక మీటింగ్ పెట్టుకున్నారు. మీటింగ్ పెట్టుకొని, భూలోకంలో మనుషులు మనల్ని అంటే దేవుళ్ల ని విడదీసి

పాలించాలి అని చూస్తున్నారు. దేవుళ్ళ పేరుమీద మనుషులని, పిల్లల్ని కూడా బలి ఇస్తున్నారు. ఇది న్యాయం కాదు. మనం ఏదో ఒకటి చేయాలి అని దేవుళ్ళు మీటింగ్‌లో వాదించుకుంటున్నారు. భూ లోకంలో "హ్యూమన్ బాంబ్" అని ఒక క్రొత్త బాంబుని కనిపెట్టారట ఆ మానవ బాంబుతో దేవుళ్ళందరినీ నాశనం చేయాలని ప్రతిన బూనారంట. మనం ఏదో ఒకటి చేయకపోతే దేవుళ్ళందరూ ఇక ఉండరట. – 'తాతా .. తాతా..... మరి దేవుళ్ళు లేకపోతే ఏమవుతుంది' మనవడి ప్రశ్న. 'ఆగరా అదేగా చెబుతున్నా... నీవు నిదరపోరా' అని తాతగారి సముదాయింపు. "చెప్పు తాతా.. చెప్పు నిదరోస్తోంది... తొందరగా చెప్పు. దేవుళ్ళు లేకపోతే ఏమవుతుంది. మనందరం ఏమవుతాం? , పిల్లల్ని ఇక ఎవరూ చంపరా? ఏం కాముగానీ నీవు పడుకోరా....వెదవా... అని తాతగారి విసుగు. మనం ఏం అవుతామో తొందరగా చెప్పు తాతా... అని మనవడి గొడవ. అందుకే కదరా దేవుళ్ళందరూ కలసి మీటింగ్ పెట్టుకున్నది. ఈ మనుషులని ఎట్లా ఎదుర్కోవాలా ...? ఎట్లా బుద్ధి చెప్పాలా...? అని దేవుళ్ళ ఆలోచన చేస్తున్నారు. మీటింగ్ అయిపోతే గాని ఏమి అయ్యేది తెలవదు. దేవుళ్ల మీటింగ్ ఎప్పుడయిపోతుంది. తాతా... ? అబ్బా పడుకోరా... నాన్నా అని తాతగారి గద్దింపు. నాకు నిదరొస్తోంది గానీ నీకు నిదర రావటంలేదు. దేవుళ్ళ మీటింగ్ అయిపోగానే నన్ను లేపు తాతా. నీవు నేను, మనుషులందరూ శాంతంగా పడుకుంటే దేవుళ్ళ మీటింగ్ అయిపోతుంది. ఎంత సింపుల్ ! మరి ఈ మనుషులు శాంతంగా ఎందుకు పడుకోరు తాతా ? అరే నీ ప్రశ్నలతో నన్ను విసగించక నీవు ప్రశాంతంగా పడుకో ముందు. నీవు పడుకుంటే నీ స్నేహితులు, ఈ మనుషులు అందరూ పడుకుంటారు. గానీ నీవు పడుకోరా నాన్నా పడుకో అని తాతగారు నిదరలోకి జారిపోయారు. దేవుడు 'శాంతి' అనే భావానికి ప్రతి రూపం అని తాతగారి భావన.

కాని శాంతంగా ప్రశాంతంగా పడుకుంటే మిగిలిన మతాలన్నింటినీ సమసిపోయేటట్లు చేసి తన మతం ఒక్కటే ఈ భూమి మీద ఆదిపత్యం చలాయించటం అనే దానికి తన దేవుడు ఒక్కడే నిజమైన దేవుడు మిగిలిన దేవుళ్ళు నిజమైన దేవుళ్ళు కాదు అనే వాదనికి అర్ధమే ఉండదు. అందుకే మనిషి శాంతంగా ఉండలేకపోతున్నాడు. ద్వంధ్వ రచన చేసి హింసని దేవుడి పేరు మీద కొనసాగించి తాను శాంతంగా బ్రతకలేక, ఇతరులను

కూడా శాంతంగా బ్రతకనివ్వటం లేదు. పైగా ఇదంతా కూడా మనిషి దేవుడి కోసం, దేవుడి పేరు మీద చేస్తున్న ఒక మంచి కార్యక్రమం అని నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడు. ఆ ప్రయత్నం యొక్క ఫలితవే టెర్రరిజం. మానవ బాంబు అవతారం. మానవ బాంబు దేవుడికి అతి ప్రియమైన బాంబు అని నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడు ఈ మనిషి.

# అహింసా భావం

అహింసా భావాన్ని మానవ చరిత్రలో అతి ఉత్తమమైన భావంగా ఎందుకు పరిగణించాలి అనే దానికి మనిషి సమాజం ప్రకృతి ఈ మూడింటిని పరిరక్షించ గల గుణం కలిగి ఉండటంతో పాటు ప్రకృతి లోని అనేక రకాల ప్రాణులు, మనుషులు అంతరించపోకుండా పరిరక్షించటంతో పాటు మానవ సమాజం, మానవ చరిత్ర, శాంతి సౌభాగ్యాలతో కొనసాగటానికి ఉపకరిస్తుంది కాబట్టి అనే దానికంటే కూడా మనిషి జంతు లక్షణాల నుండి బయటపడి 'బుద్ధిజీవి' గా నాగరిక లక్షణాలకు దగ్గర అవటం అనేది ముఖ్యమైన విషయం.

నాగరిక మానవుడు అన్న దానికి కొలమానం అహింసా భావమే. నాగరిక సమాజం అన్నదానికి కొలమానం కూడా అహింసా భావమే. హింస అనేది మానవుడికి మాత్రమే పరిమితమైన అంశం కానే కాదు. సమస్త జీవ జాతులకి, సంబంధించిన విషయం. అహింస అనేదానితోనే శాఖాహారులు, మాంసాహారులు అనే విభజనతో శాఖాహారం అనే దానికి పురాతన కాలం నుండి వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు విపులంగా అందరికీ అర్థం అయ్యే రీతిలో వివరించగలిగాయి. వ్యక్తులు వారి ఆలోచనలు, భావములలో ఉత్తమమైన వాటిని ఎన్నుకొని ఆచరించినప్పుడే పరిపూర్ణ జీవితాన్ని అనుభవించటానికి వీలవుతుంది. వ్యక్తి గతంగా కాని, సాంఘీక పరంగా కాని, 'హింసా' మార్గాన్ని మాత్రమే ఎన్నుకొని నూరు సంవత్సరాలు జీవించిన పరిపూర్ణ ప్రముఖ వ్యక్తులు చరిత్రలో దొరకటం చాలా అరుదు. ఒకవేళ దొరికినా ఆ వ్యక్తులు జీవితం అంతా అశాంతి మయం. అసంపూర్ణంగా అంతమవటం మనం గమనించవచ్చు. సమాజం శాంతి సౌభాగ్యాలతో ఉన్నంతకాలం వ్యక్తులు, పరిపూర్ణ జీవితాలను గడపగలరు. అందుకే అహింసా భావం మానవ

చరిత్రలో అతి ఉత్తమమైన భావంగా నాగరిక మానవులు పరిగణిస్తున్నారు.

ఈ భావల వెల్లువే భారతీయ నంస్కృతిలో దాగిఉన్న నిగూఢ నంపద. ఈ నంపదను దోచుకోవటం కొరకే అనేక మంది భారతదేశంమీదకి దండెత్తివచ్చారు. కానీ భారతీయులు ఏ దేశం మీదకి దండెత్తి వెళ్ళలేదు అన్న ఒక్క విషయం చాలు భారతీయ భావాలలోని 'మానవీయ' విలువలను మిగతా ప్రపంచానికి తెలియ పరచటానికి, దండయాత్రలు హింసాభావానికి ప్రతిరూపాలు అని చెప్పటానికి, భారతీయ నంస్కృతిలో అతిపురాతన కాలం నుండి అహింసా భావానికి ఎక్కువ విలువ ఇవ్వటం మూలంగా బుద్ధుడి కాలం నాటికి శిఖరాగ్ర భాగాన నిలిచి అహింసా వాదం ప్రపంచ వ్యాప్తంగా అయింది. అహింసా వాదంతో ముడిపడి ఉన్న జీవన విధానం భారతీయులది కాబట్టి హింసావాదులైన దండయాత్ర పరులిరీ,దోపిడీదారుల్ని, సామ్రాజ్య వాదుల్ని ఎదుర్కొనక పోగా బానిసలుగా ఉండటానికే అంగీకరించటం జరిగింది. ఆఖరికి దండయాత్రాపరుల్ని, సామ్రాజ్యవాదుల్ని గాంధీ గారు అహింసా మార్గం ద్వారానే వెనక్కి పంపటం జరిగింది. అహింసా వాదం ప్రపంచ వ్యాప్తం కావటానికి బుద్ధుడు మరియు బౌద్ధమతం ఎంతగానో కృషిచేసి, నలుమూలలా ప్రచారం చేస్తే, గాంధీగారు అహింసా వాదాన్ని ఆచరణలో పెట్టి ప్రపంచ నలుమూలలా ప్రజలకు అర్థం అయ్యేటట్లు చేయగలిగారు. అహింసా మార్గం ద్వారా ఒక సామ్రాజ్యన్ని ఓడించటం సాధ్యమా ? అనేది ప్రశ్న గా ఉన్న నాటి అధునిక కాలంలో సాధ్యవే అని నిరూపించగలిగారు. వాదంలో న్యాయం పరిమ ఉన్నప్పుడు సాధ్యమే అని చరిత్ర చెప్పే జవాబు. మానవ చరిత్ర మొత్తం హింస, అహింస ఈ రెండింటి సారాంశమే అనేది ఒక భావం.

బలమైన, న్యాయమైన, పటిమగల వాదనను బుద్ధిజీవి అయిన బుద్ధుడు అర్థం చేసుకొని అహింసా మార్గాన్ని లోకానికి తెలియపరచి దాని ద్వారా బౌద్ధమతం అనే దానికి, మతం అనే దానికి నాంది పలికాడు. బుద్ధుడి తరువాత, ఏసుక్రీస్తు, క్రీస్తు తరువాత మహ్మద్ ప్రవక్త ఇలా ఎందరో మత ప్రవక్తలు అహింసావాదాన్ని ప్రపంచ ప్రజలకి దగ్గరగా తీసుకువెళ్లగలిగారు. కాని మనిషి మత దురహంకారంతో, మత మౌఢ్యంతో, మత పిచ్చితో హింసనే ఆశ్రయించి, టెర్రరిస్టులుగా, మానవ

బాంబులుగా మారి మారణహోమం సాగిస్తున్నారు. మతం మూలంగా, దేవుడి పేరు మీద జరిగినంత ప్రాణ నష్టం మరి ఏ ఇతర కారణంగాను, జరగలేదని ఎన్నిసార్లు వ్రాసినా ఎన్నిసార్లు చెప్పినా న్యాయమే అనిపిస్తుంది. పైగా తక్కువగా వ్రాసి, తక్కువగా చెప్పినట్లే అవుతుంది. ఎందుకంటే ఇది నూరుశాతం వాస్తవం కాబట్టి.

ప్రపంచంలో హింసకి మూలకారణం మతస్వార్థమే. హింసా ప్రవృత్తి గల అనేక కారణాలలో మతం తరువాతే మిగిలినవన్నీ కూడా. కొంత మంది మనుషులు మతానికి బానినలైపోయి, మరి కొంత మందిని మతానికి బానినలుగా మార్చి మత పిచ్చిలో కూరుకుపోతున్నారు. వారు మతానికి బలి అయిపోయి వారితో పాటు మరి కొంత మంది అమాయకులను కూడా బలి తీసుకుంటున్నారు. వాస్తవానికి మతం మనిషికి లోలోతుల్లో భద్రతా భావాన్ని కలిగించి, సంపూర్ణ జీవితాన్ని అనుభవించటానికి తోటివారు అనుభవించే విధంగా చేయుటానికి ఉపయోగపడటం.

సభ్య సమాజంలో మానవ సంస్కార కొలమానం అనే దానికి అహింసా వాదం అనే దానికి అవినాభావ సంబంధం ఉంది. గత శతాబ్దం ప్రపంచ యుద్ధాలలో హింసతో మానవ చరిత్ర రక్త సిక్తం అయిపోయింది. మరి 21వ శతాబ్దంలో మానవ మనుగడ, మతం, టెర్రరిజంతో హ్యూమన్ బాంబ్ లు ఎక్కడకు తీసుకువెళ్ల నున్నాయో...? రాబోయే కాలమే తెలుపుతుంది.

అయితే రాబోయే తరాలకి ముఖ్యంగా నేటి విద్యార్థులకి, అహింసా భావాన్ని గురించి ముఖ్యంగా భారతీయ భావాల గురించి తెలియపరచవలసిన అవసరం ఎంతైనా ఉంది.

***

## మూడవభాగం

# భారతీయ ఆధునిక భావాలు

**20**వ శతాబ్దాన్ని యుద్ధాల శతాబ్దంగా చెప్పుకోవచ్చు. కారణం మొదటి ప్రపంచ యుద్ధం. రెండవ ప్రపంచ యుద్ధం. ఈ రెండూ కూడా 20 శతాబ్దంలోనే సంభవించటమే కాకుండా దరిదాపుగా యుద్ధం జరగని భూ భాగమేలేదు. ప్రపంచంలో ఏదో ఒక మూల యుద్ధం జరగని రోజూలేదు. అంతే కాకుండా ప్రత్యక్షంగానో పరోక్షంగానో యుద్ధంలో పాలు పంచుకోని దేశమూ లేదంటే అతిశయోక్తి కాదేమో !

యుద్ధం మూలంగా జరిగిన ప్రాణ నష్టాన్ని,ఆస్థి నష్టాన్ని అంచనా వేయటం అనేది అనాగరికమే అవుతుంది. ఎందుకంటే యుద్ధం మూలంగా కేవలం నష్టమే కాని ఏ మాత్రం ప్రయోజనం, లాభం ఉండదు అనేది అందరికీ తెలిసిన విషయం కాని, యుద్ధం మూలంగా లాభం ప్రయోజనం ఉంది అనే వాదించే వర్గం ఒకటుంది. యుద్ధాల మూలంగా సామాజికంగా మార్పు, క్రొత్త శాస్త్రాలు ( న్యూటెక్నాలజీస్) పుట్టుకు వస్తాయని వారి వాదన. కాని 21వ శాతాబ్దంలో ఈ వాదానికి విరుద్ధంగా శాస్త్రాల కలియిక శాంతియుతంగా, ఏ యుద్ధమూ లేకుండా అతి వేగంగా జరిగిపోతున్నది. ఏ యుద్ధమూ అక్కరలేకుండా క్రొత్త శాస్త్రాలు, శాస్త్రాల కలియిక మూలంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రజా బాహుళ్యం ప్రయోజనం పొందవచ్చు అని చెప్పటానికి పొందుతున్నది అని చెప్పటానికి ఎన్నో ఆధారాలు, నిదర్శనాలు ఉన్నాయి. ఈ మార్పుతో పాటు మానవతా శాస్త్రాలలో కూడా అతివేగంగా మార్పు సంభవించటానికి ఆస్కారం కూడా ఉంది. భారతీయు భావాలలోని అతి ముఖ్యమైన ప్రేమ, శాంతి, అహింసలపై లోతైన అధ్యయనంతో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో ఈ దిశగా మనం ముందంజ వేయుబోతున్నాం. టెర్రరిజం లాంటి ఆధునిక పోకడలని భారతీయతా భావాలతో సమర్థ వంతంగా ఎదుర్కొబోతున్నాం. ఇది ప్రపంచ మానవాళికి మనం అందించబోయే 21వ శతాబ్దపు కానుక కానుంది.

21వ శతాబ్దంలో కన్వర్వెజెన్స్ ఆఫ్ టెక్నాలజీన్ లో ఉన్నంత వేగం హ్యూమనిస్ట్ టెక్నాలజీన్ లో లేక పోవచ్చు. కాని ఈ ఆలోచనలు ఆధారంగా ప్రపంచ వ్యాప్తంగా మానవత్వపు విలువలు పెరుగుతున్నాయి అని చెప్పటానికి ఆధారం ప్రత్యక్ష యుద్ధం ముగిసి పరోక్ష యుద్ధమైన టెర్రరిస్టు యుద్ధం జరుగుతుండడమే ఒక సూచిక. 21వ శతాబ్దంలో మానవుడు ప్రత్యక్షయుద్ధానికి వ్యతిరేకి. అట్లానే హ్యూమనిస్ట్ టెక్నాలజీన్ ఆధారంతో టెర్రరిజాన్ని కూడా జయించే మార్గాల్ని అన్వేషించటంలోనే భారతీయతా భావాల వెల్లువ ఉన్నతి ఆధారపడి ఉంది.

మానవత్వపు విలువల పరిరక్షణకి కావలసిన ఆలోచనలలో అనేక వ్యత్యాసాలు ఉండవచ్చు. మానవత్వపు విలువల పరిరక్షణ వ్యత్యాసం అనేవి ఆ మనిషి యొక్క సామాజిక దృక్పధం, ఆలోచనా వికాసం మీద ఆదారపడి ఉంటుంది. దీనికి ఏవిధంగా మనం కొలమానం ఏర్పరచుకోవాలి అనేది మనిషి యొక్క మానసిక స్థాయి సామాజిక ఆలోచనా విధానం, మానవ సమాజంలో ఆ వ్యక్తి ఆలోచనా, ఆచరణ అనే వాటి మీద ఆధారపడి ఉంటుంది. సామాజిక విలువల పరిరక్షణలో ఆర్థిక పరమైన అంశం ఒక భాగమే కాని సంపూర్ణం మాత్రం కాదు. ఆలోచనల, ఆచరణ మాత్రమే వ్యక్తిపరిపూర్ణతత్వం. దీని ఆధారంగా ఆ వ్యక్తి యొక్క మానసిక స్థాయి నిర్ణయించటం జరుగుతున్నది.

ఈ మానసిక స్థాయి మానవజాతి ఆటవిక లక్షణాలను వదలి నిరంతరంమార్పు చెందుతూ మానవ జాతి అధునాతనం మరింత నాగరికం అవటానికి కొలమానంగా మనం నాగరికులు, అనాగరికులుగా వ్యవహరిస్తున్నాం. టెర్రరిజం అనే పదం అధునాతనం కావచ్చు కాని టెర్రరిజం లక్షణం ఆటవికం. అర్థం పర్థం లేని అనవసరపు 'నరబలి' ఆటవిక లక్షణం యొక్క ఆచరణ, టెర్రరిజం యొక్క మరో లక్షణం, ఆస్తి నష్టం, ప్రాణనష్టంతో పాటు 'భయం' గుప్పిట్లో బ్రతకవలసి రావటం కూడా ప్రధానమైన ఆటవిక గుణం. టెర్రరిజంతో పాలు పంచుకొనే వారితో పాటు, టెర్రరిజానికి బలి అవుతాం అని భావించే వారు మొత్తం భయం నీడలో కాలం గడపటం జరుగుతున్నది. భయం అనేది అధునాతన నాగరిక సమాజం అనే దృక్పధానికి బద్ధ వ్యతిరేకం, విరుద్ధమైనదే కాకుండా మానవ జాతి యొక్క ఆటవిక లక్షణాలను గుర్తు చేస్తూ ఉంటుంది.

ఉన్మాది, శాడిస్ట్‌తో మొదలైన టెర్రరిజం, ఆర్థిక మరియు మతపరమైన టెర్రరిజంతో తీవ్ర రూపందాల్చి, ప్రభుత్వ పరమైన వ్యవస్థీకృత చట్ట సమ్మతమైన యుద్ధం అనే టెర్రరిజంతో ముగుస్తుంది. కాని మనిషికి, సమాజినికి ఒరిగేది, జరిగేది నష్టమే అయినా అలాంటి యుద్ధం మానవ సంస్కారానికి కొమానం అవుతుంది. పేదరికం, దోపిడీ విధానం, మత మౌఢ్యం యొక్క నిజ స్వరూపమే టెర్రరిజం, అభం శుభం తెలియని అమాయక ప్రజలను బలితీసుకోవటమే టెర్రరిజం యొక్క ఆచరణ.

2001 సెప్టెంబర్ 11 నాటి సంఘటన సభ్య సమాజంలో ' మానవ సంస్కారం' అనే దానికి కొలమానాన్ని ఏర్పరచుకోవటం తప్పని సరి అని తెలుపుతున్నది. ఎందు కంటే ప్రపంచంలో మిగతా జీవులకి ముఖ్యంగా జంతువులకి, మనిషికి ఉన్న తేడా 'సంస్కారం', అదే మానవ సంస్కారం. 21వ శతాబ్దంలో మానవ సంస్కారానికి కొలమానం అనే విషయం ప్రాధాన్యత సంతరించుకుంది.

మానవ సంస్కారం కొలమానం పట్టిక (పక్క పేజీలో చూడండి.)

**పట్టిక వివరణ :**

1. ఆర్థిక వ్యత్యాసాలు, అధికార హోదాలు, మతంతో సంబంధం లేనటువంటి సభ్య సమాజంలో మానవ సంస్కార కొలమానంగా మనిషి భావిస్తే, అట్టి మనిషి ఆలోచనా విధానం మీద, ప్రవర్తన మీద, జీవిత కాలంలో చేసే పనుల మీద ముఖ్యంగా మూడు విషయాలు ప్రభావాన్ని, ఆదిపత్యాన్ని కలిగి ఉంటాయి, అనేది పెద్దల అనుభవ జ్ఞానంతో మొదటిగా పుట్టుక సమయంలో ఉన్నటి వంటి గ్రహస్థితి మరియు ఏడు రంగుల కలయికతో పాటు కంటికి కనపడని అతినీలలోహిత మరియు ఇన్ఫ్రారెడ్ తరంగాల ప్రభావంతో మొదలై శారీరక మరియు మానసిక ప్రవర్తన మీద వంశపారంపర్య లక్షణాల ప్రభావాన్ని అనుసరిస్తూ అధిగమిస్తూ, ఆఖరిగా నివసించే గృహంతో పాటు తన చుట్టూ ఉన్న సమాజం, పరిస్థితులు మరియు స్థితిగతులు ప్రభావానికి లోనై జీవించటం, మరణించటంతో ఆమనిషి కనుమరుగు కావచ్చు కాని, సభ్య సమాజం మనుగడ సాగిస్తూనే ఉంటుంది. మానవ సంస్కారం అభివృద్ధి చెందుతూనే ఉంటుంది.

2. మతపరమైన పోరాటం గానీ, జాతులపోరాటాలు గానీ, లేక

ఆర్థిక అసమానతల పోరాటాలుగానీ మరి ఏ ఇతర పోరాటాలు గానీ ముందుగా తెలియపరచకుండా కనీస కాలవ్యవధి ఇవ్వకుండా అమాయక ప్రజల మీద జరిపే విస్ఫోటనం, విధ్వంసం, మారణకాండ సాగించే ఏ చర్య అయినా టెర్రరిజం కిందకే వస్తుంది. ఏ మతాధికారి అయినా ఏ మతాన్ని నమ్మే వ్యక్తి అయినా చనిపోయిన మనిషిని బ్రతికించే శక్తి లేనప్పుడు ఆ మనిషిని చంపడానికి మతపరమైన అధికారం లేనట్లే. అటువంటి వ్యక్తులందరూ టెర్రరిస్టుల కిందే లెక్క. ఇది సభ్య సమాజంలో అత్యున్నత మానవ సంస్కారానికి సంబంధించిన అంశం కాబట్టి ఆ సమాజంలోని మెజారిటీ వ్యక్తుల సంస్కార జ్ఞానం మీద మానవ సంస్కార కొలమానం ఆధారపడి ఉంటుంది.

మనుషులు అనేక రకాలు అని చెప్పుకున్నాం. ఆలోచనా విధానాన్ని అనుసరించి వారి సంస్కారాన్ని బట్టి వారి పనులు ఆధారపడి ఉంటాయని, ఆ పనులను బట్టి కష్ట సుఖాలు, భోగ,భాగ్యాలు అష్టైశ్వర్యములు, అష్ట,కష్టాలు అనుభవించటం జరుగుతుందని, వీటికి పూర్వికుల మరియు తల్లిదండ్రుల, బంధువుల, మిత్రుల దీవెనలతో పాటు పూర్వ జన్మల సుక్రుతం, నవగ్రహాల మహిమ తోడవుతుందని భారతీయులలో ఎక్కువ మంది భావన. ఇట్లా భావించటానికి వాస్తవానికీ మధ్య తేడా ఎంత ఉంది అనేది వేరే విషయం. మనుషుల కర్మలకు అనుగుణంగా భోగభాగ్యాలు, అష్టకష్టాలు, ఆధారపడి ఉంటాయని ఒక నమ్మకం. (పట్టిక చూడండి)

అట్లానే మనిషి పుట్టినప్పటి గ్రహస్థితికి అనుకూలంగా వ్యవహరించటం మూలంగాను, కంటికి కనపడనటువంటి అయస్కాంత క్షేత్రము, మరియు అతినీల లోహిత ఇన్ఫ్రారెడ్ తరంగాల ప్రభావము చేత మనిషి ఆలోచనా విధానంలో మార్పులు చోటుచేసుకుంటాయని కూడా ఒక భావన. ఇది ఎంత వరకూ నిజమో తెలియక పోయినా, వీటికి అనుకూలంగా ప్రయత్నం కొనసాగించటం అనేది భావానికున్న బలం. ఈ భావానికి అనుకూలంగా వారివారి గ్రహ స్తితిని బట్టి ఆగ్రహానికి ప్రియమైన రంగు బట్టలను ఎక్కువగా వాడటం, ఉంగరాలు ధరించటం వంటివి చేస్తూ ఉండటం మూలంగా వారి ఆలోచనా విధానంలోను, పరివర్తనలోను మార్పు వస్తుంది అనేది ఒక నమ్మకం.

(పట్టిక చూడండి)

## సభ్య సమాజంలో

| కొలమానం- మనిషి | సభ్యతా సంస్కారం | ఆహారపు అలవాట్లు | |
|---|---|---|---|
| 1. సంపూర్ణ వ్యక్తిత్వం | దివ్యతేజ జ్ఞాన సంపన్నుడు అపరి మిత ఆకర్షణశక్తి గల పూర్తి సంస్కార వంతుడు. | పరిమితశాఖాహారం (దుంపలు,ఆకుకూరలు పండ్లు,పండ్లరసాలు) | |
| 2. మానవతావాది | జీవకారుణ్యంతో మనుషులందరిని అన్నిరకాల జీవులను ప్రేమించువాడు. | శాఖాహారం (కూర కాయలు, పండ్లరసాలు) | |
| 3. విజ్ఞానవంతుడు | సమాజ పురోభివృద్ధి కి మానవపురోభివృద్ధి కి పాటుపడే వ్యక్తి తోటి | మిశ్రమ పరిమిత ఆహారం. | |
| 4. పెద్దమనిషి | వారికిగాని, సమాజానికి గాని,చెడు చేయటంగాని చెడ్డగాఆలోచించటం గాని చేయని వ్యక్తి | మిశ్రమ ఆహారం | |
| 5. మనిషి | గాలివాటపు సగటు మనిషి. | అన్నిరకాల ఆహార అలవాట్లు | |
| 6. విరుద్ధమనిషి | ఎదుటివారిని, సమాజాన్ని తప్పుగా అర్థంచేసుకొనే వృత్తి | ఎక్కువగా భుజించటం మత్తుపదార్థాలు సేవిం చటం. | |
| 7. అబద్ధాల మనిషి | అబద్ధాలతో అన్యాయం చేసే వ్యక్తి. | మాంసాహారి, మత్తు పదార్థాలు సేవించటం. | |
| 8. సచట్ట విరుద్ధ-మనిషి | చట్టవిరుద్ధ,సమాజ విరుద్ధ పనులు, దోపిడీలు, హత్యలు చేసే వ్యక్తి. | మాంసాహార, మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల సేవించటం | |
| 9. టెర్రరిస్టు | భయంకర, రాక్షస ఆలోచనా విధానం అరాచకం, హత్యలు ఊచకోతలు, విస్ఫోటనలు సభ్యసమాజాన్ని ధ్వంసం చేసే వ్యక్తి. | మాంసాహార మత్తుపదా ర్థాలు, మాదక ద్రవ్యాలు | |

## మానవ సంస్కార కొలమానం

| వ్యక్తిగత జీవనవిధానం | సామాజిక జీవన విలువలు |
|---|---|
| బ్రహ్మచర్యం, వ్రతాలు ఉపవాసాలు, సంఘసేవ దివ్యవచనములు, ద్వారా మానవకళ్యాణానికి పాటు పడటం. | ఋషులు, స్వాములు నిజమైన సమాజ సేవకులు, తోటి ప్రజలు అమిత గౌరవమర్యాదలతో మెలుగుతూప్రవనన్న చేనుకొని లాభంతో పాటు తృప్తిని పొందటం. |
| సంసార జీవనంతో, ప్రేమ అనురాగంతో పాటు అన్నిరకాల జీవల యెడల దయ గలిగిఉండటం. | తోటి మానవులు, పెంపుడుజంతువుల వక్షులు, ఇతర జీవులతో ప్రేమగా మెలగటం. |
| సంసార జీవనం, ఆవిష్కరణ క్రొత్త సిద్ధాంతాలు - రూపొందించటం. | అవార్డులు,గౌరవపురష్కారాలు, పౌర సన్మానాలు అందుకోవటం. |
| మధ్యవర్తిత్వం, న్యాయంగా ఉండటం, న్యాయంగా - జీవించటం. | సమాజంలో పెద్దమనిషిగా గుర్తింపుతో గౌరవంపొందటం. |
| న్యాయం,అన్యాయం గురించి సమయానుకూలంగా ప్రవర్తించటం. | సహజంగా అప్పటికి అప్పుడు బ్రతకటం. |
| న్యాయాన్ని కూడా ఎత్తి చూపి అన్యాయంగా చూపించే ప్రయత్నం. | ఎదుటివారిని, సమాజాన్ని విమర్శిం చటం,లేని లోపాల్ని ఎత్తి చూపటం, మూలంగా అగౌరవం. |
| ఎదుటివారిని దోచుకొని అన్యాయంగా బ్రతకటం. | తోటివారితో సమాజంలో విలువ లు లేకుండా బ్రతకటం. |
| దోపిడీలు, హత్యలతో బ్రతకటం, జైలుజీవితం గడపటం. | తొటి మనుషులు అట్టివారిని దూరం గా ఉంచటం, అసహ్యించుకోవటం సభ్యసమాజానికి దూరంగా బ్రతకటం |
| అజ్ఞాతవాసంతో సభ్య సమాజానికి స్వేచ్ఛకు దూరంగా జీవించటం అర్థంతరంగా మరణించటం. | మతచాంధసం, అధికార చాంధస ఆలోచనల మూలంగా, భయంకర రాక్షస ఆలోచనలతో కూడిన పనుల ఆధారంగా సభ్య సమాజం ఎక్కువ శాతం ప్రజలు అట్టివారిని మృగాలు గా చూడటం, పరిగణించటం. |

## భోగ భాగ్యాలు - అష్ట కష్టాలు

| అష్టైశ్వర్యములు | అష్టకష్టాలు | అష్టలక్ష్మి | అష్ట భోగాలు | అష్ట మదములు | అష్ట ధాతువులు | అష్ట దిక్కులు | అష్ట రత్నములు |
|---|---|---|---|---|---|---|---|
| 1. ధనం | దేశాంతర | రాజ్యలక్ష్మి | అన్నము | అర్థమదము | బంగారము | తూర్పు | వజ్రం |
| 2. ధాన్యం | భార్యావియోగం | విద్యాలక్ష్మి | వస్త్రము | స్త్రీ మదము | వెండి | అగ్నేయమూల | వైఢూర్యం |
| 3. దాసీజనం | కష్టకాలంలో ప్రియబంధు దర్శనం | సౌభాగ్యలక్ష్మి | గంధము | విద్యామదము | రాగి | దక్షిణం | గోమేధికం |
| 4. భృత్యులు | ఎంగిలి తినటం | అమృత లక్ష్మి | పుష్పము | కుల మదము | తగరం | నైరుతిమూల | ముత్యం |
| 5. పుత్రులు | శత్రువులతో స్నేహం చేయవలసి రావటం | కామ్యలక్ష్మి | పానుపు | రూపమదము | తుత్తునాగం | పడమర | పగడం |
| 6 మిత్రులు | వరాన్నమునకు వేచి ఉండటం. | సత్యలక్ష్మి | తాంబూలము | ఉద్యోగమదము | సీసము | వాయుమూల | మాణిక్యం |
| 7. బంధువులు | సభలో అప్రతిష్ట | భోగలక్ష్మి | స్త్రీ | యౌవన మదము | ఇత్తడి | ఉత్తరము | వచ్చ,నీలం |
| 8 వాహనములు | ధరిద్రమును అనుభవించుట. | యోగలక్ష్మి | గానం | అన్నమదము | పాదరసం | ఈశాన్య దిక్కు | పుష్యరాగం |

# నవగ్రహములు - వాటికి ప్రియమైనవి

| గ్రహం | రంగు | రత్నము | లోహం | ధాన్యము | పువ్వులు |
|---|---|---|---|---|---|
| 1. సూర్యుడు | సింధూరం | మాణిక్యం | బంగారం | గోధుమలు | జిల్లేడు |
| 2. చంద్రుడు | తెలుపు | ముత్యం | వెండి | బియ్యం | మోదుగు |
| 3. కుజుడు | ఎరుపు | వగడము | రాగి | కందులు | చంద్ర |
| 4. బుధుడు | ఆకుపచ్చ | పచ్చ | కంచు | పెసలు | ఉత్తరేణి |
| 5. గురువు | పసుపుపచ్చ | పుష్యరాగము | ఇత్తడి | సెనగలు | రావి |
| 6. శుక్రుడు | స్ఫటికము | వజ్రము | తగరము | బొబ్బర్లు | అత్తి |
| 7. శని | నీలము | నీలము | ఇనుము | నువ్వులు | జమ్మి |
| 8. రాహువు | నలుపు | గోమేధికము | సీసము | మినుములు | గరిక |
| 9. కేతవు | చిత్రవర్ణము | వైఢూర్యము | పంచలోహము | ఉలవలు | దర్భ |

## నవగ్రహాములు

| గ్రహం | రత్నం | రంగు | క్యారెట్లు | కారణం |
|---|---|---|---|---|
| 1.సూర్యుడు | మాణిక్యం (రూబీ) | ఎరుపు | - | రక్తపోటు, గుండె సమస్యలు |
| 2.చంద్రుడు | ముత్యం | తెలుపు వెండి లోహం | 2,4,6, లేదా 11క్యారెట్లు | ఊపిరితిత్తులు,శ్వాసకోశ అనారోగ్యం |
| 3.బృహస్పతి | పుష్య రాగం | పసుపు | 51/2,11, 15 క్యారెట్లు | కాలేయం, కొవ్వు విరోచనాలు, మానసికసమస్యలు. |
| 4.రాహువు | గోమేధికం | తేనెరంగు ఎరుపు రంగు | 6 క్యారెట్లు మిశ్రమలోహం | మెదడు వ్యాధులు కుష్టు వంటి దగ్గు సమస్యలు |
| 5.బుధుడు | పచ్చలు | ఆకుపచ్చ | 3 క్యారెట్లు వెండి లోహం | వస్తువులు, పూలు |
| 6.శుక్రుడు | వజ్రము | తెలుపు | 11/2- వెండి లేదా ప్లాటినం | నగలు, లైంగిక సుఖాలు |
| 7.కేతువు | పిల్లికన్ను రాయి | మిశ్రమ రంగు | వెండి ఉంగరం | క్యాన్సర్,పక్షవాతం |
| 8. శని | నీలం | నీలం | స్టీల్ ఉంగరం | అడ్డంకులు కల్పించి వృత్తిని ప్రభావితం |
| 9.అంగా రకుడు | పగడం | ఎరుపు | 6 క్యారెట్లు | చేసేది క్రీడా నైపుణ్యం |

ఇతర గ్రహాల నుండి వచ్చే కిరణాల ప్రభావాలనే వారు గ్రహస్థితి అన్నారు.పుట్టిన సమయాన్ని బట్టి అప్పటి గ్రహస్థితిని బట్టి ప్రభావం ఉంటుంది. అతి నీలలోహిత, ఇన్ఫ్రారెడ్ తరంగాల ప్రభావంతో కలిపి తొమ్మిది రంగులుంటాయని -ఏడు రంగులు ఇంధ్రధనస్సులో కంటికి కనిపిస్తాయని వీటి ప్రభావం తెలియకుండానే మనిషి మీద పడుతుంది. అనేది ఒక వాదన.

## - నవరత్నాలు

| నివారణ - లక్షణాలు | ఫలితం - ప్రభావం |
|---|---|
| ఎర్రకాంతి కిరణాలు మనిషి మీదపడి ధైర్యం కలిగించి కష్టాలు తొలగటం. | మానసిక స్థితి మీద ప్రభావం అన్నులు, నగలు, విలాసవంతమైన జీవనం గ్రహస్థితి అనుకూలంగా ఉంటే కలుగుతాయి. |
| నౌకాయానం, నౌకాదళ, చేపల పరిశ్రమలలో స్థిర పడతారు. | సంతానయోగం, రొమాన్స్, ప్రేమలకు, రుతుచక్రంమీద ప్రభావం, |
| విద్య,విజ్ఞానం,సంచారం కాంతి తరంగాలు గ్రంధులమీద ప్రభావం చూపి మెరుగుపడేలా చేస్తాయి. | సంపద,పేరుప్రతిష్టలు, ఆర్థిక,వ్యక్తిగత అంశాలు ఆధ్యాత్మిక చింతన బోధన వంటి అంశాల మీద ప్రభావం. |
| అల్ట్రావైలెట్ తరంగాలు వేడి, తీవ్రజ్వరం,అజీర్ణం, ఎసిడిటీ,నిద్రలేమి,సెక్స్‌కోరికల నుండి బయటపడటానికి | విరాశ, నిస్పృహలు, చెడు అలవాట్లు, మత్తుపదార్థాలకి బానిసలుగా మారుతారు. |
| విద్య, సాహిత్యం, ప్రసార సాధనాల రంగాలలో ప్రవేశం గాయకులు, నటులు, కళాకారులు. | నవ్వుతూ, నవ్విస్తూ జీవిస్తారు. ఎప్పుడూ మాట్లాడుతూఉంటారు. లైంగిక సుఖాలు, సెక్స్ సమస్యల ప్రభావం |
| శత్రువులు తెలియకుండా పుడతారు. | దీర్ఘకాల రోగాలక మీద ప్రభావం |
| పిచ్చి, డిప్రెషన్‌లకు కారణం | శక్తివంతమైన గ్రహం, చెడుకి, మంచికి కూడా. |
| సైనికులు, యుద్ధం,దౌత్యం ప్రశంగశక్తి, రియల్ఎస్టేట్ | అన్నదమ్ముల అక్కచెల్లెళ్ళల ప్రవర్తన మీద ప్రభావం. |

రంగులు తొమ్మిది వున్నట్లే నవగ్రహాలున్నాయి. ఆకాశం నుండి వచ్చే ఆ రంగులను బట్టి భూగోళం మీద నవరత్నాలు ఏర్పడినాయని మన వారు సూత్రీకరణ. మనిషి చుట్టూ ఒక రక్షిత వలయాన్ని తయారు చేసి, శారీరక, మానసిక అంశాలన్నింటిలో మార్పులు తెస్తాయి అనేది నవరత్న శాస్త్రం సారాంశం.

# 1. భారతీయత - ఆధునికత

భారతీయత అంటే ఏమిటి? దీనికి ప్రత్యేకమైన భావం ఏమైనా ఉందా? అనే ప్రశ్న విదేశీయులకే కాకుండా స్వదేశీయుల మదిలో కూడా మెదిలే అంశం ఆరు ప్రధాన మతాలతో పాటు ఇంకా అనేక ఇతర మతాల వారు నాలుగు ప్రధాన కులాలతో పాటు వందల కొలది ఇతర కులాల ప్రజలు పద్దెనిమిది ప్రధాన భాషలతో పాటు అనేక ప్రాంతీయ భాషలు పదహారు వందల రకాల మాండలీకాలు మాట్లాడే ప్రజలు అనేక జాతీయ పార్టీలతో పాటు ప్రాంతీయ పార్టీలు అనేక రాష్ట్రాలు, అనేక కేంద్రపాలిత ప్రాంతాలు ఉన్నటువంటి భారత దేశ ప్రజలందరినీ కలిపి ఐక్యతతో ముందుకు నడిపిస్తున్నదే 'భారతీయత' దీనినే భిన్నత్వంలో ఏకత్వం అనే నానుడిగా అనేక మంది ఉదహరిన్తూ భారతీయతా భావాన్ని విదేశీయులకు స్వదేశీయులకు చాటి చెప్పటం జరుగుతున్నది.

ఇన్ని వైవిద్యభరిత భిన్నత్వాలు గల దేశం ప్రపంచంలో మరే దేశంమైనా ఉన్నదా అనేది ప్రశ్న. భారతదేశంలోని వందకోట్లమంది ప్రజలు శాంతియుతంగా మనుగడ సాగించటం అందులోను విరుద్ధ పోకడలు, పద్ధతులు, మత సంస్కృతులు గల ప్రజానీకం కలసి మెలసి ఉండటంతో పాటు అభివృద్ధి చెందడం విదేశీయులకు ముఖ్యంగా సామ్రాజ్యవాదులకు ఆశ్చర్యం కలిగిస్తున్న విషయం. ఎన్నో విభిన్నతలు కలిగిన అనేక వర్గాల, జాతుల, మతాల ప్రజలు శాంతియుతంగా మనుగడ సాగిస్తున్నారు కాబట్టి దాన్నే మనం భాతీయత అంటున్నాం. కొన్ని దేశాలలో ఒకే జాతికి చెందిన, ఒకే మతానికి చెందిన ప్రజలు మాత్రమే ఉన్నప్పటికీ, ఆ దేశాలలో మతపరమైన ఘర్షణలతో పాటు ఎప్పుడూ సమాజంలో అశాంతి నెలకొని ఉంటుంది. - విదేశీయులు ముఖ్యంగా ఆంగ్లేయుల కుట్రలో భాగంగా కాశ్మీరు సమస్య మూలంగా అప్పుడప్పుడూ భారతదేశంలో మత ఘర్షణలు జరగటం భారతీయులందరిని ఆందోళనకు గురిచేస్తున్న అంశం.

ప్రపంచంలో అతి ప్రాచీనమైన సంస్కృతులలో భారతీయ 'భావ' సంస్కృతికి ఒక ప్రత్యేకత ఉంది. ఒకటి మతం అనే భావాన్ని ప్రపంచానికి పరిచయం చేయుడం రెండవది అహింసా మార్గాన్ని ప్రపంచం నలుమూలలా ప్రచారం చేయుటం. మూడవది శాంతి భావాన్ని అచరించటం. వీటికి అనుగుణంగా మూడు ప్రధానమైన ఉద్యమాలు

భారతదేశంలో చోటు చేసుకొని ప్రజలందరిని సమీకృతులను చేసి ఐక్య పరచి, ఒక త్రాటిపైన నడిపించినవి. వాటిలో ఒకటి వేదకాలం నాటి జ్ఞాన ఉద్యమం రెండవది ఆది శంకరాచార్య కాలం నాటి భక్తి ఉద్యమం మూడవది సామ్రాజ్యవాద కాలం నాటి స్వాతంత్ర్యోద్యమం. వీటి నన్నిటినీ కలిపి మనం భారతీయత అనే భావంతో పిలుచుకుంటున్నాం.

భారతీయత అంటే హిందూత్వం అనే దానికి తావే లేదు హిందూత్వం అనేది ఒక మతానికి పరిమితమైనది అనేక మతాల వారు ఉన్నటువంటి భారతదేశంలో భారతీయత అనే దానికి హిందూత్వం అనే పరిమితమైన మత భావాన్ని అన్వయించి ఎట్లా న్యాయం చేకూర్చగలం. పైగా జీవించు జీవించనియ్యి లేక బ్రతుకు బ్రతకనివ్వు అనే విశాల భారతీయతా భావానికి విరుద్ధంగా చంపు చంపనియ్యి అనే సంకుచిత మత భావంతో హిందూత్వ వాదన ముందుకు వస్తున్నది. ఈ సందర్భంగా మతం మూలంగా దేవుడి పేరుమీద జరిగినంత మారణకాండ, జీవహింస మరి ఏ ఇతర కారణంగాను జరగలేదని మూడవసారి గుర్తు చేసుకుంటున్నాము.

స్వాతంత్ర్యోద్యమం తరువాత సొంత పరిపాలనలో పంచవర్ష ప్రణాళికలతో భారతదేశపు పునర్ నిర్మాణం జరుగుతున్నది. దీనికి ఆధునిక భావాల్ని జత చేయటంతో మనం అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరటానికి కాలపరిమితితో కూడిన విజన్ 2020 ని రూపొందించుకున్నాం. అభివృద్ధి చెందటం అనే దానికి పేదరిక నిర్మూలనతో పాటు, అందరికీ విద్య, అన్ని వర్గాల ప్రజలకి ఆధునిక ఆరోగ్య సదుపాయంతో పాటు వివిధ మతాల వారికి అనేక తరగతుల ప్రజలకి భద్రతతో కూడిన మెరుగైన జీవన స్థితిగతులు కల్పించటం అనే కొలమానాన్ని పాటించటం.

ఆధునిక భావాలలో ముఖ్యమైనవి ప్రపంచీకరణ, ఏక ధృవ ప్రపంచం. ఇవి వేగంగా ప్రపంచ వ్యాప్తం అవుతున్న విషయాలు. ఈ వాదానికి బలం సమాచార విప్లవంతో పాటు ఆధునిక శాస్త్ర, సాంకేతిక ఆవిష్కరణలతో పాటు అనేక శాస్త్రాల కలయిక (Convergence of Technologies ) అనేది ఆధునిక భావం.

ఆధునిక శాస్త్ర, సాంకేతిక అభివృద్ధిని వ్యతిరేకించే మతఛాందస వాదులు, సంకుచిత స్వార్ధ రాజకీయ వాదులు అభివృద్ధిలో అందరితో

పాటు కాకుండా వెనకపడిపోతున్నారు. వాళ్ళతో పాటు ఆదేశ ప్రజలని కూడా వెనకపాటు తనానికి, అనారోగ్యానికి ఆకలి చావులకి, అభద్రతకి గురిచేస్తున్నారు. గుడి, మసీదు అని కొట్టుకు చస్తున్నారు. జనాన్ని చంపుతున్నారు.

భారతదేశం ఆధునిక భావాలని అనుసరించకపోతే అభివృద్ధి చెందిన దేశంగా కాకుండా వెనుకపాటు తనానికి గురికావలసి వస్తుంది. అనేది గ్రహించవలసిన విషయం. అనేక శాస్త్రాల కలయిక అనే దానికి, అభివృద్ధికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బయోటెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ టెక్నాలజీలతో ఇంకా అనేక శాస్త్ర సాంకేతిక అంశాలను సమన్వయపరచి, అనుసంధానించటం ద్వారా ముఖ్యంగా సేవా రంగాన్ని, విద్యారంగాన్ని, ఆరోగ్యరంగాన్ని, వ్యవసాయ రంగాన్ని మరియు వినోద సాధనాలని ఆధునీకరించటం అనేది ఆధునిక భావం.

ఈ ఆధునిక భావాన్ని ఆచరణలో పెట్టడం అనేదానికి విశ్వవిద్యాలయాలకి, పరిశోధనాలయాలకి, ప్రభుత్వ శాఖలకి, పౌరసమాజంలోని స్వచ్ఛంధ సంస్థలకి మధ్య భాగస్వామ్యంతో కూడిన అనుసంధాన విధానంలో ఆధునికత యొక్క విజయ రహస్యాన్ని ప్రభుత్వం ఆచరించవలసి ఉంది. ప్రజల యొక్క జీవన ప్రమాణాలు, విద్య, ఆరోగ్య సంరక్షణ, జనాభా పెరుగుదల పరస్పర ఆధారితాలు. ఆధునీకరించటం అనేది ఇక్కడ నుండి మొదలవుతుంది. జనాభా పెరుగుదల అనే విషయానికి వచ్చేసరికి మతం, దేవుడూ రంగ ప్రవేశం చేస్తూ మత చాంధస వాదులు అడ్డుతగులుతున్నారు. దీనికి ఓటు రాజకీయాలు, స్వార్థ రాజకీయాలు తోడుగా ఉండి అండగా నిలుస్తూనే ఉన్నవి.

దీనితో విద్యుత్ రంగం, వ్యవసాయ రంగం ప్రజారోగ్య రంగం సమస్యలు ఎదుర్కొనక తప్పటం లేదు. ఆధునిక భారతదేశం అనే దానికి అర్థం లేకుండా పోతున్నది. విజన్ 2020లో ఉన్నటువంటి నిలకడ అయిన నిరంతర విద్యుత్ సరఫరా, 360 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి అనేవి కూడా పరస్పర ఆధారితాలు అందరికీ సమతుల్య ఆహారం అందరికీ ఆరోగ్యం అనేవి వీటి మీద ఆధారపడి ఉన్నటువంటివి.

ఆకలితో, పేదరికంతో బాధ పడేవారికి ప్రాథమిక విద్య కంటే కూడా కడుపు నింపుకోవడం ప్రాథమికమయిన అవసరం. గుడికావాలా? మసీదు కావాలా? అని వారిని అడిగితే ముందు ఆహారం కావాలి అంటారు

వాళ్ళు. ప్రాధమిక అవసరాన్ని గుర్తించటంలోనే ఆధునిక భావాల ప్రాధాన్యత దాగి ఉంది. మత చాంధసం, స్వార్థ రాజకీయాలు ఆధునిక భావాలకి అడ్డుకట్ట వేస్తూ ప్రతిబంధకాలుగా ఉన్నవి అని గ్రహించటం ఒక్కటే అన్నిటి కంటే ప్రధానమైన విషయం ప్రాధమిక అంశం.

మతం రాజకీయం జీవితాలతో ఆడుకుంటున్నది అనేది అన్ని మతాలలోని మెజారిటీ ప్రజల భావన. ఈభావనకి ఆధారం మసీదు, గుడి అనే అంశం. ఈ అంశంతో ప్రపంచ దేశాల ఆలోచనా ధోరణిలో మార్పుతో పాటు పెట్టుబడుల విషయంలో వెనుకడుగు, స్వదేశంలో అభివృద్ధిలో వెనుకపాటుతనం. ఈ పరిస్థితి నుండి బయటపడటం అనే వివేక జ్ఞానమే ఆధునిక భావం.

## 2. సమాచార విప్లవం - ఏక ధృవ ప్రపంచం

అనేక జాతులు, అనేక మతాలు, విభిన్న ఆర్థిక వ్యవస్థలతో ఉన్నటువంటి ప్రపంచ ప్రజలు 21వ శతాబ్దంలో ఏక ధృవ ప్రపంచం వైపు అడుగులు వేయడం జరుగుతోంది. నాటో, వార్సా, అలీనోద్యమంలో ఉన్నటువంటి ప్రపంచ దేశాలు టెర్రరిజానికి వ్యతిరేకంగా దగ్గర అవటం, ప్రత్యక్ష యుద్ధాన్ని మెజారిటీ ప్రపంచ ప్రజలు వ్యతిరేకించడం ఇందుకు ఒక ఉదాహరణ. ఏక ధృవ ప్రపంచం ప్రపంచీకరణ ఎవరు వద్దనుకున్నా ముందుకు తోసుకు వస్తున్న పరిణామం. ప్రపంచీకరణలో పాలు పంచుకోలేని దేశాలు వెనుకబడిపోవటం అనేది, అన్ని విధాల బలమైన వారు మాత్రమే మెరుగైన జీవనాన్ని గడపగలరు అనే దానికి శాస్త్ర సాంకేతిక నిపుణత తోడై సమాధానంగా నిలుస్తున్నది.

వ్యవసాయ విప్లవం మానవుడిని స్థిర నివాసిగా చేసి ఆహార భద్రత కల్పిస్తే, పారిశ్రామిక విప్లవం వస్తూత్పత్తి ప్రయాణసాధనాలు ప్రపంచ దేశాలను కలుపుకుంటూ పోతే సమాచార విప్లవం ప్రపంచాన్ని ఏక ధృవ ప్రపంచంగా మారుస్తున్నది.

ప్రపంచీకరణ, ఏక ధృవ ప్రపంచం అనే వాటికి నిరుపేద దేశాలకు కూడా ఎంతో మేలు చేకూరుతుంది అనేది ఆధునిక భావన. లేకుంటే ఆయా దేశాలు అభద్రతా భావంతో, వెనకపాటుతనంతో కాలం గడపక తప్పదు. ఏక ధృవ ప్రపంచం అనే దానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఒక ఉదాహరణ

## ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐ.టి):

నిన్నమొన్నటి వరకు ఈ భూగోళం చాలా పెద్దదిగా ఉండేది. కాని ఇప్పుడు మనిషి దానిని తన జేబులో వేసుకొని తిరగగలుగుతున్నాడు. శాస్త్ర సాంకేతిక రంగాలలో వస్తున్న పెను మార్పులు ముఖ్యంగా సమాచార రంగంలో చోటు చేసుకుంటున్న విప్లవాత్మకమైన పద్ధతులు ఈ ప్రపంచాన్ని చిన్నదిగా చేసి దేశాలని, ప్రజలను దగ్గర చేస్తున్నది. దేశాలు ప్రజలు ఎప్పుడయితే దగ్గర అవుతారో అప్పుడు తప్పనిసరిగా సాంకేతిక శాస్త్రాల కలయిక కన్వర్జెన్స్ ఆఫ్ టెక్నాలజీ అనేది కూడా అనివార్యంగా జరిగిపోతుంది. ఈ అనివార్యత యొక్క ఫలితాలు సామాన్యుడి దగ్గరకు చేరటానికి ఎక్కువ సమయం పట్టకపోవచ్చు. దీనికి గాను ఒక చిన్న ఉదాహరణ ఎండోస్కోపిక్ కరోనరీ బైపాస్ వ్యవస్థను మనం చెప్పుకోవచ్చు.

కంప్యూటర్లు, రోబోల సహాయం కలగలిపి హృదయ కోశ శస్త్ర చికిత్సల మీద మాత్రమే కాకుండా ఇంకా అనేక అద్భుతాలు చోటు చేసుకోబోతున్నాయి. సాంప్రదాయకమైన ఓపెన్ హార్ట్ శస్త్ర చికిత్సలో రోగి ఛాతీని రంపంతో కోసినట్టుగా తెరుస్తారు. దీనికి భిన్నంగా, 'రోబోటిక్' శస్త్ర చికిత్స లో మూడు చిన్న గాట్లను మాత్రమే పెట్టి సూక్ష్మమైన రోబోటిక్ హస్తాలను వాటి ద్వారా లోపలికిపంపి, రోగి గుండెలో పూడుకు పోయిన రక్తనాళం మీద పక్కనే ఉన్న మంచి రక్తనాళం ముక్కను ఒకదానిని తీసి అతికించి, మంచి రక్త నాళం ముక్కను తీసిన చోటును మరియు పూడుకు పోయిన రక్తనాళం మీద అతికించిన ముక్కనూ కుట్టే పనిని లోహపు హస్తాలతో పూర్తి చేస్తారు. అప్పుడది ఓ ఫ్లై ఓవర్‌లాగా, బైపాస్ లాగా పనిచేసి శస్త్ర చికిత్స జరిగిన రక్తనాళం ద్వారా రక్తం తిరిగి సాఫీగా ప్రవహించి రోగికి మరో జీవితం లభిస్తుంది. కొట్టుకుంటున్న గుండెలో ఆపరేషన్ కార్యక్రమాన్ని రోబోటిక్ హస్తాలతో నెరవేర్చిన ఫలితంగా రోగికి మానసిక స్థైర్యం, వికాసం దెబ్బతినకుండా ఉండటంతో పాటు రోగి నెలల తరబడి కాకుండా రెండు మూడు రోజులు ఆస్పత్రిలో ఉంటే సరిపోతుంది. ఖర్చుకూడా సాంప్రదాయకమైన బైపాస్ సర్జరీకి దాదాపు సమానంగానే ఉంటుంది. అయితే ఇది బాగా తగ్గటం మాత్రం ఖాయం. ఎందుకంటే ఈ రోబోటిక్ సర్జన్ వ్యవస్థను అనేకం తయారుచేయటం సులభం కాబట్టి, అంటే క్రొత్త సాంకేతిక పరిజ్ఞానం

సామాన్యుడి దగ్గరకు చేరటం కూడా ఖాయమనే కదా అర్థం.

అయితే ఇలాంటి క్రొత్త పరిజ్ఞానాలను ఆరోగ్యవంతులుగా జీవించటానికి మాత్రమే పరిమితం చేయకుండా 'పేదరికం' పై పోరాడేందుకు క్రొత్త ఆయుధాలుగా క్రొత్తపరిజ్ఞానాల్ని మలుచుకోవటం మనిషి ముందున్న పెద్ద సవాలు. ఈ సవాలుని స్వీకరించి పేద ప్రజల దగ్గరకి చేర్చటానికి హ్యూమనిస్ట టెక్నాలజీతో కన్వెర్జన్స్ ఆఫ్ టెక్నాలజీస్ తోడైతే సులభంగా పరిష్కార మార్గాలను కనుగొనవచ్చు.

21వ శాతాబ్దంలో సమాచార విప్లవం మానవ మనుగడలోను భద్రత విషయంలోను అభివృద్ధి పరంగా అనేక పెనుమార్పులు తీసుకురానున్నది. సామాజిక పరంగా, దేశాల మధ్య ప్రపంచ వ్యాప్తంగా అనేక మార్పులు తీసుకురాగల శక్తి ఈ సమాచార శాస్త్ర సాంకేతిక రంగానికి ఉన్నది అనేది మనిషి గుర్తించటం ఎప్పుడయితే జరిగిందో దాని ఫలితాలు మానవ సమాజంలో అప్పుడే ప్రత్యక్షంగా చూడగలు గుతున్నాం. దీనికి అనేక ఇతర శాస్త్రాల కలయిక తోడయితే సామాజిక అభివృద్ధి పరంగా పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు అమలు పరచటం పేద, నిరుపేద దేశాలలోని పిల్లలకు పోషకాహారంతో పాటు విద్యను అందించటం అంత కష్టమైన పని కాదు.

సరిక్రొత్త శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాలకు హ్యూమనిస్ట టెక్నాలజీ తోడై మార్గదర్శకత్వం వహిస్తే పేదరిక నిర్మూలన, అందరికీ విద్య, అందరికీ వైద్యం, అనేది అసాధ్యమైన విషయం కాదు. అనేది అందరూ అంగీకరించే విషయం.

# ప్రపంచీకరణ -సామాన్య ప్రజలు

ప్రతి నాణానికి బొమ్మా- బొరుసూ ఉన్నట్లే ప్రపంచీకరణతో సామాన్య ప్రజలకి లాభం-నష్టం కూడా సహజం. ప్రపంచీకరణని నివారించటం అనేది ఒక దేశంతో సాధ్యమయ్యే పని కాదు. ఎందుకంటే శాస్త్ర సాంకేతిక పరమైన పెనుమార్పులు దీనిని అనివార్యంచేస్తూ ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారి ఒక ఉద్యమంలాగా కొనసాగుతోంది. కొన్ని ప్రభుత్వాలు వ్యతిరేకించినా, కొన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించినా సైన్స్ అండ్ టెక్నాలజీ పరంగా అనివార్యంగా సంభవిస్తున్న పరిణామం.

ఒకప్పుడు రేడియో సామాన్య మానవుడికి అందని ద్రాక్షపండు. ఆ తరువాత టి.వి, కాని ఇప్పుడు ప్రపంచీకరణ మూలంగా పోటీ తత్వం పెరిగి ధరలు తగ్గి మేలైన వస్తువులు అనేకం సామాన్యుడికి కూడా అందుబాటులోకి వస్తున్నవి. అదే విధంగా ఇంకో వైపు చూస్తే మనోపలితో సామాన్యుడిని దోచుకుంటున్నారు. అనే వాదన కూడా ఉంది. ఆరోగ్య సంరక్షణ ఇప్పుడు సామాన్యుడికి పేద వర్గాలకీ అందని ద్రాక్షపండు. కార్పొరేట్ ఆసుపత్రుల ద్వారా ఉన్నత ఆదాయ వర్గాలకు పరిమితమైపోయింది. అయినా బయోటెక్నాలజీ ఆధారంతో ఆధునిక పరిజ్ఞానం ఆధారంగా, నూతన పరికరాలతో, క్రొత్త ఆపరేషన్ పద్ధతులతో సామాన్యుడికి కూడా ఆరోగ్యపరిరక్షణ అందుబాటులోనికి రాబోతోంది. ఇది ప్రపంచీకరణతో మాత్రమే సాధ్యం అయ్యే విషయం. పేద దేశాలు ఇలాంటి ఆధునిక వ్యవస్థలని కనుగొనటం, అభివృద్ధి పరచటం అనేది చాలా కాలంపట్టడంతో పాటు అనేక వనరులు కూడా అవసరం.

ఆధునిక పద్ధతులలో పాలు పంచుకొని ప్రపంచీకరణలో భాగస్వామ్యులు కావటమా? లేక వెనుకబాటుతనంతో దూరంగా ఉండటమా? తేల్చుకోవలసిన అవసరం ఏర్పడింది. ఒక్క ఆరోగ్య విషయంలోనే కాదు అక్షరాస్యత విషయంలో ఇంకా అనేక రంగాలలో ఆధునిక పద్ధతులు అనుసరించటం అనేది ముఖ్యమైన విషయం.

## బయో టెక్నాలజీ ( బి.టి ):

21వ శతాబ్దంలో మానవజీవన శైలి, జీవిన విధానాలను మార్చివేయగల అనేక ప్రయోగ ఫలితాలు ముఖ్యంగా బయోటెక్నాలజీ ఆవిష్కరణల రూపంలో ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. వర్ణవివక్షకు తావులేని అధునాతన మానవులు సంపూర్ణ ఆరోగ్యవంతులు అనేది సాధ్యమే అని జెనటిక్ టెక్నాలజీలో వస్తున్న పెను మార్పులు సూచిస్తున్నాయి. ఇప్పటికిప్పుడూ ఊహాగానమే అయినా రానున్న కాలంలో వర్ణవివక్ష అనే పదానికి అర్థం లేకుండా పోతుంది అని శాస్త్రజ్ఞుల నమ్మకం. ఈలాంటి నమ్మకాలకి ఆధారము అన్నట్లుగా పుట్టుగుడ్డివారికి కంటి చూపు ప్రసాదించ గలగటానికి దోహదపడగల అనేక అద్భుతాలు ఈ శతాబ్దంలో చోటు చేసుకోబోతున్నాయి. దీనికి ఉదాహరణగా ఈ విషయాన్ని చెప్పుకోవచ్చు.

ఏస్టియానాక్స్ మెక్సికానన్ అనే ఒక జాతి చేపలు మెక్సికో

సమీపంలోని సముద్రంలో పూర్తి చీకటి ప్రాంతాల్లో నివసిస్తాయి. లక్షలాది సంవత్సరాల క్రిందట వీటికి కళ్ళు ఉండేవి. అయితే చీకటి ప్రభావం చేత క్రమేపీ కళ్ళు క్షీణించ సాగాయి. ప్రస్తుతం ఇవి పుట్టుకతోనే గుడ్డివి. భూ ఉపరితలం సమీపంలో నివసించే ఇదే జాతి చేపలు మామూలుగా చూడగలవు. అమెరికాకు చెందిన శాస్త్రవేత్తలు బయాలజీ ప్రొఫెసర్ విలియం జెఫెరీ, మేరీలాండ్ యూనివర్సిటీకి చెందిన శాస్త్ర వేత్త యోషియుకి యమమొటోయి చీకటి ప్రాంత చేపలకి కళ్ళు తెప్పించే దిశగా ప్రయోగాలు చేసారు. వెలుగులో నివసించే అదే జాతి చేప కంటి కటకాన్ని చీకటి చేపల కంటిలో ప్రవేశపెట్టారు. విచిత్రమైన రీతిలో కేవలం ఎనిమిదిరోజులలోనే ఈ చీకటి చేప కంటి చర్మం క్రింద నుంచి క్రొత్తగా కన్ను పుట్టుకు రావటం ప్రారంభించింది. రెండు నెలల తరువాత తెల్లగుడ్లు, నల్లగుడ్లు అభివృద్ధి చెందాయి. కంటిలోని కటకాలు వివిధ రకాల అభివృద్ధి కారక సమ్మేళనాలను విడుదల చేస్తాయని రుజువైంది అని ఈ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఈ ప్రయోగం వల్ల వెన్నుముక గల జీవులలో కూడా కంటి అభివృద్ధికి ఏ అణువులకు సంబంధం ఉంది అన్న దానిపై అవగాహన ఏర్పడడం పై భవిష్యత్తులో మానవులలో కూడా పుట్టు గుడ్డి వారికి చూపు తెప్పించే దిశగా ప్రయోగాలు జరుగుతున్నవి. ఇవి ఫలితాలను ఇచ్చే రోజు దగ్గరపడిందని శాస్త్రవేత్తల అభిప్రాయం. ఎందుకంటే ప్రాణకోటి మొత్తానికి అంటే ఏక కణ జీవిఅయిన అమీబియా నుండి వందల కొట్ల కణాలున్న మానవుల వరకు అన్ని జీవజాతుల జీనోమ్ కోడ్‌ని గుర్తించగలగటంతో పాటు ఈ పరిజ్ఞానం సాయంతో మనుషులనుపట్టి పీడించే రోగాలైన క్యాన్సర్, ఆస్తమా, మధుమేహం, మూర్ఛ, అల్జీయర్స్ వంటి వ్యాధులను నయం చేయవచ్చు అని మరియు మానవ జీన్‌మ్ కోడ్ ఆవిష్కరణతో శారీరక అవలక్షణాలపై పూర్తి అవగాహనతో ప్రాధమిక కారణాలను తెలుసుకొని రోగాన్ని మూలంలోనే నిరోదించే అవకాశం కలిగింది.

జీనోమ్ కోడ్ సహాయంతో శాస్త్రజ్ఞులు మొదట మానవ శరీరంలోని జన్యువులను గుర్తిస్తారు. తరువాత అవి ఉత్పత్తి చేసే ప్రోటీన్లను కనుగొంటారు. ఆప్రోటీన్ ఏం పని చేస్తుందో తెలుసుకుంటారు. ఏ

ప్రోటీన్ పనిచేయకపోతే ఏ వ్యాధి వస్తుందో తెలిసిపోతుంది. దాంతో దానికి నిర్దిష్టంగా సరిపోయే మందు తయారుచేయవచ్చు. అంటే మనిషి దేహంలో అవలక్షణాలకు కారణమయ్యే జన్యువును మొదట గుర్తిస్తారు. అనారోగ్యాన్ని నిరోదించగలిగే జన్యువును రూపొందిస్తారు. వ్యాధి నిరోదక జన్యువును వృద్ధి అయ్యే పరిస్థితి కల్పించి రోగి దేహంలోకి పంపించడంతో రోగాన్ని మూలంలోనే నిరోధించే ప్రక్రియను జన్యు చికిత్సగా పేర్కొంటున్నారు.

జన్యు చికిత్సతో మరో ఉపయోగం ఏమిటంటే ఒక తరం మనిషికి నిర్ధిష్ట వ్యాధి రాకుండా జన్యు చికిత్స చేస్తే అతడి భవిష్యత్ తరాలకు ఆ రోగం రాదు. వ్యాధి నిరోధక జన్యువు ఆ వ్యక్తి నుండి అతడి సంతానానికి సంక్రమించకుండా అవడం దీనికి కారణం. అనువంశిక రోగాల అంతానికి ఇదొ అద్భుత మార్గం ప్రాణం, జీవం, జీవశాస్త్ర పరిజ్ఞానానికి అనుగుణంగా టెక్నాలజీని అభివృద్ధి పరస్తా మొత్తాన్ని కలిపి బయోటెక్నాలజీ గా వ్యవహరిస్తే ఈ టెక్నాలజీ ద్వారా పూర్తి స్థాయిలో ఆరోగ్య ప్రయోజనాలు పొందటమే కాకుండా అతి సామాన్య మానవుడి దగ్గరికి ఈ బయోటెక్నాలజీ ఫలితాలు చేరగలిగే అవకాశాలు ఉండటం ఒక ముఖ్యమైన విషయం దీనికి ఆధారం ఏమిటంటే క్షయ (టిబి) ఇన్ఫెక్షన్ బారిన పడిన కణాల్లో రోగనిరోధక ప్రోటీన్ని ఉత్పత్తి చేసే జన్యువును టి.బీ బ్యాక్టీరియా నిర్వీర్యం చేస్తుంది. అందువల్ల టి.బి ఇతర అవయువాలకు వ్యాపిస్తున్నది. ఈ ప్రోటీన్ను ఇతర రోగాలకు ఔషధంగా ఎప్పటినుంచో ఉపయోగిస్తున్నారు. జన్యు పరిశోధనల ద్వారా తెలిసిన విషయం ఏమిటంటే ఈ ప్రోటీన్ను టి.బి కి మందుగా వాడవచ్చని ఇలా బయో-టెక్ పరిశోధనా ఫలితాలు సామాన్య మనిషికి ఉపయోగపడతాయి అనటంలో సందేహం లేదు. జన్యు పరిశోధనల ద్వారా మెరుగైన క్రొత్త ఆరోగ్య చికిత్స విధానాలు మొదలు కావటం విశేషం కొన్ని రోగాల విషయంలో ఈ జన్యు చికిత్స ఎట్లా మెరుగైనదో చూద్దాం.

| రోగం | లక్షణాలు | కారకం | జన్యు చికిత్సా విధానం |
|---|---|---|---|
| క్షయ | ఊపిరితిత్తులకు తర్వాత ఇతర అవయువాలకు ఇన్‌ఫెక్షన్ వ్యాపిస్తుంది. | గాలిద్వారా వ్యాపించే బ్యాక్టీరియా | టీబీ నిర్వీర్యం చేసే జన్యువుకి విరుగుడుగా ఉపయోగపడేప్రోటీన్ ఎప్పటి నుంచో ఇతర రోగాలకు మందుగా వాడుతున్నారు. ఈ ప్రోటీన్‌ని టి.బికి మందుగా వాడవచ్చని జన్యు పరిశోధన ద్వారా మాత్రమే తెలిసింది. |
| మెలనోమా | చర్మక్యాన్సర్‌కణితి మొదట చర్మంపై మొదలై విశృంఖలంగా వ్యాపిస్తుంది | అతిగా సూర్య కిరణాలకు ఇతర ప్రభావాలకు లోను కావటం. | కణాలను,ప్రోటీన్లను గుర్తించటం ఔషధం తయారికిజన్యు విజ్ఞానాన్ని విరివిగా వాడుకోవటం. |
| ప్రస్తుత చికిత్సకు నయంకాని మొండి రోగాలు | మొండిగాయాలు నోట్లో, పేగుల్లో చర్మంపైన, ఏర్పడే పుళ్ళు | ఒత్తిడి, ఇరిటేషన్, వేడి, మధుమేహం ఇతరఇన్‌ఫెక్షన్ | రోగనిరోధక ప్రోటీన్లను గుర్తించటం, వాటిని వాడటం మూలంగా చక్కటి ఫలితాలు పొందటం. |

అతివేగంగా పెరుగుతున్న ప్రపంచ జనాభాని తగిన రీతిలో సమస్యలు తలఎత్తటం సహజం అందరికీ ఆరోగ్య సంరక్షణ ఒకటయితే పర్యారణ సంరక్షణ మరొకటి. జన అవసరాలు తీరాలంటే వస్తూత్పత్తి తప్పనిసరి. వస్తూత్పత్తికి పరిశ్రమలు అవసరం. పరిశ్రమలు వ్యర్థ పదార్తాలను కాలుష్య కాలను విడుదల చేయక మానవు. ఇవన్నీ జనాభా పెరుగుదల ఆధారితాలు.

## ఎన్విరాన్‌మెంటల్ టెక్నాలజీ :

ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం లభిస్తున్న లెక్కల ఆధారంగా 2050 సంవత్సరం నాటికి ఈ భూమి మీద మనుషుల సంఖ్య సుమారు 10 వేల మిలియన్లు లేక 1000 కోట్లు. క్రీస్తు శకం ఆరంభం నాటికి 25 కోట్లుగా ఉన్న ప్రపంచ జనాభా 2 వేల సంవత్సరాలలో 1000 కోట్లుకు చేరుకోవటం అందులో 100 కోట్ల జనాభా ఒక్క భారతదేశంలో నివశించటం అనేది ఒక అద్భుతమైన వాస్తవం. ఈ అద్భుతవే మొత్తం మానవాళి ఈ భూమిమీద అంతరించి పోవటానికి కారణం అవుతుందేమో అని పర్యావరణ శాస్త్రజ్ఞులు ఆందోళన. ఈ ఆందోళనకి అనేక కారణాలు ఉన్నాయి. ఏ జాతినైనా సరే జాతి మొత్తం అంతరించి పోయేట్లు చేయగల గుణం ఒక్క పర్యావరణకే కలిగి ఉండటం దీనికి ఆధారం అంతరించి పోయిన డైనాసార్స్ యుగం ఒక ఉదాహరణ. డైనోసార్స్ మనుషుల కంటే కూడా ఎక్కువ సంఖ్యలో మనుషుల కంటే కూడా సుదీర్ఘ కాలం ఈ భూమిని పరిపాలించి అంతరించిపోవటం. ఇది వాస్తవం అని చెప్పటానికి అనేక ఆధారాలు మనిషి సేకరించి చూపగలగటం. ఈ లాంటి ఆధారాలతో పర్యావరణ సాంకేతిక శాస్త్రానికి అమితమైన విలువను, ప్రాముఖ్యతను ఇచ్చి మనిషి ఈ రంగాన్ని జాగ్రత్తగా కనిపెడుతూ పర్యావరణ రక్షణకి అనేక చర్యలు తీసుకోవటం జరుగుతున్నది.

పర్యావరణ సంక్షోభానికి కారణమయ్యే విషయాలను గుర్తించటం, పరిష్కరించే మార్గాలను కనుగొని మానవ మనుగడతో పాటు సమస్త జీవజాతుల మనుగడను సుదీర్ఘకాలం ఈ భూమి మీద కొనసాగించటం ముఖ్య ఉద్దేశ్యం. జనాభా విస్ఫోటన సమస్యతో పాటు గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ ఓజోన్ పొరలో రంధ్రాలు మరియు జల, వాయు ధ్వని కాలుష్యం. ఇవి మనిషికి మానవ జాతికి ఒక సవాలు విసురుతూ ఎదురుగా నిలుచుని మనిషిని ప్రశ్నిస్తున్న పర్యావరణ సమస్యలు.

ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీనాడు ప్రపంచ పర్యావరణ దినం జరుపుకోవటం లోని ముఖ్య ఉద్దేశ్యం ఈ పర్యావరణ సమస్యల తీవ్రతని

తగ్గించి మానవ మనుగడకి ప్రయోజనం కలిగించటం రాబోయే తరాల వారికి ప్రకృతి సంపదతో పాటు సుందర స్వప్న భూగోళాన్ని అందించటం. ఇది సాధ్యమా !? అనేది ప్రశ్న, మనిషి తలచు కుంటే అసాధ్యం కాదు అనేది సమాధానం. దీనికి శాస్త్ర సాంకతిక పరిజ్ఞానంతో ముందుకు వెళ్ళటం. శాస్త్ర సాంకేతిక రంగాలలో పరిశ్రమలలో వెలువడుతున్న కాలుష్య కారకాలను నివారించటంతో పాటు అనేక క్రొత్త పద్ధతులను కనుగొనటం ఒక మార్గం. ప్రస్తుతం లభిస్తున్న ఆధారాలు, లెక్కలతో మునుముందు వాతావరణం లో కలిగే మార్పులను సూపర్ కంప్యూటర్స్ సహాయంతో అంచనా వేసి, పరిష్కార మార్గాలను కనుగొనటం మరో మార్గం. అంతరిక్షంలో శాటిలైట్ వ్యవస్థలను నెలకొల్పి అంతరిక్షంలో జరుగుతున్న మార్పులు అవి భూ వాతావరణానికి ఏ విధంగా లాభ, నష్టాలు కలిగిస్తున్నాయెా అంచనా వేసి నష్టాలను నివారించే మార్గాలను కనుగొనటం మరొక మార్గం. ప్రపంచ పర్యావరణ దినం నాటి తీర్మానాలకు అనుగుణంగా అనేక మార్గాలను గురించి ప్రపంచం నలుమూలలా పర్యావరణ పరిరక్షణ వ్యవస్థలు నిరంతరం శ్రమిస్తూ ఉండటం పర్యావరణ రంగంలో వస్తున్న మార్పులకు, సరిక్రొత్త పద్ధతులకు మానవజాతి అంకిత భావంతో ముందుకుపోవటం అనేది తెలియపరుస్తున్నది. అయితే సామాన్య ప్రజలకి ఇలాంటి విషయాలు అంతుపట్టవు. పైగా వృధాగా నిధులన్నింటినీ ఖర్చు చేస్తున్నారు అనేది వారి వాదన.

# టెర్రరిజం హ్యూమనిస్ట్ టెక్నాలజీ

ప్రపంచాన్ని ఒక్క కుదుపు కుదిపిన సెప్టెంబర్ 11 నాటి సంఘటన మానవాళిని తట్టిలేపి అనేక ప్రశ్నలతో ఉక్కిరి బిక్కిరి చేసింది. ప్రత్యేకంగా రాజ్య హింసకి ఒక సవాలు విసిరింది. ఆనాటి సంఘటన మతపరమైనదే అయినప్పటికీ ప్రణాళికా బద్ధమైన ఆర్థిక రాజకీయ పటిష్ట పునాదులతో మానవాళి వీపు మీద ఒక్కటి చరిచి, సభ్యసమాజంలో మానవ సంస్కారం

కొలమానం ఏమిటి ? అని అడిగింది. నమ్మకం మానవాళి బలహీనతా ? చట్టసమ్మతమైన, ప్రభుత్వపరమైన రాజ్య హింస సభ్య సమాజానికి, ప్రపంచ మానవాళికి సమ్మతమా? కాదా? రాజ్య హింసని ప్రశ్నించే హక్కు ఉందా? లేదా ? తప్పని సరి అయినా సరే రాజ్యహింస టెర్రరిజం అవుతుందా? కాదా? అసలు టెర్రరిజం అంటే ఏమిటి? సెప్టెంబర్ 11 నాటి సంఘటన ఈలాంటి ప్రశ్నల పరంపరని మానవ మష్కితాల ముందు నిలిపింది అయితే, ప్రకృతిలో మహాశక్తివంతమైనది ఒకటుంది. ఆ మహా శక్తి ఇంతకంటే జఠిలమైన సమస్యలని ఇట్టే పరిష్కరించింది. ఆ మహాశక్తే కాలం అంటే 21వ శతాబ్దం లోనే ఈ సమస్యకి పరిష్కారం దొరుకుతుందా? అనే దానికి రానున్న కాలమే సమాధానం చెపుతుంది.

టెర్రరిజానికి ప్రధాన కారణం మతచాంధనం అయితే రెండోది పేదరికం. ఆకలితో దరిద్రంతో మరణించే కంటే పోరాటంలో మరణించటమే ఉత్తమం అనే ఆలోచనకి, వేరే మార్గం లేక పోరాటం తప్పనిసరి అనే పరిస్థితిని పేదరికం కల్పిస్తున్నది. ఈ తప్పనిసరి పరిస్థితి మతపరమైన చాంధనంతో హింస, టెర్రరిజం ఒకవైపు దీనిని ఎదుర్కొనే ప్రభుత్వపరమైన రాజ్యహింస మరోవైపు, పోరాట హింస, రాజ్యహింస ముదిరి దొంగదెబ్బలకి, ఎత్తుగడలకి, స్వల్పకాలిక, దీర్ఘకాలిక పటిష్టమై న ప్రణాళికా బద్ధ టెర్రరిజానికి మూలకారణమై అమాయక ప్రజల ప్రాణాలని బలితీసుకుంటున్నది.

పోరాటం మతపరమైనది కావచ్చు. ఆర్థిక పరమైనది కావచ్చు. రాజకీయపరమైనది కావచ్చు. లేక జాతి పరమైనది కావచ్చు. వీటి అన్నిటికీ అసలు కారణం నమ్మకమా ? పేదరికమా ? అజ్ఞానమా? నమ్మకమే అయితే రాజ్యహింస అతి ప్రమాదకరమైనది. కంటికి కనపడనటువంటిది. అని నమ్మేవాళ్ళు ఒక ప్రక్కకి, జాతిపరమైన, మతపరమైన పిచ్చి నమ్మకంతో చేసే టెర్రరిస్టు చర్యలని సమర్థించే వాళ్ళు మరో ప్రక్కకి వస్తారు. ఎవరి నమ్మకం వారిదే అవుతుంది. టెర్రరిస్టులు కొంతమంది ధనవంతులు, విజ్ఞానవంతులూ అయినా కూడా పేదరికం మూలంగా ఉత్పన్నమవుతున్న జీవన వ్యత్యాసం, సమాజపోకడలు, అసూయ, ద్వేషం, పగ, ధనవంతులని, విజ్ఞానవంతులని కూడా టెర్రరిజం

వైపు నడిపిస్తున్నది. అనారోగ్యం, ఆకలిచావులు, పేదరికం, ధనవంతులు, విజ్ఞానవంతులూ అయిన కొందరిని పేద ప్రజల తరుపున పోరాడే ప్రేరణని కలిగిస్తున్నది.

పేదరికం, దారిద్ర్యం, జీవన వ్యత్యాసాల ఆధారంగా ధనిక, దేశాలు, వర్థమాన దేశాలు, నిరుపేద దేశాలు అనే విభజనకు దారితీసింది. టెర్రరిజానికి సంబంధించిన అన్ని పోకడలు ఈ పేద దేశాలలోనే ఎక్కువగా వృద్ధి కావటానికి కారణం దారిద్ర్యనికి పేదరికానికి, తోడు ఛాందసవాద మత పోకడలు, తోడవటం, గాక మరేమిటి?

మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాలు, టెర్రిస్టుల ఉత్పత్తి ఈ పేద దేశాలలోనే ఎక్కువగా జరుగుతున్నాయి. ధనికదేశాలు, వర్థమాన దేశాలు సెప్టెంబర్ 11 లాంటి టెర్రరిస్టు చర్యల ఫలితాన్ని అనుభవిస్తున్నవి.

బుద్ధఇజంలోని హీనయానం, మహాయానం, క్రైస్తవం లోని కాథలిక్కులు, ప్రొటస్టయంర్స్, ఇస్లాంలోని షియాలు, సున్నీలు, హిందూమతంలోని దేవతలు, రాక్షసులు ఇలా అన్ని మతాలలోను విభజన మతపరమైన వర్గాలు ఉన్నవి. అన్ని వర్గాలలోను అతివాదులు, మితవాదులు ఉన్నారు. నమ్మకం ఆధారంగా మితవాదం అతివాదంగా మారి అది కాస్తా టెర్రరిజం అయితే నమ్మకం అనే దానికి అర్థమే మారిపోతుంది. మతం ఎప్పుడూ మానవత్వాన్ని గుర్తుచేస్తూ ఉంటే సభ్య సమాజానికి ఏ ముప్పూ ఉండదు. కాని మత పిచ్చి ముదిరి మతం ఆయుధంగా మారితే అభం శుభం తెలియని పిల్లలని అమాయక ప్రజలని బలితీసుకొనే సంఘటనలని 2001 సెప్టెంబర్ 11 లాంటి రోజులని ప్రపంచ మానవాళి ఇంకా అనేకం చవిచూడాల్సి ఉంటుంది. అమాయక ప్రజలు శిధిలాల క్రింద సమాధిగాక తప్పదు. మతాన్ని హింస కొరకు వాడుకునే ఆయుధం కాకూడదు అనేది ఒక బలమైన వాదన 1. వ్యక్తి గత ఉన్మాద టెర్రరిజం. 2. ఆర్థిక పరమైన టెర్రరిజం 3. మతపరమైన టెర్రరిజం 4. ప్రభుత్వ పరమైన రాజ్యహింస వీటిలో ఏది ప్రమాదకరమైనది అనే దానికి ముందుగా మనం వ్యవస్థీకృత ప్రభుత్వపరమైన టెర్రరిజం అని చెప్పుకోక తప్పదు. అతి ప్రమాదకరమైనది, కంటికి కనిపించనిది, మిగతా అన్నిటికీ కారణం

అవుతున్నది ఈ స్టేట్ టెర్రరిజం అని నమ్మే వాళ్ళు ఎక్కువ శాతం ఉన్నారు. ఈ స్టేట్ టెర్రరిజం సభ్యసమాజంలోని మానవ సంస్కార కొలమానానికి, మానవ హక్కుల కొలమానానికి ఆధారం అవుతున్నది.

దారిద్ర్యం, పేదరికం, ఆకలి చావుల పోరాటాలకి తోడు సమాజంలో అనేక హింసా పోకడలు ఒకవైపు, శాంతి భద్రతలని కాపాడటం ప్రభుత్వ (స్టేట్) భాద్యతగా మరో వైపు ఈ రెండింటికీ మధ్య అంతరం పెరుగుతూ పోతూ టెర్రరిజంగా మారుతోంది. పేదరికానికి, ధనవంతానికి మధ్య అంతరంతో పాటు మత చాంధనం ఎంత పెరుగుతూ ఉంటుందో టెర్రరిజం అంతగా పెరుగుతూ ఉంటుంది.

యుద్ధం టెర్రరిజాన్ని ఎదుర్కోవటానికి పరిష్కరించి రూపుమావటానికి మార్గం కాదు అనేది సభ్య సమాజంలోని ఎక్కువశాతం మంది వాదన. యుద్ధంలో వ్యయం చేస్తున్న అనేక వనరులు, ముఖ్యంగా మానవశ్రమ, ధనం, ఆయుధాలు, ఇంకా అనేకం పేదరిక నిర్మూలనా కార్యక్రమాలకి ప్రణాళికా బద్ధంగా ఖర్చు చేసి ఉంటే అధునాతన దేశాలలోని ప్రజలు 'భయం' గుప్పిట్లో బ్రతకవలసిన అవసరం ఉండదు అనేది మరో వాదన. పేదరిక నిర్మూలనా కార్యక్రమ విధానం ఒక్కటే అటు ధనిక దేశాలలోని ప్రజలు, ఇటు నిరుపేద దేశాలలోని ప్రజలు భద్రతా భావంతో జీవించే అవకాశాన్ని కల్పిస్తుంది అని ఎక్కువ శాతం ప్రజల నమ్మకం.

మతపిచ్చికి ప్రాధమిక మానవ వనరులు ఈ పేదరికమే. పేదరికం అతి తీవ్రరూపంలో ఉండటం వలనే డబ్బుతో మనుషులను కొనగలుగుతున్నారు. బ్రెయిన్ వాష్ చేసి మతపిచ్చిని నూరిపోసి, టెర్రరిస్టులని తయారుచేస్తున్నారు. పేదరికం పోరాట పరిమని, మతం దైవార్పిత భావాన్ని ప్రేరేపించటం మూలంగా పేదరికం, మతం కలసి ఆత్మాహుతికి, ఆత్మాహుతి దళంగా మారటానికి కారణమవుతున్నది.

2001 సెప్టెంబర్ 11 నాటి సంఘటనలో పాలుపంచుకున్న దళంలోని 19 మంది సభ్యులలో 5గురికి మాత్రమే తాము మరణించబోతున్నట్లు ముందుగా తెలుసు. మిగతా 14మంది అనుచరులు మాత్రమే వీరందరికి ఆత్మాహుతి గురించి ముందుగా తెలిసి ఉంటే ఈ

సంఘటన జరగక ముందే ప్రణాలిక మొత్తం బయటి ప్రపంచానికి వెల్లడయ్యేది అని విశ్లేషకుల అభిప్రాయం. ఇప్పటి వరకూ భూమిమీద జరిగిన అతి పెద్ద టెర్రరిస్టు చర్యగా భావిస్తున్న సంఘటన యొక్క పూర్తి ప్రణాళికా వ్యూహం.

సంస్థ

ఒక ఉపనాయకుడు

నలుగురు ఆత్మాహుతి దళం

14 మంది టెర్రరిస్టుల బృందం

| | | |
|---|---|---|
| ఎక్కువమంది ప్రజలు ఉండే స్థలం | అధికార నివాసం | మిలటరీ హెడ్‌క్వార్టర్స్ |
| డబ్ల్యు.టి.ఓ భవనాలు | వైట్‌హౌస్ | పెంటగాన్ |

ప్రభుత్వం

ప్రజలని, మిలటరీని, అధికారాన్ని కలిపి మొత్తం ప్రభుత్వాన్ని భయబ్రాంతులును చేసే విధంగా వారి విమానలతోనే వారికి ఎక్కువగా నష్టం కలిగించటం. అభద్రతా భావం కలిగేట్లు చేయటం ప్రధాన ఉద్దేశ్యం.

ఏదిఏమైనప్పటికీ, ఈ సంఘటన సభ్య సమాజంలోని మానవ సంస్కారానికి ఒక సవాలులాంటిది. ఈ సవాలుని స్వీకరించి పరిష్కార మార్గాలను అన్వేషించి, ఆచరించక తప్పదు అని ప్రపంచ మానవాళిని హెచ్చరిస్తున్నది. అతిధారుణ పేదరిక ప్రభావం ప్రపంచ మానవాళి భద్రతని, స్వేచ్ఛను పూర్తిగా హరించగ ముందే మానవత్వం చూపించవలసిన అవసరాన్ని ఈ సంఘటన సభ్య సమాజానికి గుర్తు చేస్తున్నది.

ఒక ప్రక్క ఆహారధాన్యాల నిలువలు గుట్టలు, గుట్టలుగా నిలువ ఉండి పాడైపోవటమో, లేక సముద్రం పాలు కావటమో జరుగుతుంటే మరో ప్రక్క ఎందుకూ పనికిరాని అణు ఆయుధాల నిల్వలు ప్రపంచ మానవాళి భద్రతని ప్రశ్నిస్తుంటే మరో ప్రక్క పేదరికంతో, ఆకలితో ఆనారోగ్యంతో అలమటిస్తున్న జన సమూహాలు ఈ అతిధారుణ వ్యత్యాస పరిస్థితే అభద్రతా భావానికి టెర్రరిజానికి అసలు కారణం. అణు ఆయుధాలు ఆంత్రాక్స్‌ని, భయాన్ని పోగొట్టలేకపోయాయి. ఇది గుర్తించి తీరాలి అనిఈ సంఘటన మానవాళిని హెచ్చరిస్తున్నది. అనేక సార్లు ప్రపంచాన్ని నాశనం చేయగల అణు ఆయుధాల గుట్టలను కొన్ని దేశాలు కలిగి ఉన్నాయి. ఏమిటి ప్రయోజనం. దేశ ప్రజల అభద్రతా భావాన్ని పారద్రోలలేక పోయాయి. ఇది నిరూపించబడిన అంశం. మానవ సంస్కార కొలమానం గురించి, మానవ మనుగడ, పరిపూర్ణత గురించి, భద్రత,స్వేచ్ఛ గురించి, ప్రపంచ శాంతి గురించి వీటిఅన్నిటికీ మూల కారణమైన పేదరికానికి, ధనవంతానికి మధ్య పెరుగుతున్న అగాధం గురించి, ఈ అగాధం పెరగకుండా నివారించటమే ముఖ్యమైన అంశం అని ప్రపంచ మానవాళి గుర్తించటం ఒక్కటే మార్గం.

## మతం-రాజకీయం:

ఒకరికి తోడు మరొకరు అన్నట్లుగా రెండుదేశాల ప్రజలు వద్దనుకున్నా దీర్ఘ కాలం ఇరుగుపొరుగుగా ఉండక తప్పదు. ఒకే ఒక్క రోజు తేడాతో రెండు దేశాల ప్రజలకి స్వాతంత్ర్యం లభించింది. స్వాతంత్ర్య ఫలం మాత్రం అమాయక ప్రజలకు లభించటం లేదు. లభించకపోవటానికి కారణం ఒకటి మతం, రెండవది రాజకీయం. మెజార్టీ ప్రజలకి ప్రాథమిక అవసరాలైన తిండి, బట్ట, వసతి ఇప్పటికీ లభ్యం కావటం లేదు. ప్రాధమిక అవసరాలు తీరిన ఉన్నతవర్గాల వ్యక్తులు కొందరు తమ స్వార్థం కోసం వ్యాపారం చేస్తున్నారు. ఒకటి స్వార్థ మత వ్యాపారం, రెండవది రాజకీయ అధికార వ్యాపారం. ఈ రెండు స్వార్థశక్తులు, సమాజానికి ఎక్కువ శాతం మందికి అమాయక ప్రజలకి తీరని నష్టం, కష్టాలు తెచ్చిపెడుతున్నాయి.

అనాధిగా మతానికి ఒక ఆచారం ఉంది. అది దేవుడి పేరు మీద 'బలి' ఇవ్వటం. అది నేటి ఆధునిక సమాజంలో ఆధునిక రూపంలో కొనసాగుతోంది. మత ఆచారం ప్రకారం ఏదో ఒక జంతువుని బలి ఇవ్వటం, ఉత్సవాలు జరుపుకొని అప్పుడప్పుడూ 'నరబలి' అంటే మనిషిని బలి ఇవ్వటం, అనాగరిక మానవులు ఆదిమ కాలంలో జరుపుతుండేవారు. కాని ఇప్పుడు ఆధునిక మానవులు ఎప్పుడైనా ఉత్సవం జరుపుకోవచ్చు. ఎంతమంది మనుషులనైనా ఎప్పుడైన ఊచకోత రూపంలో బలి ఇవ్వవచ్చు. మనం నాగరికులం, అధునాతన మానవులం అని మనకి మనం చెప్పుకొవచ్చు. అట్లానే నరబలిని పవిత్రయుద్ధం పేరుతో కొనసాగించి, మతాన్ని అపవిత్రం చేయవచ్చు.

నరబలిని కొనసాగించటానికి వద్దనుకున్నా చాంధన 'మత' వాదుల నుండి ధనం కుప్పలు కుప్పలుగా వచ్చిపడుతోంది. ఈ లాంటి ధనంతో మత నాయకులు 'మతం' పేరు మీద వ్యాపారం చేస్తున్నారు. ఆ ధనంతో నిరుపేద యుకులను కొంటున్నారు. ఆధునికమైన ఆయుధాలు సేకరించి, ఆ అమాయక నిరుపేద యువకులకి ఆయుధాలు ఇచ్చి, ఆ యువకులని బలితీసుకోవటమే కాకుండా, నరబలిని కొనసాగిస్తున్నారు.

దేనికి సంబంధం లేని అమాయక ప్రజలని ఊచకోతలు కోయటం, ప్రార్థనా మందిరాలు, రైళ్ళ, కార్ల మరియు జన సమర్థంగా ఉన్నచోట వరునగా బాంబులు పేల్చటం, విమానాలు హైజాక్ చేసి బహుళ అంతస్తుల భవనాలు కూల్చటం, ఇవి వారి మత కార్యక్రమాలు.

ఏమతంలో కూడా ఈలాంటి కార్యక్రమాలు ఉండవు కాని మతం పేరు మీద అమాయకులని, నిస్సహాయకులని ఏవిధమైన హెచ్చరికలు లేకుండా, ప్రాణాలు కాపాడుకోవటానికి ఒక్క నిమిషం కూడా సమయం ఇవ్వకుండా కాల్చిపారేయ మని ఏమతమైనా చెప్పి ఉంటే అది మతమే కాదు. ఆదేవుడు దేవుడే కాదు.

ఈలాంటి కార్యక్రమాలు నిర్వహించే వారందరూ తాము నమ్మిన మతానికి, ఆదైవానికి తీరని ద్రోహం చేస్తున్నారు.

ఎంత వద్దనుకున్నా కుటుంబ పరిస్థితులు, ఆర్థిక అవసరాలు, పేదరికం, నిరుద్యోగం, అమాయక యువకులని ముందుకు తోస్తున్నది. ఈ నిరుపేదల తప్పనిసరి పరిస్థితి చాంధనవాద మత పెద్దలకి మంచి

అవకాశం కల్పిస్తున్నది. అందుకే మత నాయకులు పేదరికాన్ని రూపుమాపే ప్రయత్నాలు చేయరు. ఆధునిక ఆయుధాలకి, టెర్రరిజానికి, నిరుపేద యువకులను కొనసాగటానికి ధనాన్ని, సమయాన్ని వినియోగిస్తారు. చివరికి మిగిలేది దేవుడి పేరు మీద యువకుడికి ఆత్మాహుతి....... కుటుంబానికి పుత్రశోకం,.... ఇదే ప్రతిఫలం. ఈలాంటి కుటుంబాలు ఎన్నో........?

మతం అంటే ఊచకోతలా...? బలి ఇవ్వటమేనా.....? మతానికి అర్థం ఇంత చిన్నదిగా ఉంటుందా.....? మతం అంటే 'బలి' ఇవ్వటం అని మానవుడి నరనరాన జీర్ణించుకుపోవటం ఒక కారణం కావచ్చు. ఆదిమ మానవుల నుండి వంశపారం పర్యంగా వచ్చిన లక్షణం కావచ్చు. దీని నుండి బయటపడలేక పోవటం మానవుడి బలహీనత కావచ్చు, కాని ఇలాంటి బలహీనతల నుండి బయటపడటమే నాగరికతకి అర్థం. సభ్యత చూపటమన్నా, మానవత్వం కలిగి ఉండటం, మానవత్వం చూపటమన్నా, ఈలాంటి బలహీనతల నుండి బయటపడటమే.

రెండవది స్వార్థ రాజకీయం. అసలు రాజకీయం అంటే ప్రజాసేవా...? వ్యాపారమా....? వ్యాపారమే అయితే అనేక మార్గాలు ఉన్నాయి. ఎంత ధనం అయినా కూడ బెట్టవచ్చు. అది వ్యక్తిగతం. కాని ప్రజాసేవే అయితే అది వ్యక్తిగతం కానే కాదు. సామాజిక పరమైన అంశం. సామాజిక సేవ, ప్రజాసేవ కొందరికి తృప్తి నిస్తాయి. వారి వ్యక్తిత్వానికి పరిపూర్ణత కలిగిస్తాయి. ఆలవాంటి వారు తమకున్న ధనాన్ని ఆస్తులను తెగనమ్మి ప్రజాసేవకి ఖర్చు చేస్తారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకి, అన్నిమతాల వారికి న్యాయం చేస్తారు. కాని రాజకీయాల పేరుతో ధనాన్ని కూడ బెట్టడం, ఆస్తులు సమకూర్చుకొనే వారు స్వార్థ రాజకీయ నాయకులు. స్వార్థ రాజకీయాలే సమాజంలో అశాంతికి మూలకారణం.

వ్యవసాయ రంగంలోనో, పారిశ్రామిక రంగలోనో ఉండి పోటికి తట్టుకుని ఆస్తులు కూడబెట్టడం కష్టంతో కూడుకొని ఉన్నప్పుడు,

రాజకీయాలలో ఉండి రాజకీయ ప్రజాజీవితం గడుపుతూ... ధనం కూడబెట్టడం ఆస్తులు సమకూర్చు కోవటం అతి సులువుగా, తేలికగా ఉండటవే ఒక మూలకారణం. రాజకీయ వ్యాపారంలో ఉంటూ అతి తక్కువ కాలంలో ఎక్కువ ధనరాసుల్ని కూడబెట్టవచ్చు. అనేది నేటి సామాజిక పరమైన అంశం అయిపోతున్నది.

మానవ సమాజాన్ని ముఖ్యంగా సభ్యసమాజాన్ని పట్టిపీడిస్తున్నవి స్వార్ధ రాజకీయాలు, రాజకీయ మతాలు, ఈ రెండూ కూడా సభ్యసమాజానికి నెగిటివ్ ఫలితాల్ని, అనర్ధాలని కలిగిస్తున్నవి.

సమాజంలో మతం, రాజకీయం రెండూ కూడా నెగిటివ్ ఫోర్స్‌అని చెప్పటానికి ఉదాహరణ "కాశ్మీర్" సమస్య. ఒక దేశం ఈ సమస్యని మతపరంగా వాడుకొని మనుగడ సాగిస్తున్నది. ఇంకో దేశం ఈ సమస్యని రాజకీయంగా వాడుకొని ముందుకు నడుస్తున్నది. ఆయా ప్రభుత్వాలు ఎంత ప్రభావవంతంగా లేక ఎంత ప్రతిభావంతంగా కాశ్మీర్ సమస్యని వాడుకోగలిగితే అంతకాలం అధికారంలో కొనసాగగలవు. లేకుంటే అధికారాన్ని కోల్పోవలసి వస్తోంది.

ప్రజల మనోభావాలని ఎంత వరకూ రెచ్చగొట్టగలిగితే అంత వరకు రెచ్చగొట్టి ప్రయోజనం పొందటం ఆ ప్రభుత్వాల అవసరంగా మారింది.

అంతర్ జాతీయ వేదికల మీద ఒకదేశం కాశ్మీర్‌లో 80 వేల మంది అమాయక ప్రజలని బలితీసుకున్నారు అని గొంతెత్తి చాటితే.... ఇంకో దేశం లక్ష మంది అమాయక ప్రజలని ఊచకోతల రూపంలోను, టెర్రరిస్టు చర్యలద్వారా బలి తీసుకున్నది అని వాదించటం జరుగుతున్నది.

ఏది ఏమైనప్పటికీ ఉభయదేశాలు అంగీకరిస్తున్న అంశం అమాయక ప్రజలు వేల సంఖ్యలో ప్రాణాలు కోల్పోవటం జరిగింది అని. దీనికి కారణం ముఖ్యంగా స్వార్ధ "మత" రాజకీయాలే అనేది అందరికీ

*వ్యక్తిగతమైనది మతం, సమాజిక పరమైనది రాజకీయం - ఇంట్లో రాజకీయాల్ని గురించి, బయట మతాల్ని గురించి మాట్లాడకు అనేది నానుడి.*

తెలిసిన విషయమే. ఒకటి మతపరమైన దేశం. వేరే మతాలకి అవకాశమేలేదు. మతపరమైన ఆంక్షలకి తోడు రాజకీయం అధికారం. అధికారంలో కొనసాగటం కొరకు మతాన్ని, మతపరమైన సమస్యలని వాడుకోవలసి రావటం తప్పనిసరి పరిస్థితి. ఈ తప్పనిసరి పరిస్థితికి అమాయక ప్రజలు, టెర్రరిస్టులు బలికాక తప్పదు. కాశ్మీర్ సమస్య ఒక దేశానికి మతపరమైనది. ఇంకో దేశానికి రాజకీయమైనది. మతానికి, రాజకీయాలకీ నడుమ అమాయక కాశ్మీర్ ప్రజలు బలికాక వ్వటం లేదు. ఇది ఇంకా ఎంత కాలం కొనసాగుతుందో కూడా తెలియని పరిస్థితి.

ఇలాంటి పరిస్థితి ప్రపంచంలో ఇంకా అనేక చోట్ల కొనసాగుతున్నది. ఇట్లా మతస్వార్థం, రాజకీయ స్వార్థం ప్రపంచాన్ని ప్రజలని విడదీస్తూ.... నెగిటివ్ ఫలితాల్ని అందిస్తూ ఉంటే మరో ప్రక్క శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సైన్స్&టెక్నాలజీ మరియు ట్రేడ్ ప్రాంతాల మధ్య, దేశాల మధ్య దూరాన్ని తగ్గిస్తూ ప్రపంచాన్ని దగ్గరగాను చిన్నదిగానూ చేయుటంతో పాజిటివ్ ఫలితాన్ని అందిస్తున్నది.

వ్యవసాయ విప్లవం పారిశ్రామిక విప్లవం, సమాచార విప్లవం జీవశాస్త్ర విప్లవం, పర్యావరణ సాంకేతిక విప్లవం మరియు మానవతా శాస్త్ర సాంకేతిక విప్లవం మెరుగైన జీవన విధానాలను ప్రపంచ ప్రజలకు అందించగలదు అని సైన్స్ మీద ప్రజలకు ఉన్న నమ్మకం. అది ఎట్లానో చూద్దాం.

## మతం - రాజకీయం అమాయక కాశ్మీర్ ప్రజలు

| మతం | రాజకీయం | అమాయక ప్రజలు |
| --- | --- | --- |
| స్వయం నిర్ణయా దికారాన్ని సాధించవలసినది, ఇవ్వవలసినది ఆ ప్రాంత ప్రజలకి ఆ దేశానికి సంబంధించిన అంశం అయినప్పుడు మరో దేశానికి ప్రభుత్వానికి, ప్రభుత్వ యంత్రాంగానికి ఏవిధంగానూ సంబంధం ఉండవలసిన అవసరం లేదు. కాని మతపరమైన దేశంకాబట్టి మత వాదులని, సంతృప్తి పరచకుండా అధికారం లోకొనసాగటం అసంభవం.అందుకే మతపరమైన హింసలో సుమారు లక్ష వరకు అమాయక ప్రజలు బలికా వటం జరిగింది. | మిలటరీపరంగా, సాంకేతిక పరంగా భద్రతాపరంగా ఆ ప్రాంతం కీలకమైనది కాబట్టి ఆ దేశానికి రాజకీయ ప్రధానమైన అంశం. ప్రభుత్వం యంత్రాంగం మత పరమైన హింసని ఆప్రాంతంలో ఎదుర్కో వలసిన తప్పని సరి పరిస్థితి కాని మతపర మైన హింస ఆ ప్రాంత సరిహద్దులని దాటి మరొక దేశ రాజకీయ కేంద్రాలపైనా, రాజకీయ యంత్రాంగాల మీద దాడి చేయటం మూలంగా కీలకంగా మార టం. ఈ మత పరమైన, రాజకీయపరమైన ఘర్షణ లో "మత" ప్రయోజనాలకి, రాజకీయ ప్రయోజనాలకి అమాయక, ప్రజలు బలికాక తప్పని సరి పరిస్థితి కాశ్మీరులో కొనసాగుతున్నది. | అమాయక ప్రజలకి, మతంతో గాని రాజకీయంతో గాని పనిలేదు. ఆ ప్రాంతం ఏ దేశంలో ఉన్నది అనేది కూడా వారికి ప్రధాన అంశం కానేకాదు. వారి జీవితాలకి భద్రత, ఆర్థిక పరమైన, సామాజిక పరమైన భద్రతే ప్రధాన అంశం. పేదరి కం, దారిద్ర్యం , అనా రోగ్యంతో సతమతమవు తున్న అమాయక ప్రజలు, రాజకీయ ప్రయోజనలాకి, మతపరమైన స్వార్థ ప్రయోజనాలకి ఊచకోతల రూపంలో బలి కావలసి రావటం సభ్య సమాజంలో మానవ సంస్కారానికి ప్రధాన కారణం "మతం" మాత్రమే. భయాన్ని పారద్రోలి భద్రత కల్పించ వలసిన మతమే భయానికి, అభద్రతకి కారణం అవుతూ అమాయక ప్రజలని బలితీసు కొంటున్నది. |

| సెప్టెంబర్ - 11 లాంటి సంఘటనలు | |
|---|---|
| మతం | రాజకీయం |
| నిరుద్యోగం, పేదరికం, అనారోగ్యం, దారిద్ర్యాన్ని ఆసరాగా తీసుకొని స్వార్థ మత ప్రయోజనాలకి ఉపయోగించటం కొరకు ఉద్యోగంతో (జీతం) పాటు, అనేక విద్యలలో ముఖ్యంగా టెర్రరిస్టు చర్యలలో ట్రైనింగ్ క్యాంపులు నిర్వహించి సభ్య సమాజం మీద స్వేచ్ఛా సమాజం మీద విరుచుకుపడటం. ఇస్లాం ప్రపంచాన్ని స్థాపించటం కొరకు రాజకీయ ఉద్దేశ్యాలతో మతాన్ని జోడించి అమాయక ప్రజలని బలి తీసుకోవటం. | నేటో కూటమి, వార్సాల కూటమి ప్రతినిధి దేశాలైన అమెరికా, రష్యా దేశాలు యుద్ధాన్ని ఆఫ్ఘనిస్థాన్ లో దీర్ఘకాలం కొనసాగించి మత ఛాందసవాదులకి ఊతమిచ్చి సాయుధ యోధులుగా తీర్చిదిద్దటం మూలంగా తాలిబాన్ ఉద్యమం రూపుదిద్దు కోవటం రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకోవటంతో పాటు రాజకీయ వ్యూహాలన్ని బలపరచుకోవటం కొరకు మతాన్ని స్వార్ధ ప్రయోజనాలకి వాడుకోవటం వ్యతిరేకించిన అమాయక ప్రజలని బహిరంగంగా ఉరి తీయటం అనేది రాజకీయ స్వార్థానికి పరాకాష్ఠ. |

**సెప్టెంబర్ - 11 లాంటి సంఘటనలు**

| టెర్రరిజం | అమాయకప్రజలు |
| --- | --- |
| "రాజకీయం" మతం "మత" రాజకీయాలు ఈ రెండూ పేదరికాన్ని, అనారోగ్యాన్ని దారిద్ర్యాన్ని పెంచి పోషించి, అమాయక యువకులను టెర్రరిస్టులుగా తయారుచేసి, ఆత్మాహుతికి పురికొల్పి బలితీసుకోవటంతో స్వార్ధ రాజకీయం, మతస్వార్థం, అధికారంలో కొనసాగటం, స్వార్థమత నాయకులు, స్వార్త రాజకీయ నాయకులే అసలు టెర్రరిస్టులు. అమాయక ప్రజలను బలితీసుకోవటమే టెర్రరిజం. | డబ్ల్యుటిఓ జంట భవనాల క్రింద సమాధి అయిన 40 దేశాలకు చెందిన అమాయకులకు, మతంతోను రాజకీయం తోను సంబంధం లేదు. మతపరమైన రాజకీయపరమైన స్వార్థ ఆలోచనలు లేవు. అమెరికా ఆర్థిక పరిపుష్టికి పరోక్షంగా కొంత వరకూ కారణమైనంత మాత్రాన భవనాల క్రింద సమాధి కావలసినంత నేరం వారు చేయలేదు. ఏవిధంగా చూసినా వారు మరణించ అవసరం లేదు. మత నాయకులు, రాజకీయ నాయకులు సభ్య సమాజపు 'మానవ సంస్కార' అభివృద్ధికి పాటుడవటం అనేది మానవ సంస్కార కొలమానం. |

| నెగిటివ్ కారణాలు | |
|---|---|
| మతం | రాజకీయం |
| 1. మనిషికి, మనిషికి మధ్య అంతరాన్ని, దూరాన్ని, ద్వేషాన్ని కల్పించటం.<br>2. ఆదిమ కాలం నుండి సమయానుకూలంగా అనేక మూఢనమ్మకాలని ప్రవేశపెట్టి, నరబలిని కొన్ని సమయాలలో కొనసాగించటం.<br>3. నేటి ఆధునిక కాలంలో టెర్రరిస్టుల రూపంలో అమాయక ప్రజలను ఊచకోతలతో బలితీసుకోవటం ఆధునిక రూపంలో ఎప్పుడంటే అప్పుడు 'నరబలి'ని కొనసాగించటం.<br>4. ఆర్డీఎక్స్, ఆంత్రాక్స్, లాంటి వాటిని కూడా స్వార్థమత ప్రయోజనాలకి ఉపయోగించి ప్రజలను ప్రతి మనిషిని కాపాడవలసిన మతమే మనుషులను బలి తీసుకోవటం. | 1.'మతాన్ని' రాజకీయంతో జోడించి 'రాజకీయాన్ని' మతంతో కలిపి ప్రజలని సమాజాన్ని, దేశాలని విడదీయటం.<br>2. రాజకీయ అధికారంలో కొనసాగటం కొరకు విడదీసి పాలించటంతో పాటు మత ద్వేషాల్ని రెచ్చగొట్టి యుద్ధాన్ని బలవంతంగా అమాయక ప్రజల నెత్తిన రుద్దటం.<br>3. 'మత' రాజకీయాలు, రాజకీయ మతాలు ఈ రెండూ కూడా ప్రజలని, సమాజాన్ని దేశాలను పట్టి పీడిస్తున్న సభ్య సమాజపు మానవ సంస్కార కొలమానపు వ్యతిరేక అంశాలు.<br>4. టెర్రరిజం లాంటి పరోక్ష యుద్ధం 'మత రాజకీయాలు' రాజకీయ మతం ఇవి ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలు. |

| పాజటివ్ కారణాలు | |
|---|---|
| సైన్స్ & టెక్నాలజీ | ట్రేడ్ మరియు బిజినెస్ |
| 1. పెరుగుతున్న ప్రపంచ జనాభా అవసరాల్ని తీర్చటంతో పాటు అన్నిమతాల ప్రజల యొడల అన్ని జాతుల అన్ని వర్గాలపట్ల బేధ భావం లేకుండా క్రొత్త ఉత్పత్తులను, అభివృద్ధిని పంచటం.<br>2. ప్రజలని, సమాజాలను, దేశాలను దగ్గరకు చేర్చటం కొరకు అనేక ప్రయాణ సాధనాలు, సమాచార సాధనాలు ఉపయోగపడటం.<br>3. అనేక మూఢనమ్మకాలని ఎదుర్కొవటంతో పాటు ప్లేగు, మలేరియా, పోలియో లాంటి వాటికి మందులు కనిపెట్టడం ఆరోగ్య రక్షణను కల్పించటం.<br>4. వ్యవసాయ విప్లవం, పారిశ్రామిక విప్లవం, సమాచార విప్లవంతో పాటు బయోటెక్ విప్లవంతో ప్రపంచ జనాభా కి మేలు చేకూర్చటం, భద్రత కల్పించటం. | 1. అనేక వినియోగ వస్తు వ్యాపారంతో మతాల, జాతుల వర్గాల సంస్కృతులను ఒకదానితో ఒకటిగా జతకలుపుకుంటూ పోవటం.<br>2. వివిధ దేశాలలోని ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే ముడిసరుకులను అనేక దేశాలకు పంపిణీ చేయుటం ద్వారా దేశాలను, ప్రజలను దగ్గర చేయుటం.<br>3. అంటువ్యాధులను, మరణాలను నివారించే మందులను ఆయా ప్రాంతాలకు తరలించటంతో అనేక ప్రాథమిక అవసరాల్ని తీర్చటంతో సరుకుల రవాణాతో పాటు ప్రజలు కూడా దగ్గర అవటం.<br>4. శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి తగిన విధంగా తక్కువ ఖర్చుతో మెరుగైన వస్తువులను ఉత్పత్తి చేయటం పంపిణీ చేయుటం ద్వారా ప్రజా అవసరాలు తీర్చి భద్రతకల్పించటంతో పాటు జీవన విధానాన్ని మెరుగుపరుచుకోవటం. |

## సైన్స్ & టెక్నాలజీ

| ప్రపంచ మానవాళికి అందుబాటులోకి వచ్చినవి | | |
| --- | --- | --- |
| వ్యవసాయ విప్లవం | పారిశ్రామిక విప్లవం | సమాచార విప్లవం |
| ఆహార భద్రతని కల్పించి పెరుగుతున్న ప్రపంచ జనాభా అవసరాల్ని తీర్చటంతో పాటు కొన్ని దేశాలలో ఆహార నిల్వలు పేరుకు పోయేటట్లు చేయగలగటం. (గోధుమలు, బియ్యం). | పారిశ్రామిక ఉత్పత్తుల తోను, రవాణా సాధనాల తోను ప్రపంచ మానవాళి, జీవన విధాన రూపురేకల్ని మార్చటంతో పాటు అనేక వసతులను కల్పించటం. (కారు, రైలు, విమానం). | ప్రపంచ జనాభాని దగ్గర చేర్చటంతో పాటు, మతపరమైన రాజకీయపరమైన అడ్డుగోడల్ని ప్రజల మధ్య, దేశాలమధ్య తొలగించి దూరాన్ని తగ్గించటం (ఫోను, టి.వి. కంప్యూటర్). |

## సైన్స్ & టెక్నాలజీ

| ప్రపంచ మానవాళికి అందుబాటులోకి రావలసినవి | | |
|---|---|---|
| జీవశాస్త్ర విప్లవం | పర్యావరణ సాంకేతికవిప్లవం | మానవతా శాస్త్ర సాంకేతిక విప్లవం |
| క్లోనింగ్, జీనోమ్ వంటి అధునాతన పద్ధతులతో పూర్తి ఆరోగ్య భద్రతని ప్రపంచ మానవాళికి అందించే ప్రయత్నంతో పాటు అంతరించి పోతున్న జీవ జాతులను పరిరక్షించటం. | మిగతా గ్రహాల మాదిరి మన భూమి మీద సమస్త జీవరాసులను తుడిచి పెట్టగల శక్తి, అవకాశం ఒక్క పర్యావరణకే ఉన్నది. కాబట్టి పర్యావరణ సమతుల్యతతో సుదీర్ఘ కాలం పాటు భూమి యొక్క సమతుల్య వాతావరణాన్ని కాపాడుకోవడంతో పాటు జీవరాసుల ఉనికిని, భద్రతని కొనసాగించటం. | సమాచార విప్లవం ఆధారంగా మరియు మిగతా శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి వలే మానవతా శాస్త్ర సాంకేతిక విప్లవంతో టెర్రరిజం లాంటి పోకడల నివారణతో పాటు సభ్య సమాజ మానవ సంస్కార అభి. వృద్ధిని సాధించటం. |

21వ శతాబ్దం మొట్టమొదటి దశకంలోనే ఉన్నాం మనం. ఈ శతాబ్ది చివర నాటికి మానవుడిని, ఈ ప్రపంచాన్ని ఊహించటం అనేది భావాలకు అంధని అంశం గా తోస్తున్నది. ఇన్ఫర్మేషన్ ఏజ్‌లో ఇంటర్‌నెట్. ఈకామర్స్ ఈ గవర్నెన్స్, బయోటెక్ లాంటి వాటి వల్ల ఇంకా టెక్నాలజీలో శరవేగంగా వస్తున్న మార్పులు వల్ల ప్రపంచం చాలా దగ్గర అవుతుందని, సరిహద్దులు చెరిగిపోతాయని ప్రభుత్వాల ప్రాధాన్యత తగ్గిపోతుందని చెబుతున్నారు.

గ్లోబలైజేషన్ గాలికి కొన్ని స్థానిక సంస్కృతులు, ప్రత్యేక జీవన విధానాలను 'ఈ' గాలికి కొట్టుకుపోతాయని ఒక వాదన గతంలో లాగ దేహ బలంతో కాకుండా బుద్ధి బలంతో ఫలితాలు సాధించే "మేథో" విప్లవం ప్రస్తుతం అంటే 21 శతాబ్ద మొదటి దశాబ్దంలోనే చోటు చేసుకుంటున్నది అని మరో వాదన.

క్యాపిటలిజం, కమ్యూనిజం లాంటి వాటికి అర్థాలు మారుతున్నాయని క్రమంగా అవి వాటి స్థానం కోల్పోతున్నా యని వేరే మార్గం రూపుదిద్దుకుంటోందని ఇంకో వాదన.

వాదన మనిషి తత్వం యొక్క లక్షణం. ఈ జిజ్ఞాసే మనిషిని ప్రత్యేకంగా "బుద్ధి" జీవిగా మార్చింది. వాద ప్రతివాదనలు సహజం. వాదనలకి అనుగుణంగా కలలు కనటం అనేది ఆ మనిషి జిజ్ఞాన మీద ఆధారపడి ఉంటుంది. జిజ్ఞాన, కలలు కనటం మనిషి ప్రాధమిక లక్షణం, అయితే వాటిని కష్టించి సాధించటం మనిషి యొక్క రెండో లక్షణం అదే అభివృద్ధి మనిషి యొక్క విజయం, నాగరికతా పురోభివృద్ధికి పునాది.

ఐ.టి., బి.టి., ఇ.టి., మరియు హెచ్.టి. లాంటి వాటి అన్నింటినీ కలిపి మనం 'మేథో' విప్లవం అనే పథం వాడితే ఈ మేథో విప్లవంలో దాగి ఉన్న పరిజ్ఞానాన్ని దేని మీద ప్రయోగించి ప్రయోజనం పొందాలి అంటే ముందుగా 'పేదరికం' మీద అనేది అందరమూ అంగీకరించాల్సిన విషయం. అయితే ప్రపంచంలో బహిరంగంగా దాగి ఉన్న పేదరికం ఏది, పేదరికం ఎక్కడ ఉంది? అనే దానికి అభివృద్ధి చెందిన దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలు, పేదదేశాలు, నిరుపేద దేశాలు అన్నిటిలోను పేదరికం ఉంది.

పేదరికం ఏ రూపంలో ఉన్నది అనేది తెలిస్తే మేధో విప్లవ

పరిజ్ఞానం దాన్ని నాశనం చేసే అవకాశమూ ఉంది. అయితే పేదరికం మాత్రం అన్ని దేశాలలోను 'ఆయుధాల' రూపంలో దాగి ఉన్నది అనేది ఆశ్చర్యం కలిగించే వాస్తవం. అనేక దేశాలలో 'అనేక మంది ప్రజలకి త్రాగటానికి 'నీరు' లేదు. తిండిలేదు, బట్ట లేదు. కాని ఆయుధాలు మాత్రం కుప్పలు కుప్పలుగా ఉన్నవి. ఈ ఆయుధాలతో కాల్చుకొని త్వరగా చావండి అనేది స్వార్థ రాజకీయాల లక్ష్యంగా కనిపిస్తోంది.

ఆయుధాలు భద్రత కోసమని తయారుచేసి నిలువ ఉంచుకున్నారు. కాని అవి అభద్రతా భావాన్ని భయాన్ని అందిస్తున్నాయి. ఆయుధాలు ప్రాణ నష్టం, ఆస్థినష్టం, మాత్రమే కలిగించగలవు అనేది అందరికీ తెలిసిన విషయమే. ఆయుధాలు తిండి, బట్ట, ఆరోగ్యాన్ని సమకూర్చలేవు అనేది కూడా అందరికీ తెలిసిన విషయమే.

గ్లోబల్ విలేజ్, ప్రపంచ మానవుడు అనే దృక్పథం వేగంగా వ్యాపిస్తోంది. ఇది మానవుడి నాగరిక పురోభివృద్ధికి ఒక గొప్ప మలుపుగా భావించవచ్చు. ప్రపంచ మానవుడు, మేధోవిప్లవం అనే రెండింటికీ అవినాభావ సంబంధంతో పాటు 21 వ శతాబ్దపు మైలురాళ్ళుగా భావించవచ్చు.

ఆయుధాలు, ప్రాణనష్టం ప్రపంచ మానవుడు అనే దృక్పతంలో ఆదేశంలో ఉన్నది ప్రజలే ఈ దేశంలో ఉన్నది ప్రజలే. యుద్ధంలో జరిగేది, మరణించేది అ ప్రజలే. మానవాళి రెండు ప్రపంచ యుద్ధాలని చవిచూసింది. అతి ధారుణమైన హేయమైన, దుర్భర జీవితాల్ని ప్రజలు ఈ యుద్ధాల మూలంగా అనుభవించాల్సి వచ్చింది.

యుద్ధాలు, ఆయుధాలు, సైన్యం ఇవి రాజకీయాలు మరియు మతం యొక్క ఉత్పత్తులు, మానవాళికి, మానవతా వాదానికి 'మతం, రాజకీయం' ఎప్పుడూ నెగెటివ్ శక్తులుగానే మిగిలిపోతున్నాయి. ఇవి ఎప్పుడూ ప్రజల్ని విడదీస్తున్నాయి. మానవ సమూహాల మధ్య, జాతుల మధ్య, దేశాలమధ్య, ప్రాంతాల మధ్య పెద్ద పెద్ద అడ్డుగోడల్ని నిలిపి ఉంచుతున్నాయి.

మతం మూలంగా దేవుడి పేరుమీద జరిగినంత మారణహోమం, ప్రాణ నష్టం మరి ఏ ఇతర కారణంగాను ఈ భూమి మీద జరగలేదు అనేది యదార్థం! వాస్తవం! ఇది విజ్ఞులు అంగీకరించే విషయం.

శాస్త్రవిజ్ఞానం, వ్యాపారం ముఖ్యంగా పారిశ్రామిక విప్లవం మనిషిని, సమాజాన్ని ఎలా ప్రభావితం చేసి మనిషి యొక్క మనుగడను, నాగరికతను మలుపు తిప్పిన వైనం మనం గమనిస్తూనే ఉన్నాం. శాస్త్రం, వ్యాపారం మానవతా వాదానికి పాజటివ్ ఫోర్స్‌గా పనిచేస్తూ దేశాల మధ్య, జాతుల మధ్య, ప్రాంతాల మధ్య దూరాన్ని తగ్గిస్తూ అడ్డుగోడల్ని పడగొడుతున్నాయి. మానవాళిని, మానవజాతిని కలుపుతూ, ముందుకు పోతున్నది ఈ పాజిటివ్ ఫోర్స్ మాత్రమే.

21వ శతాబ్దంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) ఈ-గవర్నెన్స్ లాంటి ప్రక్రిలతో స్వార్థ రాజకీయాలను ఎదుర్కొని దాని ప్రాముఖ్యతని తగ్గిస్తుంది అని, బయో టెక్నాలజీ (బి.టి) మతాన్ని ఎదుర్కొని దాని ప్రాముఖ్యాన్ని తగ్గస్తుంది అని మరియు పర్యావరణ ప్రాముఖ్యం ప్రపంచాన్ని ఏకీకృతం వైపు నడిపిస్తుంది అని ముఖ్యంగా హ్యూమనిస్ట టెక్నాలజీ (హెచ్.టి) సభ్య సమాజం, మానవ సంస్కార కొలమానం అయిన ప్రేమ, శాంతి, అహింస వంటి వాటి గురించి లోతైన అధ్యయనంతో 21వ శతాబ్దంలో మానవజాతి సంపూర్ణ మానవత్వం దిశగా పురోగమిస్తుంది అనేది మరో బలమైన వాదన ఈ వాదోపవాదాలలో ఏ వాదనకి ప్రపంచ ప్రజలు బ్రహ్మరథం పడతారో రాబోయే కాలమే నిర్ణయిస్తుంది.

***

# చివరిగా ఒకమాట

'హిందూ ముస్లిం భాయి భాయి ' ఈ వివేకాన్ని చూపించలేక పోవటం చూపించనీయకుండా చేయటం అనే దానిలో అనేక రహస్యాలు దాగి ఉన్నాయి. అభివృద్ధిని అడ్డుకోవటం ద్వారా సంపన్న దేశాల జాబితాలో వారి ప్రక్కన నిలబడటం అనేది వారి ఆధిపత్యానికి, ఆయుధ వ్యాపారానికి నష్టం కలుగుతుంది అనేది ఒక రహస్యం. వలసవాదులు, సామ్రాజ్యవాదులు, కుట్రలు, కుతంత్రాలతో అనేక శతాబ్దాలు పరిపాలించి వజ్రవైఢూర్యాలు, సహజవనరులు, మానవశ్రమని దోచుకుపోయి సంపదని అనుభవిస్తూ 'విభజించి పాలించు' అనే ఆంగ్ల జాతీయుల కుట్రలో భాగాన్ని హిందువులు, ముస్లింసోదరులు గ్రహించటం అనే వివేకాన్ని ప్రదర్శించనీయకుండా ఇప్పటికీ కాశ్మీరు అనే సమస్యని ఎగదోస్తున్నారు. ఎగదోయటం అనే దానికి ఆర్థిక నిధులతో పాటు ఆయుధాలు, ఎత్తుగడలు, రహస్యాలు, పోకడలు అనే అన్ని వనరులను ఆంగ్లజాతీయుల రాజధాని నుండే నేటికీ అమలు కావటం, అదీ పాకిస్తానీ జాతీయులతో అమలు అయ్యేటట్లు చూడటం అనేది మరొక రహస్యం.

ఆంగ్లజాతీయుల కుట్రలో అటు హిందూ జాతీయుల, ఇటు ముస్లిం జాతీయుల అభివృద్ధిని అడ్డుకోవటం ద్వారా తమ ఆంగ్లజాతి ఆధిపత్యాన్ని కొనసాగించటం అనేది ముఖ్యవిషయం. అర్థశతాబ్ద కాలంలోనే అణు సామర్థ్యం కలిగిన దేశాలుగా ఎదిగిపోయి అభివృద్ధి చెందుతున్న దేశాలను కాశ్మీరు సమస్య ద్వారా నష్టపోయేట్లు చేయటం, వనరులను అభివృద్ధి వైపు మళ్ళించకుండా ఇండియా, పాకిస్తాన్ ఇరు దేశాలు ఆయుధాల కొనుగోలు ద్వారా ఉద్రిక్తత, యుద్ధవాతావరణం లాంటి పరిస్థితులు ఎల్లప్పుడూ నెలకొని ఉండేటట్లు చూడటం ఆంగ్లేయుల రాజధాని నుండి పాక్-ఆక్రమిత భూభాగంలోనికి హవాలా పద్ధతుల ద్వారా నిధులు రావటం వాటితో చొరబాటు విధానాన్ని శిక్షణా శిబిరాల్ని సమయానుకూలంగా కొనసాగించటం కుట్రలో ప్రధాన భాగం.

ఉగ్రవాదుల చొరబాట్లు ఉభయ దేశాల మధ్య ఉన్న ప్రధాన సమస్య. భారత సైన్యమే నివారించలేకపోతున్నది. చొరబాటు దారుల్ని

నివారించటానికి మా దగ్గర అల్లాఉద్దీన్ అద్భుత దీపం లాంటిది ఏదీ లేదు అనేది పాకిస్తాన్ వాదన. వీరు శిక్షణనిచ్చి, ప్రోత్సహించి ఉగ్రవాద చొరబాట్లను కొనసాగిస్తున్నారు అని భారత్‌వాదన. కుట్రకి, కుతంత్రానికి, సామ్రాజ్యవాదులకి కావలసినది కూడా ఈ వాదనే. బలమైన ఒక వర్గానికి చెందినవారు ఈ వాదన కొనసాగేటట్లు చేస్తున్నారు.

హిమాలయ పర్వత శ్రేణులలో ఉన్నటువంటి కాశ్మీరు ప్రాంతం అనేక ఉగ్రవాద చర్యలకి అనువైన, అనుకూల ప్రాంతం. ఈలాంటి ప్రాంతాలు ప్రపంచంలో చాలా తక్కువ. నరహంతకుడు 'వీరపన్' ని పట్టుకోవటంలో మనం విఫలం అయినట్లు చొరబాటు దారుల్ని పట్టు కోవటంలో పాకిస్తాన్ ప్రభుత్వం విఫలం అయి ఉండవచ్చు. కుట్రని, కుతంత్రాన్ని అర్థం చేసుకొని వివేకం చూపించవలసిన తరుణం ఆసన్న మైందని ఉభయదేశాలు గ్రహించటం కూడా ఒక పరిష్కార మార్గమే, లేకుంటే అభివృద్ధికి బదులు వెనుకబాటుతనమే.

అయితే ఉ గ్రవాదులు, అల్‌ఖయిదా టెర్రరిస్టులు కాశ్మీర్ లోయలో ఏకీకృతం అవుతూ అంగ్లజాతీయుల మీద సంపన్న దేశాల మీద విరుచుకు పడటానికి క్రొత్త పథకాలు తయారు చేయుటం అనేది అభివృద్ధి చెందిన దేశాలు గ్రహించవలసి ఉన్నది. హిందూ- ముస్లింలను విడదీసి పాలించు అనేది చివరికి వారికే ప్రమాదాన్ని కొని తెస్తుంది, అని సామ్రాజ్యవాదులు ఇప్పటికైనా అర్థంచేసుకోవటం అవసరం. హిందూ, ముస్లింసోదరుల మధ్య వైరాన్ని ఎక్కువచేసి విభజించి పాలించటం అనే దానికన్నా వారి ఆధిపత్యానికి భద్రతకి సవాలు విసురుతున్నది. పేదరికం, నిరక్షరాస్యత లాంటివి అని గ్రహించటం ముఖ్యం.

ఉగ్రవాదానికి, టెర్రిస్టుపోకడవలకు, పరోక్ష యుద్ధానికి కారణం అవుతున్న ఆకలి చావులు, దారిద్ర్యం, పేదరికం, అనారోగ్యం, నిరక్ష్యరాన్యతా నిర్మూలనా పద్ధతులను హ్యూమనిస్ట్ విశ్వవిద్యాలయాల ద్వారా కనుగొనటానికి వీలవుతుంది అనేది ఈపుస్తకం ద్వారా ప్రతిపాదించటం. చివరిమాటగా ఈ పుస్తకం ద్వారా లోతైన భారతీయతా భావ పరంపరలోని ఉద్దేశ్యాన్ని (కాన్సెప్ట్) మీ ముందుకు తీసుకురావటం మానవ సంస్కారపురోభివృద్ధికి, భద్రతకి మెరుగైన జీవనానికి (Quality

of L'fe ) దోహదపడగల అంశం ఈ క్రొత్త ప్రతిపాదనలో దాగి ఉంది అనేది ఒక ఉద్దేశ్యం. భారతదేశంలో సుమారు 12,600 కాలేజీలు, వీటి పర్యవేక్షణకి 214 విశ్వ విద్యాలయాలు పనిచేస్తున్నవి. అట్లానే ప్రపంచ వ్యాప్తంగా అనేక యూనివర్సిటీల ద్వారా విద్యని, సంస్కారాన్ని, సాంకేతిక నిపుణతని అనేక లక్షల మందికి అందించటం జరుగుతున్నది.

అయితే ఈ పుస్తకం ద్వారా ప్రవేశపెట్టదలుస్తు క్రొత్త ప్రతిపాదన ఏమిటంటే "ప్రేమ, శాంతి, అహింస" వీటిని గురించి మాత్రమే బోధించటానికి రిసెర్చ్ చేయటానికి వీలుగలిగించే హ్యూమనిస్ట్ టెక్నాలజీ విశ్వ విద్యాలయాలు కొన్నింటిని నెలకొల్పటం. వీటి ద్వారా జాతుల మధ్య, మతాల మధ్య నెలకొని ఉన్న వైరాన్ని తగ్గించటానికి ఒక క్రొత్త ప్రతిపాన. అట్లానే విభిన్న సంస్కృతుల మధ్య ఉన్న అంతరాన్ని (గ్యాప్‌ని) ప్రత్యేకంగా ఆంగ్ల సంస్కృతికి, ఇస్లాం సంస్కృతికి మధ్యఉన్న వైరుధ్యాన్ని నివారించే క్రొత్త విధానాలు ఈ విద్యాలయాల ద్వారా సాధించగలగటం.

ఆకలిచావులు, దారిద్ర్యం, పేదరికం, అనారోగ్యం, నిరక్ష్యరాస్యత ఒకవైపు, అతివాదం, ఉగ్రవాదం,టెర్రిజం, పరోక్షయుద్ధం మరో వైపు ఉన్నటువంటి స్థితిలో ప్రేమ, శాంతి, అహింసా పద్ధతులు ఉభయపక్షాల తరపున మధ్యవర్తిత్వం వహించటం అనేది ఈ పుస్తకం ద్వారా మీ ముందుకు తీసుకురావటం. హిందువులు, ముస్లింలు,క్రైస్తవులే గాక అన్ని మతాలలోని, వర్గాలలోని 'మెజార్టీ' ప్రజలు శాంతిని, భద్రతతో కూడిన శాంతియుత 'సహజీవనాన్ని' కోరుకుంటున్నారు. అతితక్కువ శాతానికి చెందిన కొందరు మత పెద్దలు, రాజకీయ నాయకులు తమ స్వార్థం కొరకు 90% ప్రజల మీద తమ నమ్మకాలనీ, అభిప్రాయాలను బలవంతంగా రుద్దుతున్నారు. ఇది గ్రహించేటట్లు చేయటమే వివేకం చూపించటం అనే దానికి అర్థం.

ఏదీ ఒక్కరోజులో జరగదు. జాతి ఏర్పడటానికి, సంస్కృతి నెలకొనటానికి అనేక వందల సంవత్సరాల కాలం పట్టిఉంటుంది. అట్లానే వాటి మధ్య వైరం కూడా ఒక్కరోజుతో తొలగిపోదు. కాని మానవ జీవన ప్రమాణాలు (Qual'ties of better ife ) అనే దానికి ఈ క్రొత్త ప్రతిపాదన దోహదం చేయగలదని చివరి మాటగా ఈ పుస్తకం ద్వారా

ప్రతిపాదించటం. మతకల్లోలాకి దారితీస్తున్న అంశాలను గుర్తించటంతో పాటు నివారణా మార్గాలను కనుగొనటంతో మతఘర్షణలు జరగకముందే చర్యలు తీసుకోవటానికి మరియు టెర్రరిస్టులు అనుసరిస్తున్న వ్యూహాలను గుర్తించగలగటం అనే వాటికి అధ్యయనంతో కూడిన రీసెర్చికి ఉపయోగపడే హ్యూమనిస్ట్ టెక్నాలజీ విద్యాలయాలు నేటి సమాజానికి ఎంతో అవసరం.

సంపదని సృష్టించటం కంటే సృష్టించిన సంపదని కాపాడుకోవటం అతిముఖ్యం, అనే దానికి కూడా ఈలాంటి విద్యాలయాలు తక్షణం ఉపయోగపడతాయి. సంపద కంటే కూడా శాంతి, సహజీవనం ఇంకా ఎంతో విలువైనవి అని గ్రహించేటట్లుచేయుటానికి ఒక క్రొత్త ఆలోచనా విధానం తప్పనిసరి అని ప్రతిపాదించటం ఈ పుస్తకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

అభివృద్ధి చెందిన అత్యాధునిక భారతదేశ నిర్మాణం కొరకు పరిశోధనాలయాలకి, విశ్వవిద్యాలయాలకి, ప్రభుత్వశాఖలకి, పౌరసమాజంలోని స్వచ్ఛంధ సంస్థలకి మధ్య అనుసంధాన వ్యవస్థని ఒక దానిని ఏర్పాటు చేసి చట్ట సమ్మత అధికారాన్ని, ఆర్థిక స్థోమతని కలిగించటం అనేది ఆధునిక భారతీయ భావాలకి న్యాయం చేకూర్చటంగా భావించవచ్చు.

అత్యాధునిక నేటి ప్రపంచ పదజాలం అయిన ప్రపంచీకరణ, ఏక ధృవ ప్రపంచం ఒక ఉద్యమంలాగా ప్రపంచ వ్యాప్తం అవుతూ భారతీయ భావాల మీద ప్రభావం చూపడంతో పాటు అత్యాధునిక భారతదేశ నిర్మాణం అనే దానికి, పోటీ ప్రపంచంలో పాలు పంచుకోవటం అనే దానికి, ఆధునిక భారతీయ భావాలు అనే దానికీ ప్రేరణ కలిగించటంతో పాటు దేశ పునర్ నిర్మాణంలో ప్రతి ఒక్క రూ పాలు పంచుకోవటం తప్పనిసరి అని తెలియపరుస్తున్నది.

శాస్త్రాల కలియిక ప్రత్యేకంగా సాంకేతిక నిపుణతతో కూడిన శాస్త్రాల కలయిక ఎవరు వద్దనుకున్నా, వ్యతిరేకిస్తున్నాపపంచీకరణని అనివార్యం చేస్తున్నది. దీనికి వెలుపల ఒంటరిగా ఉండటం అనే సాహసం ఏ ఒక్కదేశం చేయులేని పరిస్థితి నెలకొని ఉన్నది. వెలుపల ఉండటం

అనేది అభివృద్ధికి, ఆధునీకీకరణకి వెలుపల ఉండటంలాగ భావించటం జరుగుతున్నది. ఏకధృవ ప్రపంచం అనే దానికి మతపరమైన ఏక ధృవ ప్రపంచం అని భావించటం చాలా పెద్ద పొరపాటుగా భావిస్తున్నారు. ఇది సైన్స్‌కి, మతానికి మధ్య ఉన్న వైరుధ్యానికి సూచికగా నిలుస్తున్నది. అయితే ఉద్యమంలో పాలు వంచుకుంటూనే దేశంలోని వెనుకబాటు తనాన్ని, పేదరికాన్ని, నిరక్షరాస్యతని, అనారోగ్యాన్ని ఎదుర్కొనే అనేకగ వ్యవస్థలని ఆధునీకరించటంతో పాటు అనాదిగా వస్తున్న విలువైన సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించుకోవడం అనే దానిలో భారతీయ ఆధునిక భావాల గొప్పదనం దాగి ఉంది.

అభివృద్ధి నిరోధక మత పోకడలకి విరుద్ధంగా జ్ఞానం, విశ్వాసం అనే భారతీయ భావాల్ని మనసా, వాచా, కర్మణా ఆచరించి అందరం కలసి ఆధునిక భారత దేశాన్ని నిర్మించుకుందాం.

***

సుందరయ్య గ్రంథాలయ సంఘ
A C No. 83484
హైదరాబాద్-500 044

# రిఫరెన్సులు


1. యాన్ అవుట్‌లైన్ హిస్టరీ ఆఫ్ ది ఇండియన్ పీపుల్
   - హెచ్.ఆర్. గోస్వాల్
2. ఇండియన్ హిస్టరీ ఎట్ ఎగ్లాన్స్ - ఇయర్ బుక్స్
3. స్టోరీ ఆఫ్‌ది పేరలల్ గ్రేట్ రోడ్స్ - అర్ దుయానియా
4. ఋగ్వేద ఆర్యులు - రాహుల్ సాంస్కృత్యాన్
5. ప్రాచీన భారతదేశ చరిత్ర డి.డి.కోశాంబి పరిచయం
   - కె. బాలగోపాల్
6. భారతదేశం చరిత్ర - ఇ.యం.యస్.నంబూద్రి పాద్
7. ఉపనిషత్ చింతన - ఏటుకూరి బలరామమూర్తి
8. ఏ షార్ట్ హిస్టరీ ఆఫ్ ది వరల్డ్
   ఎడిటెడ్ బై ప్రొఫెసర్ ఎ.జెడ్.మేన్‌ఫ్రైడ్
9. ది స్టోరీ ఆఫ్ ది మేన్ కైండ్ - ఇ.విజై.సిన్హా
10. ప్రాచీన ప్రపంచ చరిత్ర - ఎఫ్. కోరోల్కిన్
11. ప్రపంచ చరిత్ర. - క్రిన్ బ్రెజియర్
    అనువాదం వల్లంపాటి వెంకటసుబ్బయ్య
12. దిస్టోరీ ఆఫ్ మేన్ - బినున్ బాను.


20 m
30 m
40 m
ఈజిప్టు నాగరికత: కాంస్య యుగాని కన్నా ముందే ఈజిప్టులో చిన్న వ్యావసాయిక సమూహాలు అనేకం ఉండేవి. క్రీస్తు పూర్వం 3000లో దైత్రయాత్ర సాగించిన ఓ రాజ కుటుంబం విడి విడిగా ఉన్న జనావాసాలను ఒక్క తాటి మీదకు తెచ్చింది. మెంఫిస్ వద్ద రాజధానిని ఏర్పాటుచేసింది.
మెసొపొటేమియన్ నాగరికత: ఈ ప్రాంతంలో లభించిన మృణ్మయ పాత్రల అవశేషాలు క్రీస్తు పూర్వం 7000 నాటికి చెందినవి. అయితే, పట్టణీకరణ జాడలు మాత్రం క్రీస్తు పూర్వం 5500 నాటివి. క్రీస్తు పూర్వం 3800లో మెసొపొటేమియన్లు వచ్చేసరికి, నాగరికతా సాధనాలు ఉనికిలో ఉన్నాయి.
హరప్పా నాగరికత: సింధులోయ నాగరికతలోని జంట నగరాలైన హరప్పా, మొహెంజొదారోలు క్రీస్తు పూర్వం 2500లో అత్యున్నత స్థాయిని చేరుకున్నాయి.
కాంబియన్ నాగరికత: దాదాపు క్రీస్తు పూర్వం 7500 నాటికి చెందినది. ఇప్పటికి ఇదే అత్యంత ప్రాచీన నాగరికత కావచ్చు.
క్రీ.పూ 20000 పాత రాతి యుగం
రాతియుగ మానవుడు సంచార జీవితం గడుపుతూ, వేట, ఆహార సేకరణ ద్వారా బతికేవాడు.
క్రీ.పూ 8000 కొత్త రాతి యుగం
సేద్యం మొదలైంది. కానీ, పరికరాలు, ఆయుధాల కోసం రాతినే వినియోగించారు.
క్రీ.పూ 4000 తామ్ర యుగం